సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 18+32 పేజీల ఆదివారం అనుబంధం
వెల: ₹ 7.00
సంపుటి: 16
సంచిక: 59



'గ్రామాల్లో సంపద పెరగాలి.
పెరిగిన సంపద గ్రామీణ ప్రజలకే చెందాలి'

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL


సంప్రదాయం యొక్క మంచితనం
ఇప్పుడు ఫేస్‌వాష్‌లో
పరిచయం చేస్తున్నాము
meera®
ఫేస్ వాష్
ఎర్ర చందనం
నేచురల్ గ్లో ఇస్తుంది
వేప
మొటిమలతో
పోరాడుతుంది
పసుపు
చర్మాన్ని
తేమగా
ఉంచుతుంది
meera FACE WASH Neem & Vetiver
Fights 99.9% Pimple causing Bacteria*
OILY SKIN
meera FACE WASH Red Sandalwood & Manjistha
Natural Glow, Instant Freshness
ALL SKIN TYPES
meera FACE WASH White & Wild Turmeric
Clear, Moisturized Skin
DRY TO NORMAL SKIN
మీ అన్ని చర్మ సమస్యలతో పోరాడటానికి శక్తివంతమైన సాంప్రదాయ పదార్థాలు
CavinKare
Making Lives Happier
*Based on in vitro test on C.acne. For Consumer Feedback Trade Enquiries about Meera Facewash | Contact us on 1800 419 067 (Toll Free) | Mon - Sat: 9:30am to 6:00pm



'ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో గడపాలి. అందుకు సంక్షేమ పథకాలు పెద్దన్న పాత్ర పోషించాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 18+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 16 | సంచిక: 59

SUNDAY Special | ఆదివారం 21-5-2023

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



సురేఖ జోడీకి స్వర్ణం

వరల్డ్ కప్ ఆర్చరీ స్టేజ్-2 కాంపౌండ్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ అమ్మాయి వెన్నం జ్యోతి సురేఖ సత్తా చాటింది. మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో ఓజస్ ప్రవీణ్‌తో కలిసి కొరియా జోడీని ఓడించి స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది.

- వివరాలు 12లో



గత తప్పును కప్పిపుచ్చుకునేందుకే..

మొదటిసారి నోట్ల రద్దుతో ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నదని.. ఆ తప్పుడు నిర్ణయాన్ని కప్పిపుచ్చుకునేందుకే రెండో విడత నోట్ల రద్దంటూ కేంద్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ నేత ఖర్గే విమర్శించారు.

- వివరాలు 6లో

ఏది నిజం?

'అన్నమయ్య'పై అన్ని అబద్ధాలా?

- ఏడాదిన్నర కిందట ప్రాజెక్టుకు ఊహించని స్థాయిలో ఆకస్మిక వరద.. అన్ని విధాలుగా ఆదుకున్న ప్రభుత్వం.. హామీలన్నీ అమలు
- మృతుల కుటుంబీకులకు రూ.5 లక్షల చొప్పున సాయం చెల్లింపు
- ఇళ్లు, పశువులు, పంటలు కోల్పోయిన వారందరికీ పరిహారం
- రూ.8.98 కోట్ల మేర 189 డ్వాక్రా సంఘాల రుణాలు మాఫీ
- 325 మందికి ఉద్యోగాలు; మరికొందరికి టైలరింగ్‌లో శిక్షణ
- అన్నమయ్య ప్రాజెక్టు కొత్తగా నిర్మాణానికి టెండర్లు పూర్తి
- పింఛా ప్రాజెక్టులో 20 శాతం దాకా పూర్తయిన పనులు
- 412 మంది అర్హులకు ఇళ్ల మంజూరు
- వివిధ దశల్లో నిర్మాణాలు
- వీటన్నిటినీ వదిలిపెట్టి... 'ఈనాడు' విషపు రాతలు

4లో

వైద్యం.. కొత్త ముఖచిత్రం

నాలుగేళ్లలో వైద్య రంగంలో విప్లవాత్మక సంస్కరణలు

ఫ్యామిలీ డాక్టర్ విధానంలో గ్రామీణుల ముంగిటకు వైద్య సేవలు

- ప్రభుత్వాస్పత్రుల్లో గతంతో పోలిస్తే పెరిగిన వైద్యులు, సిబ్బంది
- 2019 నుంచి 48 వేలకు పైగా పోస్టులు భర్తీ చేసిన ప్రభుత్వం
- డబ్ల్యూహెచ్‌వో ప్రమాణాలకు మించి అందుబాటులో వైద్యులు, సిబ్బంది
- రూ.16 వేల కోట్లతో నాడు–నేడు కింద వైద్య సదుపాయాల కల్పన
- 17 వైద్య కళాశాలల ఏర్పాటుతో కొత్త చరిత్ర.. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా పథకాలతో పేదలకు కొండంత అండ
- ఏకంగా 3,255 ప్రొసీజర్‌లకు ఉచిత వైద్యం.. నాలుగేళ్లలోనే రూ.8,302 కోట్లు ఖర్చు చేసిన సీఎం జగన్ ప్రభుత్వం



నాడు–నేడులో భాగంగా నరసాపురంలో నిర్మించిన నూతన ఆస్పత్రి భవనం

మన బంధువులు, మిత్రులు, తెలిసిన వారెవరైనా మనకు తారసపడినప్పుడో లేక ఫోన్ చేసినప్పుడో వినిపించే తొలి పదం 'బాగున్నారా..' అని. ఆ తర్వాతే మిగతా విషయాలు. అంటే ఆరోగ్యంగా ఉండాలన్నదే అందరి ఆకాంక్ష. అప్పుడే అన్ని పనులను సవ్యంగా చేసుకోగలమని.. దేన్నయినా సాధించుకోగలమనే నమ్మకం ఉంటుంది. దైనందిన జీవితంలో ఆరోగ్యానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించిన ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకెన్నడూ లేని విధంగా, దేశంలోనే అన్ని రాష్ట్రాలకంటే గొప్పగా వైద్య, ఆరోగ్య రంగంపై శ్రద్ధ చూపుతోంది. అవసరమైన మేరకు వైద్యులు, సిబ్బంది, కొత్త వైద్య.. నర్సింగ్ కళాశాలల ఏర్పాటు, నాడు-నేడు కింద మౌలిక వసతుల కల్పన, కార్పొరేట్‌కు దీటుగా సౌకర్యాలు కల్పిస్తోంది. మన ఇంట్లో వారికే బాగోలేకపోతే ఎలాంటి వైద్యం కోరుకుంటామో అచ్చంగా అలాంటి వైద్యాన్నే ప్రజల ముంగిటకు తీసుకొచ్చింది. ఇతర రాష్ట్రాలన్నీ శభాష్.. అనేలా విప్లవాత్మక సంస్కరణలతో ఈ రంగం ముఖ చిత్రాన్నే మార్చివేసింది.

బ్రాండ్ ఏపీ

2లో

కర్ణాటక సీఎంగా సిద్ధరామయ్య ప్రమాణం

డిప్యూటీ సీఎం డీకే శివకుమార్..

- మంత్రులుగా మరో 8 మంది ప్రమాణం
- కార్యక్రమంలో పాల్గొన్న ఏఐసీసీ చీఫ్ ఖర్గే, రాహుల్, ప్రియాంక, విపక్ష పార్టీల సీఎంలు, నేతలు

- వివరాలు 6లో



డీకే శివకుమార్, సిద్ధరామయ్యతో రాహుల్‌గాంధీ

సమ్మిళిత ఆహార వ్యవస్థ

- నిరుపేదల సంక్షేమానికి అత్యవసరం
- జీ–7 సదస్సులో ప్రధాని మోదీ
- బైడెన్, సునాక్‌లతో ఆత్మీయ ఆలింగనం
- జెలెన్‌స్కీతో తొలిసారి చర్చలు

6లో



బైడెన్‌తో మోదీ ఆత్మీయ ఆలింగనం

వచ్చే 3 రోజులు మోస్తరు వర్షాలు

సాక్షి, అమరావతి: వచ్చే మూడ్రోజులు రాష్ట్రంలో పలుచోట్ల ఓ మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. పశ్చిమ బిహార్ నుంచి ఉత్తర తెలంగాణ వరకు ఛత్తీస్‌గఢ్ మీదుగా కొనసాగుతున్న ద్రోణి ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఆదివారం అనకాపల్లి, అల్లూరి, కాకినాడ, ఏలూరు, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురుస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ అంబేద్కర్ తెలిపారు. తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, వైఎస్సార్, సత్యసాయి, అనంతపురం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లోనూ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఇక సోమవారం.. ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురుస్తాయని ఆయన తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

జగనన్న ఆణిముత్యాలు

- వివరాలు 10లో

- 'పది' పరీక్షల్లో ప్రభుత్వ విద్యార్థుల సత్తా
- 600కు 590కి పైగా మార్కులు
- నాడు–నేడుతో మారిన పాఠశాలల రూపురేఖలు
- గోరుముద్దతో పౌష్టికాహారం
- విద్యా కానుకతో ప్రయోజనాలెన్నో..

'పొదుపు' డబ్బులపై మహిళలకు పూర్తి స్వేచ్ఛ!


- దాచుకున్న డబ్బులు వినియోగించుకునేందుకు ప్రభుత్వం చర్యలు
- గ్రామీణ ప్రాంతాల్లో ఈ 'పొదుపు' మొత్తం రూ.11,916 కోట్లు
- ఇప్పటివరకు పొదుపు డబ్బులు తీసుకోవాలంటే బ్యాంకుల ఆంక్షలు
- బ్యాంకుల్లో పొదుపు డబ్బులకు తక్కువ వడ్డీ.. రుణాలపై మాత్రం రెండింతలు అధికంగా..
- తమ పొదుపు డబ్బులు వినియోగించుకున్నాక అవసరమైతే రుణం
- ఇలాచేస్తే తగ్గనున్న వడ్డీ భారం
- ఈ దిశగా జగన్ సర్కారు యత్నాలు
- కేంద్రం, ఆర్‌బీఐ, బ్యాంకులను ఒప్పించేందుకు చర్యలు.. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్ర బృందం పర్యటన
- త్వరలో సానుకూల నిర్ణయానికి చాన్స్



సాక్షి, అమరావతి: పొదుపు సంఘాల మహిళలకు మరింత ప్రయోజనం చేకూర్చే మరో చర్యకు రాష్ట్ర ప్రభుత్వం ఉపక్రమించింది. ఇప్పటివరకు ఆ మహిళలు బ్యాంకుల ద్వారా తీసుకుంటున్న రుణ మొత్తంలో దాదాపు మూడో వంతుకు సమానమైన డబ్బులు వారి బ్యాంకు ఖాతాల్లో పొదుపు రూపంలో పోగుపడి నప్పటికీ.. ఆ మొత్తానికి నామమాత్రపు వడ్డీని మాత్రమే పొందుతున్నారు. కానీ, బ్యాంకుల నుంచి మాత్రం అధిక వడ్డీకి

మిగతా 2వ పేజీలో ▶

ఇదంజాక్



విలువ లేని చోట ఎందుకని వెళ్లిపోతున్నారు!

మళ్లీ వస్తున్నాడు.. దొంగ హామీల 'బాబా'

టీడీపీ మేనిఫెస్టో హంగామా

- జనాన్ని వంచించే హామీలతో వస్తున్న చంద్రబాబు
- ప్రతి గ్రామం నుంచి అభిప్రాయ సేకరణ పేరుతో డ్రామాలు
- రాజమండ్రి మహానాడులో మేనిఫెస్టో ట్రైలర్ విడుదలకు సన్నాహాలు
- తనని నమ్మని ప్రజలను ఎలాగోలా నమ్మించడమే లక్ష్యం
- గతంలోనూ అధికారం కోసం తప్పుడు హామీలతో ప్రజల్ని వంచించిన బాబు

3లో



- 2014లో 600కి పైగా హామీలు
- అధికారంలోకి వచ్చాక టీడీపీ వెబ్‌సైట్ నుంచే మేనిఫెస్టో తొలగింపు..
- హామీలపై చేతులెత్తేసి ప్రజల ఛీత్కారాలు ఎదుర్కొన్న టీడీపీ

వైద్యం.. కొత్త ముఖచిత్రం

రూ.16 వేల కోట్లతో నాడు-నేడు కింద వైద్య సదుపాయాల కల్పన ■ నాలుగేళ్లలో ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరాకు రూ.8,302 కోట్లు ఖర్చు

సాక్షి, అమరావతి : ప్రస్తుతం చిన్న చిన్న జబ్బులకు పీహెచ్‌సీ, సీహెచ్‌సీ, పెద్దాస్పత్రులు, ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా.. గ్రామాల్లోనే వైద్య సేవలు అందుతున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఇద్దరు వైద్యులు రోజు మార్చి రోజు తమకు కేటాయించిన విలేజ్ క్లినిక్స్‌కు 104 మొబైల్ మెడికల్ యూనిట్(ఎంఎంయూ)తో పాటు వెళ్లి వైద్య సేవలు అందిస్తున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఓపీ సేవలు చూశాక, మధ్యాహ్నం నుంచి మంచానికి పరిమితం అయిన వృద్ధులు, వికలాంగులు, ఆరోగ్యశ్రీ రోగుల గృహాలను సందర్శించి వారికి ఇంటి వద్దే వైద్యం చేస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి చిన్నారులు, విద్యార్థుల ఆరోగ్యంపై వాకబు చేస్తున్నారు. ఈ విధానంలో రాష్ట్రంలోని 10,032 వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లను నెలలో రెండు సార్లు పీహెచ్‌సీ వైద్యులు సందర్శిస్తున్నారు. ప్రతి విలేజ్ క్లినిక్‌లో 105 రకాల మందులు, 14 రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉంటాయి. టెలిమెడిసన్ కన్సల్టేషన్ సౌకర్యం కూడా అందుబాటులో ఉంటోంది. ఏ రోగికైనా మెరుగైన వైద్యం అవసరం అని భావిస్తే.. ఇక్కడి నుంచే పెద్దాస్పత్రులకు రెఫర్ చేస్తారు. ఆ రోగిని దగ్గరలోని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రికి తరలించడం, అక్కడ అతనికి వైద్యం అందేలా చూడటం వంటి కార్యకలాపాలను సీహెచ్‌వో, ఏఎన్‌ఎం చూస్తారు. వీరు విలేజ్ ఆరోగ్య మిత్రగా వ్యవహరిస్తారు.

1.17 కోట్ల వైద్య సేవలు

ఫ్యామిలీ డాక్టర్ విధానం ట్రయల్ రన్‌ను గత ఏడాదిలో ప్రారంభించి.. ఈ ఏడాది ఏప్రిల్ ఆరో తేదీన పూర్తి స్థాయిలో అమలులోకి తెచ్చారు. 10,032 విలేజ్ క్లినిక్‌లను వైద్యులు 1.14 లక్షల సార్లు సందర్శించారు. ఈ క్రమంలో 1,17,08,895 వైద్య సేవలు అందించారు.

విభాగం	వైద్య సేవలు
ఓపీ సేవలు	39,28,508
గర్భిణులు	7,91,500
బాలింతలు	3,16,868
రక్తహీనత	51,177
బీపీ	32,18,422
సుగర్	21,80,857
బీపీ, సుగర్	11,26,201
నోటి క్యాన్సర్ బాధితులు	24,540
ఛాతీ క్యాన్సర్ బాధితులు	8,621
గర్భాశయ క్యాన్సర్ బాధితులు	37,409
టీబీ రోగులు	5,245
ఇతరులు	19,547

నాడు-నేడుతో మహర్దశ

ఇది 2019కు ముందు కృష్ణా జిల్లా కంకిపాడు మండలం ఉప్పులూరు పీహెచ్‌సీ. నెర్రెలు చీలిన ప్రహరీ.. పిచ్చి మొక్కలు, గడ్డితో కూడిన ఆవరణ.. అపరిశుభ్ర వాతావరణం, కుర్చీలు, తాగునీరు, మరుగుదొడ్లు లేని దుస్థితి. ఇక్కడికి రావాలంటేనే రోగులు వణికిపోయేవారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ఈ ఆస్పత్రిలో నాడు-నేడు కింద పనులు చేపట్టింది. కుర్చీలు, ఓపీ గదులు, 10 పడకలతో ఇన్ పేషెంట్ వార్డు, కాన్పుల గది ఇలా అన్ని సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. చూపించుకోవడానికి జనం క్యూ కడుతున్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన ప్రభుత్వ వైద్య రంగం బలోపేతానికి రూ.16 వేల కోట్లకు పైగా నిధులతో నాడు-నేడు కార్యక్రమాన్ని ప్రారంభించారు. 2,500 మంది జనాభాకు ఒకటి చొప్పున 10,032 వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లు ఏర్పాటు చేసి, వాటికి శాశ్వత భవనాలు సమకూర్చే దిశగా అడుగులు వేశారు. 1,142 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఇప్పటికే సొంత భవనాలు ఉన్న వాటికి మరమ్మతులు చేయడంతో పాటు, పాత భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మిస్తుండగా 882 చోట్ల పనులు పూర్తయి అధునాతనంగా ఆస్పత్రులు తయారయ్యాయి. 121 సీహెచ్‌సీలు, 42 ఏరియా ఆస్పత్రులు, రెండు ఎంసీహెచ్ ఆస్పత్రులను అభివృద్ధి చేశారు. రూ.50 కోట్లతో ఉద్దానం కిడ్నీ బాధితుల కోసం రీసెర్చ్ సెంటర్ నిర్మాణం పూర్తయింది. ఇక్కడ వైద్యులు, సిబ్బందిని నియమించారు. ప్రభుత్వ కృషి ఫలితంగా 443 ఆస్పత్రులకు నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్(ఎన్‌క్వాష్) గుర్తింపుతో రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచింది. గుజరాత్, కేరళ, హరియాణా, తెలంగాణలు ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. నాణ్యమైన ప్రసూతి సేవలకు గాను ఇచ్చే 'లక్ష్య' గుర్తింపులో దేశంలోనే రెండో స్థానంలో ఏపీ ఉంది.

అనంతపురం జిల్లా మండల కేంద్రమైన కంబదూరుకు చెందిన నాగమణెమ్మ ఎనిమిదేళ్ల క్రితం నరాల బలహీనత వ్యాధికి గురై మంచానికే పరిమితమైంది. భర్త గంగన్న, కొడుకు, కూతురు ఆమె బాగోగులు చూస్తున్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో భాగంగా ప్రస్తుతం నాగమణెమ్మ ఇంటి వద్దకు నెలలో రెండు సార్లు పీహెచ్‌సీ వైద్యుడు వస్తున్నాడు. ఆమెకు బీపీ చూసి, ఆరోగ్యంపై వాకబు చేస్తున్నాడు. ఒకప్పుడు ఆసుపత్రికి పోవాలంటే ఆటో బాడుగకు తీసుకుని, ఇంట్లో వాళ్లు కష్టపడి తీసుకెళ్లేవాళ్లు. ప్రస్తుతం కుటుంబ సభ్యులకు వ్యయ ప్రయాసలు తగ్గాయి. గతంలో వీలును బట్టి ఏదో ఒక ఆస్పత్రికి తీసుకెళ్లేవాళ్లు. ఒక్కోసారి ఒక్కో వైద్యుడి వద్దకు వెళ్లడంతో ఆమె ఆరోగ్య చరిత్రపై వారికి అవగాహన లేక మందులు, వైద్యం విషయంలో కొంత గందరగోళం ఉండేది. ఇప్పుడు ఒకే వైద్యుడు క్రమం తప్పకుండా నాగమణెమ్మకు వైద్యం అందిస్తుండటంతో ఆ ఇబ్బందులేవీ లేవు. ప్రస్తుతం ఇలా ఊరూరా వైద్య సేవలందించేలా ప్రజలకు మెరుగైన వైద్య సంరక్షణ కల్పించడానికి దేశంలోనే ఎక్కడా లేని విధంగా సీఎం వైఎస్ జగన్ ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రవేశపెట్టారు.


నాగమణెమ్మకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యుడు ప్రవీణ్‌కుమార్

బ్రాండ్ ఏపీ

వైద్య విద్యలో నవశకం

రూ.8,480 కోట్లతో 17 కొత్త వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తున్నారు. రానున్న విద్యా సంవత్సరం నుంచి ఐదు కళాశాలల్లో ఎంబీబీఎస్ అడ్మిషన్‌లు చేపట్టాలని లక్ష్యం నిర్దేశించుకోగా, ఇప్పటికే నంద్యాల, ఏలూరు, మచిలీపట్నం, విజయనగరం కళాశాలలకు అనుమతులు వచ్చాయి. రాజమండ్రి వైద్య కళాశాలకు త్వరలో అనుమతి రానుంది. ఫలితంగా ఒక్కో చోట 150 సీట్లు చొప్పున 750 సీట్లు పెరగనున్నాయి. 2024-25లో పులివెందుల, పాడేరు, ఆదోని కళాశాలలు.. ఆ తర్వాతి ఏడాది మిగిలిన తొమ్మిది కళాశాలలను ప్రారంభించేలా ప్రభుత్వం ప్రణాళికలు రచించింది. మరోవైపు ఇప్పటికే ఉన్న కళాశాలలు, ఆస్పత్రులను రూ.3,820 కోట్లతో బలోపేతం చేస్తోంది. వీటన్నింటి ఫలితంగా 627 పీజీ సీట్లు పెరిగాయి. తద్వారా భవిష్యత్‌లో స్పెషలిస్ట్ వైద్యుల కొరతకు తావుండదు.

ప్రజలకు ఆరోగ్యశ్రీ రక్ష

సీఎం జగన్.. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని బలోపేతం చేశారు. రూ.5 లక్షల లోపు వార్షికాదాయం ఉన్న కుటుంబాలన్నింటినీ పథకం పరిధిలోకి తేవడం ద్వారా 1.4 కోట్లకు పైగా కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తోంది. 2014-19 మధ్య ఆరోగ్యశ్రీ పథకంలో కేవలం 1059 ప్రొసీజర్స్ మాత్రమే అందుబాటులో ఉండేవి. ఇప్పుడు వాటి సంఖ్య ఏకంగా 3,255కు పెంచారు. పేద, మధ్యతరగతి ప్రజలు శస్త్ర చికిత్సల అనంతరం విశ్రాంత సమయంలో ఇబ్బందులు లేకుండా ఆరోగ్య ఆసరా పథకాన్ని కూడా ప్రవేశపెట్టారు. దీని కింద 1519 రకాల ప్రొసీజర్‌లలో చికిత్స అనంతరం వైద్యుడు సూచించిన విశ్రాంతి సమయానికి రోజు రూ.225 లేదా నెలకు గరిష్టంగా రూ.ఐదు వేల వరకు ప్రభుత్వం సాయం అందిస్తోంది. గత నాలుగేళ్లలో ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా పథకాల కోసం ప్రభుత్వం రూ.8,302.47 కోట్లు ఖర్చు చేసింది. ఆరోగ్యశ్రీ ద్వారా 36,19,741 మంది, ఆసరా ద్వారా 16,20,584 మంది లబ్ధి పొందారు.

కొరతకు తావు లేకుండా..

రాష్ట్ర చరిత్రలో కనీ వినీ ఎరుగని విధంగా 2019 నుంచి ఇప్పటికి ఏకంగా 48,639 పోస్టులు భర్తీ చేశారు. ఇక్కడితో ఆగకుండా ఖాళీ అయ్యే పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేసుకునేలా ప్రభుత్వం అత్యవసర అనుమతులు ఇచ్చింది. దేశంలో స్పెషాలిటీ వైద్యులు కొరత ప్రభుత్వ ఆస్పత్రుల్లో 61 శాతం మేర ఉండగా, ఏపీలో కేవలం 5 శాతం మేర ఉంటోంది. గైనకాలజిస్టుల సంఖ్య జాతీయ స్థాయిలో కొరత 50 శాతం ఉంటే, ఏపీలో 1.4 శాతం మాత్రమే ఉంది. స్టాఫ్‌నర్స్‌ల కొరత 27 శాతం ఉంటే.. రాష్ట్రంలో కొరతకే ఆస్కారం లేదు. ఫలితంగా డబ్ల్యూహెచ్‌వో ప్రమాణాలకు మించి వైద్యులు, సిబ్బంది ఉన్నారు. కాగా, గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కేవలం 4,469 పోస్టులను మాత్రమే భర్తీ చేశారు.

సగటున రోజుకు 1,360 సర్జరీలు

బోధనాస్పత్రుల్లో 2018-19లో సగటున రోజుకు 817 మైనర్, మేజర్ ఆపరేషన్‌లు నిర్వహించే వారు. 2022-23లో రోజుకు 1360 ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. అప్పట్లో రోజుకు 19 వేల చొప్పున ఓపీలు, 1900 మేర ఐపీలు ఉండగా, గత ఏడాది 22 వేలకు పైగా ఓపీల చొప్పున 83.16 లక్షలు, ఐపీలు రోజుకు 2,253 చొప్పున 8.22 లక్షలు నమోదు అయ్యాయి.

వైద్య శాఖలో పోస్టుల భర్తీ

నాడు (2014-19)

అంశం	పోస్టులు
స్పెషలిస్ట్ వైద్యులు	1050
మెడికల్ ఆఫీసర్‌లు	1581
స్టాఫ్ నర్సులు	1672
ల్యాబ్ టెక్నీషియన్‌లు	122
ఫార్మాసిస్ట్‌లు	44

నేడు (2019 నుంచి ఇప్పటి వరకు)

అంశం	పోస్టులు
స్పెషలిస్ట్ వైద్యులు	3,899
మెడికల్ ఆఫీసర్‌లు	2,088
స్టాఫ్ నర్సులు	5,777
ఏఎన్‌ఎంలు	13,540
ఎంఎల్‌హెచ్‌పీలు	10,032
పారా మెడికల్ సిబ్బంది	9,751
డీఈఓలు	249
ఇతరులు	3,303

ఇంకా ఎన్నెన్నో సేవలు

- 104 మొబైల్ మెడికల్ యూనిట్(ఎంఎంయూ), 108 అంబులెన్స్ సేవలను ప్రభుత్వం బలోపేతం చేసింది. ప్రతి మండలానికి ఒక్కొక్కటి చొప్పున 104, 108 వాహనాలను సమకూర్చారు. 768 అంబులెన్స్‌లతో 2020లో సేవలను విస్తరించారు. తాజాగా మరో 146 అంబులెన్స్‌లను కొనుగోలు చేస్తున్నారు. రోజుకు సగటున 3300 మంది అంబులెన్స్ సేవలను ప్రస్తుతం వినియోగించుకుంటున్నారు. 104 ఎంఎంయూలను ప్రారంభంలో మండలానికి ఒకటి చొప్పున 676 వాహనాలను సమకూర్చింది. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో ప్రతి సచివాలయాన్ని రెండు సార్లు నెలలో 104 ఎంఎంయూలు సందర్శించేలా మరో 256 వాహనాలను అందుబాటులోకి తెచ్చింది.
- గత ఏడాది ఏప్రిల్ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 500 కొత్త వాహనాలతో 'డాక్టర్ వైఎస్సార్ తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్' సేవలను విస్తరించారు. రోజుకు సగటున 631 మంది బాలింతలను క్షేమంగా ఇళ్లకు చేరుస్తున్నారు.
- డబ్ల్యూహెచ్‌వో ప్రమాణాలు కలిగిన మందులను ఆస్పత్రుల్లో అందుబాటులో ఉంచుతున్నారు. ఇలా విలేజ్ క్లినిక్స్‌లో 105, పీహెచ్‌సీల్లో 172, సీహెచ్‌సీ ఏరియా ఆస్పత్రుల్లో 330 రకాల మందులను సమకూరుస్తున్నారు. బోధనాస్పత్రుల్లో 608 రకాల మందులను సరఫరా చేస్తున్నారు. మరోవైపు రోగులకు పెట్టే ఆహారం విషయంలోను నాణ్యత ఉండేలా చర్యలు తీసుకున్నారు.
- వైద్య రంగంలో విప్లవాత్మక సంస్కరణలు, ఆరోగ్య కార్యక్రమాల అమలులో ఏపీ దేశంలోనే అగ్రగామిగా ఉంది. నీతి ఆయోగ్ వంటి సంస్థలు ప్రశంసించాయి. దేశంలో మధ్య తరగతి వర్గాలకు ఆరోగ్యబీమా కల్పిస్తున్న రాష్ట్రం ఏపీ అని 'హెల్త్ ఇన్సూరెన్స్ ఫర్ ఇండియాస్ మిస్సింగ్ మిడిల్ క్లాస్' పేరుతో రూపొందించిన నివేదికలో నీతి ఆయోగ్ తెలిపింది.
- క్షయ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్న టాప్-3 రాష్ట్రాల్లో ఏపీ ఒకటి.
- దేశంలో వంద శాతం పీహెచ్‌సీలను 24/7 నడుపుతున్న రాష్ట్రం ఏపీ అని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ పలు నివేదికల్లో స్పష్టం చేసింది.
- హెపటైటిస్ నియంత్రణలో ఏపీ చర్యలు భేష్‌గా ఉంటున్నాయని కేంద్ర వైద్య శాఖ ప్రశంసించింది. హైరిస్క్ వర్గాలకు ముందస్తుగా టీకా పంపిణీ చేపడుతున్న రాష్ట్రంగా కూడా రికార్డు సాధించింది.


డాక్టర్ వైఎస్సార్ తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్

నాటికి, నేటికి ఎంత తేడా!

కర్నూలు జీజీహెచ్‌లోని కార్డియోథొరాసిక్ సర్జరీ విభాగంలో 2019కి ముందు ఒక డాక్టర్, ఆరుగురు నర్సులు, ముగ్గురు టెక్నికల్ సిబ్బంది మాత్రమే ఉండేవారు. ఉన్న ఒక్క వైద్యుడు సెలవు పెడితే అంతే సంగతులు. సీటీ సర్జన్ ఆపరేషన్ చేసే సమయంలో గుండె నుంచి రక్త ప్రసరణ నిలిపివేసి, మెషిన్ ద్వారా ఇతర శరీర భాగాలకు రక్తం సహా ఆక్సిజన్‌ను సరఫరా చేయాల్సి ఉంటుంది. ఈ కీలకమైన మిషన్‌ను పర్ఫ్యూజనిస్టులు ఆపరేట్ చేస్తుంటారు. ఇంతటి కీలకమైన పోస్టు అప్పట్లో ఖాళీగా ఉండేది. దీంతో హైదరాబాద్ నుంచి కేసుల ప్రాతిపదికన పర్ఫ్యూజనిస్ట్‌ను పిలిపించుకుని సర్జరీలు చేసేవారు. అత్యవసర సమయాల్లో రోగులు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లిపోయేవారు. దీంతో 2017-18లో ఈ విభాగంలో 120 సర్జరీలు మాత్రమే చేశారు. ఓపీలు నెలకు 80లోపే చూసేవారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ఈ విభాగంలో అదనంగా ముగ్గురు వైద్యులు, నలుగురు నర్సులు, ముగ్గురు టెక్నీషియన్‌లు రావడంతో పాటు పర్ఫ్యూజనిస్ట్ పోస్టు భర్తీ అయింది. దీంతో 2022-23లో ఏకంగా 1600 ఓపీలు నమోదు అయ్యాయి. మేజర్, మైనర్ కలిపి 566 సర్జరీలు చేశారు. మొత్తంగా 1500 పడకలున్న ఈ ఆస్పత్రిలో 2018-19లో 9.46 లక్షల ఓపీలు, 80 వేల ఐపీ, 29 వేల మైనర్, మేజర్ సర్జరీలు నమోదయ్యాయి. 2022-23లో 12 లక్షల మేర ఓపీ, లక్షకుపైగా ఐపీ సేవలు అందించడంతో పాటు, 41 వేల సర్జరీలు నిర్వహించారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా పెద్దాస్పత్రుల్లో పరిస్థితి మెరుగైంది.

అనుబంధం ఏర్పడుతుంది



గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఆరోగ్య సంరక్షణ చర్యలపై సరైన అవగాహన లేదు. ఈ క్రమంలో ఎంబీబీఎస్ వైద్యుడే నేరుగా గ్రామాలకు వెళ్లి ప్రజలతో మమేకం అవ్వడం మంచి పరిణామం. గర్భిణి, బాలింత.. బీపీ, మధుమేహం వ్యాధిగ్రస్తులను రెండు, మూడు సార్లు చూస్తే వైద్యుడు వారిని పేరు పెట్టి పిలిచే పరిస్థితి వస్తుంది. ఈ క్రమంలో ఆ వైద్యుడికి ప్రజలకు మధ్య అనుబంధం ఏర్పడుతుంది. ఇది రోగికి మానసికంగా బలాన్ని ఇస్తుంది. ఈ మానసిక బలం రోగి త్వరగా కోలుకోవడానికి ఎంతో ఉపయోగకరం.

– డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్, కర్నూల్ జీజీహెచ్

ప్రజారోగ్య రక్షణలో మంచి ఫలితాలు



బీపీని నియంత్రణలో ఉంచుకోకపోవడంతో ప్రస్తుతం 20 శాతం పెరాలసిస్ కేసులు వస్తున్నాయి. మధుమేహాన్ని నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు అనేక రకాల జబ్బుల బారిన పడుతున్నారు. మన దగ్గర 60 శాతం గ్రామీణ జనాభా ఉంది. గ్రామాల్లో నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ పెరుగుతున్నాయి. చిన్న చిన్న అనారోగ్య సమస్యల కోసం 10-20 కి.మీ ప్రయాణించి చూపించుకోవడం వారికి అయ్యే పని కాదు. ఈ నేపథ్యంలో వైద్యుడే ఆయా గ్రామాలకు వెళ్లడం ప్రజారోగ్యంపై ఎంతో ప్రభావం చూపుతుంది. భవిష్యత్‌లో గుండెపోటు, కిడ్నీ, మెదడు జబ్బుల బారినపడే వారి సంఖ్య క్రమంగా తగ్గుతుంది.

– డాక్టర్ బాబ్జీ, వైస్ చాన్స్‌లర్, వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం


విజయనగరంలో అభివృద్ధి చేసిన బోధనాస్పత్రి


రాజమండ్రిలో అభివృద్ధి చేసిన బోధనాస్పత్రి



పులివెందులలో నిర్మాణంలో ఉన్న బోధనాస్పత్రి ఓపీడీ భవనం

చంద్రబాబువన్నీ అబద్ధాలే

కౌలు రైతు కుమారుడు రత్నం వెల్లడి


మాట్లాడుతున్న రత్నం. చిత్రంలో మంత్రి కారుమూరి, ఎమ్మెల్సీ రవీంద్రనాథ్ తదితరులు

ఇరగవరం : టీడీపీ అధినేత చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలే అని పశ్చిమ గోదావరి జిల్లా ఇరగవరానికి చెందిన కౌలు రైతు వీరవల్లి వెంకటేశ్వరరావు కుమారుడు రత్నం చెప్పారు. ఇటీవల ఇరగవరం వచ్చిన చంద్రబాబు.. కౌలు రైతు వీరవల్లి వెంకటేశ్వరరావు చనిపోతే ఆ కుటుంబాన్ని ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. ఇది తెలుసుకున్న వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు నిజాలు వెల్లడించేందుకు శనివారం ఇరగవరంలో జరుగుతున్న వలంటీర్ల పురస్కార కార్యక్రమానికి వచ్చారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు, ఎమ్మెల్సీ రవీంద్రనాథ్‌ల సమక్షంలో వెంకటేశ్వరరావు కుమారుడు వీరవల్లి రత్నం మాట్లాడారు. చంద్రబాబు చెప్పింది అవాస్తవమని తెలిపారు. తన తండ్రి గతేడాది మేలో వ్యవసాయంలో నష్టం రావడంతో చనిపోయారని చెప్పారు. ఆ వెంటనే మంత్రి కారుమూరి తమ ఇంటికొచ్చి ఆయన, సీఎం జగన్ తోడుగా ఉంటామని హామీ ఇచ్చారని తెలిపారు. తర్వాత రెండు నెలలకు నేరుగా తమ బ్యాంకు ఖాతాలో రూ.7 లక్షలను ప్రభుత్వం జమ చేసిందన్నారు. తన తల్లికి వితంతు ఇస్తున్నారని వివరించారు. తనకు గుండెపోటు వస్తే కార్పొరేట్ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.60 వేల ఖర్చయ్యే వైద్యాన్ని ఉచితంగా చేయించుకున్నానని తెలిపారు. ప్రభుత్వ సాయంతోనే తాము ఈ స్థితిలో ఉన్నామని చెప్పారు. చంద్రబాబు వచ్చి రైతు చనిపోయాడని చెప్పారని, కానీ ప్రభుత్వం ఏ విధంగా ఆదుకుందనే విషయం చెప్పలేదని.. అందుకే వాస్తవాలు చెప్పడం కోసమే తాను హైదరాబాద్ నుంచి ఇక్కడికి వచ్చానని ఆయన వివరించారు.

'పొదుపు' డబ్బులపై మహిళలకు పూర్తి స్వేచ్ఛ!

▶ మొదటి పేజీ తరువాయి

అప్పులు తీసుకుంటున్నారు. మహిళలు తమ పొదుపు సంఘాల ఖాతాల్లో దాచుకున్న డబ్బులను వాడుకోవడానికి బ్యాంకులు ఆంక్షలు పెడుతున్నాయి.

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో 8.75 లక్షల పొదుపు సంఘాలు ఉండగా, వాటిల్లో మహిళలు ప్రతినెలా దాచుకున్న డబ్బులే ఇప్పుడు రూ.11,916 కోట్లకు పెరిగాయి. రాష్ట్రంలో మహిళా సాధికారిత కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం గత నాలుగేళ్లుగా తీసుకుంటున్న చర్యల ఫలితంగా మహిళలు గతంలో ఎప్పుడూ లేనివిధంగా ప్రతి నెలా క్రమం తప్పకుండా ఒక్కొక్కరు గరిష్టంగా నెలకు రూ.200 వరకూ దాచుకుంటుండడంతో పొదుపు డబ్బులు భారీగా పెరిగాయి. మరోపక్క.. గ్రామీణ ప్రాంతాల్లో పొదుపు సంఘాలు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాల మొత్తం రూ.30 వేల కోట్ల వరకూ ఉంటాయని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) అధికారులు తెలిపారు. అంటే మొత్తం పొదుపు సంఘాల రుణాల్లో మూడో వంతుకుపైగా పొదుపు సంఘాల మహిళలు దాచుకున్న డబ్బులు ఉన్నా, వాటిని వాళ్లు వినియోగించుకోలేని పరిస్థితి నెలకొంది. సహజంగా పొదుపు ఖాతాలో ఉండే డబ్బులకు బ్యాంకులు నామమాత్రపు వడ్డీ ఇచ్చే పరిస్థితి ఉండగా, రుణాలపై వడ్డీ మాత్రం రెండు మూడింతల దాకా ఉంటోంది. ఈ రుణాలకు సంబంధించి ఆర్బీఐ నిబంధన 7.3.6 మేరకు సంఘాల పొదుపు డబ్బులపై ఎలాంటి ఆంక్షలు ఉండకూడదని పేర్కొన్నప్పటికీ చాలా బ్యాంకులు ఆ నిబంధన పాటించడంలేదని సెర్ప్ కార్యాలయం దృష్టికి వచ్చింది.

సీసీ విధానంలోనూ అదనపు భారంలేకుండా..

మహిళలు పొదుపు సంఘాల పేరిట బ్యాంకుల నుంచి తీసుకునే రుణాలకు సంబంధించి గత ఏడెనిమిది ఏళ్ల నుంచి సీసీ (క్యాష్ అండ్ క్రెడిట్) ప్రక్రియను బ్యాంకులు కొనసాగిస్తున్నాయి. ఈ విధానంలో రుణాలను గరిష్ట లోను మొత్తం మేరకు సీసీ ఖాతాలో అప్పుగా ఇచ్చినట్లు చూపి, ఆ మొత్తాన్ని సంఘం పొదుపు ఖాతాలో జమచేస్తున్నాయి. సీసీ విధానమంటే.. ఆ రుణ ఖాతాలోనే గరిష్ట లోను వరకు అవసరమైనప్పుడే డబ్బులు వినియోగించుకోవడం, ఆ వినియోగించుకున్న డబ్బులకు మాత్రమే వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి ఉంటుంది. బ్యాంకర్లు కొన్నిచోట్ల మహిళలు లోను మొత్తం అవసరంలేని సమయంలోనూ రుణ ఖాతాలో మొత్తం లోను డబ్బులు తీసుకున్నట్లుగా చూపి, వాటిని ఆ సంఘ పొదుపు ఖాతాలో ఉంచేస్తున్నారు. దీనివల్ల అవసరంలేని డబ్బులకూ వడ్డీ పడుతోంది.

వడ్డీ తగ్గించాలన్న సీఎం జగన్..

ఇక పొదుపు సంఘాల మహిళలు తీసుకునే రుణాల అంశంలో రుణాలిచ్చే సమయంలో మహిళలపై వివిధ రకాల అదనపు భారాలేవీ లేకుండా చర్యలు తీసుకోవాలంటూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడ్జెల్ల క్రితం బ్యాంకర్ల సమావేశంలో కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగేళ్లుగా తీసుకుంటున్న చర్యలతో మహిళల రుణాల చెల్లింపు ఇప్పుడు 99.5 శాతానికి పైగా పెరిగిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ తరుణంలో బ్యాంకర్లు వీలైనంత మేర పొదుపు సంఘాలకిచ్చే రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించాలన్నారు. రుణాలు తీసుకునే ముందు సంఘాల్లో ఉండే తమ పొదుపు డబ్బులను వినియోగించుకునే అవకాశం ఇవ్వకపోవడంతో పాటు.. చాలాచోట్ల సీసీ విధానంవల్ల జరుగుతున్న నష్టాన్ని సీఎం ఆ సమావేశంలో ప్రస్తావించి, పేద మహిళలకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లను కోరారు. ఈ విషయాన్ని కేంద్రానికి సైతం లేఖలు రాయడంతో కేంద్రం సైతం కదిలింది.

క్షేత్రస్థాయి పరిశీలనకు కేంద్ర అధికారులు..

పొదుపు సంఘాల మహిళలు నష్టపోతున్న వైనంపై క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ పొదుపు సంఘాల రుణ విభాగంలో పనిచేసే కీలక అధికారి రామ్‌బియాస్ గుప్తా రాష్ట్రానికొచ్చారు. సెర్ప్ అధికారులతో కలిసి గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో పొదుపు సంఘాల మహిళలను కలిసి వివరాలు సేకరించారు. ఆ తర్వాత 12న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, రాష్ట్ర బ్యాంకర్ల సంఘం ఏజీఎం రాజాబాబుతో కలిసి ఆయన విజయవాడలో బ్యాంకర్ల ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ మొత్తం వివరాలను ఆర్బీఐ, కేంద్ర ఆర్థిక శాఖలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్స్ విభాగానికి సెర్ప్ కార్యాలయం తెలిపింది.



0.5 శాతం మహిళలు కూడా నష్టపోకూడదనే..

మన రాష్ట్రంలో ప్రత్యేకంగా సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం 'పొదుపు' మహిళలు తీసుకునే రుణాలపై వడ్డీని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోంది. సకాలంలో రుణ కిస్తీలు చెల్లించకుండా ఉంటున్న 0.5 శాతం మహిళలు సైతం నష్టపోకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని సెర్ప్ అధికారులు వెల్లడించారు. త్వరలో సానుకూల నిర్ణయం వెలువడే అవకాశముందని వారు భావిస్తున్నారు.

జూలై మొదటివారంలో టిడ్కో ఇళ్ల పంపిణీ



మదనపల్లె : పట్టణ పేదలు ఆత్మగౌరవంతో సగర్వంగా జీవించేలా తీర్చిదిద్దిన టిడ్కో ఇళ్లను జూలై మొదటి వారంలో లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఏపీ టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ తెలిపారు. ఆయన శనివారం అన్నమయ్య జిల్లా మదనపల్లె మున్సిపాలిటీలోని టిడ్కో గృహ నిర్మాణాలను పరిశీలించారు. జమ్మాన ప్రసన్నకుమార్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పాదయాత్రలో చెప్పినట్లుగానే కేవలం రూపాయికే పేదలకు పూర్తి ఉచితంగా టిడ్కో ఇళ్లను పంపిణీ చేస్తున్నామన్నారు. రూ.10లక్షలకు పైగా విలువచేసే ఆస్తిని అక్కచెల్లెమ్మలకు సీఎం జగన్ బహుమతిగా అందజేస్తున్నట్లు చెప్పారు. టీడీపీ ప్రభుత్వంలో టిడ్కో గృహాలకు రిజిస్ట్రేషన్ చార్జీల కింద 2018లో జీవో నంబర్ 58 జారీ చేసి ఒక్కో ఇంటికి రూ.2,65,000 వసూలు చేస్తే, వాటన్నింటినీ తీసివేసి సీఎం వైఎస్ జగన్ పూర్తి ఉచితంగా అందిస్తున్నారని వివరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీల పాల్గొన్నారు.

వియత్నాంలోని డానాంగ్‌కు భారత నౌకాదళ నౌకలు


భారత నౌకలకు స్వాగతం పలుకుతున్న వియత్నాం నేవీ సిబ్బంది

సింధియా (విశాఖ పశ్చిమ): ఏషియన్ దేశాలకు భారత నౌకాదళం విస్తరణలో భాగంగా భారత నౌకాదళ నౌకలు ఐఎన్ఎస్ ఢిల్లీ, ఐఎన్ఎస్ సాత్పురా నౌకలు రియర్ అడ్మిరల్ గురుచరణ్ సింగ్, ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ ఈస్టర్న్ ఫ్లీట్ ఆధ్వర్యంలో ఈ నెల 19న వియత్నంలోని డానాంగ్‌కు చేరుకున్నాయి. భారత నౌకలకు వియత్నాం నేవీ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఇరుదేశాల నౌకాదళాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం లక్ష్యంగా రెండు నౌకాదళాల సిబ్బంది స్నేహ పూర్వక వృత్తిపరమైన చర్యలు, డెక్ సందర్శనలు, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రెండు నౌకలు ఏషియన్-ఇండియా మారిటైమ్ ఎక్సర్‌సైజ్ ప్రారంభ ఎడిషన్‌లో సముద్ర సహకారం ప్రోత్సహించడంతో పాటు భారత నౌకాదళాల మధ్య విశ్వాసం పెంపొందించడమే లక్ష్యంగా ప్రణాళికలను రూపొందించాయి.

క్లుప్తంగా...

జస్టిస్ శేషసాయిని కలిసిన మండలి చైర్మన్ మోషేన్‌రాజు



జస్టిస్ ఆకుల వెంకట శేషసాయిని కలిసిన మోషేన్‌రాజు

సాక్షి, భీమవరం: రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ ఆకుల వెంకట శేషసాయిని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు శనివారం కలిశారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలోని జస్టిస్ శేషసాయి స్వగృహంలో ఆయన తండ్రి కొండాజీ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా మోషేన్‌రాజు వెళ్లారు. కొండాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీజే ఆకుల వెంకట శేషసాయిని పరామర్శించారు.

పలువురు ఐఏఎస్‌లు బదిలీ

- బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ వీసీ అండ్ ఎండీగా క్రిస్టి కిషోర్ కుమార్
- పార్వతీపురం మన్యం జిల్లా జేసీగా గోవిందరావు
- ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ జవహర్ రెడ్డి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో పలువురు ఐఏఎస్‌లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న జి. క్రిస్టి కిషోర్ కుమార్‌ను ఏపీ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ అండ్ ఎండీగా నియమించింది. ఏపీ పర్యాటక శాఖలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్)గా పనిచేస్తున్న ఆర్. గోవిందరావును పార్వతీపురం మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్‌గా బదిలీ చేసింది. అన్నమయ్య జిల్లా రాజంపేట సబ్ కలెక్టర్ ఫార్మన్ అహ్మద్ ఖాన్‌ను అదే జిల్లా జేసీ, అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్‌గా నియమించింది. న్యూఢిల్లీలోని ఏపీ భవన్ అడిషనల్ రెసిడెంట్ కమిషనర్‌గా హిమాన్షు కౌశిక్, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా అమ్మిలినేని భారవత్ తేజను నియమించింది. సర్వే ఆఫ్ విలేజెస్ అబడి అండ్ మ్యాపింగ్ విత్ ఇంప్రొవైజ్‌డ్ టెక్నాలజీ ఇన్ విలేజ్ ఏరియా స్పెషల్ కమిషనర్‌గా ఎ.సిరిని నియమించింది. డిప్యుటేషన్‌పై వచ్చిన ఐఆర్‌టీఎస్ అధికారి వి.ఆంజనేయులును ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్‌గా నియమించి, ఆ పదవిలో ఉన్న మరో ఐఆర్‌టీఎస్ అధికారి ఎస్‌పీబీఆర్ కుమార్ లఫింశెట్టిని ఆయుష్ కమిషనర్‌గా బదిలీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఆందోళనకరంగానే ఎంపీ అవినాశ్‌రెడ్డి తల్లి ఆరోగ్యం

కర్నూలు (హాస్పిటల్): కడప ఎంపీ అవినాశ్ రెడ్డి మాతృమూర్తి శ్రీలక్ష్మి ఆరోగ్యం ఇంకా విషమంగానే ఉన్నట్టు వైద్యులు తెలిపారు. శుక్రవారం ఉదయం పులివెందులలోని ఇంట్లో ఆమెకు గుండెనొప్పి రావడంతో కళ్లు తిరిగి కిందపడిపోయారు. వెంటనే స్థానిక ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం కర్నూలు తరలించారు. స్థానిక విశ్వభారతి హాస్పిటల్‌లో ఈసీజీ, 2డీ ఎకో, అవసరమైన రక్త పరీక్షలు నిర్వహించారు. ఈసీజీలో మార్పులతో పాటు కార్డియాక్ ఎంజైమ్స్ పెరగడం, బీపీలో మార్పులు ఉండటంతో ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. శనివారం సైతం శ్రీలక్ష్మికి ఈసీజీ, 2డీ ఎకో నిర్వహించిన అనంతరం యాంజియోగ్రామ్ పరీక్షలు చేశారు. ఇందులో రెండు వాల్వ్‌లు బ్లాక్ అయినట్టు గుర్తించామని కార్డియాలజిస్ట్ డాక్టర్ హితేష్ రెడ్డి తెలిపారు. ట్రోపోనిన్ పెరగడంతో గుండెపోటు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. అందువల్ల కొన్నిరోజుల పాటు ఐసీయూలోనే చికిత్స అందించాల్సి ఉన్నట్టు చెప్పారు. ఆమెకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రత్యేక వైద్యుల బృందం కృషి చేస్తోంది. కాగా, శ్రీలక్ష్మికి అందుతున్న వైద్యసేవలను ఎంపీ అవినాశ్‌రెడ్డి దగ్గరుండి చూసుకుంటున్నారు. ఆయనను నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే బిజేంద్రనాథ్‌రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ కుమార్‌రెడ్డి, కర్నూలు మేయర్ బీవై రామయ్య, కడప మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి పరామర్శించారు.

22న విచారణకు హాజరుకండి

ఎంపీ అవినాశ్‌రెడ్డికి సీబీఐ నోటీసులు!

సాక్షి, హైదరాబాద్: మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసు దర్యాప్తులో భాగంగా ఎంపీ అవినాశ్‌రెడ్డికి సీబీఐ అధికారులు మరోమారు నోటీసులు జారీ చేశారు. ఈనెల 22న కోఠిలోని సీబీఐ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని అవినాశ్‌రెడ్డికి నోటీసులు జారీ చేసినట్టు తెలిసింది. శుక్రవారం సీబీఐ విచారణకు హాజరుకావాలని గతంలో సీబీఐ అధికారులు నోటీసులు జారీ చేశారు. అయితే, తన తల్లి శ్రీలక్ష్మి అస్వస్థతకు గురవడంతో దర్యాప్తునకు హాజరుకాలేనని ఎంపీ అవినాశ్‌రెడ్డి తన న్యాయవాదుల ద్వారా సీబీఐ అధికారులకు లిఖిత పూర్వకంగా సమాచారం అందించారు. దీంతో మారోమారు విచారణకు హాజరు కావాలని ఆయనకు నోటీసులు జారీ చేశారు.

మళ్లీ వస్తున్నాడు.. దొంగ హామీల 'బాబా'

టీడీపీ మేనిఫెస్టో పేరుతో హంగామా.. జనాన్ని వంచించే హామీలతో వస్తున్న చంద్రబాబు



సాక్షి, అమరావతి: ఏవేవో హామీలతో ప్రజలను బుట్టలో వేసుకొని, అధికారంలోకి వచ్చిన తర్వాత అదే ప్రజలను వంచించడంలో సిద్ధహస్తుడుగా పేరొందిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మరోసారి దొంగ హామీలతో మాయ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా పైకి తీసుకొస్తా, టిడ్కో ఇళ్లు పంపిణీ చేస్తా, ఆంధ్రప్రదేశ్ తలరాతను మార్చేస్తా అంటూ ఇప్పటికే రకరకాల మాయ మాటలు చెబుతున్న ఆయన.. మరోసారి ఎన్నికల మేనిఫెస్టో పేరుతో వంచనకు సిద్ధమవుతున్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా మేనిఫెస్టో తయారు చేసే పేరుతో గ్రామ స్థాయి నుంచి అభిప్రాయ సేకరణ అనే డ్రామాకు తెరలేపారు. యువకులు, మహిళలు, నిరుద్యోగుల వంటి వర్గాలను బుట్టలో వేసుకోవాలంటే ఏమేమి హామీలు ఇవ్వాలంటూ మండల, జిల్లా స్థాయి వరకు అభిప్రాయాలు సేకరిస్తున్నారు. ప్రజలను మాయ చేసే మేనిఫెస్టో కోసం ప్రత్యేకంగా వ్యూహకర్తల బృందాన్ని కూడా నియమించి, వారితో అధ్యయనాలు చేయిస్తున్నారు. వీటిన్నింటినీ క్రోడీకరించి, ఈ నెల 27న రాజమండ్రిలో జరిగే టీడీపీ మహానాడులో ట్రైలర్ (శాంపిల్) మేనిఫెస్టోను విడుదల చేస్తారని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. ఆ తర్వాత మరిన్ని వంచనలతో పూర్తిస్థాయి మేనిఫెస్టో రూపొందించాలని చంద్రబాబు భావిస్తున్నారు.

నమ్మకానికి, చంద్రబాబుకు అస్సలే పడదు

ఈ ఎన్నికల మేనిఫెస్టోపై చంద్రబాబు చాలా రోజుల నుంచే పనిచేస్తున్నారు. మేనిఫెస్టో, అందులో హామీలు ఎలా ఉంటే ప్రజలు తనను నమ్మడానికి అవకాశం ఉంటుందో అధ్యయనం చేస్తున్నారు. ఎందుకంటే.. నమ్మకానికి, చంద్రబాబుకు అస్సలు పడదనే అభిప్రాయం ప్రజల్లో బలంగా ఉంది. ఏదైనా ఒక మాట చెబితే దాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అమలు చేసే నేతగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ప్రజల్లో పేరుండగా.. చంద్రబాబుపై మాత్రం అందుకు విరుద్ధమైన అభిప్రాయం ఉంది. చంద్రబాబు ఏ మాట చెప్పినా అది రాజకీయం కోసమే తప్ప ఆచరణలోకి తీసుకురారనే నమ్మకం ప్రజల్లో బలంగా నాటుకుపోయింది. అధికారం కోసం తప్పుడు హామీలతో ప్రజల్ని వంచించిన చరిత్ర ఆయనది. 2014 ఎన్నికల్లో ఇచ్చిన రైతు రుణమాఫీ, డ్వాక్రా మహిళల రుణాల మాఫీ వంటి అనేక హామీలే ఇందుకు ప్రబల నిదర్శనం. రాష్ట్రంలోని రైతులందరి రుణాలు మాఫీ చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఆయన.. ఆ తర్వాత దానికి సవాలక్ష కొర్రీలు వేసి రైతులను నానా ఇబ్బందులు పెట్టారు. అదే విధంగా డ్వాక్రా మహిళలనూ వంచించారు. నిరుద్యోగ భృతి ఇస్తానని యువతను నమ్మించి, ఎన్నికల ఏడాది వరకు దాని గురించి పట్టించుకోలేదు. ఎన్నికలు 6 నెలలు ఉన్నాయనగా దాన్ని తూతూమంత్రంగా అమలు చేసి నిరుద్యోగులను మభ్యపెట్టడానికి ప్రయత్నించారు. ఇంటికో ఉద్యోగం, బాబొస్తేనే జాబు వంటి ఎన్నో హామీలు బుట్టదాఖలయ్యాయి. 2014 ఎన్నికల్లో ప్రజలను మాయ చేసేందుకు 600కి పైగా హామీలతో చంద్రబాబు ఒక పుస్తకాన్నే విడుదల చేశారు. అందులో పది శాతం కూడా అమలు చేయలేదు. ప్రతిపక్షాలు, ప్రజలు వాటి గురించి అడుగుతుండడంతో సమాధానం చెప్పలేక చేతులెత్తేసి తోకముడిచేశారు. చివరికి తెలుగుదేశం పార్టీ వెబ్‌సైట్ నుంచి ఆ మేనిఫెస్టోనే తొలగించేశారు. దాని ఫలితమే 2019 ఎన్నికల్లో ప్రజలు చంద్రబాబును చీదరించుకుని చిత్తుగా ఓడించారు.

ప్రజలను ఎలాగైనా నమ్మించడమే లక్ష్యం

గత ఎన్నికల్లో తనని తిరస్కరించిన ప్రజలను ఎలాగైనా నమ్మించడానికి చంద్రబాబు మాయోపాయం పన్నుతున్నారు. ప్రజలను ఏమార్చే హామీలపై అధ్యయన బృందాలు, వ్యూహకర్తలతో కలిసి కసరత్తు చేస్తున్నారు. అందులో భాగంగానే మహానాడులో శాంపిల్ మేనిఫెస్టోను ప్రజల్లోకి వదిలేందుకు సిద్ధమవుతున్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కొనసాగిస్తానని ఆయన ఇప్పటికే ప్రజలకు నమ్మబలుకుతున్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థపైనా నర్మగర్భంగా ప్రకటనలు చేస్తూ దాన్ని కొనసాగిస్తాననే సంకేతాలు ఇస్తున్నారు. ఇలాంటి పలు ప్రకటనల ద్వారా ఆయా వర్గాలను ఆకర్షించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. వీటిని ముమ్మరం చేసే క్రమంలోనే మేనిఫెస్టో రాజకీయానికి తెరలేపారు. చంద్రబాబు మాయ మాటలు, దొంగ హామీలను ప్రజలు నమ్ముతారా అనే ప్రశ్నకు టీడీపీ నాయకులే నీళ్లు నములుతున్నారు.

40 బైక్‌లు, 1,100 సెల్‌ఫోన్ల స్వాధీనం

పశ్చిమగోదావరి, చిత్తూరు జిల్లాల్లోని బాధితులకు అప్పగింత



పశ్చిమగోదావరి జిల్లాలో స్వాధీనం చేసుకున్న బైకులు



చిత్తూరు జిల్లాలో రికవరీ చేసిన సెల్‌ఫోన్లు

పాలకొల్లు సెంట్రల్/చిత్తూరు అర్బన్: పశ్చిమగోదావరి, చిత్తూరు జిల్లాల్లో జరిపిన వేర్వేరు దాడుల్లో స్వాధీనం చేసుకున్న 1,100 సెల్‌ఫోన్లతో సహా 40 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశాల్లో పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ యు.రవిప్రకాష్, చిత్తూరు జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం రోడ్డులో అయ్యప్పస్వామి ఆలయం వద్ద ఒక బైక్‌పై వస్తున్న ముగ్గురిని శుక్రవారం పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో రాజశేఖర్ గాంధీ, కొల్లి జయరాజు, బొంతు యువకిషోర్ అనే వ్యక్తులు ఎనిమిది బైక్‌లను తామే దొంగిలించినట్లు అంగీకరించారు. వీరితో పాటు కొండేటి నాగరాజు, కొండేటి పవన్, సాయి చంద్రరెడ్డి, కొణుతు వీర వెంకట సత్యనారాయణకు ఈ చోరీల్లో ప్రమేయం ఉందని తేలింది. వివిధ కేసుల్లోని నిందితుల నుంచి మొత్తం 40 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.30 లక్షలు ఉంటుంది. అలాగే, శుక్రవారం 158 సెల్‌ఫోన్లను రికవరీ చేయగా.. మొత్తంగా రూ.90 లక్షల విలువ జేసే 600 ఫోన్లు ఇప్పటివరకు రికవరీ చేసి బాధితులకు అప్పగించారు. అదే విధంగా చిత్తూరు జిల్లాలో రూ.కోటి విలువ జేసే దాదాపు 500 మొబైల్ ఫోన్లను శనివారం బాధితులకు అందజేశారు.

తండ్రి హంతకులకు అండదండలా?

- వివేకా హంతకుడు దస్తగిరి బెయిల్ రద్దు పిటిషన్‌ను వ్యతిరేకించిన సునీత
- వాస్తవాలు వెల్లడించకుండా కట్టడి చేసేందుకే సునీత తాపత్రయం
- తన భర్త, బావ పాత్ర బయటపడకుండా ఉంచాలన్నదే లక్ష్యం

వివాదాస్పదంగా మారిన సునీత వైఖరి

జైల్లో ఉన్న ప్రధాన నిందితుడు ఎర్ర గంగిరెడ్డిని కలిసేందుకు తాజాగా యత్నం

సాక్షి, అమరావతి: వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఆయన కుమార్తె సునీత తీరు మరోసారి వివాదాస్పదమైంది. తండ్రిని హత్యచేసిన వారికి శిక్షలు పడేందుకు పోరాడుతున్నానని చెబుతున్న ఆమె వ్యవహారశైలి మాత్రం అందుకు పూర్తి భిన్నంగా ఉండటం అనేకానేక సందేహాలు లేవనెత్తుతోంది. వివేకాను హత్యచేశానని స్వయంగా ఒప్పుకున్న దస్తగిరికి ఆమె పూర్తి అండదండలు అందిస్తుండటం తెలిసిందే. మరోవైపు.. వివేకా హత్యకేసులో ప్రధాన నిందితుడు ఎర్ర గంగిరెడ్డిని హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలులో కలిసేందుకు సునీత శుక్రవారం ప్రయత్నించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దస్తగిరి బెయిల్ వ్యవహారంలో సునీత వ్యవహారశైలి.. అనంతరం ఎర్ర గంగిరెడ్డిని కలిసేందుకు ఆమె యత్నించడానికి సంబంధం ఉన్నట్లుగా స్పష్టమవుతోంది. తన తండ్రి హత్య కేసులో ప్రధాన నిందితులను ప్రభావితం చేయడం ద్వారా ఈ కేసు దర్యాప్తును పక్కదారి పట్టించేందుకు ఆమె యత్నిస్తున్నట్లుగా స్పష్టమవుతోంది. అసలు వివేకా రెండో వివాహంతో ఆ కుటుంబంలో తలెత్తిన విభేదాలు ఆయన హత్యకు దారితీసి ఉండొచ్చన్న బలమైన ఆరోపణలకు సునీత ప్రస్తుత వ్యవహారశైలి బలం చేకూరుస్తోంది.

హంతకుడు దస్తగిరికి సునీత అండదండలు..

సాధారణంగా తండ్రిని హత్యచేసిన వారిపై ఎవరికైనా ఆగ్రహం ఉంటుంది. కానీ, వైఎస్ వివేకానంద రెడ్డిని స్వయంగా హత్యచేశానని ఒప్పుకున్న దస్తగిరిపై ఆయన కుమార్తె సునీత అంతులేని సానుకూలత ప్రదర్శిస్తున్నారు. సీబీఐ దస్తగిరిని అప్రూవర్‌గా మార్చడాన్ని ఆమె ఏమాత్రం వ్యతిరేకించలేదు. అనంతరం.. బెయిల్ కోసం దస్తగిరి పిటిషన్ వేస్తే సీబీఐ అభ్యంతరం వ్యక్తంచేయలేదు. అంతేకాదు.. సునీత కూడా అతని బెయిల్ పిటిషన్‌ను వ్యతిరేకించలేదు. మరోవైపు.. అసలు హత్యచేసిన దస్తగిరిని అప్రూవర్‌గా మార్చడాన్ని వివేకా పీఏ కృష్ణారెడ్డి న్యాయస్థానంలో సవాల్ చేశారు. అతనికి ఇచ్చిన బెయిల్‌ను రద్దుచేయాలని కూడా కోర్టును కోరారు. కానీ, సునీత వెంటనే ఈ కేసులో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయడం విస్మయపరిచింది. అలాగే, దస్తగిరి బెయిల్‌ను రద్దుచేయాల్సిన అవసరంలేదని ఆమె న్యాయస్థానికి తెలపడం గమనార్హం. అంతేకాదు.. ఈ కేసుకు సంబంధించి కృష్ణారెడ్డికి ఎలాంటి అర్హతలేదని.. బాధితురాలిగా తనకే అది ఉందని ఆమె వాదించారు. దస్తగిరి బెయిల్‌పై బయట ఉండటంపట్ల తనకేమాత్రం అభ్యంతరంలేదని చెప్పుకొచ్చారు. అసలు తన తండ్రిని హత్యచేసిన వ్యక్తి జైలులో ఉండాలని కోరుకోవాల్సిన సునీత.. అతను బయట ఉండాలని ఆశిస్తుండటం వెనుక ఏదో మతలబు ఉందన్నది స్పష్టమవుతోంది.

ఎర్ర గంగిరెడ్డిని కలిసే ప్రయత్నం ఎందుకో!?

ఇక వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ప్రధాన నిందితుడుగా ఉన్న ఎర్ర గంగిరెడ్డిని జైల్లో కలిసేందుకు సునీత ప్రయత్నించడం ఇప్పుడు విస్మయపరుస్తోంది. గంగిరెడ్డిని కలిసేందుకు ఆమె జైలు అధికారులను అనుమతి కోరగా వారు నిరాకరించారు. దాంతో ఆమె తన న్యాయవాది ద్వారా కొన్ని పత్రాలు ఆయన వద్దకు పంపి సంతకాలు తీసుకున్నట్లు సమాచారం. అసలు తన తండ్రి హత్య కేసులో ఏ–1గా ఉన్న గంగిరెడ్డిని సునీత కలిసేందుకు యత్నించడం సందేహాస్పదంగా మారింది. సుప్రీంకోర్టు బెయిల్ రద్దుచేయడంతో ఎర్ర గంగిరెడ్డి పోలీసుల ముందు లొంగిపోయి ప్రస్తుతం జైలులో ఉన్నారు. తాను చెప్పినట్లుగా చెబితే దస్తగిరికి సహకరించినట్లుగానే ఎర్ర గంగిరెడ్డికి సహకరిస్తామని ఆయనకు చెప్పేందుకే సునీత ప్రయత్నించినట్లు సమాచారం.

దస్తగిరి వాంగ్మూలాన్ని బలపర్చాలనే..

నిజానికి.. దస్తగిరి అప్రూవర్‌గా ఇచ్చిన వాంగ్మూలంలో పేర్కొన్న అంశాలతో ఎర్ర గంగిరెడ్డి విభేదించారు. సీబీఐ నమోదు చేసిన దస్తగిరి అప్రూవర్ వాంగ్మూలంలో చెప్పినవన్నీ అవాస్తవాలని ఆయన చెప్పారు. దాంతో దస్తగిరి అప్రూవర్‌గా ఇచ్చిన వాంగ్మూలం అంతా కట్టుకథేనని తేలిపోయింది. ఈ నేపథ్యంలో.. ఎర్ర గంగిరెడ్డిని కలిసి దస్తగిరి అప్రూవర్‌గా ఇచ్చిన వాంగ్మూలంలోని అంశాలను బలపరచాలని ఒత్తిడి చేయడమే సునీత ఉద్దేశంగా తెలుస్తోంది. అందుకోసం ఎర్ర గంగిరెడ్డిని ప్రలోభాలకు గురిచేయడం.. ఆయన బెయిల్‌కు సీబీఐ సహకరించేట్లుగా చేస్తానని హామీ ఇవ్వడం ఆమె ప్రణాళికగా ఉంది. వివేకా హత్య అనంతరం అక్కడ ఆధారాలను ధ్వంసం చేయాలని ఎర్ర గంగిరెడ్డిని సునీత భర్త నర్రెడ్డి రాజశేఖరరెడ్డి, బావ శివప్రకాశ్‌రెడ్డి ఆదేశించారు. ఇదే అంశం సునీత, ఆమె భర్తకు ప్రతికూలంగా మారింది. ఈ విషయంలో మాట మార్చాలని.. ఆధారాల ధ్వంసంతో తన భర్తకు సంబంధంలేదని ఎర్ర గంగిరెడ్డితో చెప్పించాలన్నది సునీత ఉద్దేశం. తాను చెప్పినట్లు చేస్తే ఎర్ర గంగిరెడ్డికి బెయిల్ వచ్చేందుకు సహకరిస్తామని ఆమె హామీ ఇచ్చేందుకు యత్నించినట్లు తెలిసింది.

వేళ్లన్నీ సునీత, ఆమె భర్తవైపే..

ఈ మొత్తం పరిణామాలతో వివేకా హత్యకేసు దర్యాప్తును ప్రభావితం చేసేందుకు సునీత ప్రయత్నిస్తున్నారన్నది స్పష్టమైంది. ఆమె ఎందుకు హంతకులకు కొమ్ముకాస్తూ మరీ హత్య కేసు దర్యాప్తు దారి మళ్లించేందుకు యత్నిస్తున్నారన్నది కీలక ప్రశ్నగా మారింది. ఎందుకంటే.. వివేకా రెండో వివాహంతో ఆ కుటుంబంలో ఆస్తి, రాజకీయ వారసత్వ విభేదాలు తలెత్తాయన్నది బహిర్గతమైంది. ఈ నేపథ్యంలో.. వివేకా హత్యకు గురికావడంతో ఆయన సొంత కుటుంబ సభ్యులపై సందేహాలు వ్యక్తమయ్యాయి. వివేకా హత్య తరువాత ఆయన రాసిన లేఖ, సెల్‌ఫోన్లను పోలీసులకు వెంటనే ఇవ్వకుండా గోప్యంగా ఉంచమని పీఏ కృష్ణారెడ్డితో సునీత, ఆమె భర్త నర్రెడ్డి రాజశేఖరరెడ్డి చెప్పారు. ఇదే అంశంపై సీబీఐ ఇటీవల వారిని విచారించింది కూడా. నర్రెడ్డి శివప్రకాశ్‌రెడ్డి ఆదేశాలతోనే వివేకా హత్య స్థలంలో ఆధారాల ధ్వంసం చేశారన్నది వెల్లడైంది కూడా. వివేకా రాజకీయ ప్రత్యర్థులైన టీడీపీ నేత బీటెక్ రవి, అప్పటి టీడీపీ ప్రభుత్వంలో మంత్రి ఆదినారాయణరెడ్డితో సునీత భర్త నర్రెడ్డి రాజశేఖరరెడ్డి, బావగారు శివప్రకాశ్‌రెడ్డి అత్యంత సన్నిహితంగా ఉంటున్నారన్నది కూడా బహిరంగ రహస్యంగా మారింది.

వాస్తవాలు వెల్లడి కాకూడదనే..

ఈ నేపథ్యంలో.. వివేకా హత్య కేసులో సునీత భర్త నర్రెడ్డి రాజశేఖరరెడ్డి, బావ శివప్రకాశ్‌రెడ్డిల పాత్ర ఉందనే వాదన బలపడుతోంది. అంటే ఈ కేసులో వారిని నిందితులుగానే భావించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాబట్టి తాము బాధితులమని.. తమకే అర్హత ఉందని చెప్పేందుకు వారు నైతిక హక్కు కోల్పోయారు. మరోవైపు.. ఎర్ర గంగిరెడ్డి సీబీఐ ముందు నిజాలు వెల్లడిస్తే తమ కుటుంబానికి ఇబ్బందిగా మారుతుందని సునీత ఆందోళన చెందుతున్నారు. అందుకే వాస్తవాలు వెల్లడించకుండా కట్టడి చేసేందుకే ఎర్ర గంగిరెడ్డిని కలిసేందుకు సునీత యత్నించినట్లు స్పష్టమవుతోంది.

ముస్లింలకు ప్రభుత్వ వరాలు

- హజ్ యాత్రికులకు రూ.14.51 కోట్ల సాయం
- గుంటూరులో ఉర్దూ యూనివర్సిటీ శాఖ ఏర్పాటు
- కర్నూలు ఉర్దూ యూనివర్సిటీలో మౌలిక వసతులకు రూ.51.40 కోట్లు
- 175 మదర్సాలలో టీచర్ల నియామకం
- సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలిపిన ముస్లిం నాయకులు



మైనారిటీ శాఖ ముఖ్య కార్యదర్శి ఇంతియాజ్‌తో ముస్లిం నాయకులు


సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని ముస్లింలకు అనేక వరాలు ఇవ్వడంతోపాటు వారిని విద్యావంతుల్ని చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని ముస్లిం నాయకులు కితాబిచ్చారు. ముస్లింల కోసం రాష్ట్ర ప్రభుత్వం విద్యాపరంగా అనేక నిర్ణయాలు తీసుకోవడంపై పలువురు ముస్లిం నాయకులు ఏపీ మైనార్టీ శాఖ ముఖ్యకార్యదర్శి ఏఎండీ ఇంతియాజ్ అహ్మద్‌ను శనివారం విజయవాడలో కలిసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఇష్టాగోష్టి సమావేశంలో ముస్లింల విద్యకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, నిధుల విడుదల తదితర విషయాలను ఇంతియాజ్ వారికి వివరించారు. కర్నూలులోని అబ్దుల్ హఖ్ ఉర్దూ యూనివర్సిటీలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సీఎం వైఎస్ జగన్ రూ.51.40 కోట్లు మంజూరు చేశారన్నారు. దీంతోపాటు గుంటూరులో అబ్దుల్ హఖ్ ఉర్దూ యూనివర్సిటీ శాఖ ఏర్పాటుకు సీఎం జగన్ అనుమతి ఇచ్చారన్నారు. ఇప్పటికే ఉర్దూను రెండో అధికార భాషగా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఎంఏ ఉర్దూ తరగతులు నిర్వహించేలా ఆదేశాలు ఇచ్చారన్నారు. రానున్న రోజుల్లో ఎంఏ అరబిక్ ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు. రాష్ట్రంలోని 175 మదర్సాలలో ఆధునిక విద్య (మోడ్రన్ ఎడ్యుకేషన్) బోధించేందుకు అవసరమైన టీచర్ల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. ప్రభుత్వ ఉర్దూ స్కూళ్లలో టీచర్ల నియామకాలకు నిధులు రూ.17 కోట్లు మంజూరు చేసిందని ఇంతియాజ్ వివరించారు.

'గత ప్రభుత్వం ఎంతో వివక్ష చూపింది'

ముస్లిం నాయకులు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం మైనార్టీలపై తీవ్రమైన వివక్ష చూపిందని, కనీసం ముస్లింల సమస్యలు చెప్పుకోవటానికి కూడా అవకాశం లేని పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో చివరకు మైనార్టీ శాఖను కూడా వారికి కాకుండా చేసారన్నారు. తమ సమస్యలపై ఎప్పటికప్పుడు సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటున్న సీఎం వైఎస్ జగన్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. హజ్ యాత్రికులపై పడుతున్న అదనపు భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ రూ.14.51 కోట్లు విడుదల చేయడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఇందుకు చొరవ చూపిన ఉప ముఖ్యమంత్రి బీఎస్ అంజాద్ బాషా, ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి ఏఎండీ ఇంతియాజ్ అహ్మద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ మునీర్ అహ్మద్, మజ్లిసుల్ ఉలేమా ప్రతినిధులు ముఫ్తి అబ్దుల్ బాసిత్, ముఫ్తి యూసుఫ్, ముఫ్తి హబీబ్ మౌలానా, డాక్టర్ ఇషాక్, మౌలానా ఫారూఖ్ సిద్దిఖ్, కృష్ణా జిల్లా ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ రెహమాన్, ముస్లిం అడ్వకేట్స్ అసోసియేషన్ కార్యదర్శి అబ్దుల్ మతీన్, మహమ్మద్ ఖలీలుల్లా, షఫీ అహ్మద్ పాల్గొన్నారు.

కిడ్నీ బాధితులను పట్టించుకోని చంద్రబాబు


రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని



ఎ.కొండూరు: గత టీడీపీ పాలనలో కిడ్నీ బాధితులను చంద్రబాబు పట్టించుకోలేదని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ.కొండూరులో నూతనంగా నిర్మించిన డయాలసిస్ కేంద్రాన్ని ఆమె శనివారం ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎ.కొండూరు మండలంలోని 15 గిరిజన తండాల్లో గత కొన్ని దశాబ్దాలుగా కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న రోగుల కష్టాలు చంద్రబాబుకు కనబడలేదా.. అని ప్రశ్నించారు. వైద్యం అందించాలనే కనీస ఆలోచన లేకపోవడం దౌర్భాగ్యమన్నారు. గత చంద్రబాబు పాలనలో ఎ.కొండూరు, ఉద్దానం ప్రాంతాల్లో డయాలసిస్ యూనిట్లు ఏర్పాటు చేయాలని గానీ, ఆరోగ్య శాఖలో పోస్టులు భర్తీ చేయాలని గానీ ఆలోచన చేయలేదని, కిడ్నీ బాధితులకు కనీసం పింఛన్లు కూడా ఇవ్వలేదన్నారు. అసలు తాగునీరు సమస్య పరిష్కారంపైనే దృష్టిపెట్టలేదన్నారు. చంద్రబాబుకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మంత్రి రజిని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి, ఏపీ వీవీపీ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ జె.నివాస్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ రామిరెడ్డి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు వ్యాఖ్యలపై నిరసనల వెల్లువ

- పేదల ద్రోహి చంద్రబాబు అని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల ఆగ్రహం
- వివిధ ప్రాంతాల్లో చంద్రబాబు దిష్టిబొమ్మల దహనం



పాదయాత్ర చేస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

కావలి/వేమూరు/ఏర్పేడు/చీపురుపల్లి: పేదలకు స్థలాలు, ఇళ్లు ఇస్తుంటే ఓర్వలేని చంద్రబాబు పేదల ద్రోహిగా మారి వారిపై అక్కసు వెళ్లగక్కుతున్నారంటూ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్రంలో పలుచోట్ల శనివారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు సెంటు స్థలం ఇచ్చి, ఇళ్లు నిర్మించి ఇస్తుంటే చూసి ఓర్వలేని చంద్రబాబు సెంటు స్థలంలో సమాధులు కట్టుకోవాలా... అంటూ అహంకారపూరితంగా మాట్లాడుతున్నాడని నాయకులు ఈ సందర్భంగా మండిపడ్డారు. బాపట్ల జిల్లా వేమూరులో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ నుంచి కొల్లూరు అనంత భోగేశ్వరస్వామి ఆలయం వరకు పేదలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు శనివారం పాదయాత్ర జరిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేదలకు అమరావతి ప్రాంతంలో నివసించడానికి అర్హత లేదా.. అని ప్రశ్నించారు. చంద్రబాబుకు దేవుడు మంచి బుద్ధి ప్రసాదించాలని పాదయాత్ర చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఉడా చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన అధ్యక్షులు మేరుగు చందన్‌నాగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు, ఎంపీపీ యల్లమాటి మోహనరావు పాల్గొన్నారు.

కావలిలో దిష్టిబొమ్మ దహనం

పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కార్యాలయం నుంచి ట్రంక్ రోడ్డు మీదగా ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం చంద్రబాబు దిష్టిబొమ్మను దహనం చేశారు. పేదలు అప్రమత్తంగా ఉండి చంద్రబాబుకు సరైన సమయంలో సరైన గుణపాఠం చెప్పాలని నాయకులు కోరారు. పేదలందరికీ చంద్రబాబు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, జెడ్పీటీసీ సభ్యుడు జంపాని రాఘవులు గౌడ్, నాయకులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కనమర్లపూడి వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు. చంద్రబాబు వ్యాఖ్యలకు నిరసనగా ఒంగోలు చర్చి సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు క్యాండిల్ ర్యాలీ చేశారు. చంద్రబాబు వ్యాఖ్యలను నిరసిస్తూ తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం పల్లంపేటలో గ్రామస్తులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించారు. ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక చంద్రబాబు నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. బడుగు, బలహీన వర్గాలను అవమానించే విధంగా మాట్లాడటం మానుకోవాలన్నారు.

'చంద్రబాబును అరెస్ట్ చేయాలి'

పేదలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల స్థలాలు, ఇళ్లపై అపహేళన చేస్తూ మాట్లాడిన చంద్రబాబుపై కేసు నమోదు చేసి తక్షణం అరెస్ట్ చేయాలని కోరుతూ విజయనగరం జిల్లా చీపురుపల్లి పోలీస్ స్టేషన్‌లో వైఎస్సార్‌సీపీ నాయకులు, ఇళ్ల లబ్ధిదారులు శనివారం ఫిర్యాదు చేశారు. పేదల ఇళ్లను సమాధులతో పోల్చడాన్ని తప్పుబట్టారు. ఫిర్యాదు చేసిన వారిలో చీపురుపల్లి మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, బెల్లాన వంశీకృష్ణ ఉన్నారు.



నా కుమారుడా, బుద్ధి నిన్ను కాపాడును. వివేచన నీకు కావలి కాయును.

– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మ ఋతువు, జ్యేష్ఠ మాసం, **తిథి:** శు. విదియ రా.9.11 వరకు, తదుపరి తదియ, **నక్షత్రం:** రోహిణి ఉ.8.26 వరకు, తదుపరి మృగశిర, **వర్జ్యం:** ప.2.22 నుండి 4.04 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.38 నుండి 5.31 వరకు, **అమృతఘడియలు:** ఉ.5.06 నుండి 6.46 వరకు.

సూర్యోదయం : 5.30
సూర్యాస్తమయం : 6.22
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

డి.కె. శివకుమార్ (డిప్యూటీ సీఎం) రాయని డైరీ

మాధవ్ శింగరాజు

"లియో టాల్‌స్టాయ్ ఏమన్నారో తెలుసా శివకుమార్?"

మల్లికార్జున ఖర్గే నన్ను ఈ ప్రశ్న అడుగుతున్న సమయంలో ఆయన చేతిలో లియో టాల్‌స్టాయ్ రాసిన పుస్తకమేదీ లేదు.

"ఖర్గేజీ! నేను పుస్తకాలు చదవను. సినిమాలు చూస్తాను. సినిమాలు కూడా అన్నీ చూడను. అమితాబ్ ఉండాలి. లేదంటే మాధురీ దీక్షిత్ ఉండాలి. వాళ్లవి మాత్రమే చూస్తాను. లియో టాల్‌స్టాయ్ ఏమన్నారో తెలుసుకోవడంలో నాకు అనాసక్తి వంటిదేమీ లేదు కానీ, ప్రస్తుతానికైతే – సోనియాజీ ఏమన్నారో, రాహుల్ గాంధీ ఏమన్నారో తెలుసుకోవాలని ఉంది.." అన్నాను.

ఆ మాటకు ఖర్గే భావయుక్తంగానో, భావగర్భితంగానో నవ్వారు.

"పోనీ, మీ మనసులోని మాట చెప్పండి ఖర్గేజీ. సీఎంగా నేను సిద్దరామయ్యకు ఈక్వల్ కాదని, కేవలం సీక్వెల్‌ను మాత్రమేనని మీకెందుకు అనిపించింది?" అని అడిగాను.

"అలా ఎందుకు అనుకుంటాను శివకుమార్! నాకు మీరిద్దరూ రెండు కళ్ల వంటివారు తెలుసా?" అన్నారు ఖర్గే!



"అయితే మీరు మీ ఒక కన్నును ఐటీసీ మౌర్య హోటల్‌లో గుట్టుగా వేచి ఉండమని చెప్పి, మీ ఇంకో కన్నును ఢిల్లీ పార్టీ ఆఫీస్‌లో మీ ఎదురుగా కూర్చోబెట్టుకుని... 'లియో టాల్‌స్టాయ్ ఏమన్నారో తెలుసా శివకుమార్?' అని ఎందుకు అడుగుతున్నారు ఖర్గేజీ!" అని ఆవేదనగా ప్రశ్నించాను.

"ప్రశ్నించడానికి వీల్లేని సమాధానాలు కొన్ని ఉంటాయి శివకుమార్.." అన్నారు ఖర్గే.

"మీకిది న్యాయమేనా ఖర్గేజీ?! కాంగ్రెస్ విజయానికి పీసీసీ ప్రెసిడెంటుగా నేను చేసిందేమీ లేదంటారా? ఒక్కసారి కూడా సీఎంగా లేని వారిని వదిలేసి, ఆల్రెడీ ఒకసారి సీఎంగా ఉన్న వారినే మళ్లీ సీఎంని చేస్తారా? సిద్దరామయ్యకు పదేళ్ల తర్వాత 85 ఏళ్లు. ఇరవై ఏళ్ల తర్వాత 95 ఏళ్లు వచ్చినా కూడా 2033లో, 2043లో మళ్లీ మళ్లీ ఆయన్నే సీఎంని చేస్తూ పోతారా!" అని అడిగాను.

ఖర్గే మౌనంగా నా వైపు చూశారు.

"నా కథ చెబుతాను వింటావా శివకుమార్?" అన్నారు.

అలా అంటున్నప్పుడు ఆయనలో నాపై వాత్సల్యం వంటిదేదో లీలగా కదలాడింది!

"1999లో నేనూ నీలాగే సీఎంని అవుదామనుకున్నా. ఎస్.ఎం.కృష్ణ అయ్యారు. 2004లో నేనూ నీలాగే సీఎంని అవుదామనుకున్నా. ధరమ్‌సింగ్ అయ్యారు. 2013లో నేనూ నీలాగే సీఎంని అవుదామనుకున్నా. సిద్దరామయ్య అయ్యారు. ఇప్పుడు కూడా చూడు..." అంటూ మాట పూర్తి చేయకుండా మధ్యలోనే ఆగిపోయారు ఖర్గే.

ఆయన చెప్పదలచుకున్నది నేను ఊహించగలిగాను. సీఎంలని డిసైడ్ చేసే 'పార్టీ అధ్యక్షుడు' అయ్యారే కానీ, ఎవర్ని సీఎంని చేయాలో నిర్ణయించే స్వేచ్ఛలేని 'పార్టీ పెద్ద'గా మాత్రమే ఆయన మిగిలిపోయారు.

ఆ పెద్దాయన కళ్లలోకి నేను సానుభూతిగా చూడలేకపోయాను. ఎందుకో ఆ క్షణంలో ఆయన్ని సంతోషపెట్టడం నా ధర్మం అనిపించింది.

"లియో టాల్‌స్టాయ్ ఏమన్నారో నాకు తెలుసుకోవాలని ఉంది ఖర్గేజీ.." అన్నాను.

తక్షణం నాకు తెలియజెప్పాలన్న గొప్ప తపనతో ఆయన కళ్లు మెరిశాయి.

"అత్యంత శక్తిమంతమైన ఇద్దరు యోధులు... 'సహనం', 'సమయం' అట శివకుమార్. ఎంత బాగా చెప్పారో కదా టాల్‌స్టాయ్!" అన్నారు ఖర్గే.

"అవునా ఖర్గేజీ!" అన్నాను.

"మొదట నాకూ తెలీదు శివకుమార్! టాల్‌స్టాయ్ అలా అన్నారని రాహుల్ బాబు అప్పుడప్పుడు అంటుంటే విని అది నా మనసులో పడిపోయింది.." అన్నారు ఖర్గే.

టాల్‌స్టాయ్ ఏమన్నారో తెలుసుకోవడం మంచిదైంది. నా గురించి రాహుల్, సోనియాజీ ఏమన్నారో చెప్పమని ఖర్గేజీని పదే పదే అడిగి ఆయన్ని ఇబ్బంది పెట్టే బాధ నాకు తప్పింది!

'అన్నమయ్య'పై అన్ని అబద్ధాలా?





పులపత్తూరు గ్రామంలో వివిధ దశల్లో ఉన్న గృహాల నిర్మాణాల పనులు

కొనసాగుతున్న పింఛా ప్రాజెక్టు పనులు.. వరద బాధిత గ్రామాల ప్రజలతో మాట్లాడుతున్న కలెక్టర్, ఇతర అధికారులు

- ఏడాదిన్నర కిందట ప్రాజెక్టుకు ఊహించని స్థాయిలో ఆకస్మిక వరద
- అన్ని విధాలుగా ఆదుకున్న ప్రభుత్వం.. హామీలన్నీ అమలు
- 412 మంది అర్హులకు ఇళ్ల మంజూరు.. వివిధ దశల్లో నిర్మాణాలు
- మరో నెల రోజుల్లో 140 వరకూ పూర్తికానున్న ఇళ్లు
- ఇళ్లు తప్ప అన్ని హామీలూ ఇప్పటికే నెరవేర్చిన ప్రభుత్వం
- వీటన్నిటినీ వదిలిపెట్టి... 'ఈనాడు' విషపు రాతలు
- రక్షణ గోడ కట్టకున్నా.. దాన్లో అవినీతి అంటూ అబద్ధాలు
- ఇసుక మేటలు తొలగించినా... ఇంకా ఉన్నట్టుగా రాతలు
- తమకు జరిగిన మేలును స్వయంగా వివరించిన బాధితులు

ఏది నిజం?

గ్లాసులో 80 శాతం నిండుగా ఉన్నా.. పైనున్న ఆ 20 శాతం ఖాళీని చూపిస్తూ... 'ఖాళీ గ్లాసు' అని ప్రచారం చేసే వాళ్లను ఏమనుకోవాలి? ఇచ్చిన మాట ప్రకారం అన్నీ చేసినా... కొనసాగుతున్న ఒకటి రెండు పనులను చూపించి ఇంకా ఏమీ కాలేదంటూ విషం చిమ్మే మాయావులను ఏమనుకోవాలి?

సమాధానం ఒక్కటే!. దాన్ని 'ఈనాడు' పత్రిక అనుకోవాలి. అంతే!!. శనివారంనాడు "హామీల గట్టుపై కన్నీటి వేదన.." అంటూ ఈనాడు రాసిన 'కథనం' ఇలాంటిదే. శవాల గుట్టపై సంపద వెతుక్కునే రామోజీరావు తత్వానికి మచ్చుతునక ఈ కథనం. ఊహించని విపత్తులో నష్టపోయిన జనాన్ని సర్కారు అడుగడుగునా ఆదుకుంది. మృతుల కుటుంబాలకు తక్షణం రూ.5 లక్షల చొప్పున అందజేసింది. క్షతగాత్రులకూ పరిహారం చెల్లించింది. ఇక అర్హులైన వారికి ఉద్యోగ మేళాలు నిర్వహించి ఉద్యోగాలు కల్పించటమే కాక నగదు సాయమూ అందించింది. పొలాల్లోని ఇసుక మేటలు తానే తొలగించింది. ఒకవేళ రైతులు తొలగించుకున్న పక్షంలో హెక్టారుకు రూ.12,500 చొప్పున చెల్లిస్తామని చెప్పి... చెల్లించింది. నష్టానికి తక్షణ పరిహారం చెల్లించటమే కాక... బాధితులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేసింది. అర్హుల కోసం 412 ఇళ్ల నిర్మాణమూ మొదలు పెట్టింది. మరో నెల రోజుల్లో 140 ఇళ్లు పూర్తికానున్నాయి. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. ఇవీ.. కడప జిల్లా అన్నమయ్య ప్రాజెక్టు వరద బాధితుల సహాయానికి సంబంధించిన వాస్తవాలు. కానీ రామోజీరావు రాసిన కథనంలో ఈ వాస్తవం ఒక్కటీ లేదు. ప్రతి అంశానికీ తనదైన రంగేసి మరీ విషం చిమ్మారు.

ఈ రాతల్లోని నిజానిజాలివిగో...

ఏడాదిన్నర కిందట 2021 నవంబర్లో కడప జిల్లాలోని అన్నమయ్య ప్రాజెక్టులోకి ఊహించని వరద పోటెత్తింది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు ఉవ్వెత్తున వరద నీరు తరలివచ్చింది. ఎగువనున్న పింఛా ప్రాజెక్టు మట్టి కట్టలు తెగిపోయాయి. ఆ వరద ప్రభావం అన్నమయ్య ప్రాజెక్టుపై పడింది. అప్పటికే నిండు కుండలా ఉన్న ప్రాజెక్టుకు అదనపు నీరు ఉవ్వెత్తున చేరటంతో అన్నమయ్య ప్రాజెక్టు కరకట్టలు తెగిపోయి ఒక్కమారుగా ఉపద్రవం ముంచెత్తింది. వరదనీరు బీభత్సం సృష్టించింది. ఆ రోజు 2021 నవంబరు 19న కార్తీక పౌర్ణమి కావడంతో.. ఉదయాన్నే అక్కడి శివాలయానికి వెళ్లిన గ్రామీణులను వరద చుట్టుముట్టింది. నీటి ఉధృతిలో కొందరు కొట్టుక పోయారు. మూగ జీవాలు మరణించాయి. ఊళ్లు మునిగిపోయాయి. యావత్తు జిల్లా అదిరిపడిన ఇంతటి తీవ్ర విపత్తును... ప్రభుత్వం తక్షణం స్పందించి సమర్థంగా ఎదుర్కొంది.

యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు...

వరద నీటిలో చిక్కుకొని సర్వస్వం కోల్పోయిన బాధితులకు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు అందాయి. వరద బాధిత గ్రామాల్లో సహాయక చర్యలకు ఆటంకం కలగకూడదని భావించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి... 10 రోజుల తరవాత డిసెంబర్ 2న వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. మందపల్లె, పులపత్తూరు గ్రామాల్లో వరద బాధితులను స్వయంగా కలిశారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున 33 మందికి రూ.1.65 కోట్లు పరిహారం చెల్లించారు. కొద్దిరోజుల్లోనే ఈ చెల్లింపులూ పూర్తయ్యాయి. వరదలు కారణంగా ఇళ్లు కోల్పోయిన వారికి ఒక్కొక్క ఇంటికి రూ.95,100 చొప్పున 453 ఇళ్లకు రూ.4.30 కోట్లు వెంటనే చెల్లించారు. పాక్షికంగా దెబ్బతిన్న 601 ఇళ్లకు రూ.5,200 చొప్పున నష్టపరిహారం అందించారు. అది కూడా అందరికీ అందింది. ఇక మందపల్లె, పులపత్తూరు, తొగురుపేట, శేషమాంబపురం, గుండ్లూరు గ్రామాల్లో దాదాపు 376 పశువులు చనిపోయాయి. వాటికి రూ.1.41 కోట్ల పరిహారం చెల్లించారు. హార్టికల్చర్, అగ్రికల్చర్ పంటలు నష్టపోయిన 2,196 మంది రైతులకు రూ. 3.05 కోట్లు పరిహారం దక్కింది. 21రోజులు పాటు 9 క్యాంపుల ద్వారా 5వేల మందికి పునరావాసం కల్పించారు. వీటిలో ఏ ఒక్కటీ జాప్యం కాలేదు. అన్ని చెల్లింపులూ కొద్దిరోజుల్లోనే పూర్తయ్యాయి.

పులపత్తూరు లేఅవుట్‌లో 412 ఇళ్లు మంజూరు....

వరద బాధితులకు పటిష్ఠమైన ఇళ్లు నిర్మించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం 412 మంది అర్హులకు ఇళ్లను మంజూరు చేసింది. వాటన్నిటికీ మ్యాపింగ్, జియోట్యాగింగ్, రిజిస్ట్రేషన్ పూర్తయ్యాయి. వాటిలో 107 ఇళ్లు రూఫ్ లెవెల్ పూర్తి చేసుకున్నాయి. మరో 32 ఇళ్లు ఆర్సీ లెవెల్ చేరాయి. త్వరలో శ్లాబ్‌లు ఏర్పాటు చేసేందుకు యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఇవన్నీ ఒకటి రెండు నెలల్లో పూర్తికాబోతున్నాయి. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. వీలైనంత త్వరగా వాటిని కూడా పూర్తి చేస్తామని, అర్హులందరికీ వీలైనంత వేగంగా ఇళ్లు అందిస్తామని కలెక్టర్ గిరీషా బాధితులకు స్పష్టం చేశారు కూడా.

డ్వాక్రా గ్రూపులకు రూ. 8.98 కోట్ల రుణమాఫీ...

వరద ప్రభావిత గ్రామాల్లో డ్వాక్రా మహిళల రుణాలు మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. పొలాల్లో ఉన్న ఇసుక మేటలు తొలగిస్తామని చెప్పారు. అర్హులకు ఇళ్లు, ఉచిత పట్టాలు ఇస్తామన్నారు. అలాగే మృతి చెందిన వారి కుటుంబాలకు వారం, పది రోజుల్లోనే 33 మందికి సంబంధించి ఒక్కొక్కరికి రూ.5 లక్షలు చొప్పున రూ.1.65 కోట్లు పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఇవన్నీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నెరవేర్చారు. అలాగే డ్వాక్రా మహిళల రుణాలు మాఫీ చేశారు. 189 గ్రూపుల సభ్యులకు రూ.8.98 కోట్ల రుణాలను మాఫీ చేశారు. సమీపంలోని పాలేశ్వరస్వామి ఆలయం (శివాలయం) నిర్మాణం కూడా టీటీడీ ద్వారా దాదాపు పూర్తయ్యింది.

అన్నమయ్య, పింఛా ప్రాజెక్టులకు కొత్త రూపు...

అన్నమయ్య, పింఛా ప్రాజెక్టులకు పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త రూపు తీసుకువస్తోంది. పటిష్ఠమైన సిమెంట్ ప్రొటెక్షన్ వాల్స్ ఏర్పాటుతో పాటు ఏకకాలంలో అన్నమయ్య నుంచి 5.60 లక్షల క్యూసెక్కులు నీరు డిశ్చార్జి చేసేలా రూపొందించారు. ఇదివరకూ 5 గేట్లు మాత్రమే ఉన్నాయి. వాటి ద్వారా 2.17 లక్షల క్యూసెక్కులు మాత్రమే విడుదల చేసే వెసులుబాటు ఉండేది. వాటి స్థానంలో 25 గేట్లు ఏర్పాటు చేసి 5.6 లక్షల క్యూసెక్కుల నీరు డిశ్చార్జి చేసేలా విస్తారమైన స్పిల్‌వే ఏర్పాటు చేస్తున్నారు. ఆ మేరకు రూ. 660 కోట్లుతో పనులు చేసేందుకు టెండర్లు ఖరారయ్యాయి కూడా. టెండరు దక్కించుకున్న కంపెనీతో నెలన్నర కిందట అగ్రిమెంటు కూడా పూర్తయింది. ఆ మేరకు కాంట్రాక్టు సంస్థ డిజైన్ రూపొందించాల్సి ఉంది. పింఛా ప్రాజెక్టుకు సైతం రూ.68 కోట్లుతో టెండర్లు పూర్తయ్యాయి. ఈ సంస్థతోనూ నెలన్నర కిందట అగ్రిమెంటు పూర్తి కాగా... పనులు మొదలై దాదాపు 20 శాతం అయ్యాయి కూడా. ఇవన్నీ క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న వాస్తవాలు. కానీ వీటితో పనిలేని 'ఈనాడు' మాత్రం యథాప్రకారం బురద జల్లటానికే ప్రాధాన్యమిచ్చింది.

హవ్వా...రక్షణ గోడలో అవినీతా? ఇదెక్కడి నీతి?

రూ.3 కోట్లతో రక్షణ గోడ నిర్మించారని, అందులో వైఎస్సార్‌సీపీ నేతలు అవినీతికి పాల్పడి నాసిరకం నిర్మాణాలు చేపట్టారని రామోజీరావు రాసి పారేశారు. నిజానికి 'ఈనాడు'కు గానీ, రామోజీరావుకు గానీ వాస్తవాలతోను, క్షేత్రస్థాయి అంశాలతోను సంబంధం లేదు కాబట్టి ఏదైనా రాసేస్తారు. ఎందుకంటే వాస్తవానికి అక్కడ రక్షణ గోడలే ఏర్పాటు చేయలేదు. గ్రామాల్లో తెగిపోయిన ప్రొటెక్షన్ వాల్ మరమత్తులు మాత్రం చేశారు. కానీ చేయని పనిని చేసినట్లు, అందులో అవినీతికి పాల్పడినట్లు రాయటమేంటని ఇరిగేషన్ ఈఈ వెంకట్రామయ్య తీవ్రంగా విమర్శించారు.

ఇసుక మేటలు తొలగింపు...

వరద ప్రభావిత ప్రాంతాల్లోని పొలాల్లో ఇసుకమేటలు తామే తొలగిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఆ మేరకు తొలగించారు కూడా. రైతుల పొలాల్లో పూర్తిగా తొలగించగా... 20 శాతం పోరంబోకు, ప్రభుత్వ భూముల్లో ఇసుక మేటలున్నాయి. వాటిలో ఉన్న ఇసుకను కావాల్సిన రైతులు ఎగువ ప్రాంతంలో ఉన్న తమ పొలాలకు తరలించుకుంటున్నారు. కానీ రామోజీ మాత్రం ఇసుక మేటలు తొలగించనట్లే వండేశారు.

ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకున్నాం



అన్నమయ్య, పింఛా డ్యాములు తెగిపోయి వరద తాకిడికి గురైన గ్రామాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంది. విపత్తు తలెత్తిన మర్నాటి నుంచే యంత్రాంగం యావత్తూ అక్కడే ఉండి ఆర్థికసాయం మొదలు అన్ని సహాయక చర్యలూ చేపట్టింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నింటినీ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేసింది. మందపల్లె, పులపత్తూరు, తొగురుపేట, గుండ్లూరు గ్రామాలకు సంబంధించి 186 మంది ఇల్లు కట్టించాలని కోరారు. వారికి పూర్తి స్థాయిలో కట్టిస్తున్నాం. ఇప్పటికే 140 మంది గృహాలు రూఫ్ లెవల్‌కు వచ్చాయి. మరో నెలరోజుల్లోపు అందరి గృహాలు పూర్తవుతాయి. 42 మంది తాత్కాలికంగా గుడారాల్లో ఉంటున్నారు. వారిక్కూడా పూర్తి స్థాయిలో ప్రభుత్వమే సౌకర్యాలు కల్పించింది. ఇప్పటివరకు వరద తాకిడికి మృతి చెందిన వారికి పరిహారం, మూగజీవాల మృతి, ఇసుక మేటల తరలింపు, ఇతరత్రా సదుపాయాల కల్పనకు రూ. 22 కోట్ల మేరకు ఖర్చు చేశాం. జాబ్‌మేళాల ద్వారా 325 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. అందులో కొందరు వెళ్లారు... మరికొందరు వెళ్లలేదు. వరదతో మృతి చెందిన వారి కుటుంబాల్లో తొమ్మిది మందికి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు ఇచ్చాం. 80 శాతం పొలాల్లో ఇసుక మేటలను ప్రభుత్వమే తొలగించింది. సాగుకు అనుకూలంగా మార్చింది. మరో 20 శాతం ప్రభుత్వ పోరంబోకు భూములు, ఇతర భూములు కలిగిన వారు మేమే తొలగించుకుంటామని చెబితే వారికి అవకాశమిచ్చాం. పలుమార్లు నేనే వెళ్లి పరిశీలిస్తూ బాధితులకు సమస్యలు రాకుండా చూశా. అన్నమయ్య, పింఛా ప్రాజెక్టుల నూతన నిర్మాణాలకు వేగంగా చర్యలు చేపడుతున్నాం.

– పీఎస్ గిరీషా, జిల్లా కలెక్టర్, అన్నమయ్య జిల్లా

రోడ్లు పూర్తయ్యాయి.. ఇళ్లు అవుతున్నాయి..



పులపత్తూరు గ్రామంలో అన్ని సౌకర్యాలు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. రూ.50 లక్షలతో పొలాలను కనెక్ట్ చేయటానికి రోడ్లు వేశారు. విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నారు. కొంతమంది లబ్ధిదారులు సొంతంగా ఇళ్లు నిర్మించుకుంటున్నారు. మరికొందరికి కాంట్రాక్టు పద్ధతిలో ఇళ్లు నిర్మాణం చేపడుతున్నారు. దాదాపు లేఅవుట్స్‌లో అన్ని మౌలిక సదుపాయాలనూ కల్పిస్తున్నారు. నాలుగు నెలల్లో ఇవన్నీ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తాయి. గుడారాల్లో ఉన్న వారికోసం కడుతున్న ఇళ్లు నెలలో శ్లాబ్ పూర్తి చేసుకుంటాయి. త్వరలో గృహప్రవేశాలు జరుగుతాయి.

– జగన్, గ్రామప్రతినిధి, పులపుత్తూరు

నాకు ఏపీఎండీసీలో ఉద్యోగం వచ్చింది



వరదలకు సర్వం కోల్పోయిన మా గ్రామానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చినప్పుడు ఆదుకోవాలని కోరాను. వరదనీటిలో మా అమ్మ శంకరమ్మ కొట్టుకుపోయింది. కుటుంబమంతా ఆర్థికంగా నష్టపోయింది. నిలదొక్కుకోలేకపోయాము. మా గోడు ముఖ్యమంత్రికి చెప్పుకున్నాం. ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఆయన దయతో నాకు ఏపీఎండీసీలో ఉదోగ్యం వచ్చింది. సంతోషంగా ఉంది. ఇప్పుడు పనిచేసి కుటుంబానికి ఆధారంగా నిలబడుతున్నా.

– చలిమెల్ల, వెంకటసుబ్బరాజు, పులపత్తూరు

పక్కా ఇంటిలో నివాసం



ప్రభుత్వం నిర్మించిన పక్కా ఇంట్లో నివాసం ఉంటున్నాం. గుడారాల్లో ఉండకుండా జగనన్న కాలనీలోని ఇంటిలోకి చేరుకున్నాం. ఓ వైపు ఇంటి నిర్మాణం ఇంకా కొంత జరుగుతోంది. ప్రభుత్వం కల్పించిన నీడ వల్ల తలదాచుకుంటున్నాం. ఇంటి నిర్మాణం పనులు వేగంగా జరుగుతున్నాయి.

– ఈశ్వరయ్య కుటుంబం , పులపత్తూరు

మాకు రూ.6.78 లక్షల రుణం మాఫీ అయింది...



ప్రభుత్వం అందిస్తున్న రుణ మాఫీ సాయం మామూలుది కాదు. ఇది స్వయం సహాయక సంఘాల మహిళ కుటుంబాల్లో ఆర్థికభారాన్ని తీర్చింది. మా అందరిలో మనో ధైర్యాన్ని పెంచింది. సర్వం కోల్పోయిన మమ్మల్ని ప్రభుత్వం అన్ని రకాలుగా అదుకుంది. మా సంఘాల రుణాలు మాఫీ చేయటం వల్ల నా కుటుంబానికి రూ.6.78లక్షల మాఫీ అయింది.

– టి.సుబ్బలక్షమ్మ, మారమ్మ ఎస్‌హెచ్‌జీ, పులపుత్తూరు

ఈనాడు ఎందుకు అలా రాసిందో..

ఫోటోలు తీసుకెళ్లి రాశారు...



ప్రభుత్వం తరఫున ఇల్లు మంజూరయింది. ఇంటి నిర్మాణం జరుగుతోంది. పూర్తవతానే అందులోకి వెళతాము. ప్రభుత్వం అన్ని సౌకర్యాలను కల్పిస్తానంటోంది. ఇటీవల ఫోటోలు తీసుకుని వెళ్లారు. మేం ప్రభుత్వానికి వ్యతిరేకంగా చెప్పినట్లు రాశారు. మాకేమీ తెలీదు. మేమేం చెప్పలేదు.

– గీత, పులపత్తూరు

అనలేని మాటల్ని రాశారు...



పక్కా ఇళ్ల కోసం ప్రభుత్వం సాయం చేస్తోంది. సొంతంగా ఇంటి నిర్మాణం చేపట్టలేకపోతే, తామే కట్టిస్తామని ముందుకొచ్చింది. మా ఇల్లు కూడా అలాగే కడుతున్నారు. ముఖ్యమంత్రి మా గ్రామానికి వచ్చి ఏవైతే చెప్పారో అవన్నీ జరుగుతున్నాయి. ఆయన మాట నిలబెట్టుకోలేదని నేను అననే లేదు. కానీ 'ఈనాడు'లో తప్పు రాశారు.

– రవి, పులపత్తూరు

సందర్భం



రాజు దాస్

ఆకస్మిక నిర్ణయం కాదు!

నాలుగైదేళ్ల కాలవ్యవధిని కరెన్సీ నోటు జీవితకాలం అనుకుంటే, 2000 నోటు ఉపసంహరణ సాధారణ పరిపాలనా వ్యవహారం. 2016 నాటి 500, 1000 నోట్ల రద్దు ప్రభావాన్ని తగ్గించడానికే అప్పుడు వాటిని ముద్రించారని అను కోవచ్చు. కాబట్టి ఈ ఉపసంహరణ ఊహించినదే. కానీ వివిధ రాష్ట్రాలలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో ప్రత్యర్థులను నిరాయుధులను చేయడానికి బీజేపీ ప్రభుత్వం వేసిన పాచికనా అనే చర్చనూ విస్మరించలేం.

రెండు వేల రూపాయల కరెన్సీ నోట్లను చలామణి నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు భారతీయ రిజర్వ్ బ్యాంక్ మే 19న ప్రకటించింది. 2018–19లోనే రూ.2 వేల నోట్ల ముద్రణను ఆపివేశామనీ, చాలా నోట్లు వాటి జీవిత చరమాంకానికి చేరుకున్నాయనీ తెలిపింది. 'క్లీన్ నోట్ పాలసీ'కి అనుగుణంగా వాటిని ఉపసంహరించుకున్నట్లు చెప్పింది. 2018 మార్చిలో 26.73 లక్షల కోట్ల వరకు చలామణిలో ఉన్న 2 వేల నోట్లు, 2023 మార్చి నాటికి 3.62 లక్షల కోట్లకు పడిపోయాయని పేర్కొంది. మే 23 నుంచి సెప్టెంబర్ 30 వరకు ప్రజలు తమ వద్ద ఉన్న రూ.2,000 నోట్లను మార్పిడి చేసు కోవచ్చని ఆర్బీఐ చెప్పింది. ఒకే దఫాలో రూ. 20 వేల విలువైన నోట్లను మాత్రమే మార్పిడి చేసుకోవచ్చని తెలిపింది. అంటే రూ. 2,000 నోట్లను బ్యాంకులో డిపాజిట్ చేసి ఇరవై వేలకు సరిపడా ఇతర నోట్లను తీసుకోవచ్చు. ఖాతాల్లో 2 వేల నోట్లను డిపాజిట్ చేయడానికి ఎలాంటి పరిమితీ లేదు.

అవినీతి అంతానికే రూ. 2 వేల నోట్లను వెనక్కు తీసుకుంటున్నట్లు అటు ఆర్బీఐ కానీ, ఇటు కేంద్రం కానీ చెప్పడం లేదు. ఈ పెద్ద నోటు ప్రజాదరణ పొందలేదనీ, దాదాపు అయిదేళ్ల క్రితమే వీటి ముద్రణను నిలిపివేశామనీ ఆర్బీఐ పేర్కొంది. ఢిల్లీ ఆప్ మంత్రి సౌరభ్ భరద్వాజ్ మాట్లాడుతూ బ్యాంక్ నోట్లలో మార్పు వల్ల ఆర్థిక వ్యవస్థ చితికి పోయిందన్నారు. ఇది పూర్తిగా తప్పుడు ప్రకటన. ఆర్బీఐ బ్యాంక్ నోట్లకు సంబంధించి కొత్త డిజైన్లను నిత్యం ప్రవేశపెడుతూ ఉంటుంది, అలాగే నిత్యం పాత నోట్లను ఉపసంహరిస్తుంటుంది. ఉదాహరణకు 2005కి ముందు జారీ చేసిన బ్యాంక్ నోట్లన్నింటినీ ఆర్బీఐ 2014 జనవరిలో చలామణి నుంచి తప్పించింది. ఇది ఆకస్మిక నిర్ణయమనీ, ప్రజలను ఇది తీవ్రంగా ఇబ్బంది పెడుతుందనీ కొంతమంది అభిప్రాయపడ్డారు. ఇది కూడా తప్పుడు ప్రక టనే. మొదటగా, రూ. 2 వేల నోట్లు దాదాపుగా చలామణిలోంచి మాయమైపోయాయి. వీటిని ఏటీఎమ్‌లలో పెట్టడం లేదు. చాలావరకు ప్రజలు వీటిని వాడటంలేదు. రెండోది... ఇది 2016లో పెద్ద నోట్లరద్దు వంటిది కాదు. ఈ నోటుకు చట్ట బద్ధమైన చెల్లుబాటు ఉంది. అయితే ఆర్బీఐ ఆదేశం ప్రకారం, బ్యాంకులు రూ. 2 వేల నోట్లను ఇప్పటినుంచే వినియోగ దారులకు జారీ చేయరు.

పైగా, రూ. 2 వేల నోట్ల ముద్రణ తాత్కాలికమే అనేది తెలిసిన విషయమే. అది 2016లో రూ. 500, రూ. 1000ల నోట్ల రద్దు ప్రభావాన్ని తగ్గించడానికి తీసుకున్న చర్య. 2018–19 లోనే రూ. 2 వేల నోట్ల ముద్రణను నిలిపివేశారు. పైగా దాని చలా మణీ కూడా తగ్గిపోతూ వచ్చింది. వీటిని పూర్తిగా ఉపసంహరించడం సమయానికి సంబంధించిన సమస్య మాత్రమే. రూ. 2 వేల నోటు ఉపసంహరణపై ముందస్తు నిర్ణయం తీసుకోనట్లయితే, ప్రవేశపెట్టిన తర్వాత 3 సంవత్సరాల లోపే ఆర్బీఐ వాటి ముద్రణను నిలిపివేసేది కాదు. 2018లో బ్యాంకుల్లోని మొత్తం నగదులో 2 వేల రూపాయల సంఖ్య 38 శాతం కాగా, 2023 నాటికి అది కేవలం 10.8 శాతం మాత్రమే. అంటే క్రమానుగత పద్ధతిలో వీటి చలామణిని తొలగిస్తూ వచ్చారని ఇది రుజువు చేస్తోంది. ఆ విధంగా సాధారణ ప్రజానీకానికి ఏర్పడే సమస్యను కనిష్ఠం చేశారన్నమాట.

రూ. 2 వేల నోట్ల ఉపసంహరణ వల్ల ప్రజలకు అసౌకర్యం జరుగుతుందని పేర్కొనడం కూడా ప్రశ్నించదగినదే. ఇప్పటికే ఈ పెద్దనోటును చలామణిలోంచి తప్పించారు.ఇప్పటికీ ఎవరివద్దయినా ఉంటే వాటిని ఏ బ్యాంకులోనైనా మార్పిడి చేసుకునేందుకు లేదా తన సొంత బ్యాంకు ఖాతాలో డిపాజిట్ చేసుకోవడానికి తగినంత సమయం ఉంది. కాబట్టి, రూ. 2 వేల నోటు ఉపసంహరణ ఆకస్మిక నిర్ణయం కాదు. దీన్ని వెనక్కు తీసుకుంటారని అందరూ భావించారు కూడా. ప్రారంభంనుంచి కూడా ఇది తాత్కాలిక ఏర్పాటేననీ, తర్వాత్తర్వాత ఈ నోటును ఉపసంహరిస్తారనీ చాలామందికి తెలుసు. రూ. 2 వేల నోటు చలామణి నుంచి అదృశ్యమవడం ప్రారంభం కాగానే, దానికి రోజులు దగ్గర పడ్డాయని ప్రతి ఒక్కరికీ స్పష్టమైంది. పెద్ద నోట్ల రద్దు వంటి వేధింపునకు సగటు జీవులు గురవుతారనుకోవద్దు. ఎందుకంటే ప్రస్తుత ఉపసంహరణ పూర్తిగా భిన్నమైన పరిస్థితి మాత్రమే.

వ్యాసకర్త కార్పొరేట్ ద్రాపవుట్
('ఓప్ఇండియా' సౌజన్యంతో)


నిడమర్రు లేఅవుట్‌లో అపశ్రుతి

మంగళగిరి : సీఆర్‌డీఏ పరిధి ఆర్‌–5 జోన్‌ నిడమర్రు లేఅవుట్‌లో శనివారం అపశ్రుతి చోటు చేసుకుంది. ఇళ్ల స్థలాల లేఅవుట్‌ నిర్మాణ పనుల్లో నిమగ్నమైన సచివాలయ సిబ్బంది, పలువురు కార్మికులపై మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో తాత్కాలిక రేకుల షెడ్‌ ఒక్కసారిగా కూలిపడింది. అకస్మాత్తుగా వర్షం రావడంతో ఉద్యోగులు, కార్మికులు తాత్కాలిక రేకుల షెడ్‌ కిందకు రాగానే.. వారిపై కూలి పడింది. ప్రమాదంలో నవులూరుకు చెందిన ఏఎస్‌ఎం ఇందిర తలకు తీవ్ర గాయాలు కాగా, మరో 26 మంది కార్మికులకు స్వల్ప గాయాలయ్యాయి.

ఖరారుకాని టెండర్లపై కట్టుకథ

రాష్ట్రంలో 42 లక్షల మీటర్లకు మాత్రమే టెండర్లు

- అదానీ 'స్మార్ట్‌' షాక్‌ అంటూ ఈనాడు తప్పుడు కథనం
- పదేళ్ల పాటు స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు, నిర్వహణకు రూ.5వేల కోట్ల వరకు వ్యయం
- కానీ, రూ.29 వేల కోట్లు ఖర్చువుతుందని దుష్ప్రచారం
- టెండర్లు ఖరారు కాకుండానే గృహ వినియోగదారులపై నెలకు రూ.153.40 భారం అంటూ పచ్చపత్రిక పిచ్చి రాతలు



ఫ్యాక్ట్‌ చెక్‌

సాక్షి, అమరావతి: అదిగో పులి.. అంటే, ఇదిగో తోక.. అన్నట్లుంది ఈనాడు తీరు. అసలు టెండర్లే ఖరారు కాని స్మార్ట్‌ మీటర్లపై అప్పుడే ప్రజలపై భారం మోపేసినట్లు ఇష్టారాజ్యంగా కట్టుకథలు అల్లేస్తోంది. నిజానికి.. రాష్ట్రంలో దాదాపు 1.96 కోట్ల మంది విద్యుత్‌ వినియోగదారులుంటే వాణిజ్య, పరిశ్రమ, ప్రభుత్వ సంస్థలకు, ట్రాన్స్‌ఫార్మర్లకు, 11 కేవీ ఫీడర్లకు కలిపి 42 లక్షల మీటర్లకు మాత్రమే టెండర్లు పిలిచారు. ఇందులో తొలివిడతలో ఏపీఈపీడీసీఎల్‌ పరిధిలో 8,04,864 స్మార్ట్‌ మీటర్లు, ఏపీసీపీడీసీఎల్‌ పరిధిలో 9,77,288 స్మార్ట్‌ మీటర్లు, ఏపీఎస్పీడీసీఎల్‌ పరిధిలో 9,85,894 స్మార్ట్‌ మీటర్లు ఉన్నాయి. అవికూడా ఇంకా చర్చల దశలోనే ఉన్నాయి. కానీ, ఈనాడు మాత్రం రాష్ట్రంలోని విద్యుత్‌ వినియోగదారుల సర్వీసులన్నింటికీ స్మార్ట్‌మీటర్లు పెట్టి, ప్రతినెలా గృహ వినియోగదారులపై నెలకు రూ.153.40 భారం మోపనున్నారని అదానీ 'స్మార్ట్‌' షాక్‌ అంటూ అడ్డగోలు రాతలు అచ్చేసింది. ఈనాడు రాసిన అబద్ధాల వెనుక అసలు నిజాలు ఇవీ..

ఆరోపణ: స్మార్ట్‌ మీటర్ల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్‌ వినియోగదారులపై రూ.29 వేల కోట్ల భారంవేసి, భారీగా బాదేసేందుకు సిద్ధమైంది.

వాస్తవం: ఇది పూర్తిగా పచ్చి అబద్ధం. పదేళ్ల పాటు స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు, నిర్వహణకు రూ.5 వేల కోట్ల వరకు వ్యయం అవుతుందని విద్యుత్‌ పంపిణీ సంస్థ (డిస్కం)లు అంచనా వేశాయి. అది వదిలేసి రూ.29వేల కోట్లని కాకిలెక్కలతో పచ్చపత్రిక పిచ్చి రాతలు రాసింది. విద్యుత్‌ పంపిణీ నష్టాలను తగ్గించే చర్యలలో భాగంగా డిస్కంల పునర్వ్యవస్థీకరణ పథకం (ఆర్డీఎస్‌ఎస్‌) ద్వారా 2025 నాటికి ప్రతి విద్యుత్‌ సర్వీసు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఫీడర్లకు స్మార్ట్‌ మీటర్స్‌ అమర్చాలని కేంద్ర ప్రభుత్వం, సెంట్రల్‌ ఎలక్ట్రిసిటీ అథారిటీలు నిబంధన విధించాయి. ఈ ఆదేశాలను అనుసరించి దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల డిస్కంలు ఈ పనులు చేపట్టాయి. ఏదో ఏపీ మాత్రమే చేస్తున్నట్లు చెప్పడం ప్రజలను ఏమార్చే ప్రయత్నమే ఇది. వినియోగదారులపై ఎటువంటి అదనపు భారంలేకుండా స్మార్ట్‌మీటర్ల ఏర్పాటువలన కలిగే ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించింది. దీని ద్వారా మీటరుకు రూ.1,350 వరకు గ్రాంట్‌ పొందే వెసులుబాటు కల్పించింది. దానితోపాటు ఇతర రాష్ట్రాల్లో ఖరారుచేసిన రేట్లను దృష్టిలో పెట్టుకుని, నోడల్‌ ఏజెన్సీ అయిన పవర్‌ ఫైనాన్స్‌ కార్పొరేషన్‌ (పీఎఫ్‌సీ) ఆమోదం, రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం తీసుకున్న తరువాతే టెండర్లు ఖరారుచేస్తారు. ఈ విషయాన్ని దాచి, టెండరు ఖరారు కాకుండానే ప్రతినెలా రూ.153.40 భారం అని ప్రచురించటం పూర్తిగా అవాస్తవం.

ఆరోపణ: టెండర్ల వివరాలను డిస్కంలు అత్యంత రహస్యంగా ఉంచాయి.

వాస్తవం: ప్రస్తుత టెండర్లను 42 లక్షల మీటర్లకు మాత్రమే డిస్కంలు పిలిచాయి. ఇందులో వినియోగదారుల మీటర్లతో పాటు ఫీడర్‌ మీటర్లు, డిస్ట్రిబ్యూషన్‌ ట్రాన్స్‌ఫార్మర్ల (డీటీఆర్‌) మీటర్లు, ఎల్‌టీ, సీటీ మీటర్లు, సీటీ, పీటీ మీటర్లు ఉన్నాయి. టెండర్‌ డాక్యుమెంట్లను న్యాయ సమీక్షకు పంపించిన తరువాతే ఏపీ ఈ–ప్రొక్యూర్‌మెంట్‌ వెబ్‌సైట్‌ ద్వారా పారదర్శకంగా టెండర్లు పిలిచింది. ఇందులో టెండర్ల వ్యవహారం గుట్టుగా జరిగిందేమీలేదు.

ఆరోపణ : ప్రజలపై పడే భారాన్ని లెక్కచేయకుండా ప్రభుత్వం ముందుకెళ్తోంది.

వాస్తవం : స్మార్ట్‌మీటర్ల ద్వారా విద్యుత్‌ కనెక్షన్ల వినియోగం, ఇతర సర్వీస్‌ వినియోగ వివరాలను ఆన్‌లైన్‌ ద్వారా రియల్‌ టైం డేటాను పొందే సౌలభ్యం ఉంటుంది. అందువల్ల మీటర్‌ రీడింగ్‌ లను మనుషుల అవసరం లేకుండా తీసుకోవచ్చు. ఎనర్జీ ఆడిటింగ్‌, అకౌంటింగ్‌ వ్యవస్థను పటిష్టవంతం చేయడం ద్వారా విద్యుత్‌ నష్టాల తగ్గింపు, బిల్‌ తీసేందుకు అయ్యే ఖర్చులో మిగులు, ముందస్తు చెల్లింపు వంటి ప్రయోజనాలు ఉంటాయి. ఇలా మిగిలిన దాని నుంచే గుత్తేదారు సంస్థకు డిస్కం నేరుగా ఏర్పాటు, నిర్వహణ ఖర్చులు చెల్లిస్తుంది. వినియోగదారులు ఆఫ్‌ పీక్‌ సమయాలలో విద్యుత్‌ను ఉపయోగించినప్పుడు అదనపు రాయితీని పొందవచ్చు. మొబైల్‌ యాప్‌ ద్వారా ఎప్పటికప్పుడు విద్యుత్‌ వినియోగం తెలుసుకుని అవసరమైన మేర రీచార్జ్‌ చేసుకోవటం ద్వారా పొదుపును పాటించవచ్చు. కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం ప్రతి వినియోగదారునికీ స్మార్ట్‌మీటర్‌ అమర్చాలని నిబంధనలున్నా, రాష్ట్రంలో మన డిస్కంలు ప్రస్తుతం వినియోగంలో ఉన్న ఐఆర్‌డీఏ మీటర్ల ద్వారా వినియోగదారులు సకాలంలో బిల్లులు చెల్లించడంలో దేశంలోనే ఉత్తమంగా ఉండడంతో, కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించి వాటిని స్మార్ట్‌ మీటర్ల ఏర్పాటు నుంచి మినహాయించాయి. ఇవన్నీ వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని చేసినవే.

భూమి విలువ పెంపు నిర్ణయాన్ని పునఃసమీక్షించండి

- ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన క్రెడాయ్‌

సాక్షి, అమరావతి: అనేకమందికి జీవనోపాధి కల్పించే నిర్మాణ, రియల్‌ఎస్టేట్‌ రంగం కోవిడ్‌ సంక్షోభం నుంచి ఇంకా కోలుకోలేదని, ఇటువంటి సమయంలో భూమి విలువలు పెంచాలన్న ప్రభుత్వ ఆలోచన ఈ రంగాన్ని కోలుకోలేని దెబ్బ తీస్తుందని కాన్ఫెడరేషన్‌ ఆఫ్‌ రియల్‌ ఎస్టేట్‌ డెవలపర్స్‌ అసోసియేషన్‌ ఆఫ్‌ ఇండియా (క్రెడాయ్‌) ఆవేదన వ్యక్తం చేసింది. కోవిడ్‌19 తర్వాత ఆర్థిక వనరులు, కూలీల వలసలు, నిర్మాణ రంగ వస్తువుల ధరలు ఇలా పలు సమస్యలతో ఈ రంగం ఇంకా పూర్తిస్థాయిలో కోలుకోలేదని క్రెడాయ్‌ విజయవాడ చాప్టర్‌ ప్రెసిడెంట్‌ డి.రాంబాబు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్‌ ఆదాయం పెంచుకోవడానికి జూన్‌ నుంచి భూమి విలువను పెంచుతూ నిర్ణయం తీసుకుందని వార్తలు వస్తున్నాయని, దీనివల్ల రియల్‌ ఎస్టేట్‌ రంగం పూర్తిగా సంక్షోభంలోకి కూరుకుని లక్షలాదిమంది ఉపాధిని దెబ్బతీస్తుందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని భూమి ధరల పెంపు నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

శ్రీశైల మహాకుంభాభిషేకం వాయిదా

- కార్తీకమాసంలో నిర్వహించాలని నిర్ణయం
- దేవదాయ శాఖ కమిషనర్‌ సత్యనారాయణ

సాక్షి, అమరావతి: శ్రీశైల మహాక్షేత్రంలో ఈ నెల 25 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించ తలపెట్టిన మహాకుంభాభిషేకం కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు దేవదాయ శాఖ కమిషనర్‌ శ్రీరాము సత్యనారాయణ తెలిపారు. వేసవి వడగాలుల దృష్ట్యా శ్రీశైల మహాక్షేత్రంలో నిర్వహించవలసిన మహాకుంభాభిషేకం కార్యక్రమాన్ని పండితులతో సంప్రదించిన పిమ్మట, వారి సూచనల మేరకు పవిత్రమైన కార్తీకమాసంలో నిర్వహించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ మార్పును భక్తులు గమనించాలని సూచించారు. ఈ విషయమై జ్యోతిష్య పండితుల ద్వారా ముహూర్తం నిర్ణయించి త్వరలో తేదీని ప్రకటిస్తామని దేవదాయ శాఖ కమిషనర్‌ వివరించారు.

టంగుటూరి ప్రకాశం పంతులుకు ఘన నివాళి


టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ అప్పిరెడ్డి

సాక్షి,అమరావతి/నాగులుప్పలపాడు: స్వాతంత్య్ర సమరయోధుడు, ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి కార్యక్రమం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రిగా టంగుటూరి ప్రకాశం పంతులు పనిచేశారని కొనియాడారు. రెడ్డి కార్పొరేషన్‌ డైరెక్టర్‌ పోచంరెడ్డి సుదర్శన్‌ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కిరణ్‌ రాజు, కేతిరెడ్డి ప్రభాకర్‌ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా, టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా ఆయన స్వగ్రామం ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలంలోని వినోదరాయునిపాలెంలోని ప్రకాశం పంతులు విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టంగుటూరి ప్రకాశం పంతులు లైఫ్‌ టైం అచీవ్‌మెంట్‌ అవార్డును ఆర్కియాలజిస్టు జ్యోతి చంద్రమౌళికి అందించి, శాలువాతో సత్కరించారు. రూ.10, 116 నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం వైస్‌ చాన్సలర్‌ ప్రొఫెసర్‌ మారెడ్డి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బహుజనుల కలలు సాకారం చేస్తున్న జగనన్న

- 965వ రోజు రిలే దీక్షలో బహుజన నాయకులు


రిలే దీక్షలో పాల్గొన్న బహుజన నేతలు

తాడికొండ: బహుజనుల కలలను సాకారం చేస్తూ కులవాదుల కుట్రలను పటా పంచలు చేసిన సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌ రెడ్డి ఈ నెల 26న రాజధాని ప్రాంతంలో పట్టాల పండుగ చేస్తుండడం హర్షణీయమని బహుజన పరిరక్షణ సమితి నాయకులు అన్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్‌ యాక్సిస్‌ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 965వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో శనివారం పలువురు మాట్లాడారు. పేదలకు సెంటు స్థలం ఇస్తుంటే సమాధి కట్టుకోవడానికి చాలదంటున్న చంద్రబాబు మాటలు ఆయనకు పేదలపై ఉన్న చులకనతనానికి నిదర్శనమని, డాక్టర్‌ బాబా సాహెబ్‌ అంబేడ్కర్‌ కలలుగన్న బహుజన రాజ్యాధికారం దిశగా జగనన్న బాటలు వేస్తుండడంతో తట్టుకోలేక బాబు అసహనంతో మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. బాబుకు వత్తాసు పలుకుతున్న దళిత దళారి జడ శ్రావణ్‌కుమార్‌కు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకించడం అంటే దేశద్రోహం కిందకు వస్తుందని.. ఎల్లో మీడియా పేపర్‌ పులి వేషాలు మానితే మంచిదని హితవు పలికారు. కాగా, వెంకటపాలెం గ్రామంలో ఇళ్ల ప్లాట్ల చదును కార్యక్రమాన్ని పరిశీలించిన బహుజన పరిరక్షణ సమితి నాయకులు తన్మయంతో నేలను ముద్దాడి సంతోషం వ్యక్తం చేశారు. మాదిగాని గురునాథం, నూతక్కి జోషి, ఇందుపల్లి సుభాషిణి, పెరికే వరప్రసాద్‌, ఈపూరి ఆదాం, పులి దాసు, బేతపూడి సాంబయ్య, కారుమూరి పుష్పరాజ్‌, బొలిమేర శ్యామ్యూల్‌ తదితరులు పాల్గొన్నారు.

రైతుల ప్రయోజనాలే పరమావధి

- ఏపీ మీడియా అకాడమీ జూమ్‌ సమావేశంలో మంత్రి కాకాణి


మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

సాక్షి ప్రతినిధి, నెల్లూరు /మొగల్రాజపురం (విజయవాడ తూర్పు): రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అగ్రతాంబూలం వేస్తూ, రైతుకు మేలు చేకూర్చడమే లక్ష్యంగా అమలు చేస్తున్న అనేక సంస్కరణలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్‌ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌ సీ.రాఘవాచారి మీడియా అకాడమీ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న డిప్లొమో ఇన్‌ జర్నలిజం కోర్సులో భాగంగా శనివారం రాష్ట్రం నలుమూలల నుంచి పాత్రికేయులతో నిర్వహించే జూమ్‌ సమావేశానికి నెల్లూరులోని తన క్యాంపు కార్యాలయం నుంచి మంత్రి హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ.. వ్యవసాయ యాంత్రీకరణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధనల ద్వారా రాష్ట్రంలోని రైతులకు ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిస్థాయి భరోసా కల్పిస్తోందని అన్నారు. సుమారు 65 శాతం మంది గ్రామీణ ప్రాంత ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని, మరో 15 నుంచి 20 శాతం మంది పరోక్షంగా జీవిస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌ రైతుల ప్రయోజనాలే పరమావధిగా సంస్కరణలను తీసుకొచ్చారని చెప్పారు. ఆర్‌బీకే చానల్‌ను, మా పత్రికను నిర్వహిస్తూ శాస్త్రవేత్తల ద్వారా రైతులకు సలహాలు, సూచనలు అందిస్తున్నామన్నారు. విజయవాడ నుంచి మీడియా అకాడమీ చైర్మన్‌ కొమ్మినేని శ్రీనివాసరావు, డిప్లొమో ఇన్‌ జర్నలిజం కోర్సు కో–ఆర్డినేటర్‌ ఎల్‌వీకే రెడ్డి, దాత్రి కమ్యూనికేషన్‌ చైర్మన్‌ పమిడికాల్వ మధుసూదన్‌ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంపై పగబట్టిన చంద్రబాబు

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

సాక్షి, అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు రాష్ట్రంపైనా పగబట్టారని, రాష్ట్ర ప్రతిష్టను దిగజారుస్తున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అన్నారు. ఆయన శనివారం తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్నంత వరకు రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగొద్దన్నది బాబు ఆలోచన అని, ఇంత నీచంగా ఏ నాయకుడూ ఉండరని చెప్పారు. వైఎస్సార్‌సీపీ విపక్షంలో ఉన్నప్పుడు వైఎస్‌ జగన్‌ ఆనాటి సీఎం చంద్రబాబు ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేశారు తప్ప ఏనాడూ రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతీసేలా వ్యవహరించలేదని తెలిపారు. చంద్రబాబు మాత్రం రాష్ట్ర బ్రాండ్‌ ఇమేజ్‌ను దెబ్బ తీస్తున్నారన్నారు. తాము అమరావతి రాజధాని కాదని చెప్పడంలేదని, మూడు ప్రాంతాల సమాన అభివృద్ధి కోసమే మూడు రాజధానుల విధానం తెచ్చామని చెప్పారు. రాజధాని పేరుతో అమరావతిలో చంద్రబాబు చేసింది పూర్తిగా రియల్‌ ఎస్టేట్‌ వ్యాపారమని, పెద్ద భూ కుంభకోణమని అన్నారు. త్వరలో అందరి జాతకాలు బయటకు వస్తాయని చెప్పారు. చంద్రబాబు నిర్ణయం సరైనదే అయితే స్థానిక ఎన్నికల్లో గుంటూరు, కృష్ణా జిల్లాల్లో టీడీపీ ఎందుకు చిత్తుగా ఓడిపోయిందని అన్నారు. అమరావతిలో 54 వేల మంది పేదలకు ఇళ్లు ఇచ్చి తీరుతామని చెప్పారు. చంద్రబాబు సీఎంగా ఉండగా ఒక్క ఇంటి స్థలమైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. రూ.2 వేల నోట్లు రద్దు చేయాలని తానే చెప్పినట్లు చంద్రబాబు చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు.

ఏయూలో 'మేకపాటి గౌతంరెడ్డి ఇంటర్నేషనల్‌ సెంటర్‌'

- భూమి పూజ చేసిన మాజీ ఎంపీ మేకపాటి రాజమోహనరెడ్డి
- భవన నిర్మాణానికి అవసరమైన రూ.1.4 కోట్లు సమకూర్చనున్న మాజీ ఎంపీ


శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న మేకపాటి

ఏయూక్యాంపస్‌: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 'మేకపాటి గౌతంరెడ్డి ఇంటర్నేషనల్‌ సెంటర్‌ ఫర్‌ మెడిటేషన్‌ అండ్‌ దమ్మ' నిర్మాణానికి మాజీ ఎంపీ మేకపాటి రాజమోహనరెడ్డి భూమి పూజ చేశారు. శనివారం ఉదయం ఏయూలోని డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌ అసెంబ్లీ మందిరం వెనుక భాగంలో నూతనంగా మహా బోధి సొసైటీ నిర్వహించే ఈ కేంద్రం నిర్మాణాన్ని భూమి పూజతో ప్రారంభించారు. భవనం నిర్మాణానికి అవసరమైన రూ.1.4 కోట్లను రాజమోహన్‌రెడ్డి అందించనున్నారు. భూమి పూజ అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఏయూలో ఏర్పాటవుతున్న ఇలాంటి మంచి కార్యక్రమంలో తాను భాగం కావడంపై సంతోషం వ్యక్తం చేశారు. నగరం మధ్యలో విశాఖ ప్రజలకు ఉపయుక్తంగా ఇంతటి సువిశాల ప్రాంగణంలో మెడిటేషన్‌ సెంటర్‌ను ఏర్పాటు చేయాలనే ఆలోచన గొప్పదన్నారు. దీనికి తన కుమారుడు మేకపాటి గౌతంరెడ్డి పేరు పెట్టడం సంతోషకరమన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్‌ ఆచార్య వి.కృష్ణమోహన్‌, ధమ్మ చార్య విజయ్‌కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

విశాఖను రాజధానిగా చేస్తే అంతర్జాతీయ ఖ్యాతి

విశాఖ మన రాజధాని అయ్యేలా అందరూ చూడాలని మాజీ ఎంపీ మేకపాటి కోరారు. మద్రాసు నుంచి విడిపోయినప్పుడే విశాఖ రాజధానిగా, కర్నూలును న్యాయ రాజధానిగా చేసి అక్కడ హైకోర్టు ఏర్పాటు చేసి ఉంటే ప్రజలంతా సంతోషించేవారని చెప్పారు. అలా జరిగి ఉన్నట్లయితే అంతర్జాతీయ నగరంగా విశాఖ ఈ పాటికే రూపుదిద్దుకునేదని, ఇప్పటికే చాలా ఆలస్యమైందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విశాఖను కార్యనిర్వాహక రాజధానిగా ఎంపిక చేయడం మంచి పరిణామమన్నారు. బహుశా న్యాయ వ్యవస్థ సైతం దీనికి సహకరిస్తుందని తాను భావిస్తున్నట్టు చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయానికి ప్రజలంతా మద్దతివ్వాలని కోరారు.

డీఈఈ ఇంట్లో ఏసీబీ సోదాలు

- భారీగా బయటపడిన ఆస్తి పత్రాలు, బంగారం


సన్ని రాంబాబు ఇంట్లో సోదాలు చేస్తున్న ఏసీబీ అధికారులు

సాక్షి, అనకాపల్లి: ఏసీబీ కాల్‌సెంటర్‌, ఏసీబీ యాప్‌ ద్వారా అవినీతి అధికారులపై వచ్చిన ఫిర్యాదు ఆధారంగా అనకాపల్లి జిల్లా తూర్పుప్రాంత విద్యుత్‌ పంపిణీ సంస్థలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్‌ ఇంజనీర్‌గా పనిచేస్తున్న కోట్ల సన్ని రాంబాబు ఇంట్లో ఏసీబీ అధికారులు శనివారం సోదాలు నిర్వహించారు. అడిషనల్‌ ఎస్పీ కె.శ్రావణి ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో అనకాపల్లిలోని సన్ని రాంబాబు ఇంటితోపాటు అతని బంధువుల ఇళ్లలో ఇప్పటి వరకు జరిపిన సోదాల్లో మొత్తం రూ.2,51,130 తోపాటు బంగారం, వెండి, ఇళ్ల ప్లాట్లకు సంబంధించిన విలువైన పత్రాలు స్వాధీనం చేసుకున్న అధికారులు ఇంకా సోదాలను కొనసాగిస్తున్నారు. వివిధ బ్యాంకుల పాస్‌బుక్‌లను గుర్తించారు. వాటిని పరిశీలించాల్సి ఉంది.

శ్రీవారి ఆర్జిత సేవలు, వీఐపీ దర్శనాల్లో స్వల్ప మార్పులు

- సామాన్య భక్తుల సౌలభ్యం కోసమే నిర్ణయం
- టీటీడీ చైర్మన్‌ వైవీ సుబ్బారెడ్డి

తిరుమల: వేసవి సెలవుల కారణంగా తిరుమలలో భక్తుల రద్దీ రోజురోజుకూ అనూహ్యంగా పెరుగుతోంది. సర్వదర్శనం భక్తులకు దాదాపు 30 నుంచి 40 గంటల సమయం పడుతోంది. శుక్ర, శని, ఆదివారాల్లో భక్తులు వేచి ఉండే సమయం ఇంకా ఎక్కువగా ఉంటోంది. ఈ నేపథ్యంలో సామాన్య భక్తుల సౌలభ్యం కోసం జూన్‌ 30వ తేదీ వరకు స్వామి వారి సేవలు, వీఐపీ దర్శనాల్లో స్వల్ప మార్పులు చేస్తున్నట్లు టీటీడీ చైర్మన్‌ వైవీ సుబ్బారెడ్డి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్ర, శని, ఆదివారాల్లో సుప్రభాత సేవకు విచక్షణ కోటాను రద్దు చేశారు. తద్వారా 20 నిమిషాల సమయం ఆదా అవుతుంది. గురువారం తిరుప్పావడ సేవ ఏకాంతంగా నిర్వహించనున్నారు. తద్వారా 30 నిమిషాల సమయం ఆదా అవుతుంది. శుక్ర, శని, ఆదివారాల్లో వీఐపీ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరు. కేవలం స్వయంగా వచ్చే వీఐపీలకు మాత్రమే బ్రేక్‌ దర్శనం కల్పించడం జరుగుతుంది. తద్వారా ప్రతిరోజు మూడు గంటల సమయం ఆదా అవుతుంది. క్యూలైన్లలో గంటల తరబడి కిలోమీటర్ల మేర వేచి ఉండే వేలాది మంది సామాన్య భక్తులకు ఈ నిర్ణయాల వల్ల త్వరితగతిన స్వామివారి దర్శనం లభిస్తుంది.



24న రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల

తిరుమలలో రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లకు సంబంధించి జూలై, ఆగస్టు నెలల కోటాను ఈ నెల 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. భక్తులు ఈ విషయాన్ని గమనించి టీటీడీ వెబ్‌సైట్‌ https://tirupatibalaji.ap.gov.inలో దర్శన టికెట్లు బుక్‌ చేసుకోవాలని టీటీడీ కోరుతోంది.

రికార్డు స్థాయిలో శ్రీవారిని దర్శించుకున్న భక్తులు

తిరుమలలో శ్రీవారిని శుక్రవారం రికార్డు స్థాయిలో భక్తులు దర్శించుకున్నారు. శుక్రవారం అర్ధరాత్రికి 81,833 మంది దర్శించుకున్నారు. హుండీలో కానుకల రూపంలో రూ.3.31 కోట్లు సమర్పించారు. శనివారం తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. 29 కంపార్ట్‌మెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. ఎలాంటి టికెట్లు లేని భక్తులు స్వామిని దర్శించుకునేందుకు 18 గంటల సమయం పడుతోంది.

మాజీ ఫుట్‌బాల్‌ క్రీడాకారుడు కొండలరావు కన్నుమూత

మధురవాడ(భీమిలి): మాజీ ఫుట్‌బాల్‌ క్రీడాకారుడు, ఎన్‌ఐఎస్‌ కోచ్‌ పాలకొండ కొండలరావు(58) గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన స్వస్థలం బొబ్బిలి కాగా.. విశాఖపట్నంలో స్థిరపడ్డారు. మధురవాడ మిథిలాపురి వుడా కాలనీ రెవెన్యూ లే అవుట్‌లో నివాసం ఉంటున్న కొండలరావు అనారోగ్యంతో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. శనివారం ఉదయం 4.30 గంటలకు గుండెపోటుతో మరణించారు. ఆయనకు భార్య సత్యవతి, పిల్లలు హేమంత్‌, దీపక్‌ ఉన్నారు.

క్లుప్తంగా

ఢిల్లీలో భారీ సైబర్ క్రైం

డాక్టర్ నుంచి రూ.4.5 కోట్లు కొట్టేశారు

న్యూఢిల్లీ: మహారాష్ట్ర నార్కోటిక్స్ డివిజన్ అధికారులమంటూ ఢిల్లీకి చెందిన ఓ వైద్యురాలి(34) నుంచి సుమారు రూ.4.50 కోట్లు కాజేశారు సైబర్ నేరగాళ్లు. ఢిల్లీలో ఇంత భారీ స్థాయిలో జరిగిన ఈ తరహా సైబర్ నేరం ఇదేనంటున్నారు పోలీసులు. ఫెడ్ఎక్స్ కొరియర్ సర్వీస్ ద్వారా ఆమె పేరుతో ముంబై నుంచి తైవాన్ వెళ్లాల్సిన పార్సిల్‌లో ఇతర వస్తువులతోపాటు డ్రగ్స్ ఉన్నాయంటూ నేరగాళ్లు మే 5న సదరు బాధితురాలికి ఫోన్ చేశారు. అది మొదలుకొని అంధేరి పోలీస్ స్టేషన్, ముంబై డీసీపీ, ఆర్‌బీఐ, కస్టమ్స్, నార్కోటిక్స్ అధికారుల పేరుతో పలువురు స్కైప్ ద్వారా మాట్లాడుతూ ఆమెకు మాయమాటలు చెప్పారు. ఈ విషయాలను భర్త సహా ఎవరికీ చెప్పొద్దంటూ నమ్మించారు. బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా ఉన్న రూ.4.47 కోట్లను డ్రా చేయించి, ఆర్‌టీజీఎస్ ద్వారా బదిలీ చేయించుకున్నారు. స్కైప్ ద్వారా జరిగిన సంభాషణలను డిలీట్ చేయించారు. డబ్బును తిరిగి ఇస్తామన్న మోసగాళ్లు ఎంతకీ ఇవ్వకపోవడంతో బాధితురాలు మోసం గ్రహించి, పోలీసులను ఆశ్రయించారు.

అస్సాంలో టీచర్లకు డ్రెస్ కోడ్

గువాహటి: అస్సాం ప్రభుత్వం స్కూలు టీచర్లకు డ్రెస్ కోడ్ ప్రకటించింది. 'టీచర్ల వేషధారణ హుందాగా ఉండాలి. విధుల్లో ఉండగా పురుషులు సాధారణ రంగులున్న ప్యాంట్-షర్ట్ వంటి సంప్రదాయ దుస్తులు, మహిళలు సల్వార్ సూట్, చీర వంటివి ధరించాలి. టి-షర్ట్, జీన్స్, లెగ్గింగ్స్, మెరిసే రంగులున్న దుస్తులను ధరించి విధులకు రావడం నిషేధం' అని పేర్కొంది.

ఎనిమిదోసారి తండ్రవనున్న... బోరిస్ జాన్సన్

లండన్: బ్రిటన్ మాజీ ప్రధానమంత్రి బోరిస్ జాన్సన్ మరోసారి తండ్రి కాబోతున్నారు. ఇప్పటికే ఏడుగురు పిల్లల తండ్రయిన ఆయన మరోసారి తండ్రి అవుతున్న ఆనందంలో ఉన్నారు. ఈ విషయాన్ని ఆయన భార్య కేరీ ఇన్‌స్టాగ్రాం వేదికగా పంచుకున్నారు. మరి కొద్ది రోజుల్లో ఈ లోకంలోకి రానున్న బుజ్జాయి కోసం ఎదురుచూస్తున్నామని చెప్పారు. జాన్సన్ మూడో భార్య కేరీ. మొదటి భార్యతో ఆయనకి పిల్లలు లేరు. రెండో భార్య వీలర్‌తో నలుగురు పిల్లలు ఉన్నారు. 2021లో కేరిని పెళ్లి చేసుకున్నారు. వీరిద్దరికీ ఇప్పటికే ఇద్దరు పిల్లలు ఉన్నారు. గతంలో మరో మహిళతోనూ జాన్సన్ అఫైర్ కొనసాగించడంతో ఆమె ఓ బిడ్డకు జన్మనిచ్చింది. దీంతో ఇప్పటిదాకా జాన్సన్‌కు ఏడుగురు సంతానం ఉన్నారు.



హిరోషిమాలో జీ-7 తదితర దేశాధినేతలతో మోదీ



రిషితో ఆత్మీయ ఆలింగనం

సమ్మిళిత ఆహార వ్యవస్థ

నిరుపేదల సంక్షేమానికి అత్యవసరం: మోదీ • ఆహార భద్రత ప్రపంచ అవసరం

- రైతులందరికీ డిజిటల్ పరిజ్ఞానం
- హిరోషిమాలో జీ-7 సదస్సు వేదికగా ప్రపంచ దేశాలకు ప్రధాని పిలుపు
- జో బైడెన్, రిషి సునాక్‌లతో ఆత్మీయ ఆలింగనం, కరచాలనం
- జెలెన్‌స్కీతో తొలిసారిగా చర్చలు
- యుద్ధం మానవ సంక్షోభమని వ్యాఖ్య



హిరోషిమాలోని ఓ రెస్టారెంట్‌లో జపాన్ తినుబండారం ఒకొనొమియాకీను నేర్చుకుంటున్న సునాక్, బ్రిటన్ పాత్రికేయులు

హిరోషిమా: ప్రపంచవ్యాప్తంగా అత్యంత దుర్బల స్థితిలో ఉన్న నిరుపేదల సంక్షేమం నిమిత్తం సమ్మిళిత ఆహార వ్యవస్థ ఏర్పాటుకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఎరువుల వనరులను చెరపడుతున్న విస్తరణవాద ధోరణికి చెక్ పెట్టాలన్నారు. 'సాంకేతిక పరిజ్ఞానాన్ని అందరికీ అందుబాటులోకి తెచ్చేలా ప్రజాస్వామ్యీకరణ చేయాలి. ఇలాంటి చర్యలు అభివృద్ధికి, ప్రజాస్వామ్యానికి మధ్య వారధిగా ఉంటాయి' అని అన్నారు. పాన్‌లోని హిరోషిమాలో జీ-7 సదస్సులో మోదీ మాట్లాడారు. సహజ వనరులను సమగ్రంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని, వినియోగదారుల ప్రయోజనాలే పరమావధిగా అభివృద్ధి నమూనాను మార్చాలని చెప్పారు. అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, ఇటలీ, జర్మనీ, కెనడా, జపాన్‌లతో కూడిన జీ-7 కూటమి సదస్సు ఈసారి జపాన్‌లో జరుగుతోంది. భారత్‌తో పాటు మరో ఏడు దేశాల అధినేతలను సదస్సుకు జపాన్ ఆహ్వానించింది. ఈ మేరకు సదస్సులో పాల్గొన్న ప్రధాని తన ప్రసంగంలో ఆహార భద్రతపైనే అత్యధికంగా దృష్టిసారించారు. ప్రపంచ ఆహార భద్రత సుస్థిరంగా ఉండాలంటే ఆహార వృథాను అరికట్టడం అత్యంత కీలకమని చెప్పారు. సదస్సులో జరుగుతున్న చర్చలు జీ-20, జీ-7 కూటముల మధ్య కీలకమైన అనుసంధానంగా మారతాయని ఆశాభావం వెలిబుచ్చారు. సమ్మిళిత ఆహార విధానం రూపకల్పనలో చిన్న, సన్నకారు రైతుల ప్రయోజనాలకే అత్యంత ప్రాధాన్యమివ్వాలని పిలుపునిచ్చారు. ''ప్రపంచవ్యాప్తంగా ఎరువుల పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరముంది. ఈ క్రమంలో ఎదురయ్యే రాజకీయపరమైన అడ్డంకులను తొలగించాలి'' అని సభికుల హర్షధ్వానాల మధ్య ప్రధాని పదేపదే సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ఎరువుల వాడకాన్ని తగ్గిస్తూ ప్రకృతి సేద్యాన్ని ఇతోధికంగా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. రైతులందరికీ డిజిటల్ టెక్నాలజీ అందించేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

మోదీకి బైడెన్ ఆత్మీయ ఆలింగనం

జీ-7 సదస్సులో ఆసక్తికరమైన దృశ్యాలు కన్పించాయి. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రధాని మోదీ కూర్చున్న కుర్చీ దగ్గరికి వడివడిగా వచ్చారు. ఆయన్ను చూసి మోదీ కుర్చీలోంచి లేచి స్వాగతించారు. నేతలిరువురూ పలకరించుకొని ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌ను కూడా మోదీ ఆప్యాయంగా కౌగిలించుకొని మాట్లాడారు. మరోవైపు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్‌తో ద్వైపాక్షిక అంశాలపై మోదీ చర్చించారు.

అణు విలయపు నేలపై శాంతిమూర్తి

రెండో ప్రపంచ యుద్ధంలో అమెరికా అణుబాంబుతో భస్మీపటలమై లక్షలాది మంది మృత్యువాత పడ్డ హిరోషిమా పట్టణంలో శాంతి, అహింసలకు సంఘీభావంగా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. మోదీ ఆ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పించారు. జపాన్ ప్రధాని ఫ్యూమియో కిషిదాకు తాను బహుమతిగా ఇచ్చిన బోధి వృక్షాన్ని అక్కడే నాటారని తెలిసి సంబరపడ్డారు. హిరోషిమా పేరు చెబితే ఇప్పటికీ ప్రపంచం వణికిపోతుందని గుర్తు చేశారు.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధ పరిష్కారానికి కృషి: మోదీ

ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర తర్వాత మోదీ తొలిసారిగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో సమావేశమయ్యారు. జీ-7 సదస్సు సందర్భంగా ఇరువురు నేతలు కరచాలనం చేసుకొని ఫొటోలకు పోజులిచ్చారు. ఉక్రెయిన్ యుద్ధం మానవత్వం, మానవ విలువలకు సంబంధించినదని మోదీ అభిప్రాయపడ్డారు. ఈ సంక్షోభానికి సాధ్యమైనంత వరకు పరిష్కార మార్గం కనుగొంటానని జెలెన్‌స్కీకి హామీ ఇచ్చారు. ''ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచ దేశాలన్నింటిపై పలు రకాలుగా ప్రభావం చూపింది. ఉక్రెయిన్‌లో పరిస్థితిని రాజకీయ, ఆర్థిక అంశంగా చూడడం లేదు. మానవత్వం, మానవ విలువలకు సంబంధించిన అంశంగా చూస్తున్నాం. యుద్ధంతో పడే బాధలు మాకంటే మీకే బాగా తెలుసు. ఈ సంక్షోభ పరిష్కారానికి భారత్‌తో పాటు వ్యక్తిగతంగా నేను కూడా కృషి చేస్తానని హామీ ఇస్తున్నా'' అని చెప్పారు. తాను రూపొందించిన సమగ్ర శాంతి ఫార్ములాలో భారత్ కూడా భాగస్వామి కావాలని జెలెన్‌స్కీ కోరారు.

పెద్ద నోటు రద్దు... ఏ కట్టడికి?!

ఎస్.రాజమహేంద్రారెడ్డి

ఇంతకీ 2 వేల నోటు ఉపసంహరణ లేదా రద్దు ఎవరి కోసం? నల్లధనం కట్టడికా! రాజకీయ ప్రత్యర్థుల కట్టడికా! కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి కర్ణాటక ఎన్నికల ఫలితం కంటిమీద కునుకు లేకుండా చేసినట్టుంది. డిసెంబరులో జరిగే ఐదు రాష్ట్రాల ఎన్నికలు, వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రత్యర్థులను ఉక్కిరిబిక్కిరి చేసేందుకు బీజేపీ వేసిన ఎత్తుగడగా ఈ నోటు రద్దును ఎందుకు భావించకూడదు? ఎన్నికల్లో ధనప్రవాహం అభిలషణీయం కాదు కానీ, దాన్ని ఆపడం ఇప్పటివరకు ఎవరి వల్లా కాలేదు. ఇకపై కాదు కూడా! మొన్నటికి మొన్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఈసీ సోదాల్లో 375 కోట్లకు పైగా (డబ్బు, మందు, కానుకలు) దొరికింది. దొరకనిది ఇంకెన్ని రెట్లుంటుందో! ఓటర్లకు ఎర వేయడం తప్పనప్పుడు, ప్రత్యర్థికి ఆ అవకాశం ఇవ్వకుండా వారి ఆర్థిక మూలాలపై దెబ్బ కొట్టడం యుద్ధనీతిలో భాగమే కదా! కేంద్రంలో అధికారంలో ఉన్న రాజకీయ పార్టీ సరిగ్గా ఇదే చేసింది. 2016లో నోట్ల రద్దును గొప్ప ప్రయోగంగా, ఆర్థిక వ్యవహారాల్లో గొప్ప మలుపుగా ప్రధానమంత్రి మోదీ జాతినుద్దేశించి మాట్లాడుతూ ప్రకటించినప్పుడు దేశం మొత్తం నివ్వెరపోయింది. ఆ చర్య బడా బాబులతో పాటు సగటు జీవులకూ కొన్ని నెలల పాటు కునుకు లేకుండా చేసింది. చివరికి దానివల్ల ఏం ఒరిగింది? నల్లధనంగా భావించిన మొత్తంలో ఏకంగా 99 శాతానికి పైగా మళ్లీ బ్యాంకుల్లోకి చేరిపోయింది. 'ఆపరేషన్ సక్సెస్, పేషెంట్ డెడ్ (ఆపరేషన్ విజయవంతం, కానీ రోగి దక్కలేదు)' చందంగా తయారైంది. నోట్ల రద్దును అప్పుడు మోదీ ప్రకటిస్తే, శుక్రవారం నాడు మాత్రం 2 వేల నోటు రద్దును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. బహుశా నోటు రద్దుకు రాజకీయ రంగు అంటకుండా కేంద్రం తీసుకున్న జాగ్రత్త ఇది. దేశ ఆర్థిక రంగాన్ని చిన్నదో పెద్దదో ఏదో ఒక కుదుపుకు లోను చేసే ఇలాంటి నిర్ణయాన్ని ఆర్‌బీఐ ప్రకటించడంలోనే అసలు అంతరార్థం అవగతమవుతుంది. 'ఎవ్రీథింగ్ ఈజ్ ఫెయిర్ ఇన్ వార్ అండ్ లవ్ (యుద్ధంలోనూ ప్రేమలోనూ సర్వం సబబే)' అన్న నానుడి తెలుసు కదా! ఇదే సూత్రాన్ని రాజకీయాలకు అన్వయిస్తే సరిపోతుందేమో!



బీజం పడిందక్కడే...!

రాజకీయ అవసరాలను పక్కన పెడితే ఈ పెద్ద నోటు రద్దు ఎవరికి నష్టం? రెండు వేల నోటు ముద్రణ నిలిపివేసి చాలా ఏళ్లవుతోంది. బ్యాంకులు కస్టమర్లకు వాటిని జారీ చేయడం నిలిపివేసి కూడా చాలా రోజులవుతోంది. చలామణిలో లేకపోవడంతో సగటు జీవులు ఈ నోటును కళ్లజూసి కొన్ని నెలలవుతోంది. రియల్ ఎస్టేట్ రంగంలో, సినిమా రంగంలో చలామణిలో ఉన్న మాట వాస్తవం. ఆర్‌బీఐ లెక్కల ప్రకారం ప్రస్తుతం రూ.3.62 లక్షల కోట్ల విలువైన రెండు వేల నోట్లు మార్కెట్లో ఉన్నాయి. ఇందులో అధిక శాతం బడా బాబుల చేతుల్లోనే ఉన్నాయి. ఇటీవల కర్ణాటకలో జరిగిన ఎన్నికల్లో ఓటర్లకు 2 వేల రూపాయల నోట్లే పంచారన్న విషయం అందరికీ తెలిసిందే. రాబోయే ఎన్నికల్లోనూ ఇదే జరుగుతుంది కాబట్టి ఆ నోటుపై వేటు వేస్తే ప్రతిపక్షాలను దెబ్బ తీయొచ్చనేది అసలు వ్యూహం. ప్రతిపక్షాల కూటమికి తనను సారథిని చేస్తే ఎన్నికల ఖర్చు మొత్తం భరిస్తానని ఓ నేత అన్నట్టు ఓ ప్రముఖ ఇంగ్లిష్ చానల్‌లో ఆ చానల్ తాలూకు ప్రముఖ జర్నలిస్టు బాహాటంగానే ప్రకటించిన సంగతి తెలిసిందే. బహుశా రెండు వేల నోటుపై వేటుకు అక్కడే బీజం పడి ఉంటుంది. కాదంటారా!?

కర్ణాటక సీఎంగా సిద్ధూ ప్రమాణం

డిప్యూటీ సీఎంగా శివకుమార్

- మంత్రులుగా మరో 8 మంది ప్రమాణం
- ఖర్గే, రాహుల్, ప్రియాంక హాజరు
- కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం ప్రకటించిన విపక్ష రాష్ట్రాల సీఎంలు, నేతలు



శనివారం బెంగళూరులో నూతన సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ డీకేలతో తేజస్వి, గహ్లోత్, నితీశ్, ఖర్గే, డి.రాజా, రాహుల్, స్టాలిన్, ప్రియాంక, ఏచూరి, సోరెన్ తదితరులు



ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య ప్రమాణస్వీకారం



ఉప ముఖ్యమంత్రిగా డీకే ప్రమాణం

సాక్షి, బెంగళూరు: కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణం చేశారు. బెంగళూరులోని కంఠీరవ స్టేడియంలో మధ్యాహ్నం 12.30 గంటలకు జరిగిన కార్యక్రమంలో వీరి చేత గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోట్ ప్రమాణం చేయించారు. వీరితోపాటు మరో 8 మంది.. డాక్టర్ జి.పరమేశ్వర, కేహెచ్ మునియప్ప, కేజే జార్జ్, ఎంబీ పాటిల్, సతీశ్ జారకిహోళి, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తనయుడు ప్రియాంక్ ఖర్గే, రామలింగారెడ్డి, జమీర్ అహ్మద్ ఖాన్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దేవుని పేరిట, డీకే శివకుమార్ శ్రీ గంగాధర అనే ఆయన తాత గారి పేరిట ప్రమాణం చేశారు. పరమేశ్వర రాజ్యాంగంపై, సతీశ్ బుద్ధుడు, బసవణ్ణ అంబేడ్కర్ పేరిట, జమీర్ అహ్మద్ అల్లా, తన తల్లి పేరిట ప్రమాణం చేశారు. మిగిలిన వారు దేవుని పేరిట ప్రమాణం చేశారు. అనంతరం, సాయంత్రం నూతన సీఎం సిద్ధరామయ్య నేతృత్వంలో మంత్రివర్గం మొట్టమొదటి సమావేశం జరిగింది. ఎన్నికల సందర్భంగా ప్రజలకిచ్చిన వివిధ హామీల అమలుకు కేబినెట్ సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. వీటి అమలుకు ఏడాదికి రూ.50 వేల కోట్ల మేర ప్రభుత్వంపై భారం పడుతుందని అంచనా. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను ఆర్థికం సహా ఎటువంటి ఇబ్బందులెదురైనా తప్పక అమలు చేస్తామని అనంతరం సీఎం సిద్ధరామయ్య చెప్పారు. ఈనెల 22 నుంచి మూడు రోజుల పాటు అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమవుతుందన్నారు. నూతన ఎమ్మెల్యేలు ప్రమాణం చేస్తారని, కొత్త స్పీకర్ ఎంపిక ఈ సమావేశాల్లో ఉంటుందని చెప్పారు. ఇలా ఉండగా, సీఎం, డిప్యూటీ సీఎంగా ప్రమాణం చేసిన సిద్ధరామయ్య, శివకుమార్‌లకు ప్రధాని మోదీ, మాజీ ప్రధాని దేవె గౌడ, మాజీ సీఎం బొమ్మై అభినందనలు తెలిపారు.

జాతీయ నేతలు హాజరు

ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ పాల్గొన్నారు. కాంగ్రెస్ మాజీ చీఫ్ సోనియాగాంధీ హాజరు కాలేదు. కాంగ్రెస్ పాలిత రాజస్తాన్, ఛత్తీస్‌గఢ్, హిమాచల్‌ప్రదేశ్ సీఎంలు అశోక్ గెహ్లోట్, భూపేశ్ బఘేల్, సుఖ్వీందర్ సింగ్‌లతోపాటు తమిళనాడు, బిహార్, జార్ఖండ్ సీఎంలు ఎంకే స్టాలిన్, నితిశ్ కుమార్, హేమంత్ సోరెన్‌లు పాల్గొన్నారు. వీరితో పాటు బిహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్, ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్, జమ్మూ కశ్మీర్ మాజీ సీఎంలు ఫరూక్ అబ్దుల్లా, మెహబూబా ముఫ్తీ, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, ఆర్ఎస్పీ అధ్యక్షుడు ఎన్‌కే ప్రేమచంద్రన్, సీపీఐ ఎంఎల్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, వీసీకే అధ్యక్షుడు డాక్టర్ తిరుమల వలన్, ఆర్ఎల్‌డీ అధ్యక్షుడు జయంత్ చౌదరి, నటుడు కమల్ హాసన్ కూడా ఉన్నారు. నేతలంతా చేతులు కలిపి సంఘీభావం ప్రదర్శించారు.

రూ.2,000 నోట్ల మార్పిడి ఇలా...

ముంబై: రూ.2,000 నోట్లను రద్దు చేస్తున్నట్లు శుక్రవారం ఆర్‌బీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నెల 23 నుంచి రూ.2,000 నోట్ల మార్పిడికి అవసరమైన ప్రొఫార్మా కూడా సిద్ధమయినట్లు తెలుస్తోంది. దీనిని అన్ని బ్యాంకులకు పంపించినట్లుగా సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా షేర్ అవుతోంది. నోట్లను మార్పిడి చేయాలనుకునే వారు ఈ ప్రొఫార్మాను పూర్తి చేయడం తప్పనిసరని చెబుతున్నారు. ఈ ప్రొఫార్మా మొదటి కాలమ్‌లో నోట్లను మార్పిడి చేయాలనుకునే వారి పూర్తి పేరు రాయాలి. రెండో కాలమ్‌లో గుర్తింపు ధ్రువీకరణకు చూపే కార్డు, మూడో కాలమ్‌లో ఆ కార్డులోని నంబర్ నాలుగో కాలమ్‌లో రూ.2,000 నోట్లు, వాటి సంఖ్య, వాటి మొత్తంను తెలపాలి. చివరిగా డిపాజిట్ చేసే వ్యక్తి సంతకం చేయాలి. ఇందులో ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, వోటర్ ఐడీ కార్డు, పాస్‌పోర్టు, ఎంఎన్ఆర్‌జీఏ కార్డు లేదా పాపులేషన్ రిజిస్టర్‌లను గుర్తింపు పత్రంగా పరిగణిస్తారు. వీటిల్లో ఏదో ఒకటి గుర్తింపు పత్రం ఒరిజినల్ కాపీని బ్యాంకుకు చూపాల్సి ఉంటుంది. బ్యాంకు అకౌంట్ లేకున్నా నోట్ల మార్పిడికి ఓకే.

గత తప్పును కప్పిపుచ్చుకునేందుకే: విపక్షాలు

రూ.2,000 నోట్లను చలామణీ నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు శనివారం రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ)చేసిన ప్రకటనపై ప్రతిపక్ష నేతలు మండిపడ్డారు. గతంలో తీసుకున్న తప్పుడు నిర్ణయాన్ని కప్పిపుచ్చుకునేందుకేనా రెండో విడత నోట్ల రద్దు అంటూ కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మొత్తం నోట్ల రద్దు వ్యవహారంపై నిష్పాక్షిక విచారణ జరపాలని డిమాండ్ చేశారు. 'మొదటిసారి నోట్ల రద్దుతో ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బతింది. ఫలితంగా అసంఘటిత రంగం ఆసాంతం కుప్పకూలింది. చిన్న, మధ్యతరహా పరిశ్రమలు మూతబడి, కోట్లాది మంది ఉపాధి, ఉద్యోగాలు కోల్పోయారు'అంటూ ఖర్గే శనివారం పలు ట్వీట్లు చేశారు. టీఎంసీ చీఫ్, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కూడా ప్రభుత్వ ప్రకటనను ఎద్దేవా చేశారు. 'కేంద్ర ప్రభుత్వం మరోసారి చపలచిత్తంతో తీసుకున్న నిర్ణయం. తుగ్లక్ తరహా నోట్ల రద్దు డ్రామా'అంటూ ఆమె అభివర్ణించారు. ఆర్‌బీఐ తాజా నిర్ణయం ప్రభావం సామాన్య ప్రజానీకంపై తీవ్రంగా ఉంటుందంటూ ఆమె పలు ట్వీట్లలో పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న సమయంలో ఇటువంటి నిర్ణయం తీసుకున్న నియంతృత్వ ప్రభుత్వాన్ని ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని వ్యాఖ్యానించారు.

ప్రభుత్వ కార్యాలయం అల్మారాలో... 2.31 కోట్ల నగదు, కిలో బంగారం!

జైపూర్: రాజస్తాన్ రాజధాని జైపూర్‌లోని ఓ ప్రభుత్వ కార్యాలయం బేస్‌మెంట్‌లో ఉన్న అల్మారాలో రూ.2.31 కోట్ల డబ్బుతోపాటు, బంగారం బయటపడింది. ఈ-ఫైలింగ్‌లో భాగంగా యోజన భవన్‌లోని ఫైళ్ల స్కానింగ్, డిజిటైజేషన్ జరుగుతున్నాయి. దీనికోసం బేస్‌మెంట్‌లోని రెండు అల్మారాలను శనివారం అధికారులు తెరిచారు. ఒక అల్మారాలో ఫైళ్లుండగా, రెండో దాన్లోని ఓ ట్రాలీ సూట్‌కేసులో రూ.500, రూ.1,000 నోట్ల కట్టలు, బంగారం బయటపడ్డాయి. మొత్తం రూ.2.31 కోట్ల నగదు, కిలో బంగారం ఉన్నట్లు అధికారులు తేల్చారు. ఇందుకు సంబంధించి ఆధార్ విభాగానికి చెందిన ఏడుగురు ఉద్యోగులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆర్‌బీఐ రూ.2 వేల కరెన్సీ నోట్ల రద్దు ప్రకటించిన మరునాడే ఈ విషయం బయపడటం గమనార్హం.

సిక్కు అల్లర్ల కేసులో టైట్లర్‌పై చార్జిషీటు

న్యూఢిల్లీ: 1984 సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసులో కాంగ్రెస్ నేత, కేంద్ర మాజీ మంత్రి జగదీశ్ టైట్లర్(78)పై సీబీఐ శనివారం ప్రత్యేక కోర్టులో చార్జిషీటు వేసింది. ఢిల్లీలోని పుల్ బంగాష్ గురుద్వారాకు నిప్పుపెట్టడంతోపాటు ముగ్గురు సిక్కులు సజీవ దహనమయ్యారు. ఈ ఘటనకు జగదీశ్ టైట్లరే కారణమని, అక్కడ చేరిన గుంపును రెచ్చగొట్టారని చార్జిషీటులో పేర్కొంది. ఈ నేరానికి గాను ఆయన పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసింది. ఈ అభియోగాలపై జూన్ 2న కోర్టు విచారణ చేపట్టనుందని సీబీఐ వర్గాలు తెలిపాయి. 1984లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ అంగరక్షకుల తుపాకీ గుళ్లకు బలైన అనంతరం ఢిల్లీతోపాటు పలు ప్రాంతాల్లో సిక్కులపై జరిగిన దాడుల్లో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది.

మళ్లీ సుప్రీంకోర్టుకు కేంద్రం, ఆప్

- అధికారుల అజమాయిషీపై అదే రగడ
- ఇటీవలి తీర్పుపై కేంద్రం రివ్యూ పిటిషన్
- ఆర్డినెన్స్‌ను కోర్టులో సవాలు చేస్తాం: ఆప్



న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం మధ్య లొల్లి మళ్లీ సుప్రీంకోర్టుకు చేరింది. ఢిల్లీలోని ప్రభుత్వాధికారులపై అజమాయిషీ రాష్ట్ర ప్రభుత్వానిదేనంటూ మే 11న సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించడం తెలిసిందే. ఆ వెంటనే పలువురు కీలక అధికారులను బదిలీ చేస్తూ కేజ్రీవాల్ సర్కారు నిర్ణయం తీసుకున్నా అవి అమలు కాకుండా లెఫ్టినెంట్ గవర్నర్ అడ్డుపడ్డారు. ప్రభుత్వానికి గొడవ నడుస్తుండగానే సుప్రీం తీర్పును పూర్వపక్షం చేసేలా కేంద్రం శుక్రవారం ఆర్డినెన్స్ జారీ చేయడం తెలిసిందే. దాని ద్వారా ఢిల్లీ పరిధిలోని ఐఏఎస్, గ్రూప్ ఏ అధికారుల పోస్టింగ్, బదిలీ, క్రమశిక్షణ చర్యలు తదితరాలపై నిర్ణయాలకు జాతీయ రాజధాని సివిల్ సర్వీస్ అథారిటీని ఏర్పాటు చేసింది. అంతేగాక అధికారులపై నిర్ణయాధికారాలను రాష్ట్ర ప్రభుత్వానికే కట్టబెడుతూ ఇచ్చిన తీర్పును పునఃసమీక్షించాలంటూ సుప్రీంకోర్టులో శనివారం కేంద్రం రివ్యూ పిటిషన్ కూడా దాఖలు చేసింది. దేశ రాజధానిలోని ప్రభుత్వ పనితీరు మొత్తం దేశాన్నే ప్రభావితం చేస్తుందని అందులో వాదించింది. మరోవైపు ఆర్డినెన్స్‌పై కేజ్రీవాల్ మండిపడ్డారు. మే 18 నుంచి సుప్రీంకోర్టుకు వేసవి సెలవులున్న సందర్భాన్ని చూసుకుని తెలివిగా ఈ చర్యకు దిగిందన్నారు. రాష్ట్ర అధికారాలకు దొడ్డిదారిన గండి కొట్టిన ఈ రాజ్యాంగ విరుద్ధ నిర్ణయంపై తాము కూడా సుప్రీం తలుపు తడతామని స్పష్టం చేశారు. ఆర్డినెన్స్ రాజ్యసభ ఆమోదం పొందకుండా చూడాలని విపక్షాలకు విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై విపక్ష నేతలందరినీ కలుస్తానని ప్రకటించారు. అంతేగాక ఢిల్లీలో ఇంటింటికీ వెళ్లి కేంద్రం అప్రజాస్వామిక తీరుపై ప్రజలను చైతన్యవంతం చేస్తానన్నారు. ఈ ఆరోపణలను బీజేపీ తోసిపుచ్చింది. అధికారులను కేజ్రీవాల్ సర్కారు వేధిస్తున్నందున ప్రజా ప్రయోజనార్థమే ఆర్డినెన్స్ తెచ్చినట్టు పార్టీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా చెప్పుకొచ్చారు. దమ్ముంటే ఆర్డినెన్స్‌పై సుప్రీంకు వెళ్లి చూడాలని బీజేపీ నేత రవిశంకర్ ప్రసాద్ సవాలు చేవారు. ఢిల్లీ పాలనాధికారాలు తదితరాలపై ఆప్ ప్రభుత్వానికి, కేంద్రానికి ఎనిమిదేళ్లుగా గొడవలు జరుగుతుండటం తెలిసిందే.

జీ20 భేటీపై చైనా అభ్యంతరం.. భారత్ దీటైన జవాబు

శ్రీనగర్: ఈ నెల 22-24 తేదీల మధ్య జీ-20 టూరిజం వర్కింగ్ గ్రూప్ మూడో సమావేశాన్ని శ్రీనగర్‌లో నిర్వహించడంపై చైనా అభ్యంతరం తెలిపింది. జీ-20కి సంబంధించిన ఏ విధమైన సమావేశాల్ని కూడా వివాదాస్పద ప్రాంతాల్లో జరపరాదని, అటువంటి సమావేశాలకు తాము హాజరు కాబోమని శుక్రవారం పేర్కొంది. దీనిపై భారత్ దీటుగా స్పందించింది. 'మా సొంత భూభాగంలో ఎక్కడైనా సమావేశాలు జరుకునే స్వేచ్ఛ మాకుంది. చైనాతో సాధారణ సంబంధాలు నెలకొనాలంటే సరిహద్దుల్లో శాంతియుత పరిస్థితులు ఏర్పడటం అవసరం'అని పేర్కొంది. ఈ సమావేశాలకు హాజరు కారాదని టర్కీ ఇప్పటికే ప్రకటించగా, సౌదీ అరేబియా నుంచి ఎటువంటి స్పందనా లేదు. ఈ సమావేశాలకు వివిధ దేశాల నుంచి 100 మంది వరకు ప్రతినిధులు హాజరవుతారని ప్రభుత్వం ముందుగా భావించింది. అయితే, సుమారు 60 మంది హాజరవుతారని తాజాగా అంచనా వేస్తోంది. ఇలా ఉండగా, జీ-20 సమావేశాల నేపథ్యంలో ప్రభుత్వం అసాధారణ రీతిలో భద్రతా ఏర్పాట్లను చేపట్టింది. మెరైన్ కమాండోలు, నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్(ఎన్ఎస్‌జీ)ను రంగంలోకి దించింది. ఉగ్రవాదులు హింసాత్మక చర్యలకు పాల్పడేందుకు ప్రయత్నించవచ్చన్న అనుమానాల నేపథ్యంలో జీ-20 సమావేశాల వేదిక, దాల్‌లేక్‌ను భద్రతా బలగాలు స్వాధీనంలోకి తీసుకున్నాయి.

గూగుల్ సీఈవో చిన్ననాటి ఇల్లు విక్రయం.. కన్నీటి పర్యంతమైన తండ్రి



చెన్నై: గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ చెన్నైలో తను పుట్టి పెరిగిన ఇంటిని విక్రయించారు. ఆ ఇంటిని కొనుగోలు చేసిన తమిళ నటుడు, నిర్మాత సి.మణికందన్ ఈ విషయం వెల్లడించారు. ఆస్తి పత్రాల అప్పగింత సమయంలో ఆయన తండ్రి కన్నీళ్లు పెట్టుకున్నారని చెప్పారు. 'ఏదైనా ప్రాపర్టీ కొనుగోలు చేయాలని అన్వేషిస్తుండగా చెన్నైలోని అశోక్ నగర్‌లో ఓ ఇల్లు ఉందని తెలిసింది. అది గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ పుట్టి, పెరిగిన చోటని తెలియడంతో కొనుగోలు చేయాలని వెంటనే నిర్ణయించుకున్నా'అని మణికందన్ అన్నారు.'మన దేశానికి సుందర్ పిచాయ్ గర్వకారణంగా నిలిచారు. ఆయన నివసించిన ఇంటిని కొనుగోలు చేయడమంటే నా జీవితంలో గొప్ప ఆశయం సాధించినట్లేనని ఆనందం వ్యక్తం చేశారు. ఆస్తి పత్రాలు అందజేసే సమయంలో సుందర్ తండ్రి రఘునాథ పిచాయ్ కన్నీటి పర్యంతమయ్యారని చెప్పారు. 'వారి ఇంటికి వెళ్లినప్పుడు సుందర్ తల్లి స్వయంగా ఫిల్టర్ కాఫీ చేసి తీసుకువచ్చారు. ఆయన తండ్రి ఆస్తి పత్రాలు ఇవ్వబోయారు'వారి నిరాడంబర వ్యవహార శైలి చూసి ఆశ్చర్యపోయా. రిజిస్ట్రేషన్ ఆఫీసు వద్ద రఘునాథ గంటలపాటు వేచి ఉన్నారు. ఆస్తి పత్రాలను నాకు అప్పగించడానికి ముందు అన్ని పన్నులను ఆయనే చెల్లించారు. పత్రాలను నా చేతికి ఇచ్చేటప్పుడు ఆయన ఉద్వేగంతో కన్నీటి పర్యంతమయ్యారు'అని మణికందన్ చెప్పారు. 1989లో ఐఐటీ ఖరగ్‌పూర్‌కు వెళ్లేవరకు సుందర్ పిచాయ్ కుటుంబం ఆ ఇంట్లోనే ఉంది. 20 ఏళ్లు వచ్చే వరకు సుందర్ పిచాయ్ ఆ ఇంట్లోనే గడిపినట్లు పొరుగు వారు చెప్పారు. సుందర్ గత ఏడాది చెన్నైలోని ఆ ఇంటికి వచ్చారు.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా
ఆదివారం । 21 । మే । 2023



సీఎం పర్యటనకు భద్రతా ఏర్పాట్లు

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని కృష్ణా కలెక్టర్ రాజాబాబు ఆదేశించారు.

-8లో▸



నిత్యాన్నదానానికి విరాళాలు

ఇంద్రకీలాద్రి: దుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్న నిత్యాన్నదానానికి విజయవాడకు చెందిన భక్తులు శనివారం రూ.2 లక్షల విరాళాలు సమర్పించారు.

-8లో▸



చాగంటికి ఘన సత్కారం

విజయవాడ కల్చరల్: మల్లాది వేంకటసుబ్బారావు సుందరమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం సంగీత కళాశాలలో ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును ఘనంగా సన్మానించారు.

మచిలీపట్నానికి మణిహారాలు

అంతర్జాతీయ వాణిజ్య కేంద్రంగా శతాబ్దాల కిందట విరాజిల్లిన మచిలీపట్నం దశ, దిశ మారబోతోంది. పోర్చుగీస్, బ్రిటన్, డచ్, ఫ్రెంచ్ వంటి యూరప్ దేశాలు 16వ శతాబ్దం నుంచి కొనసాగించిన వాణిజ్య కార్యకలాపాలతో ప్రముఖ ఓడరేవుగా గుర్తింపు పొందింది. శాతవాహనుల కాలంలో, గోల్కొండ నవాబుల పాలనలోనూ ఈ ప్రాంత ఘనత చరిత్ర పుటల్లోకెక్కింది. వజ్రాల ఎగుమతులు, రాగి నాణేల ముద్రణ, కలంకారీ వస్త్రాలతో పాటు విభిన్న వాణిజ్య కార్యకలాపాలతో తీరప్రాంత నగరంగా అభివృద్ధి చెందుతున్న దశలో ప్రకృతి వైపరీత్యాలు దెబ్బతీశాయి. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో 1859లో మచిలీపట్నం కేంద్రంగా కృష్ణా జిల్లా ఏర్పాటైంది. కొన్ని దశాబ్దాల కిందటి వరకు బందరు పరిస్థితి బాగున్నప్పటికీ ఆ తరువాత ప్రభుత్వాలు పట్టించుకోనందున ప్రాభవం కోల్పోతూ వచ్చింది. మహానేత, దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పోర్టు నిర్మాణం ద్వారా బందరు పునర్‌వైభవానికి ప్రయత్నించగా ఆయన తనయుడిగా ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మచిలీపట్నం సర్వతోముఖాభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ఒకటి కాదు రెండు కాదు మూడు నిర్మాణాలు మచిలీపట్నానికి మణిహారాలు కానున్నాయి. ఈ నెల 22న పోర్టు పనులు ప్రారంభం కానుండగా ఇప్పటికే ఫిషింగ్ హార్బర్ పనులు 60 శాతం, వైద్య కళాశాల పనులు 80 శాతం పూర్తయ్యాయి. బందరు బంగారు భవితకు ప్రగతి ప్రదాత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాటలు వేస్తున్నారు.

- బందరుకు పోర్టు బంగారమే
- గంగపుత్రులకు హార్బర్ వరం
- పేదలకు వైద్య కళాశాల ఆపన్నహస్తం

సాక్షి, ప్రత్యేక ప్రతినిధి: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా బందరు పోర్టుకు 2008 ఏప్రిల్ 23న శంకుస్థాపన చేశారు. ఆయన అకాల మరణంతో నిర్మాణం మూలనపడింది. ఆ తరువాత వచ్చిన సీఎంలు శ్రద్ధ చూపలేదు. 2014లో సీఎం అయిన చంద్రబాబునాయుడు ఎప్పటిలానే మాయ మాటలతోనే తన పదవీకాలాన్ని ముగించేశారు. ఎన్నికలకు ముందు 2019 ఫిబ్రవరి 7న కొబ్బరికాయ కొట్టి మమ అనిపించేశారు. ఎన్నికలకు ముందు మాటిచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బందరు పోర్టు నిర్మాణానికి కట్టుబడ్డారు. 2019లో పాలన పగ్గాలు చేపట్టిన ఆయన తొమ్మిది నెలల వ్యవధిలోనే.. 2020 ఫిబ్రవరి 4న మచిలీపట్నం పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ పేరిట ప్రత్యేక సంస్థ ఏర్పాటుచేసి, పోర్టు నిర్మాణానికి పరిపాలనా అనుమతులను మంజూరుచేసి, రూ.5,156 కోట్ల నిధులను సైతం సమకూర్చి తన చిత్తశుద్ధిని చాటుకున్నారు. రూ.11,464 కోట్ల భారీ పెట్టుబడితో మొత్తం 16 బెర్తులు.. 115.97 మిలియన్ టన్నుల సామర్థ్యంతో పోర్టు రూపుదిద్దుకోనుంది. తొలిదశలో రూ.5,156 కోట్లతో నాలుగు బెర్తుల నిర్మాణానికి సీఎం ఈ నెల 22న శంకుస్థాపన చేయనున్నారు. తొలిదశలో 35 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యంతో నిర్మాణాన్ని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. రూ.3,668.83 కోట్ల విలువైన పనుల కాంట్రాక్టును రివర్స్ టెండరింగ్ విధానంలో మేఘా ఇంజినీరింగ్ లిమిటెడ్ దక్కించుకుంది. పోర్టుతో పాటు పోర్టు ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించడానికి వీలుగా పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేయాలని పరిశ్రమల శాఖను సీఎం ఆదేశించారు.



మచిలీపట్నం పోర్టు పనుల ప్రారంభానికి సిద్ధమవుతున్న పైలాన్

స్థానిక ప్రజాప్రతినిధుల జోక్యం

ఢిల్లీ స్థాయిలో పర్యావరణ అనుమతులు, ఆర్థిక వ్యవహారాలు, జాతీయ రహదారి, రైల్వే లైన్ నిర్మాణానికి అవసరమైన అనుమతులు వేగవంతంగా పొందడానికి మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరికి మార్గదర్శనం చేసిన ముఖ్యమంత్రి పనులు వేగవంతమవడానికి మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని)ను పురమాయించారు.

ఒక్క కృష్ణాకే కాదు..

బందరు పోర్టు, ఫిషింగ్ హార్బర్, మెడికల్ కాలేజీ ఏర్పాటుతో ఉమ్మడి కృష్ణా జిల్లాకే కాదు పరిసర జిల్లాలకు ఎనలేని ప్రయోజనాలు ఒనగూరనున్నాయి. పూర్వపు ఉభయ గోదావరి, గుంటూరు జిల్లాల్లోని వివిధ ఉత్పత్తుల ఎగుమతులకు, దిగుమతులకు కేంద్రంగా మారనుంది. తీరాన దక్షిణాసియాకు ముఖద్వారమైన మచిలీపట్నం పోర్టు నుంచి తెలంగాణ ద్వారా నాగపూర్ వరకు సరుకు రవాణాకు మెరుగైన వసతులు సమకూరినట్టే. మచిలీపట్నం – పూణే జాతీయ రహదారి ఇందుకు ఉపయుక్తం కానుంది. చెన్నై – కోల్‌కత్తా నేషనల్ హైవే ఉండటం, కత్తిపూడి – ఒంగోలు ఎన్‌హెచ్ రూపుదిద్దుకుంటుండటం, రైల్వే మార్గాలు కలిసొచ్చే అంశాలు. 63 కిలోమీటర్ల దూరంలో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం ఉండటం బందరు ప్రగతికి మరింత ఊతమిచ్చేదనేది పరిశీలకుల అంచనా.

జగనన్న కాలనీలతో కొత్తరూపు

పదహారు వేల మంది లబ్ధిదారులకు జగనన్న కాలనీల్లో గృహాల కేటాయింపు జరగనుంది. 2600 టిడ్కో ఇళ్లను పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేయనుంది. తద్వారా నగర విస్తరణతో పాటు కొత్త రూపు సంతరించుకోనుంది.

ఎవరు చేస్తే ఏమి..
మాఊరు బాగుపడితే చాలు

చంద్రబాబు గారికి ఎన్నిసార్లు చెప్పినా మా మాట చెవికెక్కించుకోలేదు. పోర్టు నిర్మాణం చేపట్టకపోతే జిల్లాలో పార్టీ పనైపోతుందని ఈ ప్రాంతం నాయకులం అందరం అనేక సార్లు మొత్తుకున్నాం. చివరికి దిగిపోయే ముందు తూతూ మంత్రంగా కొబ్బరికాయ కొట్టారు. ప్రజలేమన్నా పిచ్చోళ్లా. ఎన్నికల్లో కర్రుకాల్చి మా అందరికీ వాత పెట్టారు. అప్పట్లో వైఎస్ రాజశేఖరరెడ్డి గారు పోర్టు కోసం గట్టిగా ప్రయత్నించారు. ఆ తరువాత మూలన పడింది. మా పార్టీ అధికారంలోకి వచ్చింది. మేం పూర్తిచేసి ఈ ప్రాంతాభివృద్ధికి పాటుపడదామని గట్టిగా ఆశించినా లాభం లేకపోయింది. జగన్‌మోహన్‌రెడ్డి పోర్టు పనులపై శ్రద్ధ చూపుతున్నారు. మాకు అంతకన్నా కావాల్సింది ఏమీలేదు. రాజకీయాలు వేరు. అభివృద్ధి వేరు. మాకు కావాల్సింది మా ప్రాంతాభివృద్ధే. ఏడు పదుల వయసులో చిత్తశుద్ధితో ఈ మాటలు అంటున్నా. ఎక్కడైనా, ఎప్పుడైనా, ఎవరితోనైనా ఇదే గట్టిగా చెపుతా.

(ఏం సార్ మీకు బందరు పోర్టు వచ్చేస్తుందిగా అని 'సాక్షి' ప్రస్తావించగా.. టీడీపీకి చెందిన సీనియర్ మాజీ ప్రజాప్రతినిధి వ్యక్తం చేసిన అభిప్రాయం ఇది.)

ఫిషింగ్ హార్బర్



మత్స్య సంపద, అక్కడి వ్యాపారం దృష్ట్యానే మచిలీపట్నంకు ఆ పేరు వచ్చింది. నాటి విదేశీ వ్యాపార రంగం ప్రధాన వాటా మత్స్య ఉత్పత్తులకు సంబంధించినవే. ఆ పూర్వ వైభవాన్ని దృష్టిలో ఉంచుకునే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం గిలకలదిండి వద్ద రూ.422 కోట్లతో ఫిషింగ్ హార్బర్ నిర్మాణం చేపట్టింది. 550 బోట్లు నిలపడానికి వీలుగా రూపుదిద్దుకుంటున్న హార్బర్ పనులు అరవై శాతానికి పైగా పూర్తయ్యాయి. ప్రత్యక్షంగా నాలుగు వేలకు పైగా మత్స్యకార కుటుంబాలు, అంతకుమించి పరోక్షంగా వేలాది కుటుంబాలు ఉపాధి అవకాశాలు, వ్యాపార ప్రయోజనాలు పొందనున్నాయి.

వైద్య కళాశాల...



మచిలీపట్నంతో పాటు పెడన, అవనిగడ్డ, పామర్రు, కైకలూరు, గుడివాడ, రేపల్లె తదితర నియోజకవర్గాల వారికి వైద్యకళాశాల వరప్రసాదితమే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో రూ.550 కోట్లతో చేపట్టిన కాలేజీ నిర్మాణం దాదాపు 80 శాతం పూర్తయింది. 65.74 ఎకరాల విస్తీర్ణంలో 13.94 లక్షల చదరపు అడుగులతో కాలేజీ రూపుదిద్దుకుంటోంది. 2023–2024 విద్యా సంవత్సరంలో తరగతుల ప్రారంభానికి 150 మెడికల్ సీట్లను నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) అనుమతించింది. కృష్ణా విశ్వవిద్యాలయం కూడా మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలోనే ఏర్పాటైన సంగతి తెలిసిందే.

న్యూస్‌రీల్

అంతర్జాతీయ స్థాయిలో పెడన విద్యార్థుల సత్తా



పెడన: అంతర్జాతీయ సైన్సు ఫెయిర్‌లో పెడన విద్యార్థులు సత్తాచాటారు. అమెరికాలోని డల్లాస్‌లో ఈ నెల 13 నుంచి 19వ తేదీ వరకు జరిగిన ఇంటర్నేషనల్ సైన్సు అండ్ ఇంజినీరింగ్ ఫెయిర్‌లో 80 దేశాలకు చెందిన రెండు వేల ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి పెడన భట్ట జ్ఞానకోటయ్య జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు వినయ్‌కుమార్, మణికంఠ, ఉపాధ్యాయిని లక్ష్మీదేవి తయారు చేసిన 'స్మార్ట్ సొల్యూషన్ ఫర్ ఎకో పొల్యూషన్' ప్రాజెక్టు నాలుగో స్థానంలో నిలిచి 500 డాలర్ల బహుమతి గెలుచుకుంది. 64వ లండన్ ఇంటర్నేషనల్ యూత్ సైన్సు ఫోరం, మిస్సోరి యూనివర్సిటీ ఆఫ్ సైన్సు అండ్ టెక్నాలజీ వాషింగ్టన్ డీసీలో స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లభించిందని ఉపాధ్యాయిని లక్ష్మీదేవి ఫోన్‌లో తెలిపారు. తాము సాధించిన విజయానికి విద్యాశాఖాధికారులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారని ఆమె పేర్కొన్నారు.

రక్త సంబంధ వ్యాధులకు అత్యాధునిక చికిత్స



లబ్బీపేట(విజయవాడతూర్పు): రక్త సంబంధ వ్యాధులకు చికిత్స అందించడంలో అత్యాధునిక వైద్య విధానాలు అందుబాటులోకి వచ్చాయని రక్తమార్పిడి సేవల ఇన్‌చార్జి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కిషోర్ తెలిపారు. హిమోఫీలియా సొసైటీ విజయవాడ చాప్టర్, నేషనల్ హెల్త్ మిషన్, హిమోగ్లోబినోపతీష్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని హోటల్ ఫర్చ్యూన్ మురళీపార్కులో శనివారం శిక్షణ సదస్సు జరిగింది. హిమోగ్లోబినోపతీష్, హిమోఫీలియాపై జరిగిన ఈ సదస్సులో అన్ని బోధనాస్పత్రుల నుంచి జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్స్ వైద్యులు, హిమోగ్లోబినోపతీస్ అండ్ టెస్టింగ్ సెంటర్ వైద్యులు పాల్గొన్నారు. రక్త మార్పిడి సేవలపై డాక్టర్ కిషోర్ విశ్లేషనాత్మకంగా వివరించారు. మంగళగిరి ఎయిమ్స్, విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరుకు చెందిన నిపుణులు పాల్గొని అవగాహన కలిగించారు. సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కంచర్ల సుధాకర్, హిమోఫీలియా సొసైటీ విజయవాడ చాప్టర్ ప్రతినిధి డాక్టర్ ఎం.బి.ఎస్.వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ సేవలో అధికార భాషా సంఘం అధ్యక్షుడు



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్న అనంతరం వేద పండితులు ఆశీర్వచనం, ఆలయ పాలక మండలి సభ్యులు బుద్దా రాంబాబు, ప్రధాన అర్చకుడు ఎల్.డి.ప్రసాద్ అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.

కిడ్నీ బాధితులకు అండగా ప్రభుత్వం



దయాలసిస్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న మంత్రి విడదల రజని, ఎమ్మెల్యే రక్షణనిధి

- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని
- ఎ.కొండూరు పీహెచ్‌సీలో డయాలసిస్ కేంద్రం ప్రారంభం

ఎ.కొండూరు(తిరువూరు): కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి తమ ప్రభుత్వం అండగా నిలుస్తోందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని పేర్కొన్నారు. ఎ.కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధితో కలిసి ఆమె శనివారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి రజని ప్రసంగించారు. ఎన్నో దశాబ్దాలుగా కిడ్నీ బాధితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా గత టీడీపీ పాలకులు పట్టించుకోలేదని విమర్శించారు.

నిరుపేదలకు మెరుగైన వైద్యమే సీఎం లక్ష్యం

వైద్య ఆరోగ్య రంగాన్ని అభివృద్ధి చేసి నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని మంత్రి రజని తెలిపారు. ఆరోగ్య సిబ్బందితో 15 గిరిజన తండాల్లో 40 ఏళ్లు దాటిన 6,200 మందికి స్క్రీనింగ్ పరీక్షలు చేయించగా 414 మందిలో 1.5 కంటే ఎక్కువ సీరం క్రియాటిన్ ఉందని తేలిందని వెల్లడించారు. కిడ్నీ బాధితులు అందరికీ ఎన్నో రకాలుగా సేవలు అందిస్తున్నామని, డయాలసిస్ రోగులకు నెలనెలా రూ.10 వేల పింఛన్ ఇస్తున్నామని, రోగులకు ప్రత్యేక వాహన సౌకర్యం కల్పించామని తెలిపారు. రూ.6 కోట్లతో సింటెక్స్ ట్యాంక్‌లు ఏర్పాటు చేసి స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేస్తున్నామన్నారు. తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి రూ.50 కోట్లతో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కృష్ణాజలాలు అందిస్తామని వివరించారు.

మూడు యూనిట్లతో దయాలసిస్ కేంద్రం

ఎ.కొండూరులో మూడు యూనిట్లతో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, నెఫ్రాలాజిస్టు అందుబాటులో ఉండి బాధితులకు వైద్య సేవలు అందిస్తారని మంత్రి రజని తెలిపారు. తిరువూరు నియోజకవర్గంలో వైద్య, ఆరోగ్యశాఖలో పోస్టులు భర్తీ చేయాలని ఎమ్మెల్యే రక్షణనిధి కోరారని తెలిపారు. త్వరలోనే పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ఉద్దానంలో గత టీడీపీ ప్రభుత్వం చేయలేని పనులను నేడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం చేస్తోందన్నారు. పలాసలో రూ.50 కోట్లతో ఆస్పత్రి నిర్మించి, రూ.700 కోట్లతో స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నామని తెలిపారు. వైఎస్సార్ ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ ద్వారా గ్రామాల్లోకి వెళ్లి రోగుల ఇంటి వద్దే వైద్య సేవలు అందిస్తున్నామని వివరించారు. ఆరోగ్యశాఖ కమిషనర్ జె.నివాస్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, తిరువూరు ఆర్డీఓ వై.వి.ప్రసన్నలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుహాసిని, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంకటరమణ, ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యులు భూక్య గనియా, తహసీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ నాగేశ్వరరావు, వైద్యాధికారి డాక్టర్ దీవిజ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అవకాశాలను అందిపుచ్చుకోవాలి

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

భవానీపురం(విజయవాడపశ్చిమ): వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను స్వయం సహాయక సంఘాల మహిళలు అందిపుచ్చుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు సూచించారు. మహిళలకు ఆర్థిక పరిపుష్టి కల్పించేందుకు బ్యాంకులు విరివిగా రుణాలు మంజూరు చేసి సహకరించాలని కోరారు. గొల్లపూడిలోని టీటీడీసీ భవన్‌లో స్వయం సహాయక సంఘాల మహిళలకు వ్యాపార, పారిశ్రామిక రంగాలపై అవగాహన కల్పించేందుకు శనివారం నిర్వహించిన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల యంత్ర పరికరాల ప్రదర్శనను కలెక్టర్ ఢిల్లీరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 23 వేల స్వయం సహాయక బృందాల్లో 2.35 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని, వారికి ఆర్థిక సహకారాన్ని అందించడం ద్వారా వ్యాపార రంగంలో ప్రోత్సహించి సమాజంలో ఉన్నత స్థాయిలో నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కారం, పిండి మిషన్లు, చపాతి తయారీ మిషన్లు, ఎంబ్రాయిడరీ, కుట్టు మిషన్లు, ఉద్యాన పంటలకు అవసరమైన డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక యంత్ర పరికరాలకు సంబంధించిన వ్యాపారాలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ యంత్ర పరికరాల కొనుగోలుకు అవసరమైన పెట్టుబడికి ప్రభుత్వం అందించే సబ్సిడీకితోడు బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలని కోరారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ ఐ.ఎస్.ఎస్.మూర్తి, ఇండియన్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ మల్లికార్జునరావు, ఏపీ ఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్‌కే సుభాని, ఎల్‌డీఎం ప్రియాంక, కెనరా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌ల అధికారులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సాక నాగమణమ్మ, జిల్లా సమైక్య అధ్యక్షురాలు సీత, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, జిల్లాకు చెందిన డీపీఎం, ఏపీఎంలు, మండల సమాఖ్య అధ్యక్షులు పాల్గొన్నారు.



యంత్ర పరికరాల ప్రదర్శనను పరిశీలిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

చంద్రబాబు, పవన్ ఏమీ చేయలేరు

గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడరూరల్: బడుగు, బలహీన వర్గాల ఆశీస్సులు ఉన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ వంటి వ్యక్తులు ఎంత మంది వచ్చినా ఏమీ చేయలేరని మాజీ మంత్రి, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. గుడివాడ రాజేంద్రనగర్‌లోని తన స్వగృహంలో వైఎస్సార్ సీపీ నియోజవకర్గ దళిత నాయకులు, కార్యకర్తలతో ఆయన శనివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులుగా నియమితులైన రేమల్లి నీలాకాంత్, మామిళ్ల ఏలీషాను ఎమ్మెల్యే నాని అభి నందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నానిని ఎస్సీ సెల్ ముఖ్య నాయకులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని వర్గాల తిరస్కారానికి గురైన 420 బ్యాచ్‌తో కలసి చంద్రబాబు ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చ గొట్టి అలజడి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల ఆశీస్సులు మెండుగా ఉన్నాయన్నారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ వంటి వ్యక్తులు ఎంత మంది కలసి వచ్చినా గెలుపు జగన్‌మోహన్‌రెడ్డిదేనని స్పష్టంచేశారు. రాష్ట్రంలో వెనుకబడిన, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అందరూ సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వంపై దుష్టచతుష్టయం చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే నాని సూచించారు. నందివాడ ఎంపీపీ పెయ్యల ఆదాం, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు వెంపటి సైమన్, దళిత నాయకులు విక్టర్‌పాల్, మెండా రవికుమార్, లంకపల్లి జర్మియ, మామిళ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

● ప్రశాంతంగా ఏపీఆర్ఎస్ క్యాట్, ఏపీఆర్జేసీఆర్డీసీ

పెడన: కృష్ణాజిల్లా వ్యాప్తంగా శనివారం జరిగిన ఏపీఆర్ఎస్ క్యాట్, ఏపీఆర్జేసీఆర్డీసీ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం జరిగిన ఏపీఆర్ఎస్ క్యాట్ పరీక్షకు 463 మందికి 392 మంది పరీక్ష రాశారు. మధ్యాహ్నం జరిగిన ఏపీఆర్జేసీఆర్డీసీ సెట్‌కు 1,191 మందికి గాను 1,025 మంది హాజరయ్యారు.

సీఎం కార్యక్రమానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు



పోర్టు నిర్మాణ ప్రాంతంలో హెలిప్యాడ్ వద్ద భద్రతా చర్యల గురించి చర్చిస్తున్న సీఎం భద్రతా అధికారులు, కలెక్టర్, ఎస్పీ, జేసీ

చిలకలపూడి(మచిలీపట్నం): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేయాలని కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ హాలులో శనివారం వివిధశాఖల అధికారులు, ముఖ్యమంత్రి అంతర్గత భద్రతా విభాగం అధికారులతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తొలుత తపసిపూడి గ్రామంలో పోర్టు అభివృద్ధి పనులు జరిగే ప్రాంతంలో హెలిప్యాడ్ వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పైలాన్ ఏర్పాటు నిర్మాణ పనులను పరిశీలించి చుట్టూ బారికేడ్, గ్రీనరీ ఏర్పాటు చేయాలన్నారు. హెలిప్యాడ్ చుట్టూ పూర్తిస్థాయిలో బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. హెలికాప్టర్ ల్యాండింగ్, టేకాఫ్ సమయంలో దుమ్ము లేవకుండా ముందుగా వాటరింగ్ జరపాలని ముఖ్యమంత్రి భద్రతాధికారులు అధికారులకు సూచించారు. అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ఏర్పాట్లు పరిశీలించారు. పరేడ్ గ్రౌండ్‌లో హెలికాప్టర్ దిగిన తరువాత సభాస్థలి వరకు రోడ్‌షో జరగనున్న దృష్ట్యా రోడ్డుకు రెండు వైపులా మెష్ బారికేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్పీ పి.జాషువా, జాయింట్ కలెక్టర్ అపరాజితసింగ్, ఏఎస్పీలు రామాంజనేయులు, ఎస్‌డీపీ ప్రసాద్, ముఖ్యమంత్రి భద్రతాధికారులు యుగంధర్, మురళీధర్, ఆర్డీవోలు ఐ.కిషోర్, పద్మావతి, మచిలీపట్నం పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వై.విద్యాశంకర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

బాలుడి కిడ్నాప్ కేసులో నిందితులు అరెస్టు



ఇబ్రహీంపట్నంలో నాలుగు నెలల బాలుడిని కిడ్నాప్ చేసిన నిందితులు

ఇబ్రహీంపట్నం: జూపూడి ఖిల్లా రోడ్డులో ఈనెల 18న సంచలనం కలిగించిన నాలుగు నెలల బాలుడి కిడ్నాప్ కేసును పోలీసులు 24 గంటల వ్యవధిలోనే విజయవంతంగా ఛేదించినట్లు విజయవాడ రూరల్ డీసీపీ అజిత వేజెండ్ల తెలిపారు. ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశామన్నారు. నిందితుల నుంచి రూ.59 వేల నగదు, రూ.1.12 లక్షల బ్యాంక్ అకౌంట్ సీజ్ చేసి ఒక బైక్, ఒక కారు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఘటనా స్థలంలో లభించిన ఆధారాలు, స్థానికుల సమాచారం, సాంకేతిక పరిజ్ఞానంతో నాలుగు బృందాలు ఏర్పాటు చేసి బాలుడిని తీసుకువెళ్లిన బైక్ నంబర్ ఆధారంగా విశాఖపట్నంకు చెందిన కెల్లా భార్గవి, కర్రి అంజలి, బొంగు ప్రశాంతి, ఏలూరు రామశేఖర్, ఏలూరు విజయలక్ష్మి, విజయవాడకు చెందిన నక్కెట్ల రామకృష్ణను వేరువేరు ప్రాంతాల్లో అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. వారి వద్ద నుంచి నాలుగు నెలల బాలుడు, నగదు, బైక్, కారు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. విశాఖలో బాలుడిని రూ.2లక్షలకు విక్రయించి ఆరుగురు పంచుకున్నారని తెలిపారు. సీపీ టీకే రాణా ఆదేశాల మేరకు 24గంటల్లో బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించామన్నారు. సీఐ పి.శ్రీను, ఎస్ఐలు పాపారావు, విజయలక్ష్మిలను అభినందించారు. ఏసీపీ హనుమంతరావు పాల్గొన్నారు.

స్థలాలపై మార్కెట్ విలువ పెంపు వాయిదా వేయాలి

క్రెడాయ్ ప్రెసిడెంట్ రాంబాబు, జనరల్ సెక్రటరీ శ్రీధర్

రామవరప్పాడు: ఎన్నో సమస్యలతో సతమతమవుతున్న నిర్మాణ రంగం కోలుకోవడానికి మరింత సమయం పట్టనుందని, భూములు, స్థలాలపై మార్కెట్ విలువ పెంపుదల అంశాన్ని వాయిదా వేసి యథాస్థితిని కొనసాగించాల్సిందిగా క్రెడాయ్ ప్రెసిడెంట్ రాంబాబు, జనరల్ సెక్రటరీ వి.శ్రీధర్ శనివారం జిల్లా రిజిస్ట్రార్ దుర్గాప్రసాద్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా మహమ్మారి వల్ల నిర్మాణ రంగం కుదేలయ్యిందని తెలిపారు. నిర్మాణాలు ఎక్కడివక్కడ ఆగిపోయాయని, కార్మికులు వలస వెళ్లిపోయారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 1 నుంచి భూములు, స్థలాల మార్కెట్ విలువ పెంచే నిర్ణయం తీసుకుంటుందని ప్రచారం జరుగుతోందని తెలిపారు. ఇదే జరిగితే నిర్మాణ రంగంపై అదనపు భారం పడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాదికి భూములు, స్థలాలపై మార్కెట్ విలువల పెంపుదలను వాయిదా వేసి, యథాస్థితిని కొనసాగించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

నిత్యాన్నదానానికి పలువురు విరాళాలు



దాతలకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దుర్గ గుడి పాలక మండలి సభ్యుడు రాంబాబు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్న నిత్యాన్నదానానికి విజయవాడ సామారంగం చౌక్‌కు చెందిన పవన్‌కుమార్ శనివారం ఆలయ అధికారులను కలిసి రూ.1,01,116 విరాళాన్ని అందచేశారు. విజయవాడ మాచవరం డౌన్‌కు చెందిన ఆచంట వెంకటరావు, శేషకుమారి రూ. 1,00,116 విరాళాన్ని అందజేశారు. దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. పాలక మండలి సభ్యులు బుద్దా రాంబాబు, బచ్చు మాధవీకృష్ణ దాతలకు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.

స్వయం ఉపాధిలో ఉచిత శిక్షణ

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజనలో భాగంగా ఎలక్ట్రీషియన్ డొమెస్టిక్ సొల్యూషన్స్, ప్లంబర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.కనకారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన వారు హాజరు కావచ్చని, శిక్షణ కాలంలో విద్యార్థులకు బస్‌పాస్ సౌకర్యం కల్పిస్తామని పేర్కొన్నారు. కోర్సు పూర్తి అయిన తర్వాత సెంట్రల్ గవర్నమెంట్ వారితో సర్టిఫికెట్ అందజేస్తామని తెలిపారు. విజయవాడ ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఆవరణలోనే శిక్షణ తరగతులు జరుగుతాయని తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ నెల 25 వ తేదీలోపు విజయవాడలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఆవరణలో నేరుగా గానీ 0866–2475575, 94923 45892, 99512 81278, 99630 40678 నంబర్లలో సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.

మసాజ్ సెంటర్లపై దాడులు

పోలీసుల అదుపులో 19 మంది

పెనమలూరు: తాడిగడప మునిసిపాలిటీ పరిధిలో మసాజ్ కేంద్రాలపై (స్పా) పోలీసులు శనివారం మెరుపు దాడులు చేశారు. ఈ దాడుల్లో 19 మందిని అదుపులోకి తీసుకున్నారు. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మునిసిపాలటీ పరిధిలో తాడిగడప వందడుగుల రోడ్డులో మసాజ్ కేంద్రం, ఇంజినీరింగ్ కాలేజీ ఎదురుగా శ్రీనివాస నగర్ కాలనీలో పెనమలూరు పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న కిషోర్ అద్దెకు ఇచ్చిన ఇంట్లో ఒక కేంద్రం, పోరంకిలో ఒక మసాజ్ కేంద్రం గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్నారు. ఈ కేంద్రాల్లో వ్యభిచారం జరుగుతుందన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ కేంద్రాలపై నిఘా ఉంచిన పోలీసులు దాడులు చేసి, 12 మంది మహిళలు, ఏడుగురు పురుషులను అదుపులోకి తీసుకున్నారు. కిషోర్‌పై ఎస్పీ జాషువా విచారణకు ఆదేశించినట్టు సీఐ తెలిపారు.

హెచ్ఐవీ మృతుల కుటుంబాలకు అండగా ఉందాం

నేడు ఇంటర్నేషనల్ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ ర్యాలీ



డాక్టర్ జూపూడి ఉషారాణి, అడిషనల్ డీఎంహెచ్ఓ

లబ్బీపేట(విజయవాడతూర్పు): హెచ్ఐవీ/ఎయిడ్స్‌తో మరణించిన వారికి సంతాపం తెలియచేస్తూ వారి కుటుంబాలకు సమాజం అండగా ఉంటుందని భరోసా ఇచ్చేందుకు ఆదివారం ఎయిడ్స్ క్యాండిల్‌లైట్ ర్యాలీ నిర్వహిస్తున్నట్టు జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జూపూడి ఉషారాణి తెలిపారు. ఈ నెల 21వ తేదీ ఆదివారం సాయంత్రం 6.30 గంటలకు నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో 7 హెచ్ఐవీ నిర్ధారణ కేంద్రాలు, 75 ప్రభుత్వాస్పత్రుల్లో, 10 ప్రభుత్వ–ప్రయివేటు భాగస్వామ్యంతో హెచ్ఐవీ తనిఖీ కేంద్రాలు పనిచేస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛంద సంస్థల ద్వారా సామాజిక హెచ్ఐవీ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల్లో హెచ్ఐవీపై విస్తృతంగా అవగాహన కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

తగ్గిన హెచ్ఐవీ కేసులు

ఎన్టీఆర్ జిల్లాలో హెచ్ఐవీ తగ్గుముఖం పట్టినట్లు తెలిపారు. 2015–16 వ సంవత్సరంలో 2022 హెచ్ఐవీ బాధితులను గుర్తించగా, 2022–23 సంవత్సరంలో 1383 మందిని మాత్రమే గుర్తించామన్నారు.

ఇప్పటివరకు 30,484 మంది హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులు జీవితకాలం ఉచిత ఏఆర్‌టీ మందుల కోసం నమోదు చేసుకోగా, 16,958 మంది మందులు వాడుతూ జీవిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో రెండు ఏఆర్‌టీ సెంటర్‌లు, ఐదు అనుబంధ కేంద్రాలు సేవలు అందిస్తున్నాయి. జిల్లాలో ఏఆర్‌టీ మందులు వాడుతున్న వారిలో 1239 మందికి రాష్ట్ర ప్రభుత్వం ఫించన్‌లు అందిస్తోందన్నారు.



క్లుప్తంగా

కల్యాణ వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

26 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు

మధురానగర్(విజయవాడసెంట్రల్): దావు బుచ్చయ్యకాలని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామికి శనివారం ఆలయ అర్చకులు అంగలూరి రంగాచార్యులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు వేంకటేశ్వరుడిని దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త అంగలూరి పద్మావతి మాట్లాడుతూ ఈనెల 26 నుంచి 28 వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 26వ తేదీ తెల్లవారుజామున 5 గంటలకు సుప్రభాతసేవతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు, విశేషంగా లోకకల్యాణార్థం హోమాలు ఏర్పాటు చేశామన్నారు. 28వ తేదీ ఆదివారం శ్రీదేవి భూదేవి శిలాబింబముల ప్రతిష్ఠ, స్వామివారి కల్యాణం, మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ జరుగుతుందన్నారు.

పేదలకు ఆర్థిక భరోసా



గుణదల (విజయవాడ తూర్పు): పేదలకు ఆర్థిక భరోసా కల్పించడానికి దేవినేని నెహ్రూ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు కడియాల బుచ్చిబాబు అన్నారు. గుణదలలోని వైఎస్సార్ సీపీ తూర్పు కార్యాలయంలో శనివారం ఓ పేద కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. బుచ్చిబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో పేదలకు జీవనోపాధి నిమిత్తం తోపుడు బండ్లు, బడ్డీ కొట్లు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిలో భాగంగా 5వ డివిజన్‌కు చెందిన పచ్చిగోళ్ల రమేష్ ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలోలో పిల్లల చదువు నిమిత్తం రూ.20 వేల సాయం అందించామన్నారు. కార్యక్రమంలో 5వ డివిజన్ కార్పొరేటర్ కలపాల అంబేడ్కర్, డివిజన్ అధ్యక్షుడు మట్టా ప్రసాద్, జిల్లా యువజన అధ్యక్షుడు కొరివి చైతన్య, బచ్చు మురళి, సొంగా రాజ్‌కమల్ తదితరులు పాల్గన్నారు.

దాతల సహకారం మరువలేనిది



మధురానగర్(విజయవాడసెంట్రల్): దాతల సహకారం మరువలేనిదని డాక్టర్ బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు వసంత కుమార్ తెలిపారు. దుర్గాపురానికి చెందిన డాక్టర్ బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న సేవాకార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలకు శనివారం సాయంత్రం సత్కారం జరిగింది. వసంతకుమార్ మాట్లాడుతూ వాంబేకాలనీకు చెందిన మాతృదేవో భవ వృద్ధాశ్రమానికి రూ. 35వేల వ్యయంతో షెడ్డును నిర్మించి అన్నదానానికి సహకరించిన దాతలను సత్కరించుకోవడం ఆనందంగా ఉందన్నారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గురునాయుడు మాట్లాడుతూ సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్రస్ట్ సభ్యులను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు, దాతలను సత్కరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి కె.రాము, ఉపాధ్యక్షులు కె. వరప్రసాద్, కోశాధికారి ఏడుకొండలు, బీసీ సంక్షేమ సంఘం నాయకుల వీరంకి గోకర్ణేశ్వరరావు, మండ రాము, ఫణి మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

అప్సర థియేటర్‌లో సీట్లు దగ్ధం



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఫ్యాన్స్ అత్యుత్సాహంతో థియేటర్‌లో సీట్లు దగ్ధమయ్యాయి. సినీ హీరో జూనియర్ ఎన్టీఆర్ పుట్టిన రోజు సందర్భంగా విజయవాడ అప్సర థియేటర్‌లో సింహాద్రి సినిమా ప్రదర్శించారు. ఫ్యాన్స్ క్రాకర్స్ కాల్చడంతో నిప్పు రవ్వలు పడి సీట్లు దగ్ధమయ్యాయి. ఆ సమయంలో థియేటర్‌లో గందరగోళం నెలకొంది. థియేటర్‌లో మంటలు వ్యాప్తి చెందాయన్న సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది అప్రమత్తమయ్యారు. మంటలను ఆర్పివేశారు. థియేటర్‌లో మిగిలిన షోలు ప్రదర్శించకుండా నిలిపివేశారు.

పుస్తక పఠనం అలవర్చుకోవాలి

కంకిపాడు: పుస్తక పఠనం అలవర్చుకోవాలని వక్తలు సూచించారు. వేసవి శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా కంకిపాడు శాఖా గ్రంథాలయంలో విద్యార్థులు శనివారం పుస్తక పఠనం, కథలు చదవటం, క్విజ్ పోటీల్లో పాల్గొన్నారు. విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడు మాధవరావు, గ్రంథాలయాధికారి సీహెచ్ రామకృష్ణ పోటీలను పర్యవేక్షించారు.

‘ఆర్ఆర్ఆర్’తో పర్యావరణ సమతుల్యం

పటమట(విజయవాడతూర్పు): నిరుపయోగంగా ఉన్న వస్తువులను తిరిగి ఉపయోగించేలా రూపొందించినప్పుడే పర్యావరణ సమతుల్యత వస్తుందని మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. నగరంలో శనివారం మూడు నియోజకవర్గాల్లో ‘ఆర్ఆర్ఆర్’ కేంద్రాలను ప్రారంభించారు. ‘పశ్చిమ’ పరిధిలో మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ్ షెహర్ అనే నినాదంతో వార్డ్ స్థాయిలో ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్ -రీయూజ్-రీ సైకిల్) కేంద్రాన్ని ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్‌తో కలిపి, మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో మేరీలైఫ్ మేరా స్వచ్ఛ్ షెహర్ కార్యక్రమంలో భాగంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో వీఎంసీ ఆధ్వర్యంలో 67 కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. నగరవాసులందరూ ఆయా ప్రాంతాల్లోని కేంద్రాల్లో వినియోగించని వస్తువులు, దుస్తులు అందించాలని పేర్కొన్నారు.

16వ డివిజన్‌లో

తూర్పు నియోజకవర్గంలోని 16వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ ఉమ్మడిశెట్టి రాధికతో డెప్యూటీ మేయర్ బెల్లందుర్గ, వీఎంసీ కమిషనర్ స్వప్నిల్‌దినకర్ పుండ్కర్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయా కేంద్రాల ప్రారంభంలో వీఎంసీ అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి సత్యవతి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి, జోనల్ కమిషనర్-2 యు. సృజన జోనల్ కమిషనర్-3 ఎం. కృష్ణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ శకుంతల, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఇక్బాల్ హుస్సేన్ పాల్గొన్నారు.

కృష్ణలంక(విజయవాడతూర్పు): గృహాల్లో వినియోగంలో లేని వస్తువులను ఆర్ఆర్ఆర్(రెడ్యూస్-రీ యూజ్-రీసైకిల్) కేంద్రంలో అందజేయాలని 20వ డివిజన్ కార్పొరేటర్, కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు అన్నారు. కృష్ణలంక జాతీయ రహదారిపై ఉన్న ఫైర్‌స్టేషన్ బస్‌స్టాప్ పక్కన నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఆర్ఆర్ఆర్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.

శేషు మాట్లాడుతూనగర శుభ్రతే నా జీవన విధానంలో ప్రతి ఒక్కరూ భాగస్వాముల కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ జమలయ్య, శానిటరీ సిబ్బంది, వైఎస్సార్ సీపీ స్థానిక నాయకులు పాల్గొన్నారు.



‘తూర్పు’లోని ఆర్ఆర్ఆర్ కేంద్రంలో డిప్యూటీ మేయర్ బెల్లందుర్గ, కమిషనర్ స్వప్నిల్‌దినకర్ పుండ్కర్


ఆర్ఆర్ఆర్ కేంద్రంలో మేయర్ భాగ్యలక్ష్మి, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్


ఆర్ఆర్ఆర్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు

సిరివెన్నెలకు స్వరాంజలి

విజయవాడ కల్చరల్: సినీ గేయ రచయిత, కవి సిరివెన్నెల సీతారామశాస్త్రి జయంతి సందర్భంగా మోహన్ కృష్ణా ఆర్ట్స్ ఆధ్వర్యాన గాంధీనగర్‌లోని హనుమంతరాయ గ్రంథాలయంలో శనివారం సిరివెన్నెలకు అమర గాయకులకు స్వరాంజలి, తెలుగు సినీ సంగీత విభావరి ఆకట్టుకుంది. ఆ సంస్థ కార్యదర్శి బి.ఆశయ్య సిరివెన్నెల సీతారామ శాస్త్రి సినీరంగ సేవలను వివరించారు. సినీ సాహిత్యంలో సిరివెన్నెలు కురిపించిన రచయిత సీతారామ శాస్త్రి అని తెలిపారు. తెలుగు సినిమాలకు జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చిన కవి సిరివెన్నెలగా అభివర్ణించారు. మోహన్ కృష్ణా ఆర్ట్స్ అధ్యక్షురాలు బి.లక్ష్మీబాయి, కోశాధికారి మోహన్ కృష్ణానాయక్, తెలుగు కళావాహిని అధ్యక్షుడు చింతకాయల చిట్టిబాబు పాల్గొన్నారు. ఆశయ్య ఆధ్వర్యంలో కృష్ణకుమారి, సువర్ణలక్ష్మి, శివనాగలక్ష్మి రూపశ్రీ, కృష్ణ సింధు, రైల్వే శ్రీనివాస్, షేక్ రసూల్‌బాబు, రామశంకరరావు పలు చిత్ర గీతాలను ఆలపించారు.


సిరివెన్నెల సీతారామశాస్త్రి సినీ జీవిత విశేషాలు వివరిస్తున్న ఆశయ్య, రసూల్ బాబు తదితరులు

పార్కు పనులు పూర్తి చేయండి

వీఎంసీ కమిషనర్ స్వప్నిల్‌దినకర్ పుండ్కర్

పటమట(విజయవాడతూర్పు): కృష్ణలంక జాతీయ రహదారి వెంట ఉన్నఅంబేడ్కర్ పార్కును త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్‌దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఆయన అంబేడ్కర్ పార్కు పునరుద్ధరణ, గ్రీనరీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పార్క్‌లో వయోబేధం లేకుండా అందరికీ ఆహ్లాదాన్ని అందించడానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, పార్క్‌లో ఏర్పాటు చేయనున్న కళాకృతులను మరింత సుందరంగా తీర్చిదిద్దడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దేశిత గడువులో కాంట్రాక్టర్ పనులు పూర్తి చేసేలా, అవసరమైతే షిఫ్టల వారీగా చేయడానికి ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పచ్చదనం పెంపు పై ఏడీహెచ్ మరింత దృష్టి సారించాలన్నారు అనంతరం ఆయన కెనాల్ బండ్‌లోకి దిగకుండా ఏర్పాటు చేస్తున్న ఫెన్సింగ్‌ను పరిశీలించి వివరాలను తెలుసుకున్నారు. పర్యటనలో ఏడీహెచ్ శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


అంబేడ్కర్ పార్కును పరిశీలిస్తున్న వీఎంసీ కమిషనర్ స్వప్నిల్‌దినకర్ పుండ్కర్

బాస్కెట్‌బాల్ విజేత కృష్ణా


కృష్ణా జిల్లా బాలుర జట్టుకు కప్ అందజేస్తున్న ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్

పాలకొల్లు అర్బన్: ఉల్లంపర్రు మాంటిస్సోరీలో నాలుగు రోజులుగా నిర్వహించిన కవురు శ్రీనివాస్ కప్ రాష్ట్ర స్థాయి బాలుర, బాలికల బాస్కెట్‌బాల్ పోటీలు ఉత్కంఠగా సాగాయి. ఫైనల్‌లో తూర్పుగోదావరి జిల్లా బాలికల జట్టు కృష్ణా జిల్లా బాలికల జట్టుపై 55/43 పాయింట్ల తేడాతో విజయం సాధించి విజేతగా నిలిచింది. కృష్ణా జిల్లా బాలుర జట్టు తూర్పుగోదావరి జట్టుపై 62/40 పాయింట్ల తేడాతో విజయం సాధించి కవురు శ్రీనివాస్ కప్ ట్రోఫీని గెలుచుకున్నారు. విజేతలకు శుక్రవారం రాత్రి ఉల్లంపర్రు క్రీడా ప్రాంగణంలో బహుమతులు అందజేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మానసిక వికాసంతో పాటు శారీరక వికాసం కూడా పెంపొందించుకోవాలని, దీనికి క్రీడాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో బాస్కెట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు టి.చెంగల్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి జి.చక్రవర్తి, కోశాధికారి బి.రేవతి, జిల్లా అధ్యక్షుడు కె.కృష్ణారెడ్డి, చీఫ్ కోచ్ ఎం.రమేష్‌బాబు, జిల్లా కార్యదర్శి జి శ్రీనివాస్, కోశాధికారి, కె.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో విస్తృతంగా ఫుట్ పెట్రోలింగ్



భవానీపురం(విజయవాడపశ్చిమ): ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ టీకే రాణా ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీస్ అధికారులు వారి సిబ్బందితో కలిసి శనివారం సాయంత్రం ఫుట్ పెట్రోలింగ్, విజిబుల్ పోలీసింగ్, వాహన తనిఖీలు చేశారు. ఇందులో భాగంగా కొంత మందిని అదుపులోకి తీసుకుని కౌన్సిలింగ్ ఇచ్చారు. వాహన తనిఖీలో సరైన రికార్డులు లేని వారిని, రిపీటెడ్ చలానాలు ఉన్న వాహనాలను గుర్తించి చలాన్లు విధించారు. శుక్రవారం రాత్రి నగరంలోని వివిధ ఖాళీ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న, న్యూసెన్స్ చేస్తున్న 55 మందిపై, మోటార్ వాహన చట్టం ఉల్లంఘించిన వారిపై 1063 కేసులు నమోదు చేశారు.

జూన్ 24, 25 తేదీల్లో కథా వర్క్‌షాప్

విజయవాడ కల్చరల్: సమన్విత సాంస్కృతిక సేవా సంస్థ, సేఫ్, కామ్రేడ్ పోలవరపు కోటేశ్వరరావు సాహితీపీఠం ఆధ్వర్యంలో జూన్ 24, 25 తేదీల్లో కృష్ణా జిల్లా చినముత్తేవిలో కథా వర్క్‌షాప్ నిర్వహిస్తునట్లు సమన్విత సేవా సంస్థబాధ్యులు శాంతిశ్రీ, శమంతకమణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2017 లో సమన్విత సంస్థను ప్రారంభించామని నాటి నుంచి ఏటా సాహిత్య సమావేశాలు, శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఏడాది కథా రచయిత మహ్మద్ ఖదీర్ బాబు ఆధ్వర్యంలో కథా వర్క్‌షాప్ నిర్వహిస్తున్నామని వయో బేధం లేకుండా శిబిరంలో ఎవరైనా పాల్గొనవచ్చని వివరించారు. వివరాలకు శాంతిశ్రీ 833 381 8985, శమంతకమణి 94919 62648 ,ఉషారాణి 94928 79210 నంబర్లలో జూన్ 10వ తేదీ వరకు పేర్లు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

వణుకూరు గ్రంథాలయంలో శతకాలపై బోధన

పెనమలూరు: వణుకూరు శాఖా గ్రంథాలయంలో శనివారం వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా విద్యార్థులకు సుమతీ శతకం, వేమన శతకం, నీతి శతకాలు, దాశరథి శతకాలపై విద్యార్థులకు బోధించారు. గ్రంథాలయ విశ్రాంత అధికారి అవిరినేని వెంకటేశ్వరరావు విద్యార్థులకు వివిధ శతకాల గురించి వివరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఉప్పలపాటి చంద్రశేఖర్, మహిళా పోలీస్ వికల్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

నగరంలో ‘నేను స్టూడెంట్ సర్’ సందడి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ‘నేను స్టూడెంట్ సర్’ చిత్ర యూనిట్ నగరంలో సందడి చేసింది. ఒక యువకుడు తన సెల్ ఫోన్ పోగొట్టుకున్న నేపథ్యంలో ఎదురయ్యే పరిణామాలను ఈ చిత్రంలో దర్శకుడు చాలా చక్కగా చిత్రీకరించారని హీరో బెల్లంకొండ గణేష్ తెలిపారు. జూన్ 2న ఈ చిత్రం రిలీజ్ కానుందని ఆయన పేర్కొన్నారు. గాంధీనగర్‌లోని సదరన్ హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో హీరో బెల్లంకొండ గణేష్ మాట్లాడుతూ ‘నేను స్టూడెంట్ సర్’ చిత్ర ప్రమోషన్ కార్యక్రమాన్ని విజయవాడ నగరం నుంచి ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పది రోజులపాటు నగరంలోని పలు ప్రాంతాల్లో చిత్ర షూటింగ్ కూడా జరిగిందన్నారు. తనకు హీరోలు వెంకటేష్ జూనియర్ ఎన్టీఆర్ అంటే ఎంతో ఇష్టమని వారి చిత్రాలను ఎన్నో చూశానని, వారిని ఆదర్శంగా తీసుకొని సినిమా ఇండస్ట్రీకి వచ్చినట్లు పేర్కొన్నారు. తనకు దర్శకుడు రాజమౌళి అంటే ఎంతో ఇష్టమని ఆయన తీసే చిత్రంలో ఒక క్యారెక్టర్ అయినా వేయాలని ఆశగా ఉందని చెప్పారు. దర్శకుడు రాఖీ ఉప్పలపాటి మాట్లాడుతూ బెల్లంకొండ గణేష్ నటన ఈ సినిమాకి హైలెట్‌గా ఉంటుందని తెలిపారు. సమావేశంలో నిర్మాత నాంది సతీష్ , జబర్దస్త్ రాంప్రసాద్, కమెడీయన్ రవితేజ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న హీరో బెల్లంకొండ గణేష్

వైజ్ఞానిక స్పృహతో సామాజిక అవగాహన

కృష్ణలంక(విజయవాడతూర్పు): వైజ్ఞానిక స్పృహ ఉన్నవారే సామాజిక అవగాహనతో సాగుతారని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ దేవరాజు మహారాజు అన్నారు. మానవాళి ప్రయోజనాల కోసం సాగించే పరిశోధనలు విస్తృతం కావాలన్నారు. గవర్నర్‌పేటలోని ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో శనివారం పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేంద్రం ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎంపీ పి.మధు అధ్యక్షతన నిత్య జీవితంలో వైజ్ఞానిక స్పృహ అనే అంశంపై సభ నిర్వహించారు. దేవరాజు మాట్లాడుతూ శాస్త్రీయ పరిశోధనలకు వర్తమానంలో ప్రాధాన్యం దక్కడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ల సాయంతో ఉన్నత విద్యా సంస్థలు నడుపుకోవాలని కేంద్ర ప్రభుత్వం చెప్పడం విచారకరమన్నారు. అమరావతి బాలోత్సవ కమిటీ అధ్యక్షుడు ఎస్.పి.రామరాజు, ఎం.బి.విజ్ఞాన కేంద్రం కార్యదర్శి పి.మురళీకృష్ణ, ఇన్‌చార్జి బి.ఆర్.తులసీరావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దేవరాజు మహారాజు

సర్వమంగళ స్వరూపుడు హనుమంతుడు


సంగీత కళాశాలలో సాంస్కృతిక ప్రదర్శన


హాజరైన ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, వెల్లంపల్లి శ్రీనివాస్


హనుమత్ వైభవంపై చాగంటి ప్రవచనాలు

విజయవాడ కల్చరల్: సర్వమంగళ స్వరూపుడు హనుమంతుడని ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావు అన్నారు. మల్లాది వెంకట సుబ్బారావు సుందరమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుర్గాపురంలోని సంగీత కళాశాలలో రెండురోజులపాటు నిర్వహించే హనుమత్‌వైభవం అంశం ఆధ్యాత్మిక కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ సర్వకాల సర్వావస్థలో హనుమంతుడు రామనామం జపించడమే విజయకారణమని నమ్మి మహిమ తెలుసుకున్నాడని తెలిపారు. హనుమంతుని పూజిస్తే రాముని పూజించినట్లేనని తెలిపారు. సర్వదేవతల శక్తులు హనుమంతునిలో ధారపోయాలని చతుర్ముఖ బ్రహ్మ అనుకున్నాడని వివరించారు. ధర్మానికి వ్యతిరేకంగా ఉండేవారిని హనుమంతుడు శిక్షిస్తాడన్నారు. హనుమ చెంతకు ఏ ఆయుధం చేరదని ఏ శక్తి అడ్డుకోలేదని తెలిపారు. ప్రజలు ఆధ్యాత్మికమైన మార్గం అనుసరించాలని సూచించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకుల కృషిని అభినందించారు. ప్రసంగం ప్రారంభంలో వేదపండితులు చాగంటి కోటేశ్వరరావును పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ట్రస్ట్ చైర్మన్ మల్లాది విష్ణుమాట్లాడుతూ ఏటా వైశాఖ మాసంలో ట్రస్ట్ ద్వారా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని గతేడాది చాగంటితో దేవీవైభవం ప్రసంగం ఏర్పాటు చేశామని ముక్కోటి దేవతలు ఆరాధించేంది హనుమత్‌స్వామినేనన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ అవుతు శైలజ రెడ్డి, దుర్గామలేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కర్నాటి రాంబాబు, స్థానిక కార్పొరేటర్లు కొండాయిగుంట మల్లీశ్వరి, శర్వాణీమూర్తితో పాటు వైఎస్ఆర్‌సీపీ నాయకులు పలువురు పాల్గొన్నారు. సాంస్కృతిక ప్రదర్శనలో భాగంగా భాగవతుల వెంకట్రామ శర్మ బృందం పలు సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించింది. నిర్వాహకులు చాగంటి కోటేశ్వరరావును ఘనంగా సత్కరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాలి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): పర్యావరణ పరిరక్షణలో భాగంగా మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ షహార్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్ రీసైకిల్ రియూజ్) వాహనానం ద్వారా సేకరించిన వ్యర్థాలను పునర్వినియోగంలోకి తీసుకురానున్నట్లు కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. ప్రపంచ పర్యావరణాన్ని పురస్కరించుకుని మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ షహార్ కార్యక్రమంలో వీఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్ రీసైకిల్ రీయూజ్) వాహనాన్ని కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు శనివారం ఆయన క్యాంపు కార్యాలయం వద్ద ప్రారంభించారు. ఆయన నివాసంలో నిరుపయోగంగా ఉన్న వస్తువులను మున్సిపల్ సిబ్బందికి అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణం దెబ్బతినడంతో వాతావరణంలో పెనుమార్పులను ఎదుర్కోవలసి వస్తుందన్నారు. వీఎంసీ కమిషనర్ స్వప్నిల్‌దినకర్ మాట్లాడుతూ నగరంలో 67 ఆర్ఆర్ఆర్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఈనెల 20 నుంచి జూన్ 5వ తేదీ వరకు ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజల వద్ద నిరుపయోగంలో ఉన్న వస్తువులను సేకరించనున్నట్లు ఆయన తెలిపారు. నిరుపయోగంగా వస్తువులు ఉంటే 8181960909 నెంబర్‌కు ఫోన్ చేస్తే ఇంటివద్దకే ఆర్ఆర్ఆర్ వాహనాన్ని పంపి ఆ వస్తువులను సేకరిస్తారన్నారు. వాహన ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రుహుల్లా, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటి మేయర్లు అవుతు శ్రీ శైలజారెడ్డి, బెల్లం దుర్గ, సబ్ కలెక్టర్ అదితి సింగ్ తదితరులు పాల్గొన్నారు.


ఆర్ఆర్ఆర్ వాహనాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు

బహిరంగ ప్రాంతాల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు

వీఎంసీ కమిషనర్

కృష్ణలంక(విజయవాడతూర్పు): హోటళ్లు, వ్యాపార వాణిజ్య కార్యాలయాల నిర్వాహకులు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హెచ్చరించారు. రాణిగారితోట 18వ డివిజన్‌లోని అంటోనీ వీధి, బాలాస్వామి వీధి తదితర రోడ్లలో శనివారం శానిటేషన్ మస్టర్ పాయింట్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన సిబ్బందికి నోటీసులు జారీ చేయాలని, రోడ్లపై చెత్త వేసే వారికి జరిమానాలు విధించాలని అధికారులను ఆదేశించారు. చెత్త వేస్తున్న ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజల నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా స్వీకరించాలని, ఆ దిశగా అవగాహన కల్పించాలన్నారు. పారిశుద్ధ్యం లోపిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. హోటళ్లు, షాపుల నిర్వాహకులు పరిసరాల పరిశుభ్రతపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వారిని గుర్తించి నోటీసులు జారీ చేయాలన్నారు. ఆ సమయంలో పానీపూరి బండి నిర్వాహకులు ఎంగిలి ఆకులు, ఇతర వ్యర్థాలను డ్రెయిన్‌లో వేయడాన్ని గమనించి పద్ధతి మార్చుకోవాలని చెప్పారు. దోమ లార్వా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సచివాలయ సిబ్బంది ద్వారా ప్రతి ఇంటికి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో వీఎంసీ ఆరోగ్య శాఖాధికారులు, హెల్త్ ఆఫీసర్లు, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


స్థానికులతో మాట్లాడుతున్న కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

గుడ్ షపర్డ్ సంస్థ, ఆర్ఆర్ ఫౌండేషన్ పేరుతో మోసం

ఎన్‌సీబీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జాన్‌మాస్క్

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో గుడ్ షపర్డ్ సంస్థ, ఆర్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు చెందిన క్రైస్తవ మత బోధకులు, పాస్టర్లను మోసం చేశారని నేషనల్ క్రిస్టియన్ బోర్డు జాతీయ అధ్యక్షులు డాక్టర్ జాన్‌మాస్క్ ఆరోపించారు. సింగ్‌నగర్‌లోని ఆ సంస్థ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో శనివారం ఆయన మాట్లాడుతూ పాస్టర్లు కొంతమొత్తం డబ్బులు పెట్టుబడి పెడితే భారీ మొత్తంలో ఇస్తామని చెప్పి కేవలం పాస్టర్లను మాత్రమే టార్గెట్ చేసి భారీ మోసానికి ఆ సంస్థల నిర్వాహకులు పాల్పడ్డారని ఆరోపించారు. తమ వద్ద డిపాజిట్ చేస్తే తమిళనాడులో ఒక్కొక్కరికి ఐదు సెంట్ల స్థలం ఇస్తామని ఆశచూపి కొంతమంది నుంచి ఐదు లక్షల రూపాయలు కూడా వసూలు చేశారని, మరికొంత మందికి డ్వాక్రా మహిళా సంఘాలకు కోటి రూపాయల వరకూ రుణాలు ఇస్తామని చెప్పి మోసం చేసినట్లు వివరించారు. నిరుపేద పాస్టర్లు, క్రైస్తవ పెద్దలను మోసం చేసిన సదరు సంస్థల నిర్వాహకులపై డీజీపీ చర్యలు తీసుకోవాలని కోరారు. పలు సంఘాల పాస్టర్లు, క్రైస్తవ మత పెద్దలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

నేటి నుంచి యోగ, ధ్యాన, ప్రాణాయామం శిక్షణ

కంకిపాడు: గాయత్రీ విహార్‌లో ఈనెల 21వ తేదీ నుంచి యోగ, ప్రాణాయామం, ధ్యానంపై ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గాయత్రీ విహార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వై.శ్రీనివాస్, కె.నాగప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు సంప్రదించాలని సూచించారు.

జగనన్న ఆణిముత్యాలు

- 'పది' పరీక్షల్లో ప్రభుత్వ విద్యార్థుల సత్తా
- 600కు 590కి పైగా మార్కులు
- నాడు-నేడుతో మారిన పాఠశాలల రూపురేఖలు
- గోరుముద్దతో పౌష్టికాహారం
- విద్యా కానుకతో ప్రయోజనాలెన్నో..

బ్రాండ్ ఏపీ

ఒకటి.. ఒకటి.. ఒకటి.. రెండు.. రెండు.. రెండు.. అన్నీ చైనా (చైతన్య, నారాయణ) ర్యాంకులు.. అయితే అది ఒకప్పటి మాట. ఇప్పుడు ప్రభుత్వ స్కూళ్లలోని విద్యార్థులు సాధించిన ర్యాంకులివి... ఇటీవల ప్రకటించిన పదో తరగతి ఫలితాలలో ప్రభుత్వ స్కూళ్లు విజయదుందుభి మోగించాయి. వాటిలో చదువుతున్న నిరుపేద విద్యార్థులు మునుపెన్నడూ ఎరుగని రీతిలో సత్తా చాటారు... రాష్ట్రప్రభుత్వం తల్లిదండ్రులకు అందిస్తున్న ప్రోత్సాహకాలు.. సంక్షేమ పథకాలు ఒకవైపు.. మౌలిక సదుపాయాలతో సహా స్కూళ్లను సమూలంగా మార్చేస్తున్న నాడు నేడు వంటి కార్యక్రమాలు మరోవైపు.. దారితప్పిన విద్యావ్యవస్థను పట్టాలపైకి ఎక్కించాయి. విద్యార్థులలో పెల్లుబికిన ఉత్సాహం చదువుల విప్లవాన్ని సృష్టించింది. అందుకు పది ఫలితాలు ప్రత్యక్ష నిదర్శనం.. అద్భుతమైన ప్రతిభ చూపించిన ఈ ప్రతిభామూర్తులను 'జగనన్న ఆణిముత్యాలు'గా ఎంపిక చేసి రాష్ట్ర ప్రభుత్వం నగదు ప్రోత్సాహకాలతో సత్కరించనుంది. వారిలో కొంతమందితో సాక్షి ముచ్చటించింది. వారి అభిప్రాయాలు వారి మాటల్లోనే...

ప్రభుత్వ ప్రోత్సాహం బాగుంది..



పేరు: మిట్టు మహాపాత్రో
పాఠశాల: పాతపట్నం ప్రభుత్వ స్కూల్ శ్రీకాకుళం జిల్లా

మార్కులు 594

మాది పేద కుటుంబం. మా నాన్న వాహనాల టైర్లకు పంచర్లు వేస్తుంటారు. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివాను. ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు ప్రభుత్వ ఒడియా పాఠశాలలోనూ, 6 నుంచి 10వ తరగతి వరకు పాతపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్నాను. చిన్నతనం నుంచి మా చిన్నాన్న రవి మహాపాత్రో ఎక్కువగా చదువుకోవాలని ప్రోత్సాహం అందించారు.

- రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహం బాగుంది. జగనన్న విద్యా కానుక కింద నాకు, అక్కకు పుస్తకాలు, బ్యాగ్, షూ, డ్రస్‌లు అందించారు.
- పదో తరగతిలో 600కు 570 వస్తాయని అనుకున్నాను. 594 మార్కులు వస్తాయని ఊహించలేదు. ప్రశ్నలవారీగా కాకుండా పాఠ్యాంశాన్ని పూర్తిగా చదివి అర్థం చేసుకునేవాడిని. పాఠశాలలో ఉపాధ్యాయులు కూడా అర్థం చేసుకునేలా పాఠ్యాంశాలను బోధించారు. దీనివల్ల పాఠ్యాంశంలో ఏ ప్రశ్న ఇచ్చినా రాయగలిగాను. సకాలంలో సిలబస్‌ను పూర్తి చేయడంతో రివిజన్‌కు ఎక్కువ సమయం కేటాయించేందుకు అవకాశం ఏర్పడింది. రివిజన్‌లో వెనుకబడిన సబ్జెక్టులకు ఎక్కువ సమయం వెచ్చించాను.
- మంచి మార్కులు రావడం పట్ల సంతోషంగా ఉంది. ట్రిపుల్ ఐటీలో చదివి ఇంజనీర్‌ను కావడమే నా లక్ష్యం.

తొలి రోజే విద్యా కానుక అందింది..



పేరు: గోపుల గోకుల కృష్ణారెడ్డి
పాఠశాల: కేఎన్నార్ మున్సిపల్ స్కూల్, నెల్లూరు

మార్కులు 593

పాఠశాల ప్రారంభం రోజే జగనన్న విద్యాకానుక కింద అన్ని పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాం, బూట్లు, తదితర వస్తువులు ఇచ్చారు. అలాగే నాడు – నేడు కింద పాఠశాలలో అన్ని వసతులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేశారు. బెంచీలు, బ్లాక్‌బోర్డు, సరిపడా గదులు ఉండటం వల్ల ఎలాంటి అసౌకర్యం కలగలేదు. మినరల్ వాటర్‌తో పాటు నాణ్యమైన భోజనం అందించారు. అమ్మఒడి కింద రూ.15 వేల నగదును ప్రభుత్వం అందించింది. ఇందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. 593 మార్కులు సాధించడానికి పాఠశాల హెడ్‌మాస్టరు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఎంతో ప్రోత్సహించారు. ప్రతి సబ్జెక్టుకు టైమ్ టేబుల్ వేసుకుని దాని ప్రకారం చదివాను. సబ్జెక్టులకు వాటి ప్రాధాన్యత ప్రకారం సమయం కేటాయించా. ముందు ఇంటర్‌లో మంచి మార్కులు సాధించడమే నా లక్ష్యం. ఆ తర్వాత బెస్ట్ ఐఐటీలో ఇంజనీరింగ్ చదువుతా.

నాడు–నేడుతో అన్ని వసతులు



పేరు: పి.శ్రీనివాసరావు
పాఠశాల: బీఎస్ఆర్ మున్సిపల్ స్కూల్, గుంటూరు

మార్కులు 593

ఒకటో తరగతి నుంచి ప్రభుత్వ పాఠశాలలోనే చదువుతున్నాను. అయితే అప్పట్లో పాఠ్యపుస్తకాలు మినహా మాకు ఏమీ ఇవ్వలేదు. అదికూడా స్కూళ్లు తెరిచిన రెండు నెలల కానీ చేతికి ఇచ్చేవారు కారు. పాత కాలం బెంచీలు, బల్లలపై కూర్చోవాల్సి వచ్చేది. అయితే గత నాలుగేళ్లుగా ప్రతి ఏటా జగనన్న విద్యా కానుక కింద కిట్ అందుకున్నాను. పైసా ఖర్చు లేకుండా ఉచితంగా చదువు చెప్పడంతో పాటు టెక్స్టుబుక్స్, యూనిఫామ్, నోట్‌బుక్స్, బ్యాగు, బూట్లు వంటివన్నీ ఉచితంగా ఇచ్చారు. జగనన్న గోరుముద్దతో నాణ్యమైన భోజనాన్ని అందించారు. అధిక మార్కులు తెచ్చుకునేందుకు జగనన్న విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్ కూడా ఫ్రీగా ఇచ్చారు. నాడు-నేడు ద్వారా పాఠశాల రూపురేఖలను ప్రభుత్వం మార్చేసింది. కూర్చునేందుకు డ్యూయల్ డెస్కులు ఏర్పాటు చేసింది.క్లాస్ రూమ్‌లో ఫ్యాన్లు, లైట్లతో ప్రశాంతంగా చదువుకునే వాతావరణాన్ని కల్పించింది. ఎక్కువ మార్కులు సాధించడానికి ఈ వసతులు అన్నీ ఉపయోగపడ్డాయి. కార్పొరేట్ స్కూళ్లతో పోల్చితే ఎక్కడా తగ్గకుండా అన్ని సదుపాయాలు కల్పించారు. మా స్కూల్లో వసతులు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉన్నాయి. ఇంటర్‌లో ఎంపీసీ తీసుకుంటా. ఐఐటీలో సీటు సాధించడమే లక్ష్యం.

'కార్పొరేట్'లో చదివిన అనుభూతి..



పేరు: ఎ.వైష్ణవి
పాఠశాల: జెడ్పీహెచ్ స్కూల్, పొదలకూరు, నెల్లూరు జిల్లా

మార్కులు 592

ప్రభుత్వం తీసుకున్న చర్యలతో పాఠశాలలో అన్ని సబ్జెక్టులకు సరిపడా ఉపాధ్యాయులు ఉన్నారు. అలాగే అన్ని సబ్జెక్టులకు క్వాలిఫైడ్ టీచర్లు ఉన్నారు. వారు అర్థమయ్యే రీతిలో మెరుగ్గా బోధించారు. నాడు – నేడు కింద మా పాఠశాలలో ప్రభుత్వం అన్ని మౌలిక వసతులు కల్పించింది. బెంచీలు, ఫ్యాన్లు, లైట్లు, తాగునీరు ఇలా అన్ని సదుపాయాలు ఉన్నాయి. దీంతో నాకు కార్పొరేట్ పాఠశాలలో చదువుతున్న అనుభూతి ఉండేది.
పేద విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రోత్సహిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద, జగనన్న అమ్మ ఒడి పథకాలను అందజేస్తోంది.

ప్రభుత్వ పథకాలే ఆదుకున్నాయి



పేరు: పేడాడ షణ్ముఖ వికాస్
పాఠశాల: లక్ష్మీనగర్ మున్సిపల్ హైస్కూల్, ఆమదాలవలస, శ్రీకాకుళం జిల్లా

మార్కులు 591

జగనన్న విద్యాకానుక కింద నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలతోపాటు అమ్మ ఒడి, మధ్యాహ్న భోజన పథకం వంటివి పేద విద్యార్థినైన నన్ను ఆదుకున్నాయి. దీంతో ఎలాంటి ఒత్తిడి, ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా చదువుకోవడానికి అవకాశం కలిగింది. నా తల్లిదండ్రుల పైన ఎలాంటి ఆర్థిక భారం పడకపోవడం నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. ఇందుకు సీఎం వైఎస్ జగన్‌కు నా కృతజ్ఞతలు. మా పాఠశాలలో ఉపాధ్యాయులు.. విద్యార్థులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేశారు. సందేహాలు ఉంటే ఆ గ్రూప్‌లో పోస్ట్ చేస్తూ సందేహాలు నివృత్తి చేసుకునేవాళ్లం. పాఠశాలలో మొదటి నాలుగు నెలల్లోనే సిలబస్ పూర్తి చేశారు. తర్వాత రివిజన్ చేస్తూ ప్రతిరోజూ పరీక్షలు నిర్వహించేవారు.

'ఆక్స్‌ఫర్డ్'తోనే అధిక మార్కులు



పేరు: సోముల వెంకట రామ శరణ్య
పాఠశాల: వైవీఎస్ మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్, ప్రొద్దుటూరు, వైఎస్సార్ జిల్లా

మార్కులు 590

ప్రభుత్వం జగనన్న విద్యా కానుకలో భాగంగా అందించిన ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ ఎంతగానో ఉపయోగపడింది. దీంతో ఇంగ్లిష్ సబ్జెక్టులో వందకు 99 మార్కులు సాధించగలిగాను. నాడు–నేడు కింద ప్రభుత్వం మా పాఠశాలను సమగ్రంగా అభివృద్ధి చేసింది. అలాగే జగనన్న గోరుముద్ద కింద మంచి పౌష్టికాహారాన్ని అందించారు. ప్రభుత్వ పథకాలతో మా తల్లిదండ్రులపై రూపాయి భారం కూడా పడలేదు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వినడంతో పాటు తెల్లవారుజామున 2 గంటలు, రాత్రి 2 గంటలు, పాఠశాలలో స్టడీ అవర్స్‌లో బాగా చదివాను. ఇంగ్లిష్, మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాను. ట్రిపుల్ ఐటీలో బీటెక్ సీఎస్ఈ చదువుతా. భవిష్యత్తులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అవుతా.

ప్రభుత్వమే అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది..



పేరు: నాగరాజుగారి ఐశ్వర్య
పాఠశాల: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రొళ్ల, శ్రీసత్యసాయి జిల్లా

మార్కులు 590

'అనంత సంకల్పం' పేరుతో అధికారులు 100 రోజుల ప్రణాళిక అమలు చేశారు. పరీక్షల్లో అధిక మార్కులు సాధించడానికి అధికారులు ప్రత్యేకంగా అందించిన బుక్‌లెట్ ఎంతగానో ఉపయోగపడింది. ఇంటి దగ్గర తల్లిదండ్రులు బాగా చదువుకోవాలని ఎంతో ప్రోత్సహించారు. దీంతో 590 మార్కులు సాధించగలిగాను. గతంలో మా పాఠశాలలో అరకొర సౌకర్యాలు ఉండేవి. ఇటీవల ప్రభుత్వం 'మన బడి నాడు–నేడు' కింద అన్ని వసతులు కల్పించింది. దీంతో మంచి వాతావరణంలో చదువుకునే అవకాశం ఏర్పడింది. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలతో మాలాంటి పేద పిల్లలకు ఎంతో మేలు జరుగుతోంది. ప్రభుత్వ బడుల్లో ఉచితంగా చదువు చెప్పడంతో పాటు పుస్తకాలు కూడా ఇస్తున్నారు. అలాగే జగనన్న విద్యాకానుక కింద స్కూల్ బ్యాగు, నోటు పుస్తకాలు, షూ..ఇలా అన్నీ అందిస్తున్నారు. ఇప్పుడు చదువుకోవాలనే తపన ఉంటే చాలు ప్రభుత్వమే అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది. ప్రభుత్వ స్కూళ్లలోనే బాగా చెప్పే ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రభుత్వ బడి బాగుండదని అనుకున్నా



పేరు: షేక్ మహ్మద్ సమీర్
పాఠశాల: మోడల్ స్కూల్, అవుకు, నంద్యాల జిల్లా

మార్కులు 590

మా ఇంట్లో ఆర్థిక ఇబ్బందులతో నన్ను ఆరో తరగతి నుంచి ఆదర్శ పాఠశాలలో చేర్పించారు. అయితే ప్రభుత్వ పాఠశాలలో వసతులు ఉండవేమో, మంచిగా చెప్పరేమోనని ఆందోళనపడ్డాను. అయితే నేను ఊహించినట్టు ప్రభుత్వ పాఠశాలలో పరిస్థితులు లేవు. ప్రభుత్వం నాడు–నేడు కింద మా పాఠశాలలో అన్ని వసతులు కల్పించింది. ప్రభుత్వ చర్యలతో ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలే ఎంతో బాగున్నాయి. ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన పుస్తకాలను, దుస్తులను, షూ, బెల్ట్, టై లాంటివి ఉచితంగా అందించింది. అంతేకాకుండా ప్రతిరోజు మధ్యాహ్నం ఒక మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందజేసింది. అంతేకాకుండా అమ్మఒడి పథకం ద్వారా మా చదువులకు ఉన్న ఆర్థిక ఇబ్బందులను కూడా తొలగించింది. భవిష్యత్తులో ఐఏఎస్ సాధించడమే నా లక్ష్యం.

ప్రభుత్వ మెటీరియల్ బాగుంది



పేరు: ఎస్.హరిణి
పాఠశాల: ఎస్‌పీసీఎస్ మునిసిపల్ హైస్కూల్, ప్రొద్దుటూరు రామేశ్వరం, వైఎస్సార్ జిల్లా

మార్కులు 590

పదో తరగతి విద్యార్థుల కోసం ప్రభుత్వం డీసీఈబీ మెటీరియల్ అందించింది. ఇది మాకు ఎంతో ఉపయోగపడింది. అలాగే ప్రభుత్వం జగనన్న విద్యా కానుకతో అందించిన ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లిష్ డిక్షనరీతో ఇంగ్లిష్ సబ్జెక్టులో అధిక మార్కులు సాధించగలిగాను. ప్రభుత్వ పథకాలతో ఎంతో లబ్ధి కలిగింది. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మా పాఠశాలలో విద్యాబోధన చేయడం వల్లే 590 మార్కులు వచ్చాయి. రోజూ తెల్లవారుజామున 4 నుంచి 6 గంటల వరకు, రాత్రి 8 నుంచి 10.30 గంటల వరకు చదివాను. స్టడీ టైమ్ టేబుల్‌ను అనుసరించడంతోపాటు పాఠ్యాంశాల్లో వచ్చిన సందేహాలను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులను అడిగి నివృతి చేసుకున్నాను. ప్రతి పాఠ్యాంశాన్ని రివైజ్ చేశాను. ప్రభుత్వ ఆదేశాలతో ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించారు. స్టడీ అవర్స్ నిర్వహించి పాఠ్యాంశాల్లో పట్టు సాధించేలా శిక్షణ ఇచ్చారు. దీంతో మ్యాథ్స్‌లో 100కు 100 మార్కులు సాధించాను. ట్రిపుల్ ఐటీలో చేరి భవిష్యత్తులో ఐఏఎస్ కావడమే నా లక్ష్యం.

• తెలంగాణ

ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు

- సినీ రాజకీయాల్లో చెరగని ముద్ర
- కొనియాడిన రాజకీయ, సినీ ప్రముఖులు

సాక్షి, హైదరాబాద్: ఎన్టీఆర్ తెలుగు ప్రజలు గర్వించదగ్గ నటుడుగానే కాకుండా దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారని సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. జాతీయ స్థాయిలో విపక్షాలను ఏకం చేసి నేషనల్ ఫ్రంట్ చైర్మన్‌గా వ్యవహరించారని గుర్తు చేశారు. ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు హైదరాబాద్‌లో ఘనంగా జరిగాయి. కైత్లాపూర్ మైదానంలో శనివారం జరిగిన ఈ వేడుకల్లో నందమూరి కుటుంబసభ్యులు, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏచూరి మాట్లాడుతూ సినీ, రాజకీయరంగాల్లో తనదైన ముద్రవేశారని, రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారాల్లో కేంద్రం జోక్యాన్ని వ్యతిరేకించి ఫెడరల్ స్ఫూర్తిని చాటిన నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీని జాతీయ స్థాయిలో నిలిపిన ఎన్టీఆర్ ఢిల్లీ రాజకీయాల్లో కీలకంగా నిలిచారని గుర్తు చేశారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ ప్రపంచంలోని తెలుగువారి హృదయాలను గెలుచుకున్న నాయకుడు ఎన్టీఆర్ అనిఅన్నారు. ఈ సందర్భంగా జై ఎన్‌టీఆర్ వెబ్‌సైట్‌ను చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌టీఆర్‌కు భారతరత్న ఇచ్చేంత వరకు పోరాడుతామని, సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, దగ్గుబాటి వెంకటేశ్వరరావు, పురందేశ్వరి, నారా భువనేశ్వరి, లోకేశ్వరి, వసుంధర, బ్రహ్మణి, దేవాన్ష్, సినీ ప్రముఖులు వెంకటేశ్, జయప్రద, జయసుధ, మురళీమోహన్, రామ్‌చరణ్, బాబూమోహన్, అల్లు అరవింద్, అశ్వినీదత్, శ్రీలీల, నాగచైతన్య, సుమంత్, సిద్ధు జొన్నలగడ్డ, అడివి శేష్‌తోపాటు కన్నడ నటుడు శివరాజ్‌కుమార్ పాల్గొన్నారు.

పండు కోసం క్లిక్ చేస్తే... పైసలు పోతాయ్!

సాక్షి, హైదరాబాద్: మార్కెట్‌లో ఏ సీజన్ నడిచినా దానిని మోసాలకు వేదికగా మార్చుకుంటున్నారు సైబర్ కేటుగాళ్లు. చివరకు మామిడి పళ్లను సైతం వదలడం లేదు. వేసవి అంటే మామిడి పళ్ల ప్రియులకు పండగే. తాజా తాజా వెరైటీలు రుచిచూడాలని తహతహలాడే వారు బోలెడుమంది. సరిగ్గా ఇదే బలహీనతను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు సైబర్ నేరగాళ్లు. ఆన్‌లైన్లో ఆర్డర్ ఇస్తే చాలు..మీ ఇంటికే తాజా మామిడి పళ్లు పంపుతామంటూ ఆన్‌లైన్‌లో ఆకర్షణీయమైన ప్రకటనలు ఇస్తున్నారు. అందులో నకిలీ వెబ్‌సైట్ లింకులు పెడుతున్నారు. అవి నమ్మి ఆన్‌లైన్‌లో పళ్ల ఆర్డర్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తే అప్పుడు మోసానికి తెరతీస్తున్నారు. మొదట సగం డబ్బులు పేమెంట్ చేస్తేనే ఆర్డర్ పంపుతామని, మొత్తం డబ్బులు ముందే తమ ఖాతాకు పంపితే డిస్కౌంట్ ఆఫర్లు ఉంటాయని ఊరిస్తున్నారు. ఇది నమ్మి డబ్బులు పంపిన తర్వాత ఎదురు చూపులే తప్ప..పళ్లు రావడం లేదు. చివరికి తాము మోసపోయామన్న తత్వం బోధపడుతోంది మామిడి ప్రియులకు. ఆన్‌లైన్ మామిడిపళ్ల పేరుతో దేశవ్యాప్తంగా ఎన్నో నకిలీ వెబ్‌సైట్‌లు ఉన్నట్టు వెలుగులోకి వస్తున్నదని కేంద్ర హోం శాఖ పరిధిలో సైబర్ నేరాలపై అప్రమత్తం చేసే పోర్టల్ 'సైబర్ దోస్త్'వెల్లడించింది. ఈ తరహాలో దేశవ్యాప్తంగా ఎక్కువ కేసులు నమోదవుతున్నందున ఆన్‌లైన్‌లో పళ్ల కొనుగోలులో జాగ్రత్త పడాలని అధికారులు సూచిస్తున్నారు. ఆర్డర్ చేసేముందే అది నిజమైన వెబ్‌సైటా లేక నకిలీదా అన్నది నిర్ధారించుకోవాలని చెబుతున్నారు. వీలైనంత వరకు ముందుగా డబ్బులు పంపకపోవడమే ఉత్తమమని వారు సూచిస్తున్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేలా
రెవెన్యూ శాఖను ఆదేశించండి

సీఎం కేసీఆర్‌కు జేఎన్‌జేహెచ్ఎస్ లేఖ

సాక్షి, హైదరాబాద్: సమాజాభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తున్న జర్నలిస్టుల సొంతింటి కల నెరవేర్చాలని, పేట్ బషీరాబాద్‌లోని 38 ఎకరాలను తమ సొసైటీకి స్వాధీనం చేసేలా రెవెన్యూ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ (జేఎన్‌జేహెచ్ఎస్) ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావును కోరింది. ఈ మేరకు ముఖ్యమంత్రికి జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ శనివారం ఓ లేఖ రాసింది. ప్రభుత్వం 2008లో జేఎన్‌జేహెచ్ఎస్‌కు 70 ఎకరాలను మార్కెట్ ధరకు కేటాయించినా.. కోర్టు కేసులతో జాప్యం జరిగిందని ఆవేదన వ్యక్తం చేసింది. 2011లోనే ప్రభుత్వానికి రూ.12 కోట్లకుపైగా చెల్లించామని, దీనికోసం జర్నలిస్టులు అప్పులు చేసి మరీ ప్రభుత్వానికి ఈ డబ్బులు కట్టారని సొసైటీ తెలిపింది. ప్రస్తుతం పేట్ బషీరాబాద్‌లోని 38 ఎకరాలు ప్రభుత్వ ఆధీనంలో ఉందని, ఆ స్థలాన్ని జర్నలిస్టుల సొసైటీకి అప్పగించాలని, ఈ మేరకు రెవెన్యూ అధికారులను ఆదేశించాలని సీఎంను కోరింది. జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలోని సభ్యులు, ఆయా సొసైటీలకు చెందిన సభ్యుల విషయంలో తగిన సూచనలు చేయాలని ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణను మంత్రి కేటీఆర్ ఆదేశించిన విషయాన్ని వివరించింది. ఆ ప్రక్రియ అంతా పూర్తయిందని కూడా తెలియజేసింది. మీరు సానుకూలంగా ఉండడం వల్లనే సుప్రీంకోర్టులో ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసిందని పేర్కొంది. ఇప్పటికే అనేక జిల్లా కేంద్రాల్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తున్నారని, హైదరాబాద్‌లో కూడా ఇచ్చేలా చూడాలని జేఎన్‌జేహెచ్ఎస్ ముఖ్యమంత్రికి రాసిన లేఖలో విజ్ఞప్తి చేసింది.

పాలిసెట్‌లో మెరిసిన గోదావరి విద్యార్థులు

15 మందికి 120కి 120 మార్కులు.. వీరందరికీ ఫస్ట్ ర్యాంకే

- వీరంతా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల వారే
- కాకినాడ జిల్లాకు చెందిన గోనెళ్ల శ్రీరామ శశాంక్‌కు తొలి ర్యాంకు
- పాలిసెట్‌లో 86.35 శాతం ఉత్తీర్ణత
- ఫలితాలు విడుదల చేసిన రాష్ట్ర సాంకేతిక విద్యా సంచాలకులు
- 29 నుంచి వెబ్ కౌన్సెలింగ్.. జూలై 1 నుంచి తరగతులు
- ఈ ఏడాది 3 కొత్త ప్రభుత్వ కాలేజీల్లోనూ ప్రవేశాలు



గోనెళ్ల శ్రీరామ శశాంక్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో డిప్లొమా సాంకేతిక విద్యకు ఉద్దేశించిన పాలిటెక్నిక్ ఎంట్రన్స్- 2023 (పాలిసెట్)లో గోదావరి జిల్లాల విద్యార్థుల హవా కొనసాగింది. కాకినాడ, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన 15 మంది 120కి 120 మార్కులు సాధించి ప్రథమ-ర్యాంకర్లుగా నిలిచారు. మొదటి ర్యాంకును కాకినాడ జిల్లాకు చెందిన గోనెళ్ల శ్రీరామ శశాంక్ సాధించాడు. మే 10న నిర్వహించిన పాలిసెట్ ఫలితాలను రాష్ట్ర సాంకేతిక విద్యా సంచాలకులు సి.నాగరాణి శనివారం విజయవాడలో విడుదల చేశారు. పరీక్ష జరిగిన పది రోజుల్లోనే ఫలితాలను వెల్లడించామని ఆమె చెప్పారు. పాలిసెట్‌కు 1,43,625 మంది హాజరయ్యారని, 1,24,021 మంది (86.35 శాతం) విద్యార్థులు అర్హత సాధించారని చెప్పారు. ఉత్తీర్ణుల్లో 74,633 మంది బాలురు (84.74శాతం), 49,388 మంది బాలికలు (88.90శాతం) ఉన్నట్టు వివరించారు. అత్యధికంగా 10,516 మంది విద్యార్థులు విశాఖపట్నం జిల్లా నుంచి అర్హత సాధించారన్నారు. 120 మార్కులకు 30 మార్కులు (25 శాతం) అర్హతగా పరిగణించామన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు పరీక్షకు హాజరైన అందరినీ ఉత్తీర్ణులుగా ప్రకటించినట్టు వివరించారు. ప్రవేశ పరీక్షలో ఒకే మార్కులు పొందిన విద్యార్థులకు గణితం మార్కుల ఆధారంగా ర్యాంకులు నిర్ణయించామని, గణితంలోనూ ఒకేలా వస్తే భౌతిక శాస్త్రం మార్కులు, అందులోనూ సమానంగా వస్తే పదో తరగతి మార్కులను పరిగణనలోకి తీసుకున్నామన్నారు. అక్కడా సమాన మార్కులుంటే పుట్టిన తేదీ ఆధారంగా ఎక్కువ వయసున్న వారికి మొదటి ప్రాధాన్యం ఇచ్చినట్టు చెప్పారు. ర్యాంకు కార్డులను https://polycetap.nic.in/ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈనెల 25న వెబ్ కౌన్సెలింగ్ తేదీలను ప్రకటిస్తామని, 29 నుంచి కౌన్సెలింగ్ ఉంటుందని చెప్పారు. అడ్మిషన్ కోసం విద్యార్థులు వెబ్ అప్లికేషన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

120 కి120 మార్కులు సాధించిన విద్యార్థులు

- గోనెళ్ల శ్రీరామ శశాంక్ (కాకినాడ)
- వనపర్తి తేజశ్రీ (తూర్పు గోదావరి)
- కొంజర్ల శంకర్ మాణిక్ (తూర్పు గోదావరి)
- దువ్వి ఆశిష్ సాయి శ్రీకర్ (తూర్పు గోదావరి)
- శీల గౌతమ్ (తూర్పు గోదావరి)
- గ్రంధె గీతిక (తూర్పు గోదావరి)
- అగ్గాల కృష్ణ సాహితి (తూర్పు గోదావరి)
- ఉరింకాల జితు కౌముది (తూర్పు గోదావరి)
- పాల గేయ శ్రీ సాయి హర్షిత్(తూర్పు గోదావరి)
- కోటిపల్లి యశ్వంత్ సాత్విక్ (తూర్పు గోదావరి)
- కొడవటి మోహిత్ శ్రీరామ్ (పశ్చిమ గోదావరి)
- దొంగ శ్రీ వెంకట శర్వణ్ (పశ్చిమ గోదావరి)
- కానూరి భాను ప్రకాష్ (పశ్చిమ గోదావరి)
- దుద్దుపూడి రూపిక (తూర్పు గోదావరి)
- కప్పల వెంకటరామ వినేష్ (తూర్పు గోదావరి)

సర్టిఫికెట్ల పరిశీలనకు 39 సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. జూలై 1 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు.

31 కోర్సుల్లో 77,177 సీట్లు

ఈ ఏడాది నుంచి నంద్యాల జిల్లా బేతంచెర్ల, వైఎస్సార్ జిల్లా మైదుకూరు, అనంతపురం జిల్లా గుంతకల్లులో 840 సీట్లతో కొత్తగా మూడు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు ప్రారంభిస్తున్నామన్నారు. వీటితో కలిపి మొదటి సంవత్సరం విద్యార్థులకు 268 ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ కళాశాలల్లో రెండేళ్లు, మూడేళ్లు, మూడున్నరేళ్ల వ్యవధితో కూడిన 31 కోర్సుల్లో 77,177 సీట్లు ఉన్నాయన్నారు. ఈ ఏడాది నుంచి గన్నవరం ప్రభుత్వ కాలేజీలో ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, కంప్యూటర్స్‌లో రెండు కోర్సులు, కాకినాడ బాలికల కళాశాలలో ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. విద్యార్థుల కోసం 33 స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లలో కొత్త కరిక్యులమ్‌తో శిక్షణ ఇస్తున్నామన్నారు.

4 వేల మందికి ప్లేస్‌మెంట్స్

ఈ ఏడాది ప్రభుత్వ కాలేజీల్లో చివరి సంవత్సరం చదువుతున్న 4 వేల మందికి పైగా విద్యార్థులు క్యాంపస్ ప్లేస్‌మెంట్లు సాధించినట్టు వివరించారు. వార్షిక వేతనం అత్యధికంగా రూ.6.25 లక్షలు, సరాసరి వేతనం రూ.2.50 లక్షలుగా ఉందని చెప్పారు. 84,117 మంది విద్యార్థులు తొలి విడత జగనన్న విద్యా దీవెన కింద రూ.44.37 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ అందుకున్నారని, 79,768 మంది విద్యార్థులు తొలి విడత జగనన్న వసతి దీవెనగా రూ.57.44 కోట్ల ఆర్థిక సాయాన్ని పొందారని తెలిపారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ బోర్డు కార్యదర్శి కేవీ రమణబాబు, జాయింట్ డైరెక్టర్ వి.పద్మారావు, ప్లేస్‌మెంట్ సెల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబు మాకొద్దు

ఎన్టీఆర్ శత జయంతి వేడుకల్లో కనిపించని బాబు బొమ్మ




జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల ఫ్లెక్సీల్లో కనిపించని చంద్రబాబు, లోకేశ్ ఫొటోలు

సాక్షి, తిరుపతి : ఎన్టీఆర్ శత జయంతి వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్లు, జెండాల్లో టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేశ్‌ల ఫొటోలు కనిపించలేదు. ఫ్లెక్సీలు, జెండాల్లో చంద్రబాబు బొమ్మను పెట్టేందుకు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఇష్టపడలేదు. టీడీపీ ముఖ్య నేతలు ప్రాధేయపడ్డా జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు తిరస్కరించారు. ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి పదవి, పార్టీని లాక్కుని ఆయన మరణానికి కారణమైన వ్యక్తి ఫొటోను పెడితే ఆయన ఆత్మ క్షోభిస్తుందని జూనియర్ అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేశారు. తిరుపతి నగరంలో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ శత జయంతి వేడుకలను జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. తిమ్మినాయుడుపాళెం వద్ద ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి యనమల రామకృష్ణుడు, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా జూనియర్ అభిమానులు భారీ ఫ్లెక్సీలు, బ్యానర్లు, జెండాలు ఏర్పాటు చేశారు. అయితే వీటిలో ఎక్కడా చంద్రబాబు, లోకేశ్‌ల ఫొటోలు కనిపించకుండా జాగ్రత్తపడ్డారు. విగ్రహావిష్కరణకు వచ్చిన ముఖ్య నేతలు చెప్పినా వారు పట్టించుకోలేదు. కాగా, ఫ్లెక్సీలు, జెండాల్లో చంద్రబాబు, లోకేశ్‌ల ఫొటోలు లేవని కొందరు దౌర్జన్యంగా వాటిని తొలగించారు.

యూట్యూబ్ చూసి దొంగనోట్ల ముద్రణ

వారపు సంతలో చలామణి



పట్టుబడిన దొంగనోట్లు, ముద్రణ సామగ్రితో నిందితుడు, చిత్రంలో పోలీసులు

పలమనేరు (చిత్తూరు జిల్లా): చదివింది కేవలం ఏడో తరగతి.. వారపు సంతలో దుకాణాల వద్ద తిరుగుతూ టీ అమ్మడం అతని వృత్తి. ఇంట్లో రహస్యంగా దొంగ నోట్లు ముద్రించి సంతలో మార్చి సులభంగా డబ్బులు సంపాదించడం ప్రవృత్తి. పలమనేరు డీఎస్పీ సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. చిత్తూరు జిల్లా వి.కోట మండలం కె.కొత్తూరుకు చెందిన గోపాల్ (41) ఏడో తరగతి చదివాడు. కొన్నాళ్లు బెంగళూరులోని ఓ ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేశాడు. ఇప్పుడు సంతలకు వెళ్లి టీ అమ్ముతుంటాడు. వ్యసనాలకు బానిసైన గోపాల్ సులభంగా డబ్బులు సంపాదించడం ఎలా అని యూట్యూబ్‌లో చూసేవాడు. అందులో దొంగనోట్లను ముద్రించే వీడియోలు చూస్తూ దొంగనోట్లను ముద్రించాలనుకున్నాడు. బెంగళూరు వెళ్లి కలర్ ప్రింటర్, మందంగా ఉండే ఖాళీ బాండ్ పేపర్లు, కలర్లు, గ్రీన్ కలర్ నెయిల్ పాలీష్ కొనుక్కొచ్చాడు. 6 నెలలుగా ఇంట్లోనే రహస్యంగా రూ.500, రూ.200, రూ.100 నోట్లను ముద్రిస్తున్నాడు. రూ.500 నోట్లపై ఉండే సెక్యూరిటీ థ్రెడ్ కోసం గ్రీన్ నెయిల్ పాలిష్ వేశాడు. ఇలా ముద్రించిన నోట్లను వారపు సంతలో చలామణీ చేస్తున్నాడు. రెండు రోజుల క్రితం పట్టణంలోని కూరగాయల దుకాణంలో రూ.500 దొంగనోటు ఇచ్చి రూ.50 విలువైన కూరగాయలు కొని చిల్లర తీసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు గోపాల్‌ను అరెస్ట్ చేసి రూ.8,200 విలువైన దొంగనోట్లను, ప్రింటర్, ఖాళీ తెల్లకాగితాలను సీజ్ చేశారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

సాక్షి ఫ్యామిలీ
విజయవాడ
ఆదివారం ॥ 21-5-2023

వైరల్



కత్రినా

దీపికా పదుకోన్



ఆలియా భట్



అనుష్కా శర్మ

ఇట్లుంటరన్నమాట!

మనం చిన్నప్పుడు ఎలా ఉన్నామో చూడడానికి ఫొటో ఆల్బమ్‌లు ఉన్నాయి. మరి వయసు పైబడిన తరువాత ఎలా ఉంటామో చూడడానికి ఏమీలేవు.

'ఎందుకు లేవు' అంటూ రంగంలోకి దిగాడు ఏఐ ఆర్టిస్ట్ షాహిద్. 'మిడ్‌జర్నీ' సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి బాలీవుడ్ అందాల కథానాయికలు దీపిక పదుకోన్, కత్రినా కైఫ్, ఐశ్వర్య రాయ్, అనుష్క శర్మ.. .మొదలైన వారిని బామ్మలుగా మార్చేశాడు. 'వావ్ రే వావ్' అంటూ ఈ ఫొటోలు నెట్‌లో బాగా వైరల్ అయ్యాయి.

ఈ ఫోటోలను చూసి కొందరు తత్వంలోకి దిగి ఇలా అన్నారు...

'భౌతిక అందం అశాశ్వతం. అంతఃసౌందర్యమే శాశ్వతం'

సూర్యుడికి పంచ్

వీళ్లకి పోలీసుల పంచ్

సూర్యుడు, జనం 'యూ హౌమచ్ అంటే యూ హౌమచ్' అనుకుంటున్నారు. 'అంతు చూస్తా' అని ఎండలాయన అంటుంటే 'మగ్గు తీస్తా' అని సామాన్యుడు కౌంటర్ వేస్తున్నాడు. ఈసారి ఎన్నడూ లేనంతగా వేడి ఉండటంతో జనం బయటకు బయలుదేరుతూ బకెట్ నీళ్లు, మగ్గు తీసుకెళుతున్నారు. మధ్య దారిలో మగ్గుడు నీళ్లు కుమ్మరించుకుని సూర్యుడికి పంచ్ ఇస్తున్నారు. అయితే ఇలా చేసే వారికి పోలీసులు వేసే పంచ్ వెరైటీగా ఉందనుకోండి. ఈ వైరల్ విశేషాలు...

మనకు ఎండలు, ఉష్ణం ఎక్కువ కనుకనే 'చల్లగా బతుకు' అనే ఆశీర్వాదం పుట్టింది. కాని వేసవిలో ఎంత కాకలు తీరిన వారైనా– ఏసిలు, కూలర్లు పెట్టుకున్నా– ఇష్షో బుష్షో అంటూ ఉబ్బరింతతో తబ్బిబ్బరింత అవడం సర్వసాధారణం అయింది. ఏ ఏడుకాయేడు ఎండలు పెరగడమే తప్ప కూల్ అయ్యే సూచనలు కనిపించడం లేదు. ఈ సంవత్సరమైతే ఉడుకు పీక్ మీద ఉంది. కాని బయటకు వెళ్లక తప్పదు. పనులు చేసుకోక తప్పదు. ఈ ఎండ దెబ్బకు కొందరైతే తిక్క వేషాలు కూడా వేస్తున్నారు. తమిళనాడులోని తంజావూరులో అరుణాచలం అనే కుర్రాడు స్కూటర్ ముందు నీళ్ల బకెట్ పెట్టుకొని ఒక చేత్తో నడుపుతూ మరో చేత్తో మగ్గుతో నీళ్లు కుమ్మరించుకుని వైరల్ అయ్యాడు. ఆరాటంలో నీళ్లు కుమ్మరించుకోవడం అతనికి సరదాగానే ఉన్నా పోలీసులు మాత్రం 'అలా చేయకూడదు నాన్నా' అని ముద్దు చేశారు. వారు ముద్దు చేస్తే ఎలా ఉంటుందో తెలుసుగా? 2000 ఫైన్ పడుద్ది. నీళ్లు కుమ్మరించుకున్నందుకు అరుణాచలం, ఆ వీడియో తీసినందుకు అతని స్నేహితుడు ప్రసన్న చెరో వెయ్యి వేసుకుని లాఠీ సెగ తగలకుండా బయటపడ్డారు.

థానేలో జంట... ఇటు అరుణాచలం ఫీట్ వార్తల్లో ఉండగానే అటు ముంబై సమీపంలోని థానేలో ఆదర్శ్ శుక్లా అనే యూ ట్యూబర్‌కు కూడా ఎండ వల్ల మైండ్ బెసికింది. ఒక నీళ్ల బకెట్టును, స్నేహితురాలిని స్కూటర్ మీద కూచోబెట్టుకుని చౌరాస్తాకు చేరుకుని ఆమె చేత మగ్గుల కొద్దీ నీళ్లు కుమ్మరించుకున్నాడు. జనానికి కాలక్షేపం, తనకు నాలుగు సబ్‌స్క్రిప్షన్లు అనుకున్నాడేమో కాని పోలీసులు వెంటనే స్పందించి 'తగిన చర్య తీసుకొనబడును' అని సందేశం పంపారు. దాంతో బేర్‌మన్న యూ ట్యూబర్ 'సారీ... హెల్మెట్ లేకుండా ప్రయాణించడం తప్పే. ఫైన్ కడతా' అని వీడియో రిలీజ్ చేశాడు. కాని ట్రాఫిక్‌లో తనకు, ఎదుటివారికి ప్రాణాంతకం కాగల ఫీట్ చేసినందుకు కదా పోలీసులు ఫైన్ వేస్తారు. అది మర్చిపోయాడు.

ఎండలకు వీలైనంత చల్లగా ఉండండి. ఇలాంటి క్రేజీ ఐడియాల జోలికి పోకండి.





మోగింది వీణ... నెటిజనుల గుండెలలోనా!

పాటలలో వీణ పాటల తీయదనం వేరయా! మన తెలుగులోనైతే 'లీలా కృష్ణా నీ లీలలు' 'ఈ వీణపైన పలికిన రాగం... నాలో విరిసిన అనురాగం' లాంటి ఎన్నో పాటలు గుర్తు వస్తాయి. హిందీలోనైతే 'మేరీ వీణ తుమ్ బిన్ రోయే' (దేఖ్ కబిర రోయా–1957)లాంటివి ఎన్నో గుర్తు వస్తాయి.

ఇక అసలు విషయానికి వస్తే... వరుణ్ ధావన్, కృతి సనన్ జంటగా నటించిన హిందీ సినిమా 'బేడియా' లోని 'అప్నా బనా లే పియా' సూపర్ డూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. సచిన్–జిగర్ ద్వయం కంపోజ్ చేసిన ఈ పాటను కుశాల అనే మెడిసిన్ స్టూడెంట్ వీణపై అద్భుతంగా ప్లే చేసింది. ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఈ వీడియో వేలాది లైకులను సొంతం చేసుకుంది. ఈ వీడియో నేపథ్యంలో నెటిజనులు భారతీయ సినిమాలలోని ప్రసిద్ధ వీణ పాటలను గుర్తు తెచ్చుకున్నారు. రాగాల గురించి వివరంగా మాట్లాడుకున్నారు. కొందరు మాత్రం 'మన సినిమాలో వీణ పాటలు బొత్తిగా కరువయ్యాయి' అంటూ కడు విచారం వ్యక్తం చేశారు.



హే... డియో డియో డోలే... అమ్మాయబ్బాయే!

బాలా దర్శకత్వం వహించిన తమిళ సినిమా అవన్ ఇవన్(తెలుగులో వాడు వీడు)లో యువన్ శంకర్ రాజా స్వరపరిచిన ఆఫ్‌బీట్ సాంగ్ 'హే...డియో డియో డోలే' పాట వినిస్తే పాదాలు 'కమాన్ డ్యాన్స్' అంటాయి.

తిరుచిరాపల్లి(తమిళనాడు) కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలలో కెల్లా హైలెట్‌గా నిలిచింది ముగ్గురు పిల్లల డ్యాన్స్. జడలో మల్లెలు తురుముకొని, సంప్రదాయ చీరెలు ధరించి 'హే...డియో డియో డోలే' పాటకు ముగ్గురు పిల్లలు చేసిన డ్యాన్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

'ఈ బాలికలు నృత్యం ఎంత చక్కగా చేశారో' అని ఆ వీడియోను చూసి ప్రశంసించిన వారు నాలుక కరుచు కోవడానికి అట్టే టైమ్ పట్టలేదు.

నిజానికి వారు బాలికలు కాదు బాలురు!



ఆమె ఊరి పేరు... ప్రపంచం

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'లింక్డ్ ఇన్'లో క్రియేటర్‌గా పని చేసేది ఢిల్లీకి చెందిన ఆకాంక్ష మొంగా.

తన పాషన్, ప్రాణం ట్రావెలింగ్. అయితే ఉద్యోగ బాధ్యతల వల్ల 'ఇంటి నుంచి ఆఫీసుకు–ఆఫీసు నుంచి ఇంటికి' మాత్రమే జీవితం పరిమితమైపోయింది.

రొడ్డకొట్టుడు జీవనశైలితో విసిగిపోయిన ఆకాంక్ష తన పాషన్‌కు తిరిగి ప్రాణం పోసింది. ఉద్యోగానికి రాజీనామా చేసి బ్యాగు సర్దుకొని బయలుదేరింది. కంటెంట్ క్రియేటర్‌గా మారింది. సోషల్ మీడియాలో వందల మందితో తనదైన కమ్యూనిటీని సృష్టించుకుంది. పన్నెండు దేశాలు తిరిగిన ఆకాంక్ష ఆరుమంది సభ్యులతో 'ట్రావెల్ ఏ మోర్' పేరుతో ఒక గ్రూప్‌ను క్రియేట్ చేసింది.

తాజాగా... ట్విట్టర్‌లో ఆమె చేసిన పోస్ట్ వైరల్ అయింది. ఎంతోమందికి ఇన్‌స్పైరింగ్‌గా నిలిచింది.

'ఒక విషయంపై పాషన్ ఉండి కూడా దానికి దూరం అవుతూ, మనసులోనే కుమిలిపోయేవారు ఎందరో. అలాంటి వారికి ఆకాంక్ష కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. కొత్త దారి చూపించింది'

'డెస్క్ టు డెస్టినేషన్స్'... ఇలాంటి కామెంట్స్ ఎన్నో నెటిజనుల నుంచి వచ్చాయి.



తార్‌మార్ తక్కెడ మార్



'రోడ్డుపై నడుస్తుంటే రోడ్డు పైనే–పుడ్డు తింటుంటే పుడ్డు పైనే దృష్టి పెట్టాలి' అని చెప్పడానికి ఏ తత్వవేత్త అక్కర్లేదు. అదొక సహజ విషయం. అయితే ఈ బిజీబిజీ గజిబిజీ లైఫ్‌లో అన్నీ తార్‌మార్ తక్కెడ మార్ అవుతున్నాయి. బెంగళూరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పని ఒత్తిడిపై ఎన్నో జోక్స్ ఉన్నాయి. వాటి సంగతి ఎలా ఉన్నా ఒక వ్యక్తి ట్విట్టర్‌లో పోస్ట్ చేసిన ఈ ఫొటో మాత్రం తెగ వైరల్ అయింది. 7.32 లక్షల వ్యూస్‌ను సొంతం చేసుకుంది.

దక్షిణ బెంగళూరులో టూ–వీలర్ ర్యాపిడో(బైక్ ట్యాక్సీ సర్వీస్)పై వెళుతున్న యువతి ఒకరు లాప్‌టాప్‌పై పనిచేస్తుంది. ఈ వైరల్ ఫొటో నేపథ్యంలో అంతర్జాల వాసులు పని ఒత్తిడి, సాధ్యం కాని డెడ్‌లైన్‌లు, హసిల్ కల్చర్ గురించి చర్చించారు. ఒక యూజర్ గత నెల వైరల్ అయిన వీడియో పోస్ట్ చేశాడు. సదరు ఈ వీడియోలో సినిమా హాల్లో యువ ఉద్యోగి ఒకరు ఒకవైపు సినిమా చూస్తూనే మధ్యమధ్యలో లాప్‌టాప్‌పై వర్క్ చేస్తూ కనిపిస్తాడు!!



వారేవా... వంటల రోబో!

వంట చేయడం కొందరికి ఎంతో హాయి. కొందరికి మాత్రం అయ్ బాబోయ్! ఇలాంటి వారి కోసం వచ్చిందే వంటలు వండే రోబో! నటి, బ్లాగర్ షెహనాజ్ ట్రెజర్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఏఐ–పవర్డ్ నోష్ రోబోట్ వీడియో వైరల్ అయింది. రోబోట్‌కు షెహనాజ్ ఆర్డర్ ఇవ్వగానే చకచకమని పెస్టో పనీర్ చేసి పెట్టింది. ఈ రోబోట్‌లో ఇన్‌గ్రేడియెంట్స్ యాడ్ చేయడానికి స్లాట్స్ ఉంటాయి.

'ఏఐ రోబోట్స్ ఇప్పుడు ఇండియన్ కిచెన్‌లలోకి వచ్చేశాయి' అని ప్రకటించింది షెహనాజ్.

'ఈ రోబోట్ చేసే వంట అమ్మ చేసే వంట కంటే బాగుంటుంది' అనే మాటపై మాత్రం చాలామంది భగ్గుమన్నారు. 'అవసరమే ఆవిష్కరణకు తల్లిలాంటిది' అంటారు. ఒక యువకుడు తన ఊరికి దూరంగా వృత్తిరీత్యా బెంగళూరులో ఉన్నప్పుడు అమ్మ చేసే వంటకాలను బాగా మిస్ అయ్యాడు. ఆ లోటు నుంచే ఈ ఏఐ రోబోట్‌ను సృష్టించాడు!

హెల్త్




బినైన్ ఇంట్రాక్రేనియల్ హైపర్‌టెన్షన్ అంటే..?

మన దేహంలోని ద్రవాలకు కొంత ఒత్తిడి ఉంటుంది. ఉదాహరణకు రక్తం కొంత ఒత్తిడితో ప్రవహిస్తుంది. అదే బ్లడ్ ప్రెషర్. అలాగే కంటిలో ఉండే ద్రవం 'ఇంట్రా ఆక్యులార్ ప్రెషర్' కొంత ఒత్తిడిని కలిగిస్తూ అక్కడి లెన్స్ స్థిరంగా ఉండేందుకు తోడ్పడుతుంది.

ఉండాల్సిన ఒత్తిడికి మించితే రక్తం విషయంలో హైబీపీ, ఇంట్రా ఆక్యులార్ ప్రెషర్‌తో గ్లకోమా వస్తాయి. అలాగే మెదడును పుర్రెలో సురక్షితంగా ఉంచేందుకు అక్కడి 'సెరిబ్రోస్పినల్ ఫ్లుయిడ్' కూడా నిర్ణీతమైన ఒత్తిడిని కలిగి ఉంటుంది. ఆ ఒత్తిడి కూడా నిర్ణీతంగా ఉండాల్సిన దానికంటే ఎక్కువైతే కలిగే అనర్థమే 'బినైన్ ఇంట్రాక్రేనియల్ హైపర్‌టెన్షన్'. దాని గురించి అవగాహన కల్పించేదే ఈ కథనం.

ఈ సమస్యనే 'ఇడియోపథిక్ ఇంట్రాక్రేనియల్ హైపర్‌టెన్షన్' అని కూడా అంటారు. ఈ సమస్య ఏ కారణంగా వస్తుందో తెలియనందున ఇలా 'ఇడియోపథిక్'గా పేర్కొటారు. మెదడులో ట్యూమర్‌లాంటివి ఏవీ లేకుండానే ట్యూమర్ ఉన్నప్పుడు కనిపించే లక్షణాలన్నీ ఉంటాయి కాబట్టి దీన్ని 'సూడో ట్యూమర్ సెరెబ్రై' అని కూడా అంటారు.



ఎలా వస్తుందంటే...?

మెదడు న్యూరాన్స్ నీరు చేరడం వల్ల ఉబ్బుతాయి. దాంతో మెదడు పరిమాణం పెరుగుతుంది. మెదడు మన పుర్రెలోని ఫిక్స్‌డ్ ప్రదేశంలో ఉంటుంది కాబట్టి... పరిమాణం పెరగగానే చుట్టూ ఉండే ద్రవం మీద ఒత్తిడి పెరుగుతుంది. ఆ ఒత్తిడి మళ్లీ తిరిగి మెదడు మీదే పడుతుంది. ఫలితంగా ఈ సమస్య వస్తుంది.

హానికరం కాదుగానీ...

'బినైన్ ఇంట్రాక్రేనియల్ హైపర్‌టెన్షన్'తో తక్షణం ప్రాణాపాయం ఉండదుగానీ తీవ్రమైన తలనొప్పిని, తాత్కాలిక దృష్టిలోపాన్ని తెచ్చిపెట్టే అవకాశం ఉంది.

లక్షణాలు : ● తీవ్రమైన తలనొప్పి ● చూపు క్రమంగా మనకబారడంతో పాటు... ● కొందరిలో వాంతులు ● స్థిమితంగా ఉండలేకపోవడం ● ఒకటే వస్తువు రెండుగా కనిపించడం ● తల తిరగడం, ● కళ్లు తిరగడం, ● టినైటస్ కేసుల్లోలాగా చెవిలో హోరు వంటి లక్షణాలూ కనిపిస్తాయి. కొన్నిసార్లు ఫిట్స్ రావచ్చు. చాలా అరుదుగా కోమాలోకి వెళ్తే కొందరిలో దీంతో ప్రమాదమూ ఉండవచ్చు.

ఖచ్చితమైన నిర్ధారణ కోసం: తొలుత డాక్టర్లు ఎమ్మారై స్కాన్ చేసి చూసి, అందులో ఏ సమస్యా కనిపించనప్పుడు వెన్ను నుంచి నీరు తీసి పరీక్షకు పంపిస్తూ, దాని ఒత్తిడినీ కొలుస్తారు. ఆ ఒత్తిడిని సెరిబ్రోస్పినల్ ఫ్లుయిడ్ ప్రెషర్ అంటారు. అది పెరగడాన్ని గుర్తిస్తే... ఇది 'బినైన్ ఇంట్రాక్రేనియల్ హైపర్‌టెన్షన్' అని తెలుస్తుంది.

చికిత్స : తొలుత బీఐహెచ్‌కు కారణాన్ని తెలుసుకుని, దాన్నిబట్టి ఒత్తిడిని నార్మల్‌కు తీసుకురావాలి. ఉదాహరణకు థైరాయిడ్ సమస్య వల్ల ఇది వస్తే ఆ సమస్యను చక్కదిద్దాలి. స్టెరాయిడ్స్ మందుల వల్ల ఈ సమస్య వస్తే ఆ మందుల్ని, ఏ ప్రయోజనం కోసం వాడుతున్నారో తెలుసుకుని, వాటిని మార్చి అదే ప్రయోజనాన్నిచ్చే ఇతర మందులు వాడాల్సి ఉంటుంది.

సాధారణంగా మెదడులోని ద్రవం (సీఎస్ఎఫ్) ప్రెషర్‌ను తగ్గించేందుకు డయామాక్స్ అనే టాబ్లెట్‌ను ఇస్తారు. ఒత్తిడి తగ్గినా, మసకబారిన చూపు మాత్రం వెంటనే మెరుగుపడకపోవచ్చు. ఇందుకు కొంత సమయం పట్టవచ్చు. మూడు నెలలు చికిత్స తీసుకుంటే ఈ సమస్య దాదాపుగా తగ్గుతుంది.

చాలాకొద్దిమందిలో అంటే 10 శాతం మందిలో మూడు నెలల పాటు చికిత్స తీసుకున్నా చెప్పుకోదగ్గ మార్పు ఉండదు. ఇలాంటి వారికి వెన్నుపాము నుంచి పొట్టలోకి సెరిబ్రోస్పినల్ ఫ్లుయిడ్ దిశను ఓ ట్యూబు సహాయంతో మార్చేలా చేసి, తద్వారా మెదడుపై ఒత్తిడిని తగ్గించే 'లంబో పెరిటోనియల్ షంట్' అనే చికిత్స చేస్తారు.

నివారణ / శాశ్వత పరిష్కారం : మందులతో కలిగే ఉపశమనం కూడా ఒక్కోసారి తాత్కాలికం కావచ్చేమోగానీ... ఈ సమస్య కాస్త ఊబకాయం ఉన్నవారిలో కనిపిస్తుంటుంది. వారు తమ బరువులో పది శాతం తగ్గించుకుని, ఉండాల్సిన బరువును కలిగి ఉంటే అది సమస్య నివారణకే కాకుండా, శాశ్వత పరిష్కారంగా పనిచేస్తుంది. అలాగే మహిళలు ఈస్ట్రోజెన్ మాత్రలు వాడుతుంటే, వారు ఆ మాత్రలను ఆపేయాలి.



డా॥ బి. చంద్రశేఖర్‌రెడ్డి
సీనియర్ న్యూరోఫిజీషియన్

● ఇంటస్టిషియల్ లంగ్ డిసీజ్ (ఐఎల్‌డీ)

ఊపిరితిత్తులు సాగే గుణం కోల్పోతే..?


పీల్చేటప్పుడు గాలి ఊపిరితిత్తుల్లోకి వెళ్తుంది. వెళ్లాక ఊపిరితిత్తులు సాగుతాయి. ఊపిరితిత్తులకు ఇలా సాగే గుణం ఉంటుంది. అంతే కాదు... ఈ గుణంతో పాటు అనేకానేక గాలి గదులు ఉండటం వల్ల దేహంలోని అన్ని అవయవాల్లోకెల్లా నీళ్లలో తేలేవి ఊపిరితిత్తులే. కానీ ఒకవేళ ఊపిరితిత్తులు తమకున్న ఈ సాగే గుణాన్ని కోల్పోతే? గాలి లోపలికి ప్రవేశించలేదు. దాంతో మెదడులాంటి కీలక అవయవాలకు ఆక్సిజన్ అందదు. ఊపిరితిత్తులు తమకు ఉన్న సాగే గుణాన్ని (ఎలాస్టిసిటీని) కోల్పోయేలా చేసే జబ్బే 'ఇంటస్టిషియల్ లంగ్ డిసీజ్' (ఐఎల్‌డీ). దీన్నే ఊపిరితిత్తుల ఫైబ్రోసిస్ అని కూడా అంటారు. ఏ వయసు వారిలోనైనా ఇది రావచ్చు. అయితే మధ్య వయస్కులు, వృద్ధుల్లో ఎక్కువ. ఈ ఐఎల్‌డీ లేదా లంగ్ ఫైబ్రోసిస్‌పై అవగాహన అవగాహన కల్పించే కథనమిది.

ఐఎల్‌డీ / లంగ్ ఫైబ్రోసిస్‌లో సాధారణంగా రెండు రకాలు ఉంటాయి. అవి...

1. పుట్టుకతోనే ఐఎల్‌డి ఉండటం: దీన్ని ఇడియోపథిక్ ఫైబ్రోసిస్ అంటారు. దీనికి నిర్దిష్టమైన కారణం ఉండదు. వంశపారంపర్యంగా వస్తుంది. తీవ్రమైన ఆయాసం, దగ్గుతో ఇది బయటపడుతుంది. మంచి వయసులో ఉన్నప్పుడూ ఆయాసం వస్తుంటుంది. ప్రతి ఒక్కరిలోనూ జీవితంలోని ఏదో ఓ దశలో దగ్గు, ఆయాసం రావడం సహజమే కావడంతో చాలామంది దీన్ని నిర్లక్ష్యం చేస్తుంటారు. ఫలితంగా జబ్బు ముదిరి గుండె మీద దుష్ప్రభావాలు కలిగాక... బయటపడుతుంది.

2. సెకండరీ ఐఎల్‌డీ : ఇదో ఆటో ఇమ్యూన్ డిసీజెస్ అంటే... సొంత రోగనిరోధక శక్తి తమపైనే దుష్ప్రభావాలు చూపడం వల్ల వచ్చే రుమటాయిడ్ ఆర్థరైటిస్, స్క్లీరోడెర్మా, లూపస్, సోరియాసిస్ వంటి చర్మ, కీళ్ల సంబంధమైన జబ్బులు ఉన్నవారిలో చివరిదశలో... లంగ్స్‌కు ఉండే సహజమైన సాగే గుణం తగ్గడం వల్ల ఈ సమస్య వస్తుంది. అందుకే ఆటో ఇమ్యూన్ డిసీజెస్ ఉన్నప్పుడు సెకండరీ ఐఎల్‌డీ అభివృద్ధి చెందిందా అని పరీక్షించుకోవడం అవసరం.

ఇడియోపథిక్ ఐఎల్‌డీని నివారించడం సాధ్యం కాదు. కానీ... సరైన సమయంలో వ్యాధి నిర్ధారణ జరిగి, తగిన చికిత్స తీసుకుంటే వ్యాధిని పూర్తిగా నియంత్రణలో ఉంచవచ్చు. ఇక సెకండరీ ఐఎల్‌డీ విషయానికి వస్తే... సమస్యకు కారణాన్ని గుర్తించడం, లంగ్స్‌కు సంబంధించిన వైద్య పరీక్షలు చేయించడం, త్వరితంగా వ్యాధి నిర్ధారణతో మంచి ఫలితాలు పొందవచ్చు.



డాక్టర్
రమణ ప్రసాద్
సీనియర్ పల్మనాలజిస్ట్

లక్షణాలు : ● మొదట దగ్గు అందునా ప్రధానంగా పొడి దగ్గు వస్తుంటుంది. శరీరం ఏమాత్రం కష్టపడ్డా దగ్గు, ఆయాసం రావడం, అవి తీవ్రం కావడం జరుగుతుంది. ఆయాసం రాత్రి వేళల్లో కంటే పగలే ఎక్కువ. మామూలుగా అలర్జీ లేదా ఆస్తమా వంటి కేసుల్లో ఆయాసం రావడం పగటి కంటే రాత్రుళ్లు ఎక్కువ. కానీ ఇలా రివర్స్‌లో ఉండటమే ఐఎల్‌డీ కేసుల్లో ప్రత్యేకత. ● కాళ్లలో వాపు, నిద్రలేమి, నీరసం, కడుపులో నొప్పి వస్తాయి. అప్పటికీ నిర్లక్ష్యం చేస్తే రక్తంలో ఆక్సిజన్ తగ్గిపోవడంతో పాటు కార్బన్‌డైయాక్సైడ్ మోతాదులు ప్రమాదకరమైన స్థాయికి పెరుగుతాయి. దాంతో మెదడుపై దుష్ప్రభావాలు పడి, సంబంధిత లక్షణాలు వ్యక్తమవుతాయి. అంటే... బాగా మత్తుగా అనిపించడం, గురక రావడం, బీపీలో హెచ్చుతగ్గులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ● కొన్నిసార్లు ఫిట్స్ రావడమూ జరగవచ్చు. పై లక్షణాలు కనిపించిన తర్వాత కూడా చికిత్స తీసుకోకపోతే నాలుగైదేళ్లలో ఊపిరితిత్తుల ఫెయిల్యూర్‌తో రోగి చాలా ప్రమాదకరమైన పరిస్థితికి వెళ్తాడు.

చికిత్స : ఐఎల్‌డీని పూర్తిగా నయం చేయడం సాధ్యం కాదు. అయితే మంచి చికిత్సతో జీవితకాలాన్ని పొడిగించడంతో పాటు, దీని వల్ల కలిగే సమస్యల్ని చాలావరకు తగ్గించవచ్చు. చికిత్సలో ప్రధానంగా స్టెరాయిడ్స్ వాడాల్సి ఉంటుంది. స్టెరాయిడ్స్ అనగానే అనేక అపోహలతో బాధితుల్లో చాలామంది చికిత్సను నిరాకరిస్తుంటారు. ఫలితంగా జబ్బు ఇంకా పెరిగే అవకాశం ఉంటుంది. స్టెరాయిడ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలను నివారించేందుకు క్యాల్షియమ్ ట్యాబ్లెట్స్, యాంటాసిడ్స్ కూడా ఇస్తారు. అన్ని రకాల పోషకాలు ఉండే సమతులాహారాన్ని సూచిస్తారు.

ఆక్సిజన్ థెరపీ : ఐఎల్‌డీ చికిత్సలో ఆక్సిజన్ థెరపీనీ ఉపయోగిస్తారు. రక్తంలో ఆక్సిజన్ పాళ్లు పెంచడం ఈ థెరపీ ప్రధాన ఉద్దేశం. ఆక్సిజన్ ఇవ్వడం వల్ల లంగ్స్ మీద శ్రమ తగ్గుతుంది. ఊపిరితిత్తులు మందులకు సక్రమంగా రెస్పాండ్ అవుతాయి. దీనితో మంచి ఫలితాలూ వస్తాయి.

ఆక్సిజెన్ థెరపీని రెండు రకాలుగా ఇవ్వవచ్చు.

1. సిలెండర్స్ ద్వారా : సంప్రదాయ ఆక్సిజన్ సిలెండర్స్‌తో ఇవ్వడం ఒక ప్రక్రియ. ఇందులో ఒకసారి ఆక్సిజన్ ఇవ్వడం మొదలయ్యాక తిరిగి నింపడానికి వ్యవధి అవసరం. దాంతో ప్రస్తుతం దీనికి అంత ఆదరణ లేదు.

2. కాన్సంట్రేషన్ మెషిన్ ద్వారా : మన వాతావరణంలోని ఆక్సిజన్‌నే అందిస్తూ, అవసరమైతే పెంచుకుంటూ, వీలైతే తగ్గించుకుంటూ... ఇలా అవసరమైన మోతాదును ఇవి సరఫరా చేస్తాయి. వీటిని ఎక్కడికైనా తీసుకెళ్లవచ్చు. కరోనా / కోవిడ్ తర్వాత ఆక్సిజన్ కాన్సంట్రేషన్ మెషిన్లపై అవగాహన పెరిగిన విషయం తెలిసిందే.

ఈ థెరపీని ఆస్తమా రోగుల్లో, సిగరెట్ తాగడం వల్ల వచ్చే సీఓపీడీ రోగుల్లో చాలా జాగ్రత్తగా ఇవ్వాల్సి ఉంటుంది. ఆస్తమా/స్మోకింగ్ అలవాటు ఉండి, ఆక్సిజన్ థెరపీ తీసుకునే బాధితులు డాక్టర్ల పర్యవేక్షణలోనే ఆక్సిజన్ థెరపీని తీసుకోవాలి.

నిర్ధారణ పరీక్షలు : ● ఎక్స్–రే పరీక్షతో ఐఎల్‌డీని గుర్తించవచ్చు. ఇందులో రెటిక్యులార్ నాడ్యుల్స్ అంటే... చిన్న చిన్న కణుతులు కనిపించినప్పుడు హై రెజల్యూషన్ సీటీ – చెస్ట్' పరీక్ష ద్వారా జబ్బును నిర్ధారణ చేస్తారు. ● రుమటాయిడ్ ఆర్థరైటిస్, స్క్లీరోడెర్మా, లూపస్ డిసీజ్, సోరియాసిస్ లాంటి చర్మం, కీళ్ల సంబంధమైన జబ్బులు ఉన్నవారికి ప్రతి ఆర్నెల్లకోసారి ఎక్స్–రే పరీక్ష నిర్వహించి, అనుమానం ఉన్నప్పుడు హై–రెజల్యూషన్ సీటీతో ఈ జబ్బును కనుగొంటారు. ● నిర్ధారణ తర్వాత జబ్బు తీవ్రత, దాని దుష్పరిమాణాలను తెలుసుకోవడం కోసం టూ–డీ ఎకో, ఆర్టీరియల్ బ్లడ్ గ్యాస్ (ఏబీజీ) వంటి పరీక్షలు చేస్తారు. ఏబీజీ పరీక్షతో ధమనుల్లో మంచి రక్తంలో ఆక్సిజన్, కార్బన్‌డైయాక్సైడ్ మోతాదులు ఎలా ఉన్నాయో డాక్టర్లు తెలుసుకుంటారు ● పై పరీక్షలతో పాటు ఆటో ఇమ్యూన్ జబ్బులు తెలుసుకోడానికి చేయించాల్సిన పరీక్షలు అంటే... ఆర్ఏ ఫ్యాక్టర్, ఏఎన్ఏ, ఎల్ఈ సెల్స్, యాంటీ డీఎస్ డీఎన్ఏ, సీఆర్‌పీ వంటి పరీక్షలు తప్పనిసరి. ప్రైమరీ ఐఎల్‌డీ ఉన్నవారి కంటే... ఆటో ఇమ్యూన్ జబ్బుల వల్ల ఐఎల్‌డీ వచ్చిన వారిలో చికిత్స వల్ల మంచి ఫలితాలు ఉంటాయి.



మెడి టిప్

పండ్లా, పండ్ల రసాలా? దంతాల ఆరోగ్యం బాగుండాలంటే...

పండ్లరసాలు బాగా నీరసంగా ఉన్న వారు మాత్రమే తీసుకోవాలి. కానీ ఆరోగ్యవంతులు పండ్ల రసాలు తాగడం కంటే తాజా పండ్లు తినడమే మంచిది. నిజానికి పండ్లరసాలు తాగడం వల్ల దంతాలకు హాని జరిగే అవకాశం ఉంది. పండ్లరసాల్లోని చక్కెర పళ్లను దెబ్బతీసే అవకాశాలు ఎక్కువ. అలాగే పుల్లటి పండ్లలోని సిట్రిక్ యాసిడ్ వంటి వాటితోనూ దంతాలు దెబ్బతినవచ్చు. అందువల్ల పండ్ల నుంచి అందే పోషకాలు, విటమిన్లు కావాల్సినవారు వాటిని జ్యూస్‌లా తాగడం కంటే కోసుకు తినడం మంచిది. ఇక ఆరోగ్యం అంతగా బాగాలేని వారు, దంతాలతో నమలలేని వారు మాత్రమే పండ్లరసాలు తీసుకోవాలి. అయితే వీరంతా ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి. జ్యూస్‌లో ఎట్టిపరిస్థితుల్లోనూ చక్కెర కలుపుకోవద్దు. అలాగే జ్యూస్ తాగిన వెంటనే తగినన్ని నీళ్లతో పుక్కిలిస్తూ, నోరు బాగా శుభ్రంగా కడుక్కోవాలి. అప్పుడే దంతాల ఆరోగ్యం పదిలంగా ఉంటుంది.





ప్రపంచ టీటీలో శ్రీజ ముందంజ

దక్షిణాఫ్రికాలోని డర్బన్‌లో ప్రారంభమైన ప్రపంచ టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ క్రీడాకారిణి ఆకుల శ్రీజ శుభారంభం చేసింది. శనివారం జరిగిన తొలి రౌండ్‌లో శ్రీజ 4-1 (11-6, 11-9, 9-11, 11-4, 11-5) స్కోరుతో నికోల్ అర్లియా (ఇటలీ)ని ఓడించింది. మహిళల డబుల్స్‌లో భారత్‌కు చెందిన మనికా బాత్రా - అర్చనా కామత్ జోడి రెండో రౌండ్‌లోకి ప్రవేశించింది. తొలి పోరులో మనిక - అర్చన ద్వయం 3-1 (10-12, 11-2, 11-9, 11-5) స్కోరుతో లిన్ యుపాన్ - క్వాన్ ఎమిలీ (అమెరికా)ను చిత్తు చేసింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో కూడా మనికా బాత్రా - సత్యన్ జ్ఞానశేఖరన్ జంట విజయాన్ని అందుకుంది. మొదటి రౌండ్‌లో మనిక - సత్యన్ 3-2 (9-11, 11-8, 14-16, 11-7, 11-6)తో గ్రేయా లిన్ - ల్యూకా మ్లాడనోవిచ్ (లక్సెంబర్గ్)పై గెలుపొందింది.

సురేఖ జోడీకి స్వర్ణం


సురేఖ ఓజస్

- పసిడి నెగ్గిన ప్రథమేశ్
- వరల్డ్ కప్ ఆర్చరీ స్టేజ్-2

షాంఘై: వరల్డ్ కప్ ఆర్చరీ స్టేజ్-2 (కాంపౌండ్ విభాగం)లో ఆంధ్రప్రదేశ్ అమ్మాయి వెన్నం జ్యోతి సురేఖ సత్తా చాటింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో ఆమె స్వర్ణపతకాన్ని సొంతం చేసుకుంది. సురేఖ- ఓజస్ ప్రవీణ్ దేవ్‌తలే జోడి ఫైనల్లో 156-155 స్కోరు తేడాతో కొరియా జంట కిమ్ జోంగో-ఓహ్‌యూ హ్యాన్‌ను ఓడించింది. తొలి మూడు ఎండ్‌లలో ఇరు జట్లు సమంగా పోటీ పడుతూ వరుసగా 39, 39, 39 చొప్పున పాయింట్లు సాధించడంతో స్కోరు 117-117తో సమంగా నిలిచింది. చివరి ఎండ్‌లో భారత ద్వయం 39 పాయింట్లు నమోదు చేయగా...కొరియా 38కే పరిమితమైంది. దాంతో సురేఖ-ఓజస్‌లకు పసిడి దక్కింది. పురుషుల వ్యక్తిగత కాంపౌండ్ విభాగంలో భారత ఆర్చర్ ప్రథమేశ్ జౌకర్ సంచలనం సృష్టించాడు. ఫైనల్లో ప్రథమేశ్ 149-148తో నెదర్లాండ్స్‌కు చెందిన వరల్డ్ నంబర్ వన్ మైక్ స్కోసర్‌పై విజయం సాధించాడు. 19 ఏళ్ల ప్రథమేశ్ కెరీర్‌లో ఇది రెండో అంతర్జాతీయ టోర్నీ మాత్రమే. మహిళల కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో భారత్‌కు చెందిన అవనీత్ కౌర్ కాంస్యం గెలుచుకుంది. మూడో స్థానం కోసం జరిగిన పోరులో అవనీత్ 147-144తో ఐపెక్ తోమ్రుక్ (తుర్కియే)ను ఓడించింది.


ప్రథమేశ్

సిరీస్ కోల్పోయిన భారత మహిళలు

అడిలైడ్: ఆస్ట్రేలియాతో జరిగిన మూడు టెస్టుల హాకీ సిరీస్‌ను భారత మహిళల జట్టు 0-2తో చేజార్చుకుంది. శనివారం జరిగిన రెండో మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 3-2 గోల్స్ తేడాతో భారత్‌ను ఓడించింది. ఆసీస్ తరఫున టాటమ్ స్టివార్ట్ (12వ, 45వ నిమిషాల్లో) రెండు గోల్స్ చేయగా, పిపా మోర్గాన్ (38వ ని.) మరో గోల్ నమోదు చేసింది. భారత మహిళల్లో సంగీత కుమారి (13వ ని.), గుర్జీత్ కౌర్ (17వ ని.) గోల్స్ సాధించారు. ఒక దశలో 2-1తో ముందంజలో ఉన్నా...ఆ తర్వాత మన జట్టు వెనుకబడింది. తాజా ఫలితంతో ఆసీస్ 2-0తో సిరీస్ గెల్చుకోగా, చివరి మ్యాచ్ నేడు జరుగుతుంది.

‘ప్లే ఆఫ్స్’కు సూపర్ కింగ్స్... జెయింట్స్

ఐపీఎల్-2023లో మరో రెండు ‘ప్లే ఆఫ్స్’ స్థానాలు ఖరారయ్యాయి... గత సీజన్‌లో తొమ్మిదో స్థానంతో ముగించిన నాలుగు సార్లు చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ ఈ సారి మళ్లీ పైకెగసింది... చివరి లీగ్‌లో ఢిల్లీని చిత్తు చేసి రెండో స్థానంతో క్వాలిఫయర్-1కు అర్హత సాధించింది... సొంత గడ్డపై మ్యాచ్ ఆడే అవకాశం దక్కించుకుంది. మరో వైపు గత ఏడాదిలాగే ఈ సారి కూడా లక్నో సూపర్ జెయింట్స్ ప్లే ఆఫ్స్‌కు చేరింది... ఉత్కంఠభరితంగా సాగిన చివరి పోరులో పరుగు తేడాతో కోల్‌కతాను ఓడించి ఊపిరి పీల్చుకుంది... నాలుగో స్థానం ఎవరిదనేది నేడు జరిగే చివరి రెండు లీగ్ మ్యాచ్‌లతో తేలుతుంది. ఈ స్థానం కోసం ప్రధానంగా ముంబై, బెంగళూరు పోటీ పడుతుండగా... ఈ రెండూ ఓడితే రాజస్తాన్‌కు అవకాశం ఉంటుంది.

- క్వాలిఫయర్-1కు చెన్నై
- 77 పరుగులతో ఢిల్లీపై ఘన విజయం

న్యూఢిల్లీ: నాలుగుసార్లు ఐపీఎల్ చాంపియన్ చెన్నై సూపర్‌కింగ్స్ ప్లేఆఫ్స్‌కు చేరింది. ఇప్పటికే రేసుకు దూరమైన ఢిల్లీని సులువుగా చిత్తుచేసింది. సొంతగడ్డపై గెలుపుతో ముగిద్దామనుకున్న వార్నర్ సేన ఆశలపై నీళ్లుచల్లింది. ధోని సేన 77 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట సూపర్‌కింగ్స్ 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 223 పరుగుల భారీ స్కోరు చేసింది. డెవాన్ కాన్వే (52 బంతుల్లో 87; 11 ఫోర్లు, 3 సిక్స్‌లు), ‘ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్’ రుతురాజ్ గైక్వాడ్ (50 బంతుల్లో 79; 3 ఫోర్లు, 7 సిక్సర్లు) శివమెత్తారు. అనంతరం భారీ లక్ష్యాన్ని ఛేదించలేక ఢిల్లీ క్యాపిటల్స్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 146 పరుగులకే పరిమితమైంది. కెప్టెన్ వార్నర్ (58 బంతుల్లో 86; 7 ఫోర్లు, 5 సిక్స్‌లు) పోరాడాడు.

ఓపెనర్ల వీరవిహారం

ఆట మొదలవగానే చెన్నై ఓపెనర్లు పరుగుల బాట పట్టారు. ప్రత్యర్థి జట్టు పేస్, స్పిన్ మార్చిమార్చి ప్రయోగించినా రుతురాజ్, కాన్వే జోరును అడ్డుకోలేకపోయారు. పవర్‌ప్లేలో 52/0 స్కోరు చేసిన చెన్నై ఆ తర్వాత ఇంకాస్త వేగంగా ఆడారు. అక్షర్ పదో ఓవర్లో రెండు వరుస సిక్సర్లు బాదిన రుతురాజ్ 37 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తిచేసుకున్నాడు. కాసేపటికే కుల్దీప్ 12వ ఓవర్లో ‘హ్యాట్రిక్’ సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. జట్టు స్కోరు వంద దాటాక కాన్వే ఫిఫ్టీ 33 బంతుల్లో పూర్తయ్యింది. 14 ఓవర్ల పాటు దుర్భేద్యంగా సాగిన 141 పరుగుల ఓపెనింగ్ జోడీకి 15వ ఓవర్లో సకారియా ముగింపు పలికాడు. రుతురాజ్ నిష్క్రమించగా, శివమ్ దూబే (9 బంతుల్లో 22; 3 సిక్సర్లు), కాన్వే ధాటిగా ఆడారు. ఆఖర్లో జడేజా (7 బంతుల్లో 20 నాటౌట్; 3 ఫోర్లు, 1 సిక్స్) మెరిపించాడు.

వార్నర్ ఒంటరిగా...

ఢిల్లీ ముందున్న లక్ష్యం అతి కష్టమైంది. టాపార్డర్ దంచేస్తే తప్ప ఛేదన సాధ్యం కానేకాదు. కానీ టాపార్డరే కాదు... మిడిల్, లోయర్ ఆర్డర్, టెయిలెండర్లు అంతా చేతులెత్తేయడంతో చెన్నై గెలుపు సులువైంది. పృథ్వీ షా (5), సాల్ట్ (3), రోసో (0) ఇలా ధాటిగా ఆడే సత్తా వున్న బ్యాటర్లు పవర్‌ప్లే వరకైనా ఆడలేకపోయారు. 26 పరుగులకే 3 వికెట్లు కోల్పోయిన క్యాపిటల్స్‌ను కెప్టెన్ వార్నర్ ఒంటరిగా నడిపించాడు. సహచరులు ధుల్ (13), అక్షర్ (15), అమన్ (7), లలిత్ యాదవ్ (6) చెన్నై బౌలర్ల ఉచ్చులో పడటంతో వార్నర్ ఎంత పోరాడినా జట్టు స్కోరు 150 పరుగులు దాటలేదు.




కాన్వే రుతురాజ్

స్కోరు వివరాలు

చెన్నై సూపర్‌కింగ్స్ ఇన్నింగ్స్: రుతురాజ్ (సి) రోసో (బి) సకారియా 79; కాన్వే (సి) అమన్ (బి) నోర్జే 87; దూబే (సి) లలిత్ (బి) ఖలీల్ 22; ధోని (నాటౌట్) 5; జడేజా (నాటౌట్) 20; ఎక్స్‌ట్రాలు 10; **మొత్తం (20 ఓవర్లలో 3 వికెట్లకు) 223. వికెట్ల పతనం:** 1-141, 2-195, 3-195. **బౌలింగ్:** ఖలీల్ 4-0-45-1, లలిత్ 2-0-32-0, అక్షర్ 3-0-32-0, నోర్జే 4-0-43-1, సకారియా 4-0-36-1, కుల్దీప్ 3-0-34-0.

ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్: పృథ్వీషా (సి) రాయుడు (బి) తుషార్ 5; వార్నర్ (సి) రుతురాజ్ (బి) పతిరణ 86; సాల్ట్ (సి) రహానె (బి) చహర్ 3; రోసో (బి) చహర్ 0; ధుల్ (సి) తుషార్ (బి) జడేజా 13; అక్షర్ (సి) రుతురాజ్ (బి) చహర్ 15; అమన్ (సి) అలీ (బి) పతిరణ 7; లలిత్ (సి) అలీ (బి) తీక్షణ 6; నోర్జే నాటౌట్ 0; కుల్దీప్ (ఎల్బీ) (బి) తీక్షణ 0; సకారియా నాటౌట్ 0; ఎక్స్‌ట్రాలు 11; **మొత్తం (20 ఓవర్లలో 9 వికెట్లకు) 146. వికెట్ల పతనం:** 1-5, 2-26, 3-26, 4-75, 5-109, 6-131, 7-144, 8-146, 9-146. **బౌలింగ్:** దీపక్ చహర్ 4-0-22-3, తుషార్ 4-0-26-1, తీక్షణ 4-1-23-2, జడేజా 4-0-50-1, పతిరణ 4-0-22-2.

ఐపీఎల్‌లో నేడు కీలక మ్యాచ్‌లు

ముంబై x హైదరాబాద్ (మధ్యాహ్నం గం. 3:30 నుంచి)
బెంగళూరు x గుజరాత్ (రాత్రి గం. 7:30 నుంచి)
స్టార్ స్పోర్ట్స్, జియో సినిమాలో ప్రత్యక్ష ప్రసారం


లక్నో గెలుపు సంబరం

- ఎలిమినేటర్‌కు లక్నో
- పరుగు తేడాతో కోల్‌కతాపై విజయం

కోల్‌కతా: విజయలక్ష్యం 177 పరుగులు...కీలక బ్యాటర్లంతా వెనుదిరగ్గా, కోల్‌కతా విజయానికి చివరి 12 బంతుల్లో 41 పరుగులు కావాలి...క్రీజులో రింకూ సింగ్ ఉండటంతో కొంత ఆశ...దానిని వమ్ము చేయకుండా ఈ సీజన్‌లో పలు మార్లు ఆడినట్లుగా రింకూ మళ్లీ తన జోరు మొదలు పెట్టాడు. నవీనుల్ వేసిన 19వ ఓవర్లో 4, 4, 4, 2, 6, 0లతో 20 పరుగులు రాబట్టాడు. అంతే ఒక్కసారిగా ఉత్కంఠ పెరిగింది. 6 బంతులకు 21 పరుగులు కావాల్సి ఉండగా భారీ షాట్లమీదే దృష్టిపెట్టిన రింకూ సింగిల్స్ తీయలేదు. తీవ్ర ఒత్తిడిలో యశ్ ఠాకూర్ 2 వైడ్లు వేశాడు. ఆఖరి మూడు బంతుల్లో 18 పరుగులు అవసరం కాగా, రింకూ వరుసగా 6, 4, 6 కొట్టినా ఈ సారి గెలిపించలేకపోయాడు. చివరకు పరుగు తేడాతో లక్నో గట్టెక్కింది. మొదట లక్నో సూపర్ జెయింట్స్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 176 పరుగులు చేసింది. నికోలస్ పూరన్ (30 బంతుల్లో 58; 4 ఫోర్లు, 5 సిక్స్‌లు) దంచేశాడు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన కోల్‌కతా 20 ఓవర్లలో 7 వికెట్లకు 175 పరుగులు చేసింది. రింకూ సింగ్ (33 బంతుల్లో 67 నాటౌట్; 6 ఫోర్లు, 4 సిక్సర్లు) అలుపెరగని పోరాటం చేశాడు. జేసన్ రాయ్ (28 బంతుల్లో 45; 7 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు.

ఆదుకున్న పూరన్

డికాక్‌తో కరణ్ శర్మ (3) ఓపెనింగ్ కుదరలేదు. ఆ తర్వాత వచ్చిన వారితో లక్నో ఆట కూడా తీసికట్టుగానే ఉంది. ప్రేరక్ మన్కడ్ (20 బంతుల్లో 26; 5 ఫోర్లు)ను, స్టొయినిస్ (0)ను వైభవ్ అరోరా ఒకే ఓవర్లో పెవిలియన్ చేర్చాడు. కెప్టెన్ కృనాల్ పాండ్యా (9) నరైన్ ఉచ్చులో పడగా... డికాక్ (27 బంతుల్లో 28; 2 సిక్స్‌లు) భారీ షాట్‌కు యత్నించి నిష్క్రమించాడు. 73 పరుగులకే 5 కీలక వికెట్లను కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో ఆయుశ్ బదోని (21 బంతుల్లో 25; 2 ఫోర్లు, 1 సిక్స్)కు జతయిన పూరన్ జట్టు బాధ్యత మోశాడు. క్రీజులోకి వచ్చినప్పటినుంచే సిక్సర్లు, ఫోర్లతో ఇన్నింగ్స్‌కు ఊపిరిపోశాడు.

శుభారంభం దక్కినా...

కోల్‌కతా ఓపెనర్లు వెంకటేశ్ అయ్యర్, జేసన్ రాయ్ లక్ష్యానికి దీటైన పునాది వేశారు. 4.2 ఓవర్లలోనే జట్టు స్కోరు 50 దాటింది. అయితే వెంకటేశ్ అయ్యర్ (15 బంతుల్లో 24; 3 ఫోర్లు, 1 సిక్స్)ను గౌతమ్ అవుట్ చేయడంతోనే ఆట మలుపు తిరిగింది. నితీశ్ రాణా (8), రాయ్, గుర్బాజ్ (10) పెవిలియన్‌కు వరుస కట్టారు. 27 బంతుల్లో 57 పరుగులు చేయాల్సిన దశలో రసెల్ అవుట్ కావడంతో కోల్‌కతా ఛేదన కష్టంగా మారిపోయింది.

ఐపీఎల్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	ర	పా	నె.ర.
గుజరాత్	13	9	4	0	18	0.835
చెన్నై	14	8	5	1	17	0.652
లక్నో	14	8	5	1	17	0.284
బెంగళూరు	13	7	6	0	14	0.180
రాజస్తాన్	14	7	7	0	14	0.148
ముంబై	13	7	6	0	14	-0.128
కోల్‌కతా	14	6	8	0	12	-0.239
పంజాబ్	14	6	8	0	12	-0.304
ఢిల్లీ	14	5	9	0	10	-0.808
హైదరాబాద్	13	4	9	0	8	-0.558

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, ర-రద్దు పా-పాయింట్లు, నె.ర.-నెట్ రన్‌రేట్

స్కోరు వివరాలు


లక్నో సూపర్‌జెయింట్స్ ఇన్నింగ్స్: కరణ్ శర్మ (సి) శార్దుల్ (బి) హర్షిత్ 3; డికాక్ (సి) రసెల్ (బి) వరుణ్ 28; ప్రేరక్ (సి) హర్షిత్ (బి) వైభవ్ 26; స్టొయినిస్ (సి) వెంకటేశ్ (బి) వైభవ్ 0; కృనాల్ (సి) రింకూ (బి) నరైన్ 9; బదోని (సి) శార్దుల్ (బి) నరైన్ 25; పూరన్ (సి) వెంకటేశ్ (బి) శార్దుల్ 58; గౌతమ్ నాటౌట్ 11; బిష్ణోయ్ (బి) శార్దుల్ 2; నవీనుల్ నాటౌట్ 2; ఎక్స్‌ట్రాలు 12; **మొత్తం (20 ఓవర్లలో 8 వికెట్లకు) 176. వికెట్ల పతనం:** 1-14, 2-55, 3-55, 4-71, 5-73, 6-147, 7-159, 8-162. **బౌలింగ్:** హర్షిత్ 3-0-21-1, వైభవ్ 4-0-30-2, వరుణ్ 4-0-38-1, నితీశ్ రాణా 1-0-3-0, శార్దుల్ 2-0-27-2, నరైన్ 4-0-28-2, సుయశ్ 1-0-12-0, రసెల్ 1-0-12-0.

కోల్‌కతా నైట్‌రైడర్స్ ఇన్నింగ్స్: రాయ్ (బి) కృనాల్ 45; వెంకటేశ్ (సి) బిష్ణోయ్ (బి) గౌతమ్ 24; నితీశ్ రాణా (సి) కృనాల్ (బి) బిష్ణోయ్ 8; గుర్బాజ్ (సి) బిష్ణోయ్ (బి) యశ్ 10; రింకూసింగ్ (నాటౌట్) 67; రసెల్ (బి) బిష్ణోయ్ 7; శార్దుల్ (సి) ప్రేరక్ (బి) యశ్ 3; నరైన్ రనౌట్ 1; వైభవ్ (నాటౌట్) 1; ఎక్స్‌ట్రాలు 9; **మొత్తం (20 ఓవర్లలో 7 వికెట్లకు) 175. వికెట్ల పతనం:** 1-61, 2-78, 3-82, 4-108, 5-120, 6-134, 7-136. **బౌలింగ్:** మొహసిన్ 1-0-15-0, నవీనుల్ 4-0-46-0, కృనాల్ 4-0-30-1, గౌతమ్ 4-0-26-1, రవి బిష్ణోయ్ 4-0-23-2, యశ్ ఠాకూర్ 3-0-31-2.

సినిమా


చిరంజీవి


ప్రభాస్


మహేశ్‌బాబు

కొన్ని సినిమాలు లేట్‌గా వచ్చినా లేటెస్ట్‌గా వస్తుంటాయి. రిలీజ్‌లు కాస్త ఆలస్యమైనా ఫర్వాలేదు కానీ క్వాలిటీ విషయంలో ఏ మాత్రం రాజీ పడకపోవడమే ఈ వాయిదాలకు ఓ కారణం. మరో కారణం ఒకేసారి ఎక్కువ చిత్రాలు విడుదలైతే, థియేటర్లు దొరకని పరిస్థితి ఏర్పడటం. కారణాలేమైనా అనుకున్న తేదీ ఒకటి.. అయినది వేరొకటి అన్నట్లుగా ఇటీవల పలు చిత్రాల విడుదల వాయిదా పడింది. ఒకటికి మించి ఎక్కువసార్లు వాయిదా పడిన సినిమాలు ఉన్నాయి. ఆ చిత్రాలు, వాటి కొత్త విడుదల తేదీల గురించి తెలుసుకుందాం.



నిఖిల్


విజయ్ దేవరకొండ, సమంత


గణేశ్

అనుకున్న తేదీ ఒకటి.. అయినది వేరొకటి

- వేసవికి రావాల్సిన ‘భోళా శంకర్’ ఆగస్టుకు షిఫ్ట్ అయ్యాడు. చిరంజీవి టైటిల్ రోల్ చేస్తున్న తాజా చిత్రం ‘భోళా శంకర్’. ఈ సినిమాను ముందు ఏప్రిల్ 14న విడుదల చేస్తున్నట్లుగా ప్రకటించారు. అయితే ఆగస్టు 11కు రిలీజ్‌ను వాయిదా వేశారు. మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో చిరంజీవి సరసన తమన్నా నటిస్తున్నారు. అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్మెంట్స్‌పై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్న ఈ చిత్రం కోల్‌కతా బ్యాక్‌డ్రాప్‌లో ఉంటుంది.
- ఈ ఏడాది సంక్రాంతికి ‘ఆదిపురుష్’ చిత్రం సిల్వర్ స్క్రీన్‌పైకి రావాల్సింది. కానీ మెరుగైన వీఎఫ్‌ఎక్స్ కోసం జూన్ 16కు వాయిదా వేశారు. ఈ మైథలాజికల్ ఫిల్మ్‌లో రాముడిగా ప్రభాస్, సీతగా కృతీసనన్, లక్ష్మణుడిగా సన్నీ సింగ్, హనుమంతుడిగా దేవ దత్తా, రావణుడిగా సైఫ్ అలీఖాన్ నటించారు. టి. సిరీస్ భూషణ్ కుమార్, క్రిష్ణకుమార్, ఓమ్ రౌత్, ప్రసాద్ సుతారియా, రెట్రోఫైల్స్ రాజేష్ నాయర్, యూవీ క్రియేషన్స్ వంశీ, ప్రమోద్ నిర్మించిన ఈ చిత్రం నుంచి ‘జై శ్రీరామ్..’ అనే తొలి పాటను విడుదల చేశారు. అజయ్-అతుల్ సంగీతం అందించిన ఈ పాటకి రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించారు.
- మహేశ్‌బాబు హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఎస్. రాధాకృష్ణ నిర్మిస్తున్న ఈ చిత్రంలో పూజా హెగ్డే, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్నారు. కాగా ఈ సినిమాను ఆగస్టులో రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నట్లు నిర్మాత నాగవంశీ ఓ ఇంటర్వ్యూ సందర్భంగా పేర్కొన్నారు. ఫైనల్‌గా జనవరి 13న విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది.
- విజయ్ దేవరకొండ, సమంత జంటగా నటిస్తున్న చిత్రం ‘ఖుషి’. శివ నిర్వాణ దర్శకత్వంలో నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని 2022 క్రిస్మస్ సందర్భంగా విడుదల చేయాలనుకున్నారు. కానీ కుదర్లేదు. ఆ తర్వాత ఫిబ్రవరిలో రిలీజ్ చేస్తారనే టాక్ తెరపైకి వచ్చింది. కానీ ‘ఖుషి’ సినిమాను సెప్టెంబరు1న విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది.
- నిఖిల్ హీరోగా నటించిన తాజా చిత్రం ‘స్పై’. ఎడిటర్ గ్యారీ బీహెచ్ దర్శకత్వంలో రాజశేఖర్ రెడ్డి, చరణ్ రాజ్ నిర్మించారు. ఈ చిత్రాన్ని 2022 దసరాకు విడుదల చేస్తున్నట్లు గతంలో ప్రకటించారు మేకర్స్. కానీ రిలీజ్ 2023 సమ్మర్‌కు వాయిదా పడింది. అయితే ఈ వేసవికి ‘స్పై’ రాలేదు. ఫైనల్‌గా జూన్ 29న విడుదల కానుంది.
- బెల్లంకొండ గణేశ్ హీరోగా నటించిన ‘నేను స్టూడెంట్ సర్’ 2022 డిసెంబరులో రిలీజ్ కావాలి. కానీ రాలేదు. ఆ తర్వాత ఫిబ్రవరి, మార్చిలో రిలీజ్ చేయాలనుకున్నారు మేకర్స్. కానీ వీలుపడలేదు. తాజాగా జూన్ 2న విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. రాఖీ ఉప్పలపాటి దర్శకత్వంలో ‘నాంది’ సతీష్ వర్మ నిర్మించిన చిత్రం ఇది.
- దగ్గుబాటి అభిరామ్ హీరోగా పరిచయం అవుతున్న చిత్రం ‘అహింస’. తేజ దర్శకత్వంలో పి. కిరణ్ నిర్మిస్తున్నారు. గతంలో రెండుమూడు సార్లు ఈ సినిమా రిలీజ్ వాయిదా పడింది. రీసెంట్‌గా ఈ సినిమాను ఏప్రిల్ 7న విడుదల చేయాలని చిత్ర యూనిట్ ప్రయత్నాలు చేసినప్పటికీ మరోమారు వాయిదా పడి, జూన్ 2న రిలీజ్‌కు రెడీ అవుతోంది.


అభిరామ్

డేట్ ఫిక్స్ కాని చిత్రాలు

- వైష్ణవ్ తేజ్, శ్రీలీల జంటగా ఎన్. శ్రీకాంత్ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా ‘ఆదికేశవ’. ఈ సినిమాను ఏప్రిల్ 29న రిలీజ్ చేస్తున్నట్లుగా చిత్ర యూనిట్ ఓ సందర్భంలో వెల్లడించింది. అయితే జూలైలో విడుదల చేస్తున్నట్లు ఇటీవల ప్రకటించింది.
- అనుష్కా శెట్టి, నవీన్ పొలిశెట్టి లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం ‘మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి’. పి. మహేశ్ బాబు దర్శకత్వంలో వంశీ, ప్రమోద్ నిర్మించారు. ఈ చిత్రాన్ని ఈ సమ్మర్‌లో రిలీజ్ చేస్తున్నట్లు యూనిట్ ప్రకటించింది. కానీ రిలీజ్ కాలేదు.
- ‘డీజే టిల్లు’కి సీక్వెల్‌గా సిద్ధు జొన్నలగడ్డ హీరోగా ‘డీజే టిల్లు స్క్వేర్’ సెట్స్‌పై ఉంది. ఈ సినిమాను ఈ ఏడాది మార్చిలో రిలీజ్ చేస్తున్నట్లుగా యూనిట్ ప్రకటించింది. అయితే ఆగస్టు లేదా సెప్టెంబరులో రిలీజ్ అయ్యేందుకు రెడీ కానున్నట్లు టాక్. మల్లిక్‌రామ్ దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్న ఈ సినిమాలో అనుపమా పరమేశ్వరన్ హీరోయిన్.
- శ్రీవిష్ణు హీరోగా నటించిన ‘సామజవరగమన’ ఈ నెల 18న రిలీజ్ కావాల్సింది. కానీ వాయిదా పడింది. రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించారు. రెబా మోనిక హీరోయిన్‌గా ఈ సినిమాను అనిల్ సుంకర సమర్పణలో రాజేష్ దండా నిర్మించారు.
- తేజ సజ్జా, అమృతా అయ్యర్ జంటగా ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రూపొందిన చిత్రం ‘హను-మాన్’. ఈ సినిమాను మే 12న రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ వాయిదా పడింది. చైతన్య సమర్పణలో కె. నిరంజన్‌రెడ్డి నిర్మించిన చిత్రం ఇది.

డబుల్ ధమాకా


మంచు మనోజ్

మంచు మనోజ్ తన పుట్టిన రోజుని (మే 20) పురస్కరించుకుని రెండు సినిమాల అప్‌డేట్‌తో డబుల్ ధమాకా ఇచ్చారు. వరుణ్ కోరుకొండ దర్శకత్వంతో మనోజ్ హీరోగా నటిస్తున్న చిత్రం ‘వాట్ ది ఫిష్’. మనం మనం బరంపురం అనేది ట్యాగ్ లైన్. 6ఐఎక్స్ సినిమాస్‌పై విశాల్ బెజవాడ, సూర్య బెజవాడ నిర్మిస్తున్నారు. మనోజ్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, ఫస్ట్ లుక్ గ్లింప్స్‌ని విడుదల చేసింది చిత్రయూనిట్. ఇందులో మనోజ్ విభిన్నమైన గెటప్‌లలో కనిపిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: శక్తి కాంత్ కార్తీక్, సహనిర్మాత: వరుణ్ కోరుకొండ.


ఎల్‌ఎస్ ప్రొడక్షన్స్‌లో...

మనోజ్ హీరోగా మరో కొత్త మూవీ ప్రకటన శనివారం వచ్చింది. భాస్కర్ బంటుపల్లి డైరెక్షన్‌లో మమత సమర్పణలో ఎల్‌ఎస్ ప్రొడక్షన్స్‌పై ఎం. శ్రీనివాసులు, డి. వేణుగోపాల్, ఎం. మమత, ముల్లపూడి రాజేశ్వరి ఈ సినిమాను నిర్మించనున్నారు.


మనోజ్, భాస్కర్ బంటుపల్లి

మళ్లీ పెళ్లి ఎవరి కథో సినిమా చూసి తెలుసుకోవాలి

- ఎంఎస్ రాజు



‘‘‘మళ్ళీ పెళ్లి’లో లవ్, డ్రామాతోపాటు సెన్సేషనల్ అంశాలు ఉన్నాయి. నా కెరీర్‌లో ఈ మూవీకి బెస్ట్ స్క్రీన్‌ప్లే ఇచ్చాను’’ అని డైరెక్టర్ ఎంఎస్ రాజు అన్నారు. వీకే నరేశ్, పవిత్రా లోకేశ్ జంటగా నటించిన చిత్రం ‘మళ్ళీ పెళ్లి’. విజయకృష్ణ మూవీస్ బ్యానర్‌పై వీకే నరేశ్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 26న విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్రదర్శకుడు ఎంఎస్ రాజు మాట్లాడుతూ – ‘‘విజయ నిర్మల, కృష్ణగారు నెలకొల్పిన బేనర్ విజయ కృష్ణ మూవీస్. నరేశ్‌గారి 50 ఏళ్ల కెరీర్‌ను బేస్ చేసుకుని మంచి సినిమా చేయాలని ‘మళ్ళీ పెళ్లి’ కథని నరేశ్, పవిత్రలకు చెప్పాను. వారికి బాగా నచ్చింది. ఈ స్టోరీని నేను రాశాను కాబట్టి ఇది నా కథా? లేక నరేశ్ కథా? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి. ‘మళ్ళీ పెళ్లి’ కథ మొత్తం కల్పితం అని చెప్పలేను. నరేశ్, పవిత్ర గొప్ప నటులు. వారి నుంచి 50 శాతం పైగా నటన రాబట్టాను. వారి జీవితంలో జరిగిన కథే ఈ మూవీ అనుకోవచ్చు. కాలాన్ని బట్టి పరిస్థితులు, ఆలోచనలు మారుతుంటాయి. ఒంటరితనం అనేది ఎలా ఉంటుంది? వంటి అంశాలను ‘మళ్ళీ పెళ్లి’లో చూపించాం. ‘ఒక్కడు, నువ్వొస్తానంటే నేనొద్దంటానా, డర్టీ హరి’ వంటి సినిమాలు ట్రెండీగా తీసినవే. ‘డర్టీ హరి’ చేయమని ఓ యువ డైరెక్టర్‌ని అడిగితే.. ‘బోల్డ్ కంటెంట్.. చేయను’ అనడంతో నేనే దర్శకత్వం వహించాను. కొత్తదనంతో సినిమా తీయాలనే తపనతో నేను దర్శకునిగా మారాను.. లేదంటే ఇంట్లో కూర్చునేవాణ్ణి’’ అన్నారు.

కథ చెప్పే విధానం ముఖ్యం

- నిర్మాతలు అనురాగ్ రెడ్డి, శరత్, చంద్రు మనోహరన్

‘‘ఏ సినిమాకైనా కథ కంటే ఆ కథని ప్రేక్షకులకు నచ్చేలా చెప్పే విధానం చాలా ముఖ్యం. ఈ విషయంలో రాజమౌళిగారు బెస్ట్. మా ‘మేమ్ ఫేమస్’ కథని సుమంత్ ప్రభాస్ చక్కగా చెప్పారు. యూత్‌తో పాటు తల్లితండ్రులు చూడాల్సిన సినిమా ఇది’’ అని నిర్మాతలు అనురాగ్ రెడ్డి, శరత్, చంద్రు మనోహరన్ అన్నారు. సుమంత్ ప్రభాస్ హీరోగా నటించి, దర్శకత్వం వహించిన చిత్రం ‘మేమ్ ఫేమస్’. మణి ఏగుర్ల, మౌర్య చౌదరి, సార్య, సిరి రాసి కీలక పాత్రలు పోషించిన ఈ మూవీ ఈ నెల 26న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్రనిర్మాతలు అనురాగ్ రెడ్డి, శరత్, చంద్రు మనోహరన్ విలేకరులతో మాట్లాడుతూ– ‘‘మేమ్ ఫేమస్’లో లీడ్ రోల్ కోసం ఆడిషన్స్ చేశాం. అయితే ఆ పాత్రకి ఎవరూ సరిపోకపోవడంతో చివరికి సుమంత్ ప్రభాసే నటించాడు. తన ప్రతిభ, ఎనర్జీ చూస్తే భవిష్యత్‌లో తప్పకుండా పెద్ద స్టార్ అవుతాడనిపిస్తోంది. ‘పెళ్ళి చూపులు’ సినిమాలోని సెన్సిబిలిటీస్, ‘జాతిరత్నాలు’ మూవీలోని వినోదం కలిస్తే మా ‘మేమ్ ఫేమస్’. ప్రస్తుతం వేణు తొట్టెంపూడి ప్రధాన పాత్రలో ఓ సినిమా నిర్మిస్తున్నాం. అలాగే ఓ యంగ్ స్టార్ హీరోతో ఓ సినిమాకి చర్చలు జరుగుతున్నాయి’’ అన్నారు.


శరత్, చంద్రు మనోహరన్, అనురాగ్

మంచి సినిమా తీశాం

- ప్రియాంకా దత్


స్వప్నా దత్, నందినీ, ప్రియాంకా దత్, మాళవిక, సంతోష్

‘‘‘అన్నీ మంచి శకునములే’ కుటుంబమంతా కూర్చొని చూసే సినిమా. ఇంకా చూడని వారు థియేటర్స్‌కి వెళ్లి చూడండి. మా బ్యానర్‌లో ఇంతకుముందు వచ్చిన చిత్రాల్లానే ‘అన్నీ మంచి శకునములే’ వంటి ఓ మంచి సినిమా తీశామనే సంతృప్తి ఉంది’’ అని నిర్మాత ప్రియాంకా దత్ అన్నారు. సంతోష్ శోభన్, మాళవికా నాయర్ జంటగా నందినీ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం ‘అన్నీ మంచి శకునములే’. ప్రియాంకా దత్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 18న విడుదలైంది. ఈ సందర్భంగా నిర్వహించిన సక్సెస్ మీట్‌లో నిర్మాత స్వప్నా దత్ మాట్లాడుతూ–‘‘ప్రస్తుత ట్రెండ్‌లోనూ ఇలాంటి సినిమా తీసినందుకు గర్వంగా ఉంది. మా బ్యానర్‌లో నటించిన ఎన్టీఆర్, నాని, విజయ్ దేవరకొండ మంచి స్టార్స్ అయ్యారు.. అలాగే సంతోష్‌కి కూడా ఆ రేంజ్ వస్తుందని ఆశిస్తున్నాం’’ అన్నారు. ‘‘సినిమా అంటే కేవలం మాస్ కాదు.. ఫ్యామిలీ అంతా చూడగలిగే సినిమా ఇది’’ అన్నారు నందినీ రెడ్డి. ‘‘20 ఏళ్ల క్రితం నాన్నగారు (డైరెక్టర్ సంతోష్) తీసిన ‘వర్షం’ సినిమా చూశాక మా అమ్మలో సంతోషం చూశాను. ఇప్పుడు ‘అన్నీ మంచి శకునములే’ మా అమ్మలో అదే ఆనందం తీసుకువచ్చింది’’ అన్నారు సంతోష్ శోభన్.

సాక్షి **పెళ్ళిచూపులు**
13
ఆదివారం 21-5-2023

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయంముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



కాపు/41/5"11/(Un Married Govt. ఆఫీసర్, 75000/- pm దృష్టి లోపం) గల వరునికి కేవలం వివాహం అలస్యమైన 30yrs పై బడిన Un Married హిందూ వధువు కావలెను. Ph: 9177904999 (No Brokers). [H-781686]

ముదిరాజ్/కట్నం ప్రసక్తిలేదు/B.Tech, IIT/C. Govt. ఆఫీసర్/FCI/ 50,000/- pm/ 5'10" ఎత్తు/ 28 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9908222406 [HA-14622]

SC హిందు మాల/కట్నం ప్రసక్తిలేదు/ M.Tech/C. Govt. లోకో పైలట్/రైల్వేస్/ 70,000/-pm/ 6' ఎత్తు/ 29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 8297439565 [HA-14622]

ద్రావిడ బ్రాహ్మణ/వాధులస గోత్రం/ 28/5'8"/ డిగ్రీ/మూగ/ EFX OPR/ Handsome చదువుకున్న/ జాబ్ చేసే/ లేని వాళ్లయినను వధువు కావలెను. Ph: 7815854071 [HA-14622]

క్రిస్టియన్ మాల/M.Tech/C. Govt. J.E/ రైల్వే/70,000/-pm/ 5'9" ఎత్తు/ 28 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-14622]

2వ పెళ్లి/B.Tech/ Govt. ఇంజినీర్/ ట్రాన్స్‌కో/1,50,000/- pm/ 5'9" ఎత్తు/ 30 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 9963757612 [HA-14628]

SC మాల/ఏకైక కుమారుడు/ B.Tech/ (మెకానికల్)/C.Govt. Sr. ఇంజినీర్/ BEL/ 1 Lakh pm/ 6' ఎత్తు/ 28 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 8897389698 [HA-14628]

SC మాదిగ/ఏకైక కుమారుడు/ B.Tech/ Govt. సబ్ ఇంజినీర్/ TSNPCDCL/ 1 లక్ష pm/ 5'8" ఎత్తు/ 31 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 7032058965 [HA-14628]

యాదవ/B.Tech (సివిల్)/ C. Govt. డిప్యూటీ మేనేజర్/SBI/ 65,000/-pm/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరుడికి వధువు కావలెను. కట్నం ప్రసక్తిలేదు. Ph: 9515755529 [HA-14628]

SC మాల & క్రిస్టియన్/M.Tech (మెకానికల్)/ C. Govt. డిప్యూటీ మేనేజర్/SBI/ 12 Lakhs PA / 5'9" ఎత్తు/ 28 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 9676995093 [HA-14628]

SC మాదిగ & క్రిస్టియన్/B.Tech (మెకానికల్)/ M.Tech, NIT/ Govt. A.E.E/ ONGC/ 14 Lakhs P.A / 5'9" ఎత్తు/ 28 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 9515755529 [HA-14628]

నాయిబ్రాహ్మణ/B.Tech/ C. Govt. Asst. మేనేజర్/ ఇండియన్ బ్యాంక్/78,000/-pm/ 5'10" ఎత్తు/ 28 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 9515942275 [HA-14628]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/USA Doctor/Very Hand Some Boy/MBBS/ MD (Cardiology) 1995/5'8"/10Cr. *Cont: K.C. Reddy. Ph: 9849321309/9347807015

Reddy/Divorcee / MBBS /MD /(Gen-Med)1994/5'9"/Very Handsome Boy/ 50Cr * Cont:K.C.Reddy-Mar-Bur-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/H1/USA/Handsome Boy/1994/5'11"/150K/ 150Cr/ *1991/ 5'11"/140K/200Cr * Cont : K.C.Reddy-Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/AUS PR/B.Tech/MS/1992/6'/ 300K/ 20Cr * UK/Work Visa/BE/BITS/ 1994/ 5'11"/ 1.5Cr/yr/10Cr. * Cont : K.C. Reddy -Hyd. Ph:9849321309/ 9347807015

Reddy/(Divorcee)USA Green Card/ B.Tech/MS/100K/1990/5'11". *1990/ 5'7" /130K. * Cont:K.C.Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech/MS/H1/USA/1994/5'11" / Fair/135K/15Cr/Needs India or USA alliances/ * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/(Divorcee) B.Tech / MBA / 1994/ 5'10"/Job/300Cr.*Business/Hyd/1981/5'8/ 250 Cr. * 1979/5'9"/300Cr. * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/MBBS /PG / DM.*1994/5'10"/ 75Cr. *1993/5'10"/50Cr. *1989/5'9"/30 Cr. * 1995/5'10"/400Cr. *Cont: K.C. Reddy-Hyd Ph: 9849321309/ 9347807015

Reddy/IIT /BITS / 1994/5'10"/35L/yr. *1992/5'9"/25L/yr. *32L/yr/1992/5'7"/USA-1992/400K. *1995/300K/5'7" *1994/5'7"/ 230K. * Cont: K.C. Reddy-Ph: 9849321309

Reddy/(Divorcee USA) B.Tech/MS/USA/ 1986/ 5'11"/350K/40Cr. *1986/6"/220K/15Cr. 1974/5'11"/50Cr. *1988/5'11"/200K/100Cr. *Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309

వరుడు కావలెను

Reddy/BBA/MBA/Most Beautiful/ 1995/5'5"/70Cr/Needs IIT/BITS/ NIT/Merit Boys. *Cont: K.C. Reddy-Hyd-Ph:9849321309/ 9347807015

Reddy/B.Tech/MBA/Most Beautiful/ *1994/5'6"/100Cr/RR People/ *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/(Divorcee)/B.Tech/MS/India /Business/Most Beautiful/1985/ 5'5"/ 400Cr *Cont:K.C.Reddy-Hyd-Ph: 9849321309/9347807015

Reddy/B.Arc/MS/India/Most Beautiful/1996/5'6" / 40Cr RR dt People/ *Cont: K.C. Reddy-Mar-Bur-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/MBBS/MD/Most Beautiful/ 1996/5'6"/60Cr/Needs/Any Well Settled *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/Divorcee / B.Tech/Interior Designer/Most Beautiful/ 1988/ 5'6"/50Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/H1/USA/Royal Family/1990/5'8"/160K/30Cr & Needs India or USA well settled. * Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015

Reddy/Most Beautiful(Divorcee) B.Tech(CBIT) 1991/5'4"/ SWE/Hyd/ 10Cr. *Needs India or Abroad. *Cont: K.C. Reddy -Hyd Ph: 9347807015

Reddy/Most Beautiful/Rich/Family. *B.Tech /1993/5'3"/1000Cr. *1997/5'4"/ 100Cr. *1994/5'6"/100Cr. * Cont: K.C. Reddy- Hyd- Ph: 9849321309

Reddy/Most Beautiful/ V.Young/ 2001/ 5'3"/20Cr. *1998/5'4"/25Cr. *2002/ 5'7"/ 20Cr. *1998/5'7"/50Cr. *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015 [D-514]

డైరెక్ట్ CNB మాల క్రిస్టియన్స్ M.Tech 39 సం॥లు, Govt Job, 12 లక్షలు PA, 10 కోట్లు ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. Whatsapp : 93810 93808, కుల ప్రసక్తి లేదు. [V-776772]

కుల ప్రసక్తి లేని 36 సం॥ బిజినెస్ వరునికి, రెండవ/విడో, పిల్లలు ఉన్నవారు అయినా సం॥ది. వారీ ప్రసక్తి లేదు. Ph: 7396730091 [HA-29700]

డైరెక్ట్/36 / 5.6 / సొంత వ్యాపారం గల వరుడికి కుల, మత, వయసు ప్రసక్తిలేని వధువు కావలెను. డైరెక్ట్‌గా సంప్రదించండి. సెల్ – 94938 51051 [L-799008]

రెడ్డి /40/5'10"/MBA/రెండవ పెళ్లి/ Pvt జాబ్/ 60K/Own House/2 కోట్ల ప్రాపర్టీ ఉన్న వరునికి OC 1 or 2 మ్యారేజ్ పిల్లలు లేని వధువు కావలెను (డైరెక్ట్) , 9133857101. [T-1148502]

Looking for a Brahmin Bride between the ages of 34-37 years, first marriage only, education any graduation or equivalent, job not necessary. I am 5'11", 47, Divorced with issues, well settled, good job, B.E, MBA(USA), and my kids are with the mother. Should you have a strong inclination for values and morals and respect elders and family values, contact: 9515349877, cvseetha65@gmail.com [HA-01762]

★★

రాజులు, కుల ప్రసక్తిలేదు, సెంట్రల్ గవర్నమెంటు ఉద్యోగం, సొంత ఇల్లు, 48 సం॥లు 2వ పెళ్ళి వరుడికి సాంప్రదాయమైన వధువు కావలెను. డైరెక్ట్. నో బ్రోకర్స్. 95734 28169 [B-786323]

డైరెక్ట్: మంచి వ్యక్తికి ఆస్తి ఉన్న వధువు కావాలి. వయస్సు, కుల, మత పట్టింపులు లేవు. Ph: 9113679022 [WB-4408]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి BE, MS, 28, 5' 11", Sr. Analyst, 115 K, 50 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి UK, BE (BITS), 28, 5' 10, SWE, 150 K Pounds, Rich. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 10", SWE, 140 K, 35 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 9", Engineer, 110 K, 40 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BE, MBA, 26, 5' 3", Analyst, 12 L P/A, 20 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 27, 5' 2", Sr. Consultant, 90, 000 P/M, 7 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BS, 23, 5' 5", Analyst, 85 K, 25 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 24, 5' 4", Developer, 22 L P/A, 10 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి BE, MS, 28, 6' 2", Engineer, 150 K, 15 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru BE (BITS), 28, 5' 5", 30 L P/A, 20 Crores, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి CA, 26, 5' 10", 1 L P/M, 7 Crores, Hyderabad, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce Business, MBBS, MS, 36, 6' 0", 100 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 8", SWE, 120 K, 7 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 25, 5' 6", 64 L P/A, 10 Crores, Hyd, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 26, 5' 4", SWE, 70, 000 P/M, 50 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce MS, 31, 5' 7", SWE, 200 K, H1, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

అగ్నికుల క్షత్రియ, 29 సం॥ H-5'5" డిగ్రీ చదివిన Govt. Employee అయిన వరుడునకు కనీసం 10th చదివిన కులమత ప్రసక్తి లేని వధువు కావలెను. ✆ 99858 82851 [R-1154848]

రాజులు 36/5'8", డిగ్రీ 1.5 L. P.M, బిజినెస్ చేయు వరుడికి కుల ప్రసక్తి లేని తగిన 2nd, విడో, డైవర్స్ వధువు కావలెను. పిల్లలు ఉన్న OK. ఫోన్: 93470 43490 [V-778135]

దూదేకుల (చెవి పోగు) B.Tech ఎత్తు 5'9" వైట్, సౌదీ అరేబియా (రియాద్) సామ్‌సంగ్ కంపెనీలో ప్లానింగ్ మేనేజర్‌కు వధువు (B.Tech, డిగ్రీ) కావలెను. 9959215917 [HA-202]

డైరెక్ట్/48 / 5.6 / ప్రభుత్వ ఉద్యోగము చేయుచున్న వరుడికి కుల, మత, వయసు, ఆస్తి ప్రసక్తి లేని వధువు పెళ్ళి, లేదా తోడు కొరకు కావలెను. డైరెక్ట్ – 83417 12438 [L-799005]

వరుడు కావలెను



No Caste bar, 1,2 వ 1కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు, వారికి తగిన వరులు కావలెను. ఇల్లరికం OK త్వరగా చూసుకునే వారికోసం మాత్రమే Ph: W: 7794960803 [H-781322]

బ్రాహ్మణ/28Yrs/5'4"/ సౌనకస గోత్రం/ B.Sc., B.Ed/ Pvt. టీచర్/రిక్రూట్‌మెంట్/ఎసి వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ/Pvt., Govt. జాబ్ & పురోహితం అయినా Ok. Ph: 9959725419 మ్యారేజ్ బ్యూరో. [H-781686]

కాపు/38 Yr/ కుల పట్టింపులేదు/Govt. ఎంప్లాయ్, 90K (pm), వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ & బిజినెస్, 3 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం 1st & 2nd మ్యాచ్ Ok). సంప్ర: 9492081545 [H-797685]

కుల పట్టింపులేదు/2వ పెళ్ళి/37 Yrs/ MCA చదివిన/కోట్ల ప్రాపర్టీ కలిగిన మంచి ఉద్యోగం బాగా స్థిరపడిన అందమైన వధువుకి వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా & ఇల్లరికం Ok). సంప్రదించండి: 9959815362 [H-797685]

2వ పెళ్ళి/Govt. ఎంప్లాయ్/38 yrs/ 3 Lakhs (pm), కోట్ల ఆస్తి గల, బాగా స్థిరపడిన అందమైన వధువుకి వరుడు కావలెను. (కుల పట్టింపులేదు). సంప్రదించండి: 9502046384 [H-797685]

క్రిస్టియన్ మాల/80 లక్షల ఆస్తి/M.Tech/ Govt. ట్యాక్స్ ఆఫీసర్/ఇన్‌కమ్‌ట్యాక్స్ Dept./ 60,000/-pm/ 5'5" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8297439565 [HA-14622]

క్రిస్టియన్ మాదిగ/ఏకైక కుమార్తె/B.Tech/ C.Govt. బ్యాంక్ P.O/ SBI/ 48,000/-pm/ 5'5" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9963410191 [HA-14622]

గౌడ/B.Tech / C. Govt. Sr. టెక్నీషియన్/DRDO/45,000/-pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9908222406 [HA-14622]

క్రిస్టియన్ మాల/M.Sc/ Govt. A.E.O/ అగ్రికల్చర్ Dept./ 60,000/-pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 6309258463 [HA-14622]

2వ పెళ్లి/31y/ Govt. బ్యాంక్ ఎంప్లాయి/ 70,000/-pm/- పిల్లలులేని వధువుకి తగిన వరుడు కావలెను. (Any FC/BC only). Ph: 9848023736 [HA-14622]

కాపు/2వ పెళ్లి/55yrs/ 45,000/-pm/ Own House & వ్యవసాయ భూమి గల వధువుకు కుల, ఆస్తి, ప్రసక్తిలేని వరుడు కావలెను. Ph: 9121868945 [HA-14622]

రెడ్డి విడో/60y/ 5'5"/V.Fair/Govt (H.M) రిటైర్డ్/ సొంత ఇల్లు/ బిజినెస్/ 20 ఎకరాల మాగాణి గల సాంప్రదాయకమైన వెల్‌సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. 9492718486 [H-781488]

కమ్మ /48y/విడో/ Postal Job/ Finance Business/ 16 Acres Land/ 14Lakh Income/ కోట్ల ప్రాపర్టీ గల వధువుకి FC/BC వరుడు కావలెను. 9989394054 [H-781488]

CBN/BC/ డైవర్సీ/ 31/ B.Tech/ బ్యాంక్ ఎంప్లాయ్/ 90,000/ pm వధువునకు వరుడు కావలెను సంప్ర: 8555980066 [H-781488]

తెలగ కాపు/విడో/58y/ తెల్లనిఛాయ/ సొంతవ్యాపారం /రెంట్స్/ పిల్లలు లేని వెల్ సెటిల్డ్ ఒంటరి వధువుకు కులప్రసక్తిలేని వరుడు కావలెను సంప్ర: 8125891659 [H-781488]

SC, మాల హిందు/డైవర్సీ, 37 సం॥లు, C. Govt. టీచర్ వధువుకు Any Govt. ఎంప్లాయ్/బిజినెస్ సెటిల్ అయిన 42 సం॥ల లోపు వరుడు కావలెను. డైరెక్ట్ కాల్. Ph: 7013362957 [HA-13772]

బ్రాహ్మణ/25/ 5'3"/ఇంటర్ *28/5'2"B.Sc *30/5'3"/ఇంటర్ *27/5'3"MBA వధువులకు వరులు కావలెను. జాబ్/బిజినెస్ Ok. పురోహితులకు సంబంధాలు కలవు. Ph: 7815999246 [HA-13735]

రెడ్డి: విడో 40 సం॥ డిగ్రీ సొంత ఇల్లు 30 ఎకరాల పొలం పెద్ద స్థిరాస్తి కలిగి పిల్లలులేని ఒంటరి వధువుకు అర్జెంట్‌గా వరుడు కావలెను. (ఆస్తి కుల పట్టింపు లేదు) Send photos Only Whatsapp 7207516654 [H-778991]

కుల ప్రసక్తిలేదు/B.Tech/ C.Govt. Asst./ పోస్టల్ Dept./ 40,000/-pm/ 5'4" ఎత్తు/ 26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618579861 [HA-14628]

రజక/B.Tech/ Govt. Asst. ఇంజినీర్/ పంచాయతీరాజ్ Dept./ 50,000/-pm/ 5'3" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8897389698 [HA-14628]

క్రిస్టియన్/2వ పెళ్లి/ కుల ప్రసక్తిలేదు/ B.Tech/ SWE/ 40,000/-pm/ 5'4" ఎత్తు/ 28 సం॥ల పిల్లలులేని అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9550650024 [HA-14628]

SC మాల హిందూ/B.Tech/ 25y/5'4"/ సాఫ్ట్‌వేర్ ఇన్ఫోసిస్, (Hyd), 60K per month/ చాలా అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9705960270 [H-781686]

2వ పెళ్లి/కుల ప్రసక్తిలేదు/35yrs/MA English, PhD/ Govt. లెక్చరర్/2 లక్షలు (pm), పిల్లలులేని తెల్లని అందమైన 30 కోట్ల ఆస్తి గల వెల్‌సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా & ఇల్లరికం Ok). సంప్ర: 7396213324 [H-781686]

రెడ్డి /విడో/కుల, మత, ఆస్తి ప్రసక్తి లేదు/A: 30, Qly: డిగ్రీ/బిజినెస్‌లు కలిగిన అందమైన వధువుకి 1st or 2nd మ్యారేజ్ వరుడు కావలెను (ఇల్లరికం OK) Ph: 9515673252 [HA-14627]

SC CHRISTIAN/ఆస్తి ప్రసక్తి లేదు/ వయస్సు: 28, చదువు: BA. B.Ed/ జాబ్ చేస్తున్న అందమైన వధువుకి మంచి వరుడు కావలెను. 1st (or) 2nd అయినా OK. Ph: 9121300377 [HA-14627]

మాల క్రిస్టియన్ /2nd మ్యారేజ్, 33yrs, Govt. & కాపు 2nd మ్యారేజ్ 58yrs వెల్ సెటిల్ వధువులకు వరులు కావలెను. కుల ప్రసక్తి లేదు. సంప్ర: 9985737295 [HA-14627]

మాల/27/5'3"/B.Tech Civil Govt. A.E in Water Works 70K P/M వధువుకి తగిన వరుడు కావలెను. No Brokers. 9493285326 [HA-14627]

CNB కాపు/29/5'5"/B. టెక్/80K. *రెడ్డి/ 27/5'7"/B.ఫార్మసీ/60K *కమ్మ/26/5'4"/MBA/50K అందం & కోట్ల ఆస్తి గల వధువులకు వెల్ సెటిల్డ్ వరులు కావలెను. Ph: 9247217621 [HA-14627]

రెండవ సంబంధం: కుల పట్టింపు లేదు/38/5'4"/ MBA HR/Morgan Stanley *38/5'3"/B.Tech/MS/Bank of America/USA *45/5'4"/M.Sc/SWE/USA అమ్మాయిలకు తగిన OC/BC అబ్బాయిలు కావలెను. సం॥ "శుభమస్తు" DSNR, Hyd. S.నాముల గౌడ్ 8790690309 [H-781489]

★★

రెడ్డి, MBBS., M.D., జనరల్ మెడిసిన్ చేసిన డాక్టర్ యువతికి 32 సం.ల M.D. డాక్టర్ రెడ్డి అబ్బాయి కావలెను. సెల్: 98481 67477. [T-1027]

SC మాల క్రిస్టియన్, వయస్సు 36 సం॥ H.5'5" M.Tech సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నెలకు 2 లక్షలు జీతం, వధువుకి వరుడు సాఫ్ట్‌వేర్ ఎంప్లాయ్ కావలెను. నో బ్రోకర్స్, డైరెక్ట్ : 77949 11019 [R-1154789]

వేదికలు



కుల పట్టింపులేదు, వ:35yr, బ్యాంక్ మేనేజర్, విడో, 2 పిల్లలు *& వ:30yr to 65yr, వరకు సంబంధాలు చూడబడును. Govt. ఎంప్లాయ్, పెన్షన్ వాళ్లకు 1st, 2nd మ్యాచ్ చూడబడును. (ఫీజు 1000/- Only). సంప్ర: 7286031653 [H-797685]

కుల పట్టింపు లేని అన్ని కులాల వారికి 1వ/2వ/లేట్/విడో/విడోయర్/ఒంటరి/పెన్షనర్స్ (స్త్రీలకు & పురుషులకు) వ:21-80 సం॥ పెళ్లి సంబంధాలు త్వరగా కుదుర్చబడును. సంప్ర: 8374802603 [H-797685]

రజక వివాహ వేదిక (1994)/ డాక్టర్స్/ ఇంజినీర్స్/ Abroad/ USA/ UK/ B.Ed/ Govt Job సంబంధాలకై సంప్రదించండి ఫోన్: 8106303155/ 9391265304. [H-781488]

Brahmin, Arya Vysya పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profiles. * Srinivas. Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14626]

Kamma, Kapu, Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profiles. * Srinivas. Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14626]

Padmashali, Viswabrahmin, Yadava పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profiles. * Srinivas. Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14626]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. * Shyam, Ph: 8522047149/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14626]

Christian పెళ్ళి సంబంధాలకైసంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. * Shyam, Ph: 8522047149/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14626]

శెట్టిబలిజ(కోమట్ల)/ 33yrs/5'4"/Govt.జాబ్ వరునికి వధువు (CNB) కావలెను. * క్రిస్టియన్/51yrs/Govt.జాబ్ వధువుకు క్రిస్టియన్ వరుడు కావలెను. అన్ని కులాల సంబంధాలు చూడబడును. ఫ్రీ రిజి. Ph: 72072 11109 [HA-063]

వడ్డెర వధువు వివాహ సంబంధాలు కుదుర్చబడును. దేశ, విదేశ తక్షణ సంబంధాల కొరకు సంప్రదించండి : 9381553423 [HA-13737]

40 సం॥ వేలాది సంబంధాలు కుదిర్చిన సంస్థ కాకతీయ మ్యారేజెస్. అన్ని కులాల/కులాంతర సంబంధాలకై kaakateeya.com. Ph: 9121393060 [HA-10745]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/Est: 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/ 2nd దేశ/విదేశ సంబంధాలకై సం॥ S.నాముల గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకులు: స్వర్గీయ S.నారదాగౌడ్, Ph: 8790690309 [H-781479]

మాల, మాదిగ స్పెషల్ : IAS, IPS, IFS, IRS, గ్రూప్-I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt. ఆఫీసర్స్, USA, UK, Ph : 73969 15712 (A). [M-7892]

ధృవ మ్యారేజెస్. అన్ని కులాల వారికి 1/2/విడో/డైవర్స్ తగిన సంబంధాలు చూడబడును. 22 నుండి 60 సం॥ వారికి. 9949395407 [H-793686]

రెడ్డి, బ్రాహ్మణ, వైశ్య, కాపు, డాక్టర్స్, ఇంజినీర్స్, Govt., NRI, సాఫ్ట్‌వేర్, బిజినెస్ మరియు మీరు కోరిన సంబంధాలు చూపబడును. Ph: 8096912642 [H-781686]

పెళ్లి ప్రయత్నాలు చేసి విసిగిపోయారా? మేమున్నాము!! Only సాఫ్ట్‌వేర్, డాక్టర్స్, NRI, Govt. 20years గా Fast Settlement, పూర్ణ మాట్రిమోని, తిరుపతి, 7093722724. [T-1349]

15 రో॥ అన్ని కులముల వారి తగిన సంబంధములు చూపించగల అతి పెద్ద సంస్థ రోహిణి. www.rohinimarriages.com ✆ 94418 29644, 98490 58673, 94920 33897, 94407 85888 W [B-605]

Registration Free. మీకు తగిన సంబంధాలు ఉంటేనే Subscription తీసుకోండి. 25 సంబంధాలు కేవలం రూ. 500/- మాత్రమే. www.jeelakarrabellam.com, 98497 44707 [G-100]

ఫ్రీ రిజిస్ట్రేషన్ అన్ని కులములవారికి Govt/సాఫ్ట్‌వేర్/గెజిటెడ్/MBBS/PG/NRI /PVT/ బిజినెస్/1వ/2వ/లేట్ AP/TS 15సం॥ Exp. Ph: 8712384555 [HA-29502]

సాక్షి పెళ్ళిచూపులు ప్రకటనల కొరకు

3+2 3 ప్రకటనలకు చెల్లించండి 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

AP+TS+Metros: (Chennai + Bengaluru + Delhi + Mumbai) 1800/- for 4 Lines 485/- Extra Line

Telangana: (Incl. Hyd) 1100/- for 4 Lines 300/- Extra Line

Andhra Pradesh: (Incl. Hyd) 1350/- for 4 Lines 375/- Extra Line

* Color 25% Extra | గమనిక: ప్రకటనలపై 5% GST అదనం

అనంతపూర్ - 9912220718 | గుంటూరు - 9912220349
కర్నూలు - 9010825556 | విజయవాడ - 9912225442
YSR కడప - 9951602932 | తాడేపల్లిగూడెం - 9912220558
తిరుపతి - 9912220586 | రాజమండ్రి - 9912220358
నెల్లూరు - 9951602861 | విశాఖపట్నం - 9912220550
ఒంగోలు - 9912225431 | శ్రీకాకుళం - 9912220343

సాక్షి కార్యాలయంలో లేదా ఫోన్ ద్వారా సంప్రదించగలరు

ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్న చంద్రబాబు

- రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మండిపాటు



దొండపర్తి (విశాఖ దక్షిణ)/సాక్షి, విశాఖపట్నం: ఎన్నికల్లో ప్రజలు ఓడించారన్న అక్కసుతో చంద్రబాబు రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బ తీస్తున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఆరోపించారు. రాష్ట్రం అన్ని విధాలా బాగు పడుతుంటే చూడలేని చంద్రబాబు.. పిచ్చి ప్రేలాపనలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. శనివారం ఆయన విశాఖ ప్రభుత్వ అతిథి గృహంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రం మీద, ఓడించిన ప్రజల మీద, ఉత్తరాంధ్రపై.. ముఖ్యంగా విశాఖపై చంద్రబాబు ఎందుకంత పగబట్టారో సమాధానం చెప్పాలన్నారు.

చంద్రబాబుకు అమరావతిపై ప్రేమ లేదు

చంద్రబాబుకు అమరావతి ప్రాంతంపై గానీ, అక్కడి ప్రజలపై కానీ ప్రేమ, అభిమానం లేదని మంత్రి అన్నారు. ఆయన ఏర్పాటు చేసుకున్న రియల్ ఎస్టేట్ సామ్రాజ్యం ఎక్కడ కూలిపోతుందోనన్న భయంతో జనాన్ని రెచ్చగొడుతున్నారని వ్యాఖ్యానించారు. ప్రజలు త్యాగాలు చేస్తే.. యోగాలు, భోగాలు అనుభవించే చంద్రబాబు.. రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధిని ఎప్పుడూ కోరుకోలేదన్నారు. సీఎం వైఎస్ జగన్ అమరావతిని ఎప్పుడూ పక్కన పెట్టలేదని స్పష్టం చేశారు. చంద్రబాబు గతంలో చేసింది చెప్పుకోడానికి ఏమీ లేకే సీఎం జగన్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. ఈ నాలుగేళ్లలో తమ ప్రభుత్వం వివిధ పథకాల కింద లబ్ధిదారులకు రూ.2.10 లక్షల కోట్లు నేరుగా లబ్ధి చేకూర్చిందన్నారు. 14 ఏళ్ల పాటు సీఎంగా పని చేసిన చంద్రబాబుకు ఒక్కటంటే ఒక్క పథకం తనదని చెప్పుకునే పరిస్థితి లేదన్నారు.

చంద్రబాబుకు ఉన్నది వెనుక చూపు

చంద్రబాబుకు ముందు చూపు లేదని, ఆయనకు తెలిసిందంతా బ్యాక్ డోర్ పాలిటిక్సే అన్నారు. ఆ చూపుతోనే ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి, అతని కుటుంబ సభ్యులను మోసం చేసి పార్టీని చేజిక్కించుకున్నారని గుర్తు చేశారు. ఇళ్ల స్థలాలను సమాధులుగా వర్ణిస్తున్న చంద్రబాబుకు వచ్చే ఎన్నికల్లో లబ్ధిదారులే సమాధానం చెబుతారన్నారు. అనకాపల్లి జిల్లా విస్సన్నపేటలో తాను 609 ఎకరాల భూమిని కబ్జా చేసినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి వైదొలుగుతానని స్పష్టం చేశారు. 'నిరూపించకపోతే లోకేష్‌ను రాజకీయాల నుంచి తప్పిస్తావా?' అని సవాలు విసిరారు. తన తాత, తండ్రి విలువలతో కూడిన రాజకీయాలు చేశారని, వారి వంశం నుంచి వచ్చిన మూడోతరం నాయకుడినని, లోకేశ్‌లా దొడ్డిదారిన వచ్చిన మంత్రిని కాదని స్పష్టం చేశారు. 2019 ఎన్నికల ముందు నోట్ల రద్దు తుగ్లక్ చర్య అన్న బాబు.. ఇప్పుడు తానే రద్దు చేయమని చెప్పాననడం హాస్యాస్పదం అన్నారు. సుగర్ ఫ్యాక్టరీలపై, విద్యుత్‌పై మాట్లాడే అర్హత చంద్రబాబుకు లేదని చెప్పారు. రాష్ట్రంలో తన ప్రభ తగ్గుతోందని గమనించిన చంద్రబాబు ఇపుడు ఎన్టీఆర్‌ను తెర మీదకు తీసుకొస్తున్నారని.. ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచిన దెయ్యాలన్నీ అతనికి శత జయంతి ఉత్సవాలు నిర్వహించటం బాధాకరం అన్నారు.

పారిశ్రామిక అవసరాలపై చర్చించేందుకు కమిటీ

ఏపీలో పారిశ్రామిక అవసరాలపై చర్చించేందుకు త్వరలోనే ఒక కమిటీని ఏర్పాటు చేసి ప్రతి 2 నెలలకు ఒకసారి విశాఖ, విజయవాడ, తిరుపతిల్లో సమావేశాలు నిర్వహించాలని భావిస్తున్నట్టు మంత్రి చెప్పారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించి ది కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) ఆధ్వర్యంలో స్థానిక మ్యారియట్ హోటల్లో శనివారం సమావేశం నిర్వహించారు. వివిధ పరిశ్రమలకు చెందిన ప్రతినిధులు హాజరై పారిశ్రామిక ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి పలు అంశాలను లేవనెత్తారు. పారిశ్రామిక ప్రతినిధులు, ప్రభుత్వ ప్రతినిధులతో ఒక కమిటీని ఏర్పాటు చేసి పారిశ్రామికవేత్తల అవసరాలు, పారిశ్రామిక ప్రగతి, మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై చర్చించనున్నామని చెప్పారు. పారిశ్రామిక ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు చెప్పారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ప్రభుత్వం తొలి స్థానంలో నిలిచిందని, ఇటీవల జరిగిన పారిశ్రామిక సదస్సుకు ప్రముఖ పారిశ్రామికవేత్తలు హాజరై రాష్ట్ర పారిశ్రామిక విధానాలపై సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు.

ఆరోగ్యశ్రీ మరుగునపడింది: లోకేశ్

బనగానపల్లె (నంద్యాల): సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ అనారోగ్యశ్రీగా మారిందని, ప్రైవేట్ ఆస్పత్రులకు రూ.1,200 కోట్లు బకాయిలు పడటం వల్ల ఈ పథకం మరుగునపడిందని టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. శనివారం బనగానపల్లె మండలం కైప గ్రామం నుంచి పాదయాత్రగా వచ్చిన లోకేశ్ స్థానిక జీఎం టాకీస్ సర్కిల్‌లో బహిరంగ సభలో మాట్లాడారు. ఈ ప్రభుత్వంలో ప్రభుత్వాస్పత్రుల్లో వైద్యులు లేక రోగులకు వైద్యం అందడం లేదన్నారు. జగన్‌రెడ్డి సీఎం అయ్యాక వంద సంక్షేమ కార్యక్రమాలు అగిపోయాయన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ సక్రమంగా అమలు కావడం లేదని, 6 లక్షల పింఛన్లు తొలగించారని, ఉద్యోగాల భర్తీ విషయంలో ఇచ్చిన హామీని సీఎం జగన్ మరిచారని విమర్శించారు. తమ పార్టీ అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి ప్రతి సంవత్సరం ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. బనగానపల్లెలో ఫ్యాక్షన్‌ను అరికట్టింది టీడీపీ ప్రభుత్వంలోనేనన్నారు. స్థానిక ఎమ్మెల్యే కమీషన్ కాటసాని రామిరెడ్డిగా మారారన్నారు. పవిత్ర ప్రాంతమైన రవ్వల కొండపై ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అక్రమ మైనింగ్ జరుగుతోందన్నారు.

'వేగ'లో వెడ్డింగ్ జ్యువెలరీ ఇన్-స్టోర్ ప్రారంభం


వెడ్డింగ్ జ్యువెలరీని ప్రదర్శిస్తున్న దృశ్యం

విజయవాడ: దక్షిణ భారత్ లోనే అతిపెద్ద వెడ్డింగ్ జ్యువెలరీ ఇన్-స్టోర్‌ను తమ విజయవాడ, హైదరాబాద్ షోరూంలలో ప్రారంభించినట్లు వేగ జ్యువెలరీస్ సంస్థ తెలిపింది. ఈ ప్రదర్శనలో వివాహాది శుభకార్యాలకు కావలసిన విశిష్ట ఆభరణాలను ఉంచినట్లు సంస్థ ప్రతినిధులు వనమా నవీన్, వనమా సుధాకర్ శనివారం తెలిపారు. ప్రత్యేక ఆఫర్‌గా బంగారు ఆభరణాలపై 50 శాతం మేకింగ్ చార్జెస్ తగ్గింపు, క్యారెట్ డైమండ్ జ్యువెలరీని రూ.56,000 కే అందిస్తున్నట్లు చెప్పారు. వీటిపై ఎటువంటి మేకింగ్, వేస్టేజ్ చార్జెస్ లేవని పేర్కొన్నారు. వేగ జ్యువెలర్స్‌ను తెలుగు రాష్ట్రాల్లోని మరిన్ని నగరాలకు విస్తరించనున్నట్లు వెల్లడించారు.

'పవర్' ఫుల్‌గా ఉత్పత్తి

- విద్యుత్ డిమాండ్‌లో 45 శాతం జెన్‌కో నుంచే ఉత్పత్తి
- జెన్‌కో ఎండీ కేవీఎస్ చక్రధర్‌బాబు


సాక్షి, అమరావతి: రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి తగ్గట్టుగా సరఫరా చేయగలగడానికి ఏపీ పవర్ జనరేషన్ కార్పొరేషన్ (ఏపీ జెన్‌కో) చేస్తున్న విద్యుత్ ఉత్పత్తి ప్రధాన కారణమని ఆ సంస్థ ఎండీ కేవీఎస్ చక్రధర్‌బాబు చెప్పారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి, వినియోగంపై శనివారం ఆయన మాట్లాడుతూ.. రోజువారీ వినియోగం 251 మిలియన్ యూనిట్ల గరిష్ట స్థాయికి చేరుకోగా.. అందులో దాదాపు 45 శాతం జెన్‌కో ఉత్పత్తి కేంద్రాల నుంచే సమకూరుతోందన్నారు. పెరుగుతున్న ఇంధన డిమాండ్‌కు అనుగుణంగా థర్మల్ పవర్ ప్లాంట్లలో 100 శాతం ఉత్పత్తి చేయడంతోపాటు దానిని నిలబెట్టుకోవడానికి జెన్‌కో అధికారులు నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా రోజువారీ విద్యుత్ డిమాండ్ గత 8 ఏళ్లలో ఎన్నడూ లేనంత అత్యధికంగా ఉందని పేర్కొన్నారు. అయినా విద్యుత్ కోతలు లేకుండా ఏపీ జెన్‌కో సహాయపడుతోందని తెలిపారు. అటు బొగ్గు క్షేత్రాల నుండి బొగ్గు సరఫరాతో సహా విద్యుత్ ఉత్పత్తిలో ఎలాంటి సమస్యలు ఏర్పడినా వెంటనే పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని వివరించారు.

ప్రతి ఇంటికీ నిరంతర విద్యుత్

ఏపీ జెన్‌కో స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 7,189.026 మెగావాట్లుగా ఉందని చక్రధరబాబు చెప్పారు. ఇందులో థర్మల్ 3,410 మెగావాట్లు, హైడల్ 1,773.6 మెగావాట్లు, నాన్ కన్వెన్షనల్ ఎనర్జీ 405.426 మెగావాట్లు, శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్ (ఎస్‌డీఎస్‌టీపీఎస్) నుంచి 1,600 మెగావాట్లు వస్తోందని తెలిపారు. ఇబ్రహీంపట్నంలోని వీటీపీఎస్‌లో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గల యూనిట్-3ని 10 రోజుల్లో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పోలవరం వద్ద 80 మెగావాట్ల సామర్థ్యమున్న 12 హైడ్రో ఎలక్ట్రిక్ యూనిట్లను ఏపీ జెన్‌కో ఏర్పాటు చేస్తోందని పేర్కొన్నారు. 2026 జనవరి 30 నాటికి మొత్తం యూనిట్లలో పని మొదలవుతుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ప్రభుత్వం భావిస్తోందని, అదే లక్ష్యంతో ఏపీ జెన్‌కో పనిచేస్తోందని చెప్పారు. ఏపీ జెన్‌కో, ఏపీపీడీసీఎల్ విద్యుత్‌ను ఉత్పత్తి చేసి.. సగటున నెలకు 2,400 మిలియన్ యూనిట్ల డిస్కంలకు విక్రయిస్తున్నాయన్నారు.

పీఆర్సీ కమిటీని నియమించండి

సీఎస్‌ను కోరిన ఏపీ ఎన్జీఓల సంఘం


సీఎస్‌కు వినతిపత్రమిస్తున్న ఉద్యోగ సంఘాల నేతలు

సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం 12వ పీఆర్సీ కమిటీని నియమించి.. వెంటనే దాన్ని అమల్లోకి తీసుకురావాలని ఏపీ ఎన్జీఓల సంఘం, ఏపీ జేఏసీ కోరింది. ఈ మేరకు సంఘం అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, తదితరులు శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. త్వరలో పీఆర్సీ కమిటీ వేస్తామని సీఎస్ చెప్పినట్లు పేర్కొన్నారు. ఉద్యోగుల సరెండర్ లీవ్‌ల గురించి ప్రస్తావించగా.. శనివారం పోలీసు ఉద్యోగులకు సంబంధించి రూ.554 కోట్ల ను వారి ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారన్నారు. మిగిలిన ఉద్యోగుల ఖాతాల్లో కూడా త్వరలో జమ చేస్తామని సీఎస్ తెలిపినట్లు వివరించారు. డీఏ బకాయిలను షెడ్యూల్ ప్రకారం ఇస్తామని చెప్పినట్లు పేర్కొన్నారు. ఆర్టీసీలో ఎన్ఎంయూ, ఈయూలకు గుర్తింపు ఇవ్వాలని కోరగా.. సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఏపీటీఎఫ్ 257 సంఘానికి ప్రభుత్వ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో సభ్యత్వం ఇవ్వాలని, నాన్ టీచింగ్ ఉద్యోగుల పదవీ విరమణ వయసును పెంచడం, తదితరాల గురించి ప్రస్తావించగా.. వాటన్నింటిపైనా త్వరలో నిర్ణయం తీసుకుంటామని సీఎస్ చెప్పినట్లు పేర్కొన్నారు.

పాలిసెట్-23లో 'ఆదిత్య' ప్రతిభ

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): ఏపీ పాలిసెట్ ఫలితాల్లో కాకినాడ ఆదిత్య విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంక్‌తో పాటు 100 లోపు 16, 500 లోపు 77, వెయ్యి లోపు 184 ర్యాంకులు సాధించినట్లు విద్యా సంస్థల చైర్మన్ శేషారెడ్డి చెప్పారు. గోనెల్ల శ్రీరామ శశాంక్ 120కి 120 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకర్‌గా నిలిచినట్లు పేర్కొన్నారు. విద్యార్థులను శేషారెడ్డి, డైరెక్టర్ సుగుణారెడ్డి అభినందించారు.

'తిరుమల' ప్రభంజనం

రాజమహేంద్రవరం రూరల్: పాలిసెట్ ఫలితాల్లో రాష్ట్రవ్యాప్తంగా 15 మంది 120/120 మార్కులు సాధించగా..వారిలో 11 మంది తిరుమల ఐఐటీ అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థులేనని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు చెప్పారు. తమ విద్యార్థులు 15 మంది 120కి 119 మార్కులు సాధించినట్లు చెప్పారు. టాప్ 100లో 40 ర్యాంకులు తిరుమల విద్యార్థులవే అని పేర్కొన్నారు.

శశి-వేలివెన్ను విజయభేరి

ఉండ్రాజవరం: పాలిసెట్ ఫలితాల్లో తమ విద్యార్థులు ముగ్గురు స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించినట్లు వేలివెన్ను శశి విద్యా సంస్థల చైర్మన్ బూరుగుపల్లి రవికుమార్ తెలిపారు. డీఎస్‌వీ శర్వన్, కె.ప్రకాష్, కె.మోహిత్ శ్రీరామ్‌లకు స్టేట్ 1వ ర్యాంకు సాధించినట్లు పేర్కొన్నారు. జి.అనూప్‌రాజ్, ఎల్.శ్రీకర్ కశ్యప్‌కు 16వ ర్యాంకు; కేసీహెచ్‌ఎస్ సత్యదేవ్‌కు 25వ ర్యాంకు, పీవైఎస్ సాయి సుందర్‌రెడ్డి, ఆర్.శ్రీరామాంజనేయులు, సీహెచ్ నాగ సాహితిలకు 37వ ర్యాంకు; ఎస్.నవ్యదేవికకు 71, ఎస్.సందీప్‌కు 87, ఎ.ప్రశాంత్‌కు 98వ ర్యాంకు వచ్చినట్లు పేర్కొన్నారు. వీరితో పాటు 50 లోపు 9 మంది, 100 లోపు 12 మంది ర్యాంకులు సాధించారన్నారు. విద్యార్థులను శశి విద్యా సంస్థల వైస్ చైర్మన్ బూరుగుపల్లి లక్ష్మీసుప్రియ అభినందించారు.

క్లుప్తంగా...

ముగిసిన 'సముద్రశక్తి' విన్యాసాలు



భారత్, ఇండోనేసియా నౌకాదళాల విన్యాసాలు

సాక్షి, విశాఖపట్నం: భారత్, ఇండోనేసియా దేశాల మధ్య జరుగుతున్న ద్వైపాక్షిక విన్యాసాలు శనివారం ముగిశాయి. సముద్రశక్తి-2023 పేరుతో నాలుగో ఎడిషన్ విన్యాసాలు ఇండోనేసియాలోని బాటమ్ తీరంలో ఈ నెల 14న మొదలయ్యాయి. ఇందులో ఐఎన్ఎస్ కవరత్తి, డోర్నియర్ మారిటైమ్ పెట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్, చేతక్ హెలికాప్టర్ భారత్ తరఫున పాల్గొనగా.. కేఆర్ఐ సుల్తాన్ ఇస్కందర్, సీఎన్ 235 మారిటైమ్ పెట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్, ఏఎస్565 పాంథర్ హెలికాప్టర్ ఇండోనేసియా తరఫున పాల్గొన్నాయి. శనివారం నిర్వహించిన సీ ఫేజ్ విన్యాసాల్లో వెపన్ ఫైరింగ్, హెలికాప్టర్ ఆపరేషన్స్, యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఫేర్, ఎయిర్ డిఫెన్స్ విన్యాసాలు, బోర్డింగ్ కార్యకలాపాలు నిర్వహించారు.

ప్రశాంతంగా లాసెట్-2023 పరీక్ష

సాక్షి, అమరావతి: న్యాయ విద్యా కోర్సులు అభ్యసించేందుకు ఉద్దేశించిన లాసెట్-2023 పరీక్ష శనివారం ప్రశాంతంగా ముగిసింది. మూడేళ్లు, ఐదేళ్ల కోర్సులతో పాటు పీజీ ఎల్ఎల్ఎంలో చేరేందుకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన అర్హత పరీక్షకు 19,014 మంది దరఖాస్తు చేసుకోగా, 16,203 మంది హాజరయ్యారు.

ఆప్కో దుకాణాల్లో వస్త్రాలపై భారీ డిస్కౌంట్

ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి

మంగళగిరి: ఆప్కోలో పేరుకుపోయిన చేనేత వస్త్ర నిల్వలను క్లియర్ చేసి, నేత కళాకారులకు నిరంతర ఉపాధి కల్పించడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి తెలిపారు. అందులో భాగంగా ఆప్కో వస్త్ర దుకాణాల్లో చేనేత వస్త్రాలను భారీ డిస్కౌంట్‌తో విక్రయిస్తున్నట్లు ప్రకటించారు. గుంటూరు జిల్లా యర్రబాలెం ఆప్కో ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్‌ను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. చేనేతల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ఆప్కో ద్వారా చేనేత కార్మికుల అభ్యున్నతి కోసం సహకార సంఘాల బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆప్కోలో దాదాపు రూ.10 కోట్ల విలువ చేసే వస్త్ర నిల్వలు ఉన్నాయన్నారు. వాటన్నింటిని త్వరితగతిన విక్రయించేందుకు ఎంపిక చేసిన వస్త్రాలపై 33 శాతం, 50 శాతం, 66 శాతం రిబేటు ఇస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ఆప్కో షోరూంల్లో ఈ డిస్కౌంట్ సేల్ అందుబాటులో ఉంటుందన్నారు. స్టాకు ఉన్నంత వరకు మాత్రమే ఈ డిస్కౌంట్ సేల్ అందుబాటులో ఉంటుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మాజీ సైనికోద్యోగి పదేళ్ల తర్వాత అసైన్డ్ భూమిని అమ్ముకోవచ్చు

- నిషేధిత భూముల జాబితాలో చేర్చడానికి వీల్లేదు
- హైకోర్టు ధర్మాసనం తీర్పు

సాక్షి, అమరావతి : రెవెన్యూ రికార్డుల్లో ఉన్న వివరణతో సంబంధం లేకుండా మాజీ సైనికోద్యోగి అతనికి మంజూరు చేసిన అసైన్డ్ భూమిని పదేళ్ల తరువాత అమ్ముకోవచ్చునని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ భూమిని నిషేధిత భూముల (22-ఏ) జాబితాలో చేర్చడానికి వీల్లేదని తేల్చి చెప్పింది. విజయనగరంలో ఓ మాజీ సైనికోద్యోగికి ఇచ్చిన అసైన్డ్ భూమిని రెండు నెలల్లో 22 ఏ జాబితా నుంచి తొలగించి, సంబంధిత సబ్ రిజిస్ట్రార్‌కు తెలపాలని విజయనగరం జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది. ఆ భూమి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను రిజిస్టర్ చేయాలని సబ్ రిజిస్ట్రార్‌ను ఆదేశించింది. తమ ఆదేశాల అమలుకు సంబంధించిన నివేదికను నాలుగు నెలల్లో తమ ముందుంచాలని, ఆదేశాలను ఉల్లంఘిస్తే తీవ్రంగా పరిగణిస్తామని కలెక్టర్, సబ్ రిజిస్ట్రార్లను హెచ్చరించింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప ధర్మాసనం ఇటీవల తీర్పు వెలువరించింది.విజయనగరం జిల్లా బొండపల్లి మండలం గొట్లాం గ్రామం సర్వే నంబర్ 268/2లో మాజీ సైనికోద్యోగి కోటా కింద తనకిచ్చిన 1.73 ఎకరాలని నిషేధిత భూముల జాబితాలో చేర్చడాన్ని సవాలు చేస్తూ గుడిమెళ్ల తిరుమల శ్రీనివాస ఆచార్యులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై విచారణ జరిపిన సింగిల్ జడ్జి.. ఆ భూమిని నిషేధిత భూముల జాబితాలో చేర్చడం చట్ట విరుద్ధమని తేల్చారు. ఈ తీర్పును సవాలు చేస్తూ బొండపల్లి తహసీల్దారు, అధికారులు ధర్మాసనం ముందు అప్పీల్ దాఖలు చేశారు. అప్పీల్‌పై సీజే ధర్మాసనం విచారణ జరిపింది. అధికారుల తరఫున రెవెన్యూ అసైన్‌మెంట్ జీపీ జీఎల్ నర్సింహారెడ్డి వాదనలు వినిపించగా, పిటిషనర్ ఆచార్యులు స్వయంగా వాదనలు వినిపించారు. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం ఆ భూమిని 22 ఎ జాబితా నుంచి తొలగించాలని తీర్పిచ్చింది.

జేఎన్‌టీయూ 'కే'క!

రాష్ట్రంలో న్యాక్-ఏ ప్లస్ గుర్తింపు పొందిన ఏకైక యూనివర్సిటీ

- వైఎస్సార్ దార్శనికతతో యూనివర్సిటీగా ఆవిర్భావం
- ఇక పరిశోధనలకు మరింత ఊతం
- జేఎన్‌టీయుకేకు క్యూ కట్టనున్న విదేశీ వర్సిటీలు
- ఇప్పటికే స్వీడన్, స్విట్జర్లాండ్ వర్సిటీలతో ఒప్పందం



సాక్షి ప్రతినిధి, కాకినాడ: సాంకేతిక విద్యలో కాకినాడ జేఎన్‌టీయూ రాష్ట్రానికే మణిహారంగా నిలిచింది. జాతీయ స్థాయిలో పేరెన్నికగన్న పలు వర్సిటీల సరసన జేఎన్‌టీయూకేకు సముచిత స్థానం దక్కింది. యూనివర్సిటీ ఏర్పాటైన 12 ఏళ్లలోనే ఈ స్థాయికి చేరుకోవడం విశేషం. బెంగళూరుకు చెందిన నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) బృందం ఈ నెల 9 నుంచి మూడు రోజులపాటు జేఎన్‌టీయూకేలో పర్యటించింది. ఇక్కడ జరుగుతున్న పరిశోధనలు, అధ్యయనం, క్రమశిక్షణతో కూడిన నిర్వహణ, సాంకేతిక అంశాల్లో ప్రగతిని సమీక్షించిన అనంతరం న్యాక్ ఏ ప్లస్ హోదా ఇచ్చేందుకు ఆమోదముద్ర వేసింది.

ఇవీ ప్రయోజనాలు

- ▲ న్యాక్ ఏ ప్లస్ హోదాతో యూనివర్సిటీకి జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు లభిస్తుంది.
- ▲ కేంద్ర ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున నిధులు వస్తాయి. వర్సిటీలో ల్యాబ్‌ల ఆధునీకరణ, మౌలిక వసతులు, పరిశోధనల కోసం రూ.100 కోట్లు వస్తాయని అంచనా.
- ▲ ఈ వర్సిటీలో విద్యనభ్యసించేందుకు విదేశీ వర్సిటీల నుంచి విద్యార్థులు క్యూ కట్టనున్నారు. స్విట్జర్లాండ్, స్వీడన్ దేశాల యూనివర్సిటీలు ఇప్పటికే జేఎన్‌టీయుకేతో ఒప్పందం చేసుకున్నాయి. ఇటీవల ఒక అమెరికన్ యూనివర్సిటీ ప్రతినిధి బృందం కూడా వచ్చి పరిశీలించి వెళ్లింది.
- ▲ ఇక్కడ చదువుకునే విద్యార్థులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి ప్యాకేజీతో ఉద్యోగాలు లభిస్తాయి.
- ▲ వర్సిటీలో పరిశోధనల కోసం కేంద్ర సంస్థలైన ఏఐసీటీఈ, యూజీసీ, డీఎస్‌టీ సైన్స్ టెక్నాలజీ, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్‌కు దరఖాస్తు చేసిన వెంటనే అనుమతులు లభిస్తాయి.

యూనివర్సిటీకి ఒక మైలురాయి



న్యాక్ 3.4 స్కోర్‌తో ఏ ప్లస్ గుర్తింపు రావడం సంతోషంగా ఉంది. భవిష్యత్‌లో విదేశీ వర్సిటీలతో విద్య, పరిశోధనలు, ఉపాధి నిమిత్తం ఒప్పందాలు పెద్ద ఎత్తున చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ గుర్తింపు యూనివర్సిటీకి ఒక మైలు రాయి. ఇప్పటికే సాంకేతిక వర్సిటీగా రాష్ట్రంలో నంబర్ వన్‌గా ఉన్న జేఎన్‌టీయూకే స్థాయిని ఈ హోదా మరింత పెంచింది.

– డాక్టర్ జీవీఆర్ ప్రసాదరాజు, వైస్ చాన్సలర్, జేఎన్‌టీయూకే

వైఎస్సార్ చొరవతో యూనివర్సిటీగా...

ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో ఉండగా 1946లో కాకినాడ ఇంజినీరింగ్ కళాశాల ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత 1972లో కాకినాడ, అనంతపురం, హైదరాబాద్ ఇంజినీరింగ్ కళాశాలలు హైదరాబాద్ జేఎన్‌టీయూ పరిధిలోకి వచ్చాయి. ఆ తర్వాత మూడున్నర దశాబ్దాలకు 2008, ఆగస్టు 20న నాటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి దార్శనికతతో కాకినాడ ఇంజినీరింగ్ కాలేజీని జేఎన్‌టీయూకేగా మార్చు చేశారు. కాకినాడ ఇంజినీరింగ్ కాలేజీని కూడా ఈ వర్సిటీతో అనుసంధానించారు. ప్రస్తుతం ఈ యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని 162 ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలు, నరసరావుపేట ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల ఉన్నాయి.

ఆమోదమో.. తిరస్కారమో తెలియజేయండి

- అధికారి పెట్టుకున్న దరఖాస్తుపై ఏదో ఒక నిర్ణయం వెలువరించాల్సిందే
- ఇంటర్‌స్టేట్ కేడర్ డిప్యుటేషన్‌పై హైకోర్టు తీర్పు
- నిర్ణయం తెలియజేయకుండా దరఖాస్తును వెనక్కి పంపడానికి వీల్లేదు
- ఐపీఎస్ అధికారి సునీల్‌నాయక్ డిప్యుటేషన్‌పై 45 రోజుల్లోగా ఉత్తర్వులివ్వండి
- కేంద్రానికి చెందిన అపాయింట్‌మెంట్స్ కమిటీకి హైకోర్టు ఆదేశం

సాక్షి, అమరావతి: ఇంటర్ స్టేట్ కేడర్ డిప్యుటేషన్ విషయంలో హైకోర్టు తీర్పు వెలువరించింది. డిప్యుటేషన్ పొడిగింపు కోరుతూ అధికారి దరఖాస్తు పెట్టుకుంటే.. దానిపై ఏదో ఒక నిర్ణయం వెలువరించాల్సిందేనని స్పష్టం చేసింది. నిర్ణయం తెలియజేయకుండా ఆ దరఖాస్తును వెనక్కి పంపడానికి వీల్లేదని తేల్చిచెప్పింది. నిర్ణయం వెలువరించాల్సిన బాధ్యత కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ పరిధిలోని అపాయింట్‌మెంట్స్ కమిటీపై ఉందని స్పష్టం చేసింది. డిప్యుటేషన్ పొడిగింపు నిమిత్తం సీనియర్ ఐపీఎస్ అధికారి ఎం.సునీల్‌నాయక్ పెట్టుకున్న దరఖాస్తుపై 45 రోజుల్లో తగిన నిర్ణయం వెలువరించాలని అపాయింట్‌మెంట్స్ కమిటీని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ వెణుతురుమల్లి గోపాలకృష్ణారావు ధర్మాసనం ఇటీవల తీర్పు వెలువరించింది.

తల్లిదండ్రుల బాగోగులు చూసుకోవాలి..

బిహార్ కేడర్‌కు చెందిన సునీల్‌నాయక్ వ్యక్తిగత కారణాలరీత్యా ఇంటర్ స్టేట్ కేడర్ డిప్యుటేషన్‌పై ఆంధ్రప్రదేశ్‌కు వచ్చారు. 2020 జనవరి 7 నుంచి మూడేళ్ల డిప్యుటేషన్‌కు కేంద్రం అనుమతిచ్చింది. డిప్యుటేషన్ గడువు ఈ ఏడాది జనవరి 6వ తేదీతో ముగిసింది. కాగా, తన తల్లిదండ్రులు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నందున.. వారి బాగోగులను చూసుకునేందుకు మరో రెండేళ్ల పాటు డిప్యుటేషన్‌ను పొడిగించాలని సునీల్ కేంద్రాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా సునీల్ దరఖాస్తును లేఖ రూపంలో కేంద్ర హోం శాఖకు పంపింది. హోం శాఖలోని కేడర్ కంట్రోల్ అథారిటీ సునీల్ డిప్యుటేషన్ పెంపు ప్రతిపాదనను సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ పరిధిలోని అపాయింట్‌మెంట్స్ కమిటీకి పంపింది. నిబంధనల ప్రకారం ఐదేళ్ల వరకు డిప్యుటేషన్‌ను కొనసాగించవచ్చు. కానీ అపాయింట్‌మెంట్స్ కమిటీ సునీల్ మూడేళ్ల డిప్యుటేషన్ ముగిసిందని పేర్కొంటూ అతని దరఖాస్తును ఆఫీస్ మెమోరాండం రూపంలో వెనక్కి పంపింది. దరఖాస్తును తిరస్కరిస్తున్నట్లు గానీ, ఆమోదిస్తున్నట్లు గానీ పేర్కొనలేదు.

తగిన నిర్ణయంతో లిఖితపూర్వక ఉత్తర్వులివ్వండి..

ఈ నేపథ్యంలో సునీల్‌నాయక్ క్యాట్‌ను ఆశ్రయించారు. విచారణ జరిపిన క్యాట్ సునీల్ పిటిషన్‌ను కొట్టేసింది. సునీల్ దరఖాస్తుపై వీలైనంత త్వరగా లిఖితపూర్వక నిర్ణయం వెలువరించాలని కమిటీని ఆదేశిస్తూ గత నెల 27న ఉత్తర్వులిచ్చింది. అలాగే ఆఫీస్ మెమోరాండంను తిరిగి వెనక్కి పంపింది. క్యాట్ నిర్దిష్ట గడువు పేర్కొనకపోవడంతో సునీల్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యంపై జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. సునీల్ తరఫున సీనియర్ న్యాయవాది పి.వీరారెడ్డి, న్యాయవాది అంబటి శ్రీకాంత్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. వీలైనంత త్వరగా దరఖాస్తుపై నిర్ణయం వెలువరించాలన్న క్యాట్.. నిర్దిష్టంగా ఎలాంటి గడువును నిర్దేశించలేదని చెప్పారు. దీని వల్ల అసాధారణ జాప్యానికి ఆస్కారం ఉందని తెలిపారు. కేంద్రం తరఫున డిప్యూటీ సొలిసిటర్ జనరల్ ఎన్.హరినాథ్, కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ కార్యదర్శి తరఫున జి.సాయి నారాయణరావు హాజరయ్యారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. క్యాట్ ఉత్తర్వులను సమర్థించింది. అలాగే డిప్యుటేషన్ పెంపు దరఖాస్తులో సునీల్ పేర్కొన్న కారణాలను అపాయింట్‌మెంట్స్ కమిటీ పరిగణనలోకి తీసుకొని.. దరఖాస్తును ఆమోదించడమో, తిరస్కరించడమో చేస్తూ.. అందుకు గల కారణాలతో లిఖితపూర్వక ఉత్తర్వులివ్వాలని స్పష్టం చేసింది. ఈ తీర్పు కాపీ అందిన నాటి నుంచి 45 రోజుల్లో లిఖితపూర్వక ఉత్తర్వులు జారీ చేయాలని అపాయింట్‌మెంట్స్ కమిటీని ధర్మాసనం ఆదేశించింది.

భర్తే కాలయముడై బలి తీసుకున్నాడు

- రాధ హత్య కేసులో కీలక మలుపు
- అనుమానంతో భార్యను హత్య చేసిన భర్త
- డబ్బులిస్తానని బయటకు రప్పించి మరీ హతమార్చిన వైనం



భార్య రాధ, భర్త మోహన్ రెడ్డి, ఇద్దరు పిల్లలు

కనిగిరి రూరల్: ప్రకాశం జిల్లా వెలిగండ్ల మండలం జిల్లెళ్లపాడు వద్ద వివాహిత దారుణ హత్యకు గురైన కేసు కీలక మలుపు తిరిగింది. కోట రాధ (35)ను ఆమె భర్త మోహన్‌రెడ్డి హత్య చేసినట్టు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. రాధకు ఆమె చిన్ననాటి స్నేహితుడు కాశిరెడ్డితో వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతో భర్త మోహన్‌రెడ్డి పథకం ప్రకారం ఈ దారుణానికి పాల్పడినట్టు సమాచారం. వివరాల్లోకి వెళితే.. వెలిగండ్ల మండలం జిల్లెళ్లపాడుకు చెందిన కె.రాధకు నల్గొండ జిల్లా కోదాడకు చెందిన కోట మోహన్‌రెడ్డితో 2013లో వివాహమైంది. వీరికి ఇద్దరు మగ పిల్లలు. రాధ గృహిణి కాగా.. మోహన్‌రెడ్డి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. ఈ క్రమంలో హైదరాబాద్‌లోనే ఉంటున్న రాధ చిన్ననాటి స్నేహితుడు కాశయ్య అలియాస్ కాశిరెడ్డి కుటుంబ సభ్యులతో దగ్గరయ్యాడు. ఆ క్రమంలోనే కాశిరెడ్డి సాఫ్ట్‌వేర్ కంపెనీ పేరిట రాధ నుంచి సుమారు రూ.16 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. అతనికి రాధ తన భర్త మోహన్‌రెడ్డి నుంచి కూడా రూ.35 లక్షల వరకు ఇప్పించింది. కొంత కాలానికి కాశిరెడ్డి అప్పులపాలై పరారయ్యాడు. అప్పు తీర్చకుండా సుమారు రెండేళ్ల నుంచి కాశిరెడ్డి తిప్పుతుండటంతో భార్యభర్తల మధ్య వివాదం ప్రారంభమైంది. ఈ క్రమంలో భార్య రాధపై మోహన్‌రెడ్డికి అనుమానం కలిగింది. ఒకవైపు ఆర్థిక పరమైన అంశం, మరోవైపు అనుమానం రెండు మోహన్‌రెడ్డిలో తీవ్ర ద్వేషాన్ని పెంచాయి. దీంతో భార్యను ఎలాగైనా అంతమొందించేందుకు పథకం రచించినట్టు తెలిసింది.

ఫోన్లు.. సిమ్ కార్డులు కొని..

హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి పేరిట ఓ ఫోన్, సిమ్‌కార్డ్ కొనుగోలు చేసిన భర్త మోహన్‌రెడ్డి.. ఆ వ్యక్తి పేరు ట్రూ కాలర్‌లో వచ్చేలా నమోదు చేశాడు. ఆ నంబర్‌తో సొంత భార్యతోనే చాటింగ్ చేయగా.. మోహన్‌రెడ్డి అనుమానానికి మరింత బలం చేకూరిందని సమాచారం. దీంతో ఎలాగైనా భార్యను చంపాలని మోహన్‌రెడ్డి నిర్ణయించుకున్నాడు. ఈ నెల 11న జిల్లెళ్లపాడులో జాతర ఉండటంతో రాధ పుట్టింటికి భర్త మోహన్‌రెడ్డి, పిల్లలు వచ్చారు. భార్యాపిల్లల్ని ఇక్కడే వదిలేసి మోహన్‌రెడ్డి హైదరాబాద్ వెళ్లిపోయాడు. ఆ తర్వాత 13, 14 తేదీల్లో భార్యకు వేరే వ్యక్తి పేరిట మెసేజ్ పెట్టాడు. తిరిగి 17న కనిగిరికి ఒంటరిగా వస్తే రూ.2 లక్షలు ఇస్తానని నమ్మబలికాడు. దీంతో రాధ కనిగిరి వచ్చింది. ఈ క్రమంలో వేరే వ్యక్తి మాదిరిగా ఫోన్‌లో మాట్లాడుతూ.. మెసేజ్, ఫోన్ చాటింగ్‌లు కూడా చేశాడు. పామూరు బస్టాండ్‌లో ఎదురుచూస్తున్న రాధకు నగదు ఇస్తానని చెప్పిన వ్యక్తి, అతని మనుషులకు బదులు కారులో భర్త కన్పించాడు. దీంతో ఒక్కసారిగా అవాక్కైన రాధ భర్త మోహన్‌రెడ్డి పిలవడంతో కారులో ఎక్కినట్టు సీసీ ఫుటేజీ ద్వారా తెలుస్తోంది. ఇదే కారు పాతకూచిపుడిపల్లి సమీపంలో కొంత సేపు ఆగినట్లు సీసీ ఫుటేజీల్లో నమోదైనట్టు సమాచారం. ఆ తర్వాత కారులో టిడ్కో గృహాల సముదాయం వద్దకు రాధను తీసుకెళ్లి చున్నీతో గొంతు నులిమి కొట్టి చంపినట్టు తెలుస్తోంది. ఆ తర్వాత కారులోనే ఆమె మృతదేహాన్ని జిల్లెళ్లపాడు క్రాస్‌రోడ్డులో పడేసి.. రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేసినట్టు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైనట్టు తెలిసింది. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా శనివారం ఉదయం భర్త మోహన్‌రెడ్డిని పోలీసులు దాచేపల్లి వద్ద అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం.

కొట్టి చంపేశారయ్యా!

నా కూతురుని భయంకరంగా కొట్టి చంపారయ్యా. మా అల్లుడు మోహన్‌రెడ్డి శుక్రవారం రాత్రి ఫోన్ చేసి నీకేమైనా క్లూ దొరికిందా మామా అని అడిగాడు. ఈ కేసు గురించి ఏమనుకుంటున్నారని అడిగితే.. నాకు సమాచారం లేదని చెప్పాను. రాధ చనిపోయిందని అల్లుడికి ఫోన్ చేసినప్పుడు తాను వచ్చేదాకా ఆమె ఫోన్ తీయవద్దన్నాడు. మధ్యాహ్నం ఒంటి గంటకు వచ్చాడు. హత్య చేసింది వీడని మాకెట్లా తెలుస్తుంది. ఇప్పటివరకు గండ్లోపల్లికి చెందిన వ్యక్తిపై అనుమానం ఉండేది. అతడికి మా అమ్మాయి రూ.18 లక్షలు ఇచ్చింది. అల్లుడు రూ.33 లక్షలు ఇచ్చాడు. పెళ్లప్పుడు 38 ఎకరాల పొలం, 25 సవర్ల బంగారం, రూ.10 లక్షలు కట్నం ఇచ్చాం. నా కూతుర్ని చంపిన వాళ్లకు ఉరిశిక్ష పడాలి.

– సుధాకర్‌రెడ్డి, రాధ తండ్రి

ప్రశాంతంగా ఏపీఆర్‌జేసీ డీసీ సెట్, ఏపీఆర్ఎస్ క్యాట్

సాక్షి, అమరావతి/గుంటూరు ఎడ్యుకేషన్: ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ (ఏపీఆర్ఈఐఎస్) ఆధ్వర్యంలోని జూనియర్, డిగ్రీ కళాశాలల్లో 2023-24 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కోసం శనివారం నిర్వహించిన ఏపీఆర్‌జేసీ డీసీ సెట్-2023 ప్రశాంతంగా ముగిసినట్లు సంస్థ కార్యదర్శి ఆర్.నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 295 పరీక్షా కేంద్రాల్లో జరిగిన ఏపీ ఆర్‌జేసీ సెట్‌కు 66,066 మంది దరఖాస్తు చేసుకోగా, 55,096 మంది హాజరయ్యారని పేర్కొన్నారు. డీసీ సెట్‌కు దరఖాస్తు చేసిన 2,081 మంది విద్యార్థుల్లో 1,643 హాజరయ్యారని తెలిపారు. ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 5వ తరగతితోపాటు 6, 7, 8, 9 తరగతుల్లో మిగిలిన ఖాళీలను భర్తీ చేసేందుకు 165 కేంద్రాల్లో నిర్వహించిన ఏపీఆర్ఎస్ క్యాట్-2023కు దరఖాస్తు చేసిన 38,547 మంది విద్యార్థుల్లో 30,577 మంది హాజరయ్యారని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ ఎటువంటి ఇబ్బంది లేకుండా పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు.

సీపీఆర్ చేసి బిడ్డ ప్రాణాలు కాపాడిన తల్లి

కర్నూలు జిల్లాలో ఘటన

కర్నూలు(హాస్పిటల్) : సంప్‌లో పడిపోయిన పాపను నీటిలో నుంచి బయటకు తీసి సీపీఆర్ చేసి ప్రాణాలు దక్కించుకుందో తల్లి. కర్నూలుకు చెందిన రెండేళ్ల పాప మెహవిష్.. ఆడుకుంటూ ఇంటి వద్దనున్న సంప్‌లో పడిపోయింది. గమనించిన తల్లి.. వెంటనే నీటిలోంచి పాపను బయటకు తీసింది. పాప ఊపిరి తీసుకోకపోవడంతో పాటు శరీరం నీలం రంగులోకి మారిపోవడం గుర్తించింది. ఆ సమయంలో తల్లి సమయస్ఫూర్తితో వ్యవహరించి వెంటనే సీపీఆర్ చేసి ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తీసుకెళ్లింది. వైద్యులు కృత్రిమ శ్వాసతో పాటు తగిన వైద్యం అందించడంతో పాప కోలుకుంది. తల్లి సమయస్ఫూర్తితో వ్యవహరించి సరైన సమయంలో, సరైన పద్ధతిలో సీపీఆర్ ఇవ్వడం వల్ల పాప ప్రాణాపాయస్థితి నుంచి బయటపడిందని వైద్యులు చెప్పారు.

వేరొకరిని ఇష్టపడుతుందని.. ప్రియురాలి హత్య

- విశాఖ బీచ్ రోడ్డు గోకుల్‌పార్కు వద్ద ఘటన
- గాజువాక పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయిన ప్రియుడు



శ్రావణి (ఫైల్), నిందితుడు గోపాలకృష్ణ

అల్లిపురం (విశాఖ దక్షిణం): తనతో కాకుండా మరొకరితో ప్రేమ వ్యవహారం నడుపుతుందన్న అక్కసుతో ప్రియురాలి ప్రాణం తీసిన హంతకుడు పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయిన ఘటన శనివారం విశాఖ మహారాణిపేట పోలీస్ స్టేషన్‌లో చోటు చేసుకుంది. నగర శాంతిభద్రతల డీసీపీ విద్యాసాగర నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. విజయనగరం జిల్లా, కొత్తవలస, కుమ్మరవీధికి చెందిన కోడి శ్రావణి (27) గాజువాక దరి తుంగ్లాంలో నివాసం ఉండేది. తర్వాత ఉపాధి నిమిత్తం విజయనగరం జిల్లా కొత్తవలసకు మకాం మార్చింది. అనంతరం ఆమెకు పెళ్లి జరగ్గా భర్తతో మనస్పర్థల కారణంగా కొంతకాలంగా దూరంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో విశాఖ నగరంలో ఒక గది అద్దెకు తీసుకుని జగదాంబ సమీపంలోని చెప్పుల దుకాణంలో పనిచేస్తోంది. ఆమె గతంలో తుంగ్లాంలో ఉన్నప్పుడు పరిచయమైన పెయింటర్ శ్రీపెరంబూరు గోపాలకృష్ణ అలియాస్ గోపాల్‌ను ప్రేమించింది. ఈ క్రమంలో గోపాలకృష్ణ అతని స్నేహితుడు వడ్లపూడికి చెందిన రాగిణి వెంకటేష్ అలియాస్ వెంకీని శ్రావణికి పరిచయం చేశాడు. ఆ పరిచయం కాస్త శ్రావణి, వెంకీ మధ్య ప్రేమగా మారింది. దీంతో తాను వెంకటేష్‌ను ప్రేమిస్తున్నానని, అతడినే పెళ్లి చేసుకుంటానని గోపాలకృష్ణకు శ్రావణి చెప్పింది. వెంకటేష్‌ను శ్రావణి ప్రేమిస్తుందన్న విషయం తెలుసుకున్న గోపాలకృష్ణ.. వారిద్దరితో కలిసి శుక్రవారం రాత్రి 10.30 గంటల సమయంలో ఆర్‌కే బీచ్‌కు చేరుకున్నాడు. అక్కడ వారిద్దరితో మాట్లాడిన తర్వాత.. శ్రావణితో వ్యక్తిగతంగా మాట్లాడాలని వెంకటేష్‌ను గోకుల్‌పార్కులో కూర్చోమని చెప్పి.. శ్రావణిని తీరంలో నిర్మాణంలో ఉన్న ఓ భవనం వద్దకు గోపాలకృష్ణ తీసుకెళ్లాడు. కొంత సేపటికి గోపాలకృష్ణ ఒక్కడే వచ్చి మంచి నీరు తీసుకొస్తానని చెప్పి బైక్‌పై వెళ్లిపోయాడు. అనంతరం గోపాలకృష్ణ ఎప్పటికీ రాకపోవడంతో వెంకటేష్ అతని కోసం చూస్తున్నాడు. ఇంతలో గాజువాక పోలీసుల నుంచి వెంకటేష్‌కు ఫోన్ వచ్చింది. మీ స్నేహితుడు గోపాలకృష్ణ బీచ్‌లో ఎవరినో పీక నులిమి చంపేశానని చెబుతున్నాడని.. బీచ్‌లోకి వెళ్లి చూసి చెప్పమని పోలీసులు చెప్పారు. దీంతో తీరంలో వెతగ్గా ఒక చోట శ్రావణి చనిపోయి పడి ఉంది. విషయాన్ని వెంకటేష్ పోలీసులకు తెలియజేశాడు. దీంతో గాజువాక పోలీసులు మహారాణిపేట పోలీసులకు సమాచారం అందిచడంతో నైట్ రౌండ్స్‌లో ఉన్న క్రైం ఎస్ఐ నెమరంబాబు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ మేరకు నిందితుడు గోపాలకృష్ణ, అతని స్నేహితుడు వెంకటేష్ నుంచి వాగ్మూలం తీసుకున్న అనంతరం, మృతురాలి తల్లి కోడి ఈశ్వరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఈస్ట్ ఏసీపీ రమణమూర్తి, మహారాణిపేట సీఐ బి.రమణమూర్తి పాల్గొన్నారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794.